UNIVERSITY OF MADRAS.

Oriental Research Institute

Telugu Department Publications No. 3.

VISHNUMAYANATAKAM

BY

RADHAMADHAVA

CHINTALAPUDI YALLANARYA

EDITED BY

K. RAMAKRISHNIAH, M.A.,

Senior Lecturer and Head of the Department of Telugu,

Oriental Research Institute,

University of Madras.

1934.

PRICE: **Rs.**

THE ANDHRA BOOK HOUSE,

ప్రాచ్యపరిశోధనాలయాంధ్రశాఖా ప్రచురణములు. 3.

విష్ణుమాయానాటకము.

రాధామాధవ

చింతలపూఁడి యల్లనార్యప్రణీతము.

సంపాదకుఁడు

కోరాడ - రామకృష్ణయ్య ఎం.ఏ.,

ఆంధ్రోపన్యాసకుఁడు, ప్రాచ్యపరిశోధనాలయము, విశ్వకళాపరిషత్తు,

మద్రాసు.

విశ్వకళాపరిషత్తు, మద్రాసు.

1934

వెల.] [రూ. 2-8-

THE ANDHRA BOOK HOUSE,

ఉపోద్ఘాతము

"విష్ణుమాయానాటక" మనఁ బరగునది యైదాశ్వాసములుగల చక్కని ప్రబంధము. పేరునకు నాటకమే కాని వాస్తవముగా నిది దృశ్యప్రబంధముకాదు. విష్ణునిమాయాప్రభావప్రదర్శనరీతులను వర్ణించునదిగావున నిది విష్ణుమాయానాటకమైనది. ఈ ప్రపంచమునంతను బ్రహ్మరుద్రామరాదుల నతిక్రమించిన యనిర్వచనీయ ప్రభావముగల యొక మహాశక్తి, విష్ణుమాయ, నడిపించుచున్నదనియు నద్దాని నేకాంత విష్ణుభక్తిచేఁ గొలిచినవారుగాని ముక్తిఁ బడయ లేరనియుఁ బ్రతిపాదించుటయే దీని ముఖ్యోద్దేశము. దీనిని రచించినవాఁడు 'రాధామాధవ' బిరుదాంకితుఁడగు చింతలపూఁడి యెల్లనార్యుఁడు. 'రాధామాధవ' మను ప్రబంధమును రచించి యద్దానిమూలమున శ్రీకృష్ణదేవరాయల మెప్పువడయఁగల్గుటంజేసి యీతని కీ'రాధామాధవ'బిరుదనామము లభించినది.

శా. రాధామాధవ మచ్యుతాంకితముగాఁ బ్రౌఢక్రియం జెప్పి త
న్మాధుర్యంబునఁ గృష్ణరాయవిభుఁ గర్ణాటేశు మెప్పించి, నా
నాధాత్రీప్రతిమానసత్కృతులలోనన్ భూషణశ్రేణితో
రాధామాధవ నామమందిన జగత్ప్రఖ్యాత చారిత్రుఁడన్."

అని యీతఁడు తన రాధామాధవ ప్రబంధపీఠికలోఁ జెప్పుకొనియున్నాఁడు. రాయల యాస్థానమున మెప్పొందిన విద్వత్కవీశ్వరులలో నొక్కఁడై, యష్టదిగ్గజములని ప్రసిద్ధిగాంచినకవులతో సమానముగ నెన్నందగిన మహిమాతిశయము గలవాఁడైనను నీతని గ్రంథము లింతకాలమువఱకు నాంధ్రలోకమునకు లభించి యుండలేదు.

రాధామాధవకవి కాలము:—రాయల యవసానకాలమున నీ రాధామాధవకవి యాతని యాస్థానమును జేరియుండుటచేఁ గాఁబోలు నాతఁడు తదాస్థానకవిగాఁ బరిగణింపఁబడ లేదు. ఈతఁ డాయాస్థానమును బ్రవేశించిన సందర్భమును గూర్చి మాత్రమే కవుల చరిత్రమూలముగా నాంధ్రలోక మింతవఱ కెఱింగి యున్నది. ఈతని గ్రంథములనుగూర్చిన ప్రశంసయేమియుఁ గవుల చరిత్రయందు గానరాదు. రాయల యాస్థానమునకు వచ్చిన విద్వత్కవులను బరీక్షించుటకై యాంధ్రకవితాపితామహుఁడే నియమింపఁబడుచువచ్చెననియు, నాతఁడు వారికిఁ గొన్నిసమస్యలనిచ్చి, వారు వానిని పూరించిన రీతినిబట్టి వారి సామర్థ్యమును నిర్ణయించుచుండెననియు, నట్లు పెద్దనార్యునిచే రాయల యాస్థానమునఁ బరీ

క్షింపఁబడినవారిలో నెల్లనార్యుఁ డొకఁ డనియుఁ జెప్పుదురు. ఈతనిఁ బరీక్షించుటకై పెద్దనార్యుఁడు నగరు, తగరు, తొగరు, వగరు, అనువానిని ప్రాసస్థానములం దుంచి రామాయణపరముగాఁ బద్యమును జెప్పుమనెనఁట. వెంటనే యతఁడు,

చ. 'నగరు పగాయె, నింక విపినంబుల కేఁగుఁడు, రాజ్యకాంక్షకుం
దగరు కుమారులార'యని తల్లి వగ ల్మిగులంగఁ దోఁపఁగాఁ
దొగరున రక్షఁ గట్టి మదిఁ దోఁచక గద్గదఖిన్నకంఠయై
వగరుచుచున్నఁ జూచి రఘువంశవరేణ్యుఁడు తల్లి కిట్లనున్.

అనుపద్యమును జెప్పెనఁట. దీనిని విని సంతసించి యీప్రాసనే [illegible] ప్రయోగించి భారత భాగవతపరముగాఁగూడఁ బద్యములను జెప్పుమనఁగా [illegible] డీక్రింది రెండుపద్యములను జెప్పెనఁట.

చ. తొగరుచి కన్నుదోయిఁ గడుఁ దోఁచఁగఁ గర్ణుఁడు భీమసేనుపైఁ
దగరు ధరాధరంబుపయిఁ దాఁకినభంగినిఁ దాఁకి నొచ్చి తా
వగరుచుచుఁ వెసం బరుగువాఱిన నచ్చటి రాజలోకముల్
నగరు సుయోధనాజ్ఞ మది నాటుటఁజేసి ధరాతలేశ్వరా.

చ. వగరుపుమాత్రమే వరుఁడు వశ్యుఁడు కాఁడు సఖీసఖత్వ మె
న్నఁగరుడవాహనుండు మము నాఁ డటు డించుటయెల్ల నుద్ధవా,
తగరని కాక మోహపులతాతనువైన విడంగఁజూతురే
తొగరుచి రూపధీశునకుఁ దోఁపఁగఁ జేయుమె వీడనాడఁగన్.

ఇట్లు పరీక్షితుండై పరీక్షాధికారిని మెప్పించిన యచిరకాలమునకే యీతఁడు "రాధామాధవకావ్యము" నచ్యుతాంకితముగాఁ జెప్పి తనా[illegible]ముచేఁ గృష్ణరాయల నాతనియాస్థానమందలి నానాధాత్ప్రతినిధుల[illegible] సమక్షమున మెప్పించి, యాతనివలన భూషణశ్రేణితోఁగూడ 'రాధామాధవ[illegible]' బిరుదమును బొందినాఁడు. ఇది యంతయుఁ గృష్ణరాయల యంతిమదినసమ[illegible] జరిగినదై యుండవలయును. ఈతఁడు రాయల యాస్థానకవులలో నొకఁడను ప్రసిద్ధి కలుగక పోవుటచేతను, ఈతని రెండవ గ్రంథముగాఁ గ్రహింపఁదగినదియు నగు "తారకబ్రహ్మ రాజీయము" అచ్యుతదేవరాయల మంత్రివర్గములోఁ జేరిన నంజ తిమ్మయమంత్రి ప్రోత్సాహముచే రచింపఁ బడియుండుటచేతను ఈతఁడు కృష్ణరాయల యవసానకాలమునను, అచ్యుతరాయల రాజ్యారంభకాలమునను గ్రంథరచనము చేయుచునుండినటులు నిశ్చయింపవచ్చును.

తారకబ్రహ్మరాజీయమున నీతఁ డచ్యుతదేవరాయల నీక్రింది పద్యములఁ గీర్తించియున్నాఁడు.

సీ. తనమహాదీప్తి ప్రతాపబింబంబు దా
దీపించు భానుమద్బింబమునఁగఁ
దనబాహుదండంబు ధరణిమండలమెత్తు
పన్నగశాయి విభ్రాంతిఁగొలుపఁ
దన(శ్రీ)కరాంబుజ కల్పతరు వంగుళులుగాఁగ
పంచశాఖాఖ్యమై ఫలములొసఁగఁ
దన శంఖచక్రాంకితంబైన రూపంబు
హరిమూర్తి నచ్చొత్తినట్లు తెలుపఁ
తే. దనదుబ్రహ్మాండ పీఠికాంకిత (ర్బ)బహిర్వి
హారిసత్కీర్తి కర్పూర సార(భ)మున
మూరురాయర గండాంక మోహనుండు
రాజదేవేంద్రుఁ డచ్యుత రాయవిభుఁడు.

సీ. పద్మాప్తరుచి మించు పద్మరాగపు రవి
గూర్చినపతక మక్కున వెలుంగఁ
బసిఁడివ్రాఁతలహెచ్చుఁ పట్టు పచ్చడ మొస
పరివన్నెయై కటిఁబరిఢవిల్ల
బహురత్నదీప్తులు ప్రసరించు మేలుకు
ళ్లా కిరీటముకంటె జోకగాఁగఁ
గస్తూరికా తిలకము పుష్పమాల్యంబు
మించుతుమ్మెదల కొమెత యొనర్ప
తే. దండ నుత్కళ యవనాంధ్రధరణినాధు
లర్థి సేవింప రత్నసింహాసనమునఁ
గొలువు గూర్చుండు కృష్ణుని చెలువుమీఱి
రాయదేవేంద్రుఁ డచ్యుత రాయవిభుఁడు.

ఇట్టి యచ్యుతరాయలయొద్ద నంజతిమ్మయ గ్రంథాసారలేఖకుఁడై మంత్రి రత్నమై యుండెనఁట.

క. ఆరాయలకృప గ్రంథా (గందా)
(చా) సారము వ్రాయుచును గీర్తి సంపాదించున్
ధీరగుణాఢ్యుఁడు కందా
సారమునంజరుసు తిమ్మ సచివుఁడు సిరులన్.

చ. తిరువళి (డి) గెల్చి, పాండ్యనరదేవుని బట్టముఁగట్టి, యుత్కళే
శ్వరుఁ గరుణించి, మ్రొక్కిన సవాయికిఁ దా నభయం బొసంగి, పెం

పరుదుగఁ గీర్తి చేకొనిన యచ్యుతరాయుల మంత్రిరత్నమై
తిరమున నున్న నంజవిభు తిమ్మరుసుం దగుఁ బ్రస్తుతింపగన్.

వ. అట్టి యీనంజ తిమ్మయమంత్రి యొకనాఁడు అచ్యుతరాయల కొలువుచేసి వచ్చి నిజనివాసభాసుర చంద్రశాలాప్రాంగణమణిమంటపంబున, విజయనగర రాజధానింగల బంధువర్గంబును, విద్వత్కవీంద్రులును, వందిమాగధ గాయక వారకామినీనికరంబును సముచితప్రకారంబున సేవింప సుఖగోష్ఠిం బ్రవర్తింపుచు, నిజస్వామియగు నచ్యుతరాయలు ప్రతిసంవత్సరంబు శ్రీవేంకటేశ్వరునకు సత్కావ్యప్రబంధపుష్పాంజలి సమర్పించుచుఁ గీర్తిసుకృతంబులు నిర్వహించుకొనుచున్నవాఁడు. ఆదనుమతంబున నవ్విభునకు నాకు నభ్యుదయ పరంపరాభివృద్ధియుఁ జతుర్విధ పురుషార్థసిద్ధియుఁ గలుగునట్లుగా నాయిష్టదైవతం బగు శ్రీరామవిభునకు నంకితంబుగా నొక్క పుణ్యప్రబంధంబుఁ జెప్పింపవలయు నని సుహృజ్జనంబుతో నూహించి.

క. రాధారుణాధరో రుప
యోధరకాశ్మీర వర (రస) రసోదయకవితా
మాధుర్యధుర్యు నన్నుఁ
రాధామాధవుని సుకవిరత్నముఁ బిలికెన్.

గీ. పరమహితుఁడవు తారక బ్రహ్మరాజ
మనుప్రబంధంబు నీచెప్పినది మదాత్మ
నాయకుండగు శ్రీరఘునాయకునకు
నంకితము సేయుమయ్య నా కభిమతముగ.

ఇట్లు నంజతిమ్మయ స్వామికార్యమును, తనహితమును గోరి పలుకుటయు "నీకు నంకిత మొనర్పఁదలంచిన వాఁడ బంధుసంభావన" నని చెప్పి, "యతివరేణ్యుఁడు నారాయణాశ్రమి నుడివిన తారకబ్రహ్మరాజీయము"ను దెనుఁగునఁజెప్పిన దాని నాతని కిష్టముగ నెల్లనార్యుఁడు బ్రహ్మమయుండగు "రామచంద్ర ధాత్రీవర మౌళి" కంకితముచేసెను.

దీనినిఁ బట్టి యచ్యుతదేవరాయలు ప్రతిసంవత్సరము నొక సత్కావ్య ప్రబంధమును జెప్పించి తిరుపతివేంకటేశ్వరునకు సమర్పించుచుండెడు వాఁడని తెలియవచ్చుచున్నది.

కృష్ణదేవరాయలయనంతరము రాధామాధవకవి అచ్యుతదేవరాయల యొద్ద మంత్రి వరుఁడై యున్న నంజరసుతిమ్మయ్యయొద్దఁ జేరి యాతని వేఁడికోలునఁ దానంతకు మున్నే రచించియున్న తారకబ్రహ్మరాజీయమును శ్రీరఘునాయకున కంకిత మొనర్చి యాతని యభీష్టమును నెరవేర్చెను.

ఈ రాధామాధవకవిచే రచింపఁబడిన ప్రబంధములలో మఱియొకటి యీ విష్ణుమాయానాటకము. ఉపలబ్ధములయిన యీగ్రంథము మాతృకల రెండిటను కృత్యాది పద్యము లేమియు గానరావు, ఈక్రింది తేఁటగీతితో గ్రంథము ప్రారంభింపఁబడినది.

గీ. భాగవత ముఖ్యుఁడగు శుకబ్రహ్మచేత
భాగవత సత్కథాపర బ్రహ్మవిద్య
యెలమి వినుచుఁ బరీక్షిన్నరేంద్రచంద్రుఁ
డచ్యుతక్రీడ లాత్మ నింపారఁ బలికె."

ఆశ్వాసాంతమునఁ బద్యములు మదనగోపాలుని సంబోధించునవై యున్నవి. గద్యము మాత్రము తక్కిన రెండు గ్రంథములలోని దానిని బోలియే యున్నది.

"ఇది శ్రీమదనగోపాల చరణకమల సేవాధురీణ సత్కళాపారీణ కృష్ణభట్టారకపౌత్ర చింతలపూడికామయ ప్రభుసుపుత్ర సుకవివర్య రాధామాధవయెల్లనార్య ప్రణీతంబైన విష్ణుమాయానాటకంబునందు ప్రథమాశ్వాసము."

కాని తారకబ్రహ్మరాజీయము నందలి దానిలో 'సుకవివర్య' అను దానికి బదులు "శుద్ధసారస్వతవిభవ" యనువిశేషణంబు గానవచ్చుచున్నది. "రాధామాధవ యెల్లనార్యప్రణీతంబైన" యనుటకు బదులుగా "శుద్ధసారస్వత విభవరాధామాధవ ప్రణీతంబైన" తారక బ్రహ్మరాజీయంబు అని కలదు. "శుద్ధసారస్వతవిభవ" యను నాత్మోత్కర్షను చాటుకొను నీవిశేషణమునకుఁ దగినట్లుగా 'రాధామాధవ' ప్రణీతంబైన యనుటచే బిరుదాంకమును మాత్రము వేసికొని స్వీయనామమును జాఱవిడిచిన వాఁడయ్యెను. దీనిని బట్టి యిది యీతని నడిమివయసున నాత్మశ్లాఘా పరుఁడై యున్న కాలమున రచించియుండ నోపునని యూహింపఁదగియున్నది. "కవితామాధుర్య ధుర్యునన్నుఁ రాధామాధవుని సుకవిరత్నముఁ బలికెఁ" అని తిమ్మరుసయ్య తన్నుఁ గూర్చి పలికినట్లు చెప్పుకొన్న రీతినిబట్టి విచారించినను ఇది యీతని నడిమి వయసున రాధామాధవ బిరుదముచే విఱ్ఱవీగుచున్న కాలమును సూచించుచున్నదని తలంపఁదగును.

విష్ణుమాయానాటక మాతనిమనస్సు పరిపక్వముఁజెంది ప్రపంచమంతయు నొక మాయానాటకమను తలంపు పొడసూపిన కాలమున రచింపఁబడెననియు నప్పు డాతని దృష్టిని కథాభాగమునకుఁ గల ప్రాముఖ్యము కృత్యాది విషయమున లేక యుండెననియు నూహింపఁదగియున్నది. రాజులయు, మంత్రులయు నాశ్రయాపేక్ష యప్పు డీతనికి సన్నగిలియుండును. కావున కథాభాగము తోడనె

గ్రంథప్రారంభముఁ గావించి యాశ్వాసాంతములందు మాత్రము తనయిష్ట దైవమగు మదనగోపాలుని సంబోధించి సంతుష్టిఁజెందెను. ఈ కారణములచేఁ గృత్యాది పద్యములుగలప్రతి దొరకువఱకు నీగ్రంథమున కీతఁడు కృత్యాది రచింపనే లేదని యూహింపవచ్చును.

కృత్యాదిపద్యములు గలప్రతి మనకు దొరకలేదనుటకన్న కృత్యాదిరచనయే చేయఁబడి యుండలేదేమోయని తలంచుటకుఁ గలకారణము మఱియొకటికూడఁ గలదు. ఇప్పటికి లభించిన రెండుప్రతులలోనుగూడ కృత్యాది లేకుండుట యటుండఁగా ఆంధ్రసాహిత్య పరిషత్ప్రతిలోని యాశ్వాసాంత గద్యము ప్రాచ్య లిఖితపుస్తకాలయ ప్రతిలోని దానికంటె భిన్నమై కన్పట్టుచున్నది. దీనినిబట్టి చూచినచో గ్రంథకర్తృత్వమునుగూర్చియే సందేహము బయలుదేరకమానదు. పరిషత్ప్రతిలోని గద్య యిట్లున్నది.

"ఇది శ్రీమదనగోపాల వరప్రసాదలబ్ధ కవితావిలాస భారద్వాజగోత్ర పవిత్ర అయ్యలామాత్యపుత్ర అనంతయ నామధేయ ప్రణీతంబైన విష్ణుమాయా నాటకంబను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము."

ఈగద్యను బట్టిచూడఁగా భారద్వాజగోత్రుఁడును అయ్యలామాత్య పుత్రుఁడును నగు అనంతయ్య యనునాతఁడీగ్రంథకర్తయని తలంపవలసియున్నది. రాధామాధవకవి గద్యలో గోత్రములేదు. ఇంటిపేరు చింతలపూఁడి వారనియున్నది. ఈగద్యలో గోత్రము చెప్పబడినదికాని యింటిపేరు లేదు. తండ్రులపేళ్లు భిన్నములై యున్నవి. రాధామాధవకవి తాతపేరుకూడఁ జెప్పుకొనియున్నాఁడు. మొత్తము మీఁద వీరిద్దఱు నొక్కరేయనుటకుఁ దగినకారణము లేమియుఁ గనంబడవు. ఒక్కఁడె యయి దత్తుఁడగుటచేఁ దండ్రులపేళ్లు భిన్నముగాఁ జెప్పుకొనెనె యందమా, యివి భిన్నగ్రంథములు కావు. ఒక్కగ్రంథముయొక్క భిన్నప్రతులలోనే యిట్లాశ్వాసాంతగద్యము భిన్నమయియుండుట యెట్లు సంభవించును? గ్రంథభాగమున మార్పులేమియుఁ గనంబడవు. ఆశ్వాసాంతపద్యములుగూడ రెండుప్రతులలోను సమానములుగనే యున్నవి. కావున నీయనంతయ్యయను నాతఁడెవరో తరువాతి కాలపు సాహసికుఁడు, రాధామాధవ కవి యాగ్రంథమును కృత్యాదిపద్యములు లేకయే రచించుటనుజూచి యాశ్వాసాంత గద్యమును మార్చినంతమాత్రమున గ్రంథమును దన పేర వెలయించుకొనవచ్చునని కాఁబోలును దానువ్రాసికొనిన ప్రతిలో నాశ్వాసాంతముల నీగద్యను జేర్చికొనియుండును. దానినిబట్టి వ్రాసిన ప్రతులలో నీతని పేరుతోఁగూడిన గద్యమే నిలిచియుండుట తటస్థించియుండును. కాని మూలగ్రంథప్రతులుకూడ దేశమునఁ గొన్ని నిలిచియుండుటచే నీగ్రంథ చౌర్యము కొంతకాలమునకైన బయలుపడక తప్పినదికాదు. ఆంధ్రవాఙ్మయ చరి

త్రమున కవులలో పద్యములయొక్కయు, పాదములయొక్కయు, భావముల యొక్కయు చౌర్య ముండినదని చెప్పిన చెప్పవచ్చునుగాని, గ్రంథచౌర్యముండిన ట్లగపడదు. ఇదియే సంపూర్ణ గ్రంథచౌర్యమునకు ప్రథమోదాహరణము కాఁగలదు. ఇట్టి సాహసకృత్యమునకుఁ దొలుత రాధామాధవకవి కృత్యాదిలేక రచించి యుండుటయే కొంత యవకాశమును గల్పించియుండును. ఎల్లనార్యుఁడే గ్రంథచౌర్యము చేసినాఁ డనుట కేమియు నవకాశములేదు. ఇందలి యాశ్వాసాంత గద్యముతో నభిన్నంబగు గద్యముగల మఱిరెండు గ్రంథము లాతనివి ప్రసిద్ధములై కనఁబడుచునేయున్నవి గదా. కృష్ణరాయల యాస్థానమున నాశుకవితచేఁ బెద్దన్నగారిని మెప్పించి, రాయలవలన రాధామాధవ కవియను బిరుదమును బొందెనన్న కథయు నాతని ప్రసిద్ధినిఁ జాటుచునేయున్నది. మఱియు, పరమనిష్ఠాగరిష్ఠుండగు నొక బ్రాహ్మణుఁ డొకబోయవనిత తగులమునఁ బడుటనుగూర్చి తారక బ్రహ్మరాజీయమునఁ దెలుపఁబడిన కథవంటి కథయే విష్ణుమాయానాటకమునఁగూడ నంతకంటె రమ్యతరంబుగఁ జెప్పఁబడి యుండుటనుబట్టికూడ నీరెండు గ్రంథములు రచించిన దొక్కఁడేయయి యుండుననువాదమునకు మఱింతబల మేర్పడుచున్నది. దీనినిబట్టి యీవిష్ణుమాయానాటకకర్త 'రాధామాధవకవి' యగు చింతలపూఁడి యెల్లనార్యుఁడేయని ధ్రువపడుచుండుటయేకాక 'అనంతయ్య' గ్రంథచౌర్యము కూడ సువ్యక్తంబగుచున్నది.

ఆతనివంశము, దేశము:—రాధామాధవకవి రచించిన గ్రంథములలో మూఁడింటిలో మొదటిదగు 'రాధామాధవమున' నీతఁడు తన వంశాదికములనుగూర్చి యీ క్రింది పద్యమునఁ దెలుపుకొని యున్నాఁడు.

సీ. శ్రీవత్సలాంఛన శ్రీముఖాంబుజమున
శ్రీవత్సముని కులశేఖరుండు
ప్రభవించె నామహాభాగువంశాంభోధి
దివ్యరత్నంబుల తెఱఁగుమీఱఁ
బుట్టి రనేకులు పురుషార్థపరులైన
వారు వారలలోన వంశకర్త
వర్ణిత సత్కీర్తి వల్లభుఁ డొప్పారె
నతనికి శ్రీకృష్ణుఁ డవతరించె
గీ. నతనియందుఁ గామనార్యుండు జన్మించె
నతని కేను లచ్చమాంబయందు
జననమైతి నెల్లసత్కవి చంద్రుండ
సరసహితచకోరసంఘ మలర.

తారకబ్రహ్మరాజీయమున నంజరను తిమ్మయ వంశాభివర్ణనముఁ జేసెనే కాని, స్వీయవంశాదికమునుగూర్చి యేమియుఁ దెలుపుకొన లేదు. కావున రాధామాధవమునందలి యేకైకపద్యమువలన నీతఁడు శ్రీవత్సగోత్రుండనియు, నతని తాత కృష్ణభట్టారకుఁడనియు, తండ్రి కామన్నయనియు, తల్లి లచ్చమాంబ యనియుఁ దెలియవచ్చుచున్నది. ఈవిషయములే యీతనిగ్రంథత్రయమందలి యాశ్వాసాంతగద్యములవలనను సువ్యక్తమగుచున్నవి. వీరియింటిపేరు చింతల పూఁడివారని యాశ్వాసాంతగద్యములఁ బట్టియేకాక రాధామాధవమునందలి యీక్రింది పద్యమునుబట్టియుఁ దెలియుచున్నది.

ఉ. సంతతభావసిద్ధియుత సంస్థితియుక్, సనయక్రియాపరి
శ్రాంతియు, సర్వలక్షణ విచారతయుక్ ఫలియించె, రాధికా
కాంతుఁడు ప్రాణవల్లభుఁడు గావునఁ బావనమూర్తియైన యీ
చింతలపూఁడి యెల్లకవిశేఖరుకోమలకావ్యకన్యకున్."

ఈ యింటిపేరు ఈతని నివాసస్థలమగు గ్రామనామముఁ బట్టియే యేర్పడి యుండుననుటకు సందేహములేదు. ఆంధ్రదేశమున చింతలపూఁడిగ్రామము లనేకము లుండుటచే నీతని వాసస్థానమయిన చింతలపూఁడి యిదియని నిర్ణయించుట సులభ సాధ్యముకాదు. కృష్ణాజిల్లా (ఇప్పటి పశ్చిమ గోదావరిజిల్లా) ఏలూరు తాలూకాలో నొక చింతలపూఁడి కలదు. తూర్పు గోదావరిజిల్లా అమలాపుర సమీపమున మఱియొకచింతలపూఁడికలదు. ఈ ప్రాంతములనుండి యీతఁడు రాయల యాస్థానమునకుఁ బోయియుండునా యనున దొక ప్రశ్న. కాని యదియు నసంభవము కాదు. రాజమహేంద్రవరము కొండవీడు మొదలగు స్థలముల రెడ్ల యాస్థాన కవీశ్వరులుగానున్న శ్రీనాథుఁడు మొదలగువారు కర్ణాటాధీశ్వరుని యాస్థానమునకుఁబోయి సత్కారములఁ బడసియుండిరిగదా. గౌతమీతీర భూమిని గూర్చి యీతఁడుచేసిన విశేషవర్ణనమునుబట్టి చూడఁగా నీతఁ డీప్రాంతమువాఁడే యేమో యను సందేహము బలపడుచున్నది. పుండరీకుని చరిత్రమున, నాతఁడు దుర్భిక్షంబుచే నవయు తన బోయయిల్లాలితో నిట్లు పలికినట్లు గలదు.

గీ. పొలఁతి విను పూర్వదక్షిణ భూములెల్ల
నెపుడు దుర్భిక్షదోషంబు నెఱుఁగవండ్రు
బహునదీమాతృకలుగాని ప్రతిదినంబు
దివి నిరీక్షించు దేవమాతృకలు గావు.

సీ. కర్ణాటరాజ్యంబు గంభీరతుంగభ
ద్రాజలౌఘంబులఁ దఱచు పండు
ద్రావిడదేశ ముత్తరళోర్మిరమ్యకా
వేరికాలువల ముక్కారుఁబండుఁ

ix శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ
సుల్తాన్‌బజార్, హైదరాబాద్. 1.

త్రిలింగ్యమధ్యభూతలము కృష్ణాగౌత
మీప్రవాహంబుల మిగులఁ బండుఁ
గాళింగమధ్య దిక్ఖండంబు లాంగూల
శారదానదులచేఁ జాలఁబండు
తే. వెండియును జిత్ర మిట్లనావృష్టియైన
నంబుజాక్షి నభోనభస్యద్వయమున
(వర్ష) దర్పమొప్పార గౌతమి దరులుముంపఁ
బార్శ్వములయూళ్లు పదివేలు పండునెపుడు.
సీ. ఏత్రోవఁ జూచిన నేత్రపొద్దు సలిలాన్న
సత్రశాలాజనసంభ్రమంబు
లేయూరఁ జూచిన నెల్లధాన్యంబులు
కోరువెట్టెడుప్రజాఘోషణంబు
లేయిల్లుఁ జూచిన నిందిరాకరసంత
తోత్సవతోరణాభ్యుదయరేఖ
లెవ్వరిఁ జూచిన నివ్వటిల్లెడుదయా
దానసౌజన్య విద్యానిరూఢి
తే. యెచటఁ జూచినఁ గనుపండు విందువదన,
నారికేళామ్రపనస పున్నాగముఖ్య
భరిత శృంగార వనపరంపరలచేతఁ
గోరికలుముంచు గౌతమీతీరభూమి.
తే. దివ్యమైతగు గౌతమీ తీరభూమి
భోగమోక్షంబులకు జన్మ భూమియవ్వె
జన్మసంస్కారఫల విశేషంబుగలుగు
వారలకుఁగాని కలుగ దవ్వసతిసుఖము.

దీనినిఁబట్టి కృష్ణాగౌతమీప్రవాహంబుల మిగులఁ బండు త్రైలింగ్య మధ్యభూతలమునం దీతఁడు జన్మసంస్కార ఫలవిశేషంబుచే వసతిసుఖము ననుభవించియుండెనేమో యని తలంపఁదగియున్నది. మఱియు నైదవయాశ్వాసము లోని నారదునికథకుఁ బ్రధానరంగమగు సర్వవరక్షేత్రముకూడ గోదావరిజిల్లాలోనిదే. దీనిని వర్ణించినరీతియు నాతనికీ దేశమందుగల విశేషాభిమానమును బరిచయమును జాటుచున్న దనవచ్చును. కాని కవులు క్షేత్రమాహాత్మ్యమును వర్ణించుచునే యుందురు. అంతమాత్రమున వా రెద్దానిని వర్ణించిన వా రచ్చోటివారని చెప్పవలసినదేనా యను ప్రశ్న బయలుదేరక మానదు. అట్లు చెప్పుట కవకాశము లేదు. కాని యొక్కొకకవుడు స్వదేశమునువిడిచి రాజాదరణముకొఱకై దూర

దేశ మేగి యచ్చట గ్రంథరచన సాగించిన కవి యొకఁడు సహజంబగు స్వదేశాభిమానముచే కథారంగమును స్వీయదేశమున వెలయించి దానిని వర్ణింప దొరకొనుననుటయు నసంభావ్యముకాదు. ఎట్టికవియైనను సామాన్యముగాఁ దనరచనలయందు స్వానుభవమును, స్వాభిమానమును, స్వాభిప్రాయములను గొంతవఱకైనఁ బొందుపఱుపకుండలేఁడు. ఎంత ప్రతిభావంతుఁడైనను సామాన్యప్రాణివలెనే పరిసరముల ప్రభావమునకు లోనుగాకుండునని తలంచుట కవకాశము లేదు. శ్రీనాథుని కాశీఖండ, భీమఖండాది గ్రంథరచనమును జేపట్టఁ బురికొల్పినది స్వీయదేశస్థక్షేత్రమాహాత్మ్యప్రకటనమే యై యుండుననుట యసంభావ్యముకాదు. శ్రీకృష్ణదేవరాయలు తన కథారంగమును శ్రీవిల్లిపుత్తూరుగాఁ జేసెనేకాని యే బెజవాడయో, శ్రీకాకుళమో, సింహాచలమో చేయలేదు. ఆ కథయట్టి దాతఁడేమిచేయఁగలఁడందురా, యా కథను గ్రహించుటలోనే యాతని మనఃప్రవృత్తి బయలుపడుచుండుననియుఁ జెప్పవచ్చును. సర్పవరమును రాధామాధవుఁ డెట్లు వర్ణించినాఁడో కనుఁగొనుఁడు.

“నేదిష్ఠదక్షిణాశా
ప్రాదుర్భూతార్హతుల్యభాగాజలజా
మోదభరితమామారుత
మాదైత్యారాతిహృదయ మలరఁగఁ జేసెన్.
సవిధప్రాచీనమహా
లవణజలధిఘుమఘుమితకలధ్వని కెనయై
సవనాస్తుశ్రౌషణ్ముఖ
వివిధరవం బావనమున వీనులఁ దనిపెన్.

అతినిబిడజలదమాలా
ప్రతిమానక్రతుసముత్థ బంధురధూమ
ప్రతతుల గగనం బాచ్ఛా
దితమయ్యెన్ దద్వనమున దివిజులు పొగడన్.

నేదిష్ఠదక్షిణాశయందు గోదావరీనదీముఖశాఖలలో నొకటగు తుల్యభాగయు, సవిధ ప్రాచీదిక్కున మహాలవణజలధియుఁ గలిగిన సర్పవరక్షేత్రము ప్రస్తుతము కాకినాడకు సమీపమునఁగల సర్పవరగ్రామమేయనుటకు సందేహము లేదు. ఇప్పటికిని శిథిలమై నిలిచియున్న గొప్ప దేవాలయ మాక్షేత్రముయొక్క గొప్పదనమును చాటుచున్నది. మఱియు క్రతుసముత్థబంధుర ధూమప్రతతులతోఁగూడిన యీతని గోదావరీతీరదేశవర్ణనము నన్నపార్యుని వేఁగిదేశ వర్ణనమును దలపించుచున్నది. ఈకారణములచే నీతఁ డిచ్చటివాఁడై యుండునని చెప్పవచ్చును. కాని యొక చిక్కుగలదు. అచ్యుత దేవరాయలయొద్ద మంత్రియై

*"కందాచారము" (Military accounts) వ్రాయుచునుండిన నంజతిమ్మయకు నీతనికి బాంధవ్యమున్నట్లు "అంకిత మొనర్పఁదలఁచినవాఁడ బంధుసంభావన నీకు నిష్టముగ" అను దానినిబట్టి తెలియుచున్నది. నంజతిమ్మయ యెచ్చటి వాఁడో యాతనితో నీనికిఁగల బాంధవ్యమెట్టిదో తెలిసికొనుట కాధార మేమియుఁ గనఁబడకున్నది. కాని బ్రహ్మశ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు వారి మద్రాసు విశ్వవిద్యాల యోపన్యాసములలో, నీ యెల్లయకవిని గూర్చి ప్రశంసించుచు, నీతనిది కడపజిల్లాలో పెన్నానదీ తీరమునను్న చింతలపూఁడి యనియు, నీతని వంశమున నరుసగా నెనిమిది పురుషాంతరముల వఱకు పలువురు కవులుద్భవించిరనియు, నీతనికి నాల్గవ మనుమఁడు సంజీవకవి చంద్రాంగదచరిత్రమును, మూఁడవ మనుమఁడు ఛాయాపతి రాఘవాభ్యుదయమును, ఏఁడవమనుమఁడు మధురవాణీ విలాసమును రచించిరనియు, నీతనివంశము వారిప్పుడు వెంకటగిరి సంస్థానపండితులై కాదంబరి నాంధ్రీకరించుచుండి రనియుఁ జెప్పియున్నారు. ఆయుపన్యాసములందే యీకవి అచ్యుతరాయలవలన "రాధామాధవ" బిరుదమును బడసెననియు, తారక బ్రహ్మయోగమును సలకముతిమ్మయ మంత్రియగు నంజయకుమారుఁడు తిమ్మయకుఁ గృతియొసఁగెననియుఁ దెలిపిరి. ఈకవి తనరాధామాధవమునందే చెప్పికొన్నట్టియు, వెనుకనుదాహరింపఁబడినట్టియు "రాధామాధవమచ్యుతాంకితముగా" నను పద్యమునుబట్టి యాబిరుదము నచ్యుత దేవరాయల వలననుండి కాక శ్రీకృష్ణదేవరాయలవలన నుండియే యీతఁడు పడసెనని స్పష్టమగుచున్నది. మఱియు నంజతిమ్మయ అచ్యుతదేవరాయల మంత్రియౌటయే కాక యాతఁడు సలకముతిమ్మయ మంత్రికంటె భిన్నుఁడు. ఈతఁ డచ్యుతదేవరాయలయొద్ద కందాచార లేఖకుఁడు (Writer of military accounts)ను మంత్రియు నై యుండుటే కాక, వేదశాస్త్ర సర్వ భాషావేత్తయు లిపిజ్ఞుఁడునైన బ్రాహ్మణోత్తముఁడనియు నీక్రింది పద్యమువలనఁ దెలియవచ్చుచున్నది.

"వేద పురాణ శాస్త్రముఖ విద్యలకెల్ల గురుండు, బ్రహ్మవి
ద్యాదృఢబుద్ధి, నేర్పులిపు లన్నియు వ్రాయు సమస్తదేశ భా
షాదు లెఱుంగు స్వామి హితమైన ప్రయోజన మాచరించు నా
నాదిశలం బ్రసిద్ధుఁడగు నంజయతిమ్మనిఁ బోల రెవ్వరున్.

ఈ తిమ్మయయైన నే దేశము వాఁడో నిశ్చయముగాఁ దెలిసినఁగాని, యీతని యెడల "బంధుసంభావన"గల కవియు నెచ్చటి వాఁడో నిశ్చయించుట కవకాశము లేదు. ఒకవేళ నీ బాంధవ్యము సంభావనామాత్రకమే యేమో. పరిచ

* కందాచారము = The native militia; కట్టుబడివాండ్లు, adj, military (C. P. Brown) ఇది హిందుస్థానీపదముగా జెప్పబడినది. 'స్కంధావార' శబ్దభవమైయుండ నోపు.

యాంతి రేకమునుబట్టి బంధు సంభావన యీతనికిఁ గలిగియుండవచ్చును. పేరును బట్టి "నంజతిమ్మరను" కన్నడదేశప్రాంతమువాఁడని తలంపవచ్చును. ఈతనితోడి బాంధవ్యము సంభావ్యమే యైనచో నెల్లనయు నా ప్రాంతమువాఁడని యూహింపుట కవకాశము లేకపోదు. కాని రాధామాధవములోని యీ క్రిందిపద్యమున 'మా శ్రీనాథుఁ' అని చెప్పినదానిని బట్టి యీతఁడు శ్రీనాథునితో సమాన దేశీయుఁడనియుఁ దలంపవచ్చును.

సూనాస్త్రప్రమదామదస్ఫురితవక్షోజాత కాఠిన్యముల్
బూనంజాలు వచోవిలాసముల నేర్పుల్ సూపి కర్ణాటక
క్ష్మానాథేంద్రు సభన్ గవిత్వవిజయోత్సాహంబుఁ గైకొన్న మా
శ్రీనాథున్ గవిసార్వభౌముఁ గొలుతున్ సేవాంజలుల్ గీల్కొనన్.

ఇఁక శ్రీ రామకృష్ణకవిగారు రాధామాధవకవి కేడవమనుమఁడని చెప్పిన "మధురవాణీ విలాస"కర్తయగు వీరరాఘవకవి యింటిపేరు 'చింతలపల్లి' వారు గాని 'చింతలపూఁడి' వారుగాఁ గనఁబడదు. చింతలపల్లి వీరరాఘవకవి రచించిన 'మధురవాణీ విలాసము' ప్రాచ్యలిఖిత పుస్తకాలయమునఁ గలదు. అందు "ఆహా చింతలపల్లి రాఘవకవీ యాధ్యుండవీ వన్నిటన్."

చెంది విస్తరిల్లెఁ జింతలపల్లివా
రనఁ బ్రసిద్ధమై తదన్వయంబు

అనియే కలదుగాని చింతలపూఁడియని లేదు. చంద్రాంగద చరిత్రకారుని యింటిపేరు తెలియదు. చింతలపల్లివారో, చింతలపూఁడివారో. ఛాయాపతి రాఘవాభ్యుదయము లభ్యముకాలేదు. వెంకటగిరి సంస్థానమున పండితులై యున్న చింతలపల్లివారికిని యీ చింతలపూఁడి యెల్లయకును సంబంధము కలదని చెప్పుటకుఁ దగిన హేతువు కలదేమో తెలియదు. చింతలపూఁడిగ్రామము లనేకము లుండుటచే నీతని నివాసస్థలమగు దానినిగూర్చి యిదమిత్థమని నిర్ణయించుట దుర్ఘటమే యగుచున్నది. కావున సాధనాంతరములచే నీతని వాసస్థలము వేఱు దేశమని నిరూపింపఁబడు నంతవఱకు నీతఁడు గోదావరి కృష్ణా మధ్యదేశము వాఁడని వేఁగిదేశీయుఁడని యూహింతము గాక.

ఈతనిరచనలు :—ఈ కవిరచించిన గ్రంథములలో "రాధామాధవ" మనునది యైదాశ్వాసముల ప్రబంధము. ఇది సంస్కృతమున జయదేవకవి రచించిన 'రాధామాధవ' కావ్యము ననుసరించి తెలుగునఁ రచించిన ట్లాకవి చెప్పికొనినాఁడు. సంస్కృతరాధామాధవకృతి కర్త గీతగోవిందమును రచించిన జయదేవ మహాకవియే యై యుండవచ్చును గాని యాకావ్యము లభ్యమగుట లేదు. తెలుఁగు రాధామాధవమున కథ స్వల్పమైనను దానిని విశేష వర్ణనలతోఁ బెంచి

ప్రబంధ ఫక్కి నిరచించి "తనహృత్సౌధమునఁ దోఁచి రాధామాధవము చెప్పరా" యని ప్రోత్సహించిన శ్రీకృష్ణున కంకిత మొసర్చెను.

తారకబ్రహ్మరాజీయము శ్రీరామతారకమంత్రమాహాత్మ్యమునుగూర్చి తెలుపు నైదాశ్వాసముల పద్యకావ్యము.

"యతివరేణ్యుండు నారాయణాశ్రములు మ
హానుభావులు నడివిరి యాగమాంత
పరిచితంబైన తారక బ్రహ్మరాజ
మఖిలసన్మంత్ర తారాఖ్య మైనదాని.
ఆధీరునిగతిఁ దెనుఁగున
రాధామాధవుఁడు సుకవి రంజిలఁజెప్పెన్
వేధోవరముని బుధ గం
గాధర జప్యంబు తారక బ్రహ్మంబున్."

నారాయణాశ్రములు సంస్కృతమునఁ జెప్పిన గ్రంథము నిపుడు లభింప కున్నది. ఇప్పటికి పై పేర్కొనిన సంస్కృతగ్రంథములు రెండును రాధామాధవకవి తెలుఁగు రచనలరూపముననే నిలిచియున్నవని చెప్పవలసియున్నది.

ఇందలి కథ ప్రయాగక్షేత్ర మహిమాభివర్ణనముతోఁ బ్రారంభింపఁబడి నది. అచ్చటనున్న పరాశరమునిశ్రేష్ఠుఁడు వసిష్ఠమహాముని శిష్యుఁడగు హానుదేవు నికి తారకబ్రహ్మమంత్ర ప్రభావముఁ జెప్పుచు, నగస్త్యుఁడు లోపాముద్రం గూడి వింధ్యదాటి దక్షిణదేశయాత్ర సలుపుచు రామేశ్వరంబుచేరి యచ్చటఁ జేరిన వాలఖిల్యాది ఋషిమండలమునకు తారకబ్రహ్మోపదేశంబు చేసినరీతినే తాను నాతని కద్దాని నుపదేశించెను. రెండవ యాశ్వాసమున మహారాష్ట్రదేశ మును ధర్మధ్వజుఁడను రాజు పాలించుచుండ శ్రోత్రియుఁడగు నొక బ్రాహ్మ ణుఁడు తీర్థయాత్రం బోవుచు దారిలో నొక బోయదాని తగులమునఁబడి, దానినిఁ గొనిపోయి కొంతకాలమునకు రాజాస్థానమునఁ బ్రవేశించి యచ్చట పెంపుడు చిలుక కావించు రామనామ సంకీర్తనమును వినుచు నాబోయదాని భర్తచేఁ దెగ నఱుకఁబడి యసువులంబాసిన కారణమున విష్ణులోకముంబడ సెననియునందువలననే యాధర్మధ్వజుని కాలమునుండియు మహారాష్ట్రదేశీయులు రామనామసంకీర్తన పరాయణులై యున్నవారనియుఁ జెప్పఁబడియున్నది. ఈ కథయందీ సందర్భమున బోయదానితోడి పొందును సమర్థించుచుఁ గవి యాబ్రాహ్మణునిచేఁ బలికించిన పలుకులు తారాశశాంక విజయాదిగ్రంథములయందలి శృంగారరసాతిరేకమును జ్ఞాపకము చేయుచున్నవి.

"కోరిన కోలఁదిని వచ్చిన
జారస్త్రీ సంగమంబు సంసారఫలం

బీరీతి సౌఖ్య మెఱుఁగని
వారలె కాదంబ్రద నర్థవాచోయుక్తిన్.

నరకమని చదివి చెప్పిన(యు)
ధరణీపతి దండభయముఁ బగిలించియు మా
న్తురు గాక యధమపురుషులు
హరిహరు లజ్జలె రమింపరా పరసతులన్.

పరనారీ సంభోగము
పరమసుఖం బనుచుఁ గాదె పట్టుకొనియె నా
(వా)సరిజగర్భుఁడు కూఁతురు
తెరలకతల వ్రావుడెఱుఁగఁదలఁపఁగ వెంటన్.

అమరాధీశుఁడు స్వర్గమేలఁడె యహల్యాజారుఁడయ్యున్ శుచి
త్వముతోడం, బరదార సంగమము విద్వాంసుల్ నివారింపుటల్
తమభార్యల్ నియమ(స్థ)లై సతత లీలాహీనులం బాయు దో
సములం దోసమటంచు నేనెఱుఁగనే సందేహ మిందేటికిన్."

ఇట్లు వాదించి బోయవనిత నింటినుండి లేవఁదీసికొని పోయిన బ్రాహ్మణుఁడు రాజాస్థానమున బోయవాని ఖడ్గమున కెరయై యసువులఁ బాయుసమయమునఁ జిలుక పలుకు రామనామశ్రవణము కారణముగా సద్గతిఁజెందెనను కథ మూలముగా రామనామమాహాత్మ్యమిందు వెల్లడింపఁబడినది. కాని సద్గతికిని సత్ప్రవర్తనమునకును నిందు దెలుపఁబడిన సంబంధము మాత్రము విచారణీయమై యున్నది. స్థలములయు, మంత్రములయు మాహాత్మ్యము లిట్టి కథలతోఁగూడినవే యైయుండుట తెలియుచుగాఁ గాననగును. కేవలపతితునికి సద్గతిని గల్పించినఁ గాని యా మంత్రముయొక్కగాని స్థలముయొక్కగాని మాహాత్మ్యము బయలువడదని పూర్వు లట్టికథలను కల్పించి యుందురేమో. లేదా పతితుని పశ్చాత్తాపతీవ్రతా ఫల మట్టి సద్గతిని కల్పించునని వారి యభిప్రాయమా? ఎట్లయినను మాహాత్మ్యములలోఁ గొంతి శృంగారాతిరేకము జారత్వసమర్థనము మొదలగునవి పొడ సూపుచుండుట సామాన్యముగాఁ గాననగును. ఇట్లిచ్చట బ్రాహ్మణుని జారస్త్రీసంగమమును సమర్థింపఁజేసిన కవియే తన గ్రంథాంతరమగు 'విష్ణుమాయా నాటకమున' నింద్రియ నిగ్రహము సామ్యస్వభావము లేక సర్వము దమతోనే యున్నదని విఱ్ఱవీఁగు నహంకారా విష్టచిత్తులగు మహాపురుషులు గూడ నెట్లుపహాస్యముపాలై పోవుదురో చక్కఁగా చూపియున్నాఁడు. ఇందలి శృంగార వర్ణనలు స్వభావపరిశోధనమునకు, ఇంద్రియనిగ్రహ పటుత్వపరీక్షార్థము నుపయోగపడినవే కాని శీలరహితప్రవర్తనను సమర్థించునవిగా లేవు. ఈ గ్రంథమున

ాసన్నివేశము నతి చమత్కారముగాఁ గూర్పఁబడినది. శ్రీనాథుఁడు హారుని ాసములనేర్చి యొక్కచోఁ గూర్చినట్లి యీతఁడును విష్ణునిమహిమాతిశయ ము జాటు విలాసములను గొన్నిటి నేర్చి యిందుఁ గూర్చెను. కాని విశేష ునఁగా హారవిలాసమునందు వలెఁగాక యిం దీతఁడు విష్ణువిలాస కథల టి కొక చక్కని సన్నివేశమును, ప్రణాళికను సమకూర్చెను. ఇది వెనుకటి ు గ్రంథములవలె సంస్కృతమూలమున కనువాదము కాదు. అచ్చ ుటు పురాణాదులఁ బ్రసిద్ధములైయున్న విష్ణుకథలను దెచ్చి గుదిగ్రుచ్చి రచిం స్వతంత్రగ్రంథము. ప్రపంచమంతయు విష్ణుమాయాశక్తి ప్రకల్పిత యు, నద్దానిం దెలియక యహంకర్తృత్వాభిమాన ప్రేరితులై బ్రహ్మాది తలును మాయచే వంచితులై తుదకు పశ్చాత్తాపమునుబొంది యా విష్ణు యకు లోఁబడి యుందురనియు, సత్త్వగుణప్రధానులై యింద్రియ నిగ్రహము జ్ఞానవైరాగ్యములను సాధించినను నహంత్వాభిభూతులుకాక ప్రపన్నులై ాంత భక్తితో నా విష్ణువు నారాధించినవారుగాని యీ విష్ణుమాయ నతి ంచి ప్రపంచతత్త్వమును దెలిసి సంసారచక్రమునుండి విముక్తిఁ బడయలేరని ుటయే యిందు కవి సూచింపఁదలఁచిన పరమార్థము. దీనినే కవి "భాగవత థ పరబ్రహ్మ విద్య" యని చెప్పినాఁడు. ఇట్టి విద్యను పరీక్షిన్నరేంద్రుఁడు బహ్మవలన వినుచు "వేదసిద్ధాంత రహస్య వేదులగు మహామతులును తద్దివ్య న్యయ తేజోరూపంబు తుదిముట్టంగాంచి తదాత్మకంబునం బొందక, పలభోగంబు లనుభవించుచు నల్పసుఖానుసారు లగుచుండుటకుఁ గతంబే ా సంశయవిచ్ఛేదంబుగా నెఱింగింపవే యని" యాతని నడుగుటయు శుక క్షి

తని నైజతత్త్వమగు తేజమిట్టిది
ుతనిగుణము లిట్టి వతనిక్రీడ
ట్టివని నుతింప నెఱుఁగవు వేద వే
ాంతములును నిశ్చయంబుగాను.

ావున నుత్తమ సాత్త్విక
విభవము గలిగి తదధి దేవతయగు నా
విష్ణుని నతినిర్మల
వంబున నిలుపవలయు భక్తినిరూఢిన్.

కీర్తి నిజసాత్త్విక క్రియలతోఁ, నేకాగ్రనిష్ఠన్ మహా
పండై హరిమూర్తి యాత్మనిడు నాధీమంతుఁ డామూర్తి సం
కరం బొప్పఁగ నచ్చునట్ల బ్రతిమ యోజం జెందు చందానఁ దే
రూపంబున ముక్తుఁడై మెలఁగుఁజూ క్షోణీతలాధీశ్వరా.

యని చెప్పి,

చ. "కమలదళాక్షుఁ డింతటికిఁ గారణ మీ వెడగాని యింద్రజా
లము భువనత్రయంబు సకలక్రియలుం దదభీష్టకేళితం
త్రము లరయంగ నాతని మనంబున కెట్టులు దోఁచె నట్లు వి
శ్వము చరియించు నెవ్వరికి శక్యము స్వేచ్ఛభరంబు పొందఁగన్."

అని మహామాయానాటక సూత్రధారుండగు విష్ణుని దివ్యకేళీకృత్యంబ బహువిధ విచిత్ర ప్రహ్లాద కారణంబులగుటను దెల్పి విష్ణుస్వరూపుఁడగు శ్రీకృ మహిమాతిశయమునుగూర్చి ధర్మనందనునకును వ్యాసమహర్షికిని జరిగిన సం ణంబును జెప్పుచుఁ గృష్ణుని విచిత్రకృత్యంబులఁ దడవి వానియాథార్థ్యంబ దెలుపుమని ధర్మజుఁడు వ్యాసు నడిగినట్లును, నీతఁ డాకృష్ణుని ప్రభావంబు వర్ణి యాతని మాయను భేదింప నెవ్వరికి నలవి కాదు. దానం జేసి విష్ణుసాయుజ్యం దుర్లభంబు. అహంకార పరులైనవారు మాయాచక్రంబునందు పరిభ్రమింతు సకలజనులు ప్రతిభా శౌర్య విద్యాప్రభావంబుల నహంకరించు చుంద్రుఁగా ముక్తి వడయనోపరు. అహంకార గ్రంథులై విష్ణుమాయం దిరస్కరించి బ్ర రుద్రాదులు మోసపోయిరి. మేమెంతవారము అని పలికి వారు మోసపో విధమునుగూర్చి చెప్పఁదలఁచిన సందర్భమున, సనకసనందనాదులతోఁగూ శ్రీకృష్ణుని నర్మసచివుఁడగు గోవిందశర్మ కృష్ణునిపంపున ధర్మజుని యాస్థానము వచ్చుటయు, శ్రీకృష్ణుని కేళి వర్తనములు కథలుగాఁ జేసి కృష్ణుని యంతఃపురస్త్రీ వేడుక గల్పించు నా గోవిందశర్మ మూలముగా నావిష్ణు లీలలను ఋషిబృ ముతోఁగూడి ధర్మజుఁడు విన్నట్లును చెప్పి యాగోవిందశర్మ చెప్పినట్లె యా వి లీలలను శుకబ్రహ్మ వివరించి చెప్పెను. తొలుత గోవిందశర్మ స్వీయ వృత్తా మును జెప్పుకొనుచు శ్రీకృష్ణుఁడు తన సతులయెడఁ బ్రవర్తించురీతియు, స భామ యసూయాపరత్వము మొదలుగాఁగల విషయములను దెలిపి, కృష్ణ బహురూపకత్వంబును, ప్రతిమందిర పారిజాత విలసనంబును గారణంబుగా స భామకుఁ గలిగిన కోపమును శాంతింపఁ జేయుటకుగా నాతఁడు "ఇదియంతయ గృష్ణుని మాయావిలాసము. తొల్లి శ్రీమహాలక్ష్మి, ద్రుహిణరుద్రాదులు నీవిభ మాయానాటకంబున భ్రమసితిరిగిరి. ఆ కథలు చెప్పెద" నని సత్యభామ జెప్పినకథల నన్నిటిని మరల ధర్మజునొద్దఁ జెప్పఁ దొడంగెను.

"ఆసాధ్వి చిత్తగించుటఁ
జేసి పవిత్రములు నతివిచిత్రంబులునై
భాసిల్లె విష్ణుమాయో
ల్లాసచరిత్రములు విను మిలాతలనాథా!

శ్రీయుతమై విష్ణుమహా
మాయానాటకము నాఁగ మహిఁ వెలసె, మహీ
నాయక తత్కథలన్నియు
నాయతగతి నొక ప్రబంధమై నాచేతన్."

ఇట్లు గోవిందశర్మయే విష్ణుకథలఁగొన్నిటిని "మాయానాటక" మను నొక ప్రబంధముగా రచించెనని, యాతనిచే ధర్మరాజు నెదుటఁ జెప్పించుట మూలముగా నీ రాధామాధవకవి తా నీప్రబంధమునకు "విష్ణుమాయానాటక" మని పేరు పెట్టుటను సమర్థించుకొనినాఁడు. కథ మాయానాటకమే నైనను, గ్రంథము ప్రబంధమేయని తెల్పుచుఁ దదనుగుణంబుగా రెండవయాశ్వాసమును ప్రబంధ ఫక్కి ననుసరించి, వైకుంఠ పురవర్ణనముతోఁ బ్రారంభించెను. ఈ ప్రబంధమునఁ దొలుత మహాలక్ష్మి విష్ణునితో నెత్తమాడి యందు బామెకుఁ గలిగిన యోటమివలన భర్తపైఁ గోపించివైకుంఠపురమునందలి వైభవమున కంతకుఁదానె కారణమని తలఁచినదగుటచే దాని నుపసంహరించి తుదకు విష్ణునిచే మోసపోయిన తెఱంగును, పిదప బ్రహ్మ తానే జగత్సృష్టికర్తనని గర్వించి మార్కండేయుని హిత బోధను వినక సృష్టికార్యము చాలించి తపస్సు చేయఁబోయి విష్ణుమాయచే మోసపోయిన తెఱంగును, అనంతరము శివుఁడు మన్మథుని సంహరించుటచేఁ దా నింద్రియనిగ్రహము కలవాఁడనని గర్వించి విష్ణుని తన మోహినీరూప మునుజూప బలవంతపెట్టి దానిచే మోసపోయిన విధంబును, నారదుఁడు విష్ణుమా యను దెలిసికొన్నవారు తనకంటె నెవ్వరు లేరను గర్వముచేఁ దానిం దిరస్కరించి స్త్రీరూపమును బొందించిన విష్ణునిచే మోసపోయిన విధంబును దెలుపుకథ లిం దతిచమత్కారముగా వర్ణింపఁబడినవి.

ప్రబంధయుగమున నీకవిస్థానము:—ఇఁక నాంధ్ర వాఙ్మయమునఁ బ్రబంధ యుగ మనఁదగిన యీ కృష్ణరాయయుగమం దెల్లనార్యుని రచన లెట్టిస్థానము నాక్రమించునో యించుక పరిశీలింపవలసియున్నది. భాషాంతరీకరణయుగమునందే నన్నెచోడ తిక్కనాదుల రచనాఫక్కియందు మొలకెత్తిన యాంధ్రప్రబంధబీజము కాలక్రమమున నాంధ్రకవుల స్వీయవ్యక్తిత్వ ప్రకటనోద్యోగముతోపాటు పెరుగుచువచ్చి యనేకవిధములఁ బరిణామమును బొందిఁ యాంధ్ర సామ్రాజ్య ధురంధరుఁడగు కృష్ణదేవరాయల ప్రాపున స్వతంత్రముగ బ్రతుకనేర్చి చెట్టుకట్టి శాఖలఁ దొడుగ నారంభించినది. ఆంధ్రకవుల పురాణేతిహాసభాషాంతరీకరణప్రవణత కాల క్రమమున సన్నగిలుచు శ్రీనాథునికాలమునకు ఖండకావ్య రచనములోనికి దిగి యాంధ్రవ్యక్తిత్వమును వ్యక్తముచేయఁ దొడంగినది. ఖండకావ్యములేయగు నాతని భీమఖండ కాశీఖండాదులు స్వతంత్రగ్రంథములుగనే బయలుదేరినను,

స్కాందపురాణాంతర్గతభాగముల భాషాంతరీకరణము లనునపవాదము వానిని వదలలేదు. దీనిని గ్రహించి యాంధ్రరచనలకు నీయపవాదమును దొలఁగించుటకే శ్రీనాథుఁడు హరవిలాసరచనమును బూని మఱియొకయడుగు ముందుకువేసినాఁడు. ఈహరవిలాస మొకసంస్కృతగ్రంథమునకు భాషాంతరీకరణమని చెప్పవలనుపడదు. సంస్కృతమున నాపేరుగల గ్రంథమే లేదు. అందలి కథలు పురాణాంతర్గతములగుఁ గాక; అక్కడక్కడ కొన్నిభావములు సంస్కృతగ్రంథములనుండి గ్రహింపఁబడినవై యుండుఁగాక; కొన్ని ఘట్టములయందే కాళిదాసు రచనలో భాషాంతరీకరింపఁబడియే యుండుఁగాక; ఎట్లయినను హరవిలాస మనునది నైషధాదులవలెనే యొక సంస్కృతగ్రంథముయొక్క యాంధ్రీకరణము మాత్రము కాదు. ఆయాగ్రంథములందును, వ్యవహారమునందును బ్రసిద్ధములై యున్న శివుని కథలను గొన్నిటి నేర్చి తెచ్చి హరవిలాసమను పేర గుదిగుచ్చినాఁ డీతఁడు. ఇందలి కథలకుఁ బరస్పరసంబంధము అనుక్రమణిక మొదలగునవి లేకపోవుఁగాక; కథలన్నియు శివునిఁగూర్చిన వగుటయే యిందలి ముఖ్యవిశేషము. శివుఁడే యీకథలకన్నిటికి నేకత్వమును సమకూర్చినాఁ డనవలయును. ఏమైనను శ్రీనాథుని యీరచన యాంధ్రవాఙ్మయచరిత్రమున నూతనయుగమును బ్రారంభించిన దనవచ్చును. ఆంధ్రవాఙ్మయసుందరి భాషాంతరీకరణశృంఖలములనుండి తప్పించుకొని స్వేచ్ఛను బడసినదయినది. స్వతంత్రరచనకు నూతనమగు నీయూఁత దొరకఁగానే యాంధ్రకవులు భాషాంతరీకరణపద్ధతిని వదలివేసి పురాణాదులనుండి తమ కభిమానపాత్రములగు కథలను గొన్నిటిని గ్రహించి వానినిఁ దమ స్వీయ కల్పనలతోఁ బెంచి యేదో విధమున గుదిగ్రుచ్చుటకు మొదలిడిరి. శ్రీనాథుఁడు చూపిన త్రోవనే పోయి కృష్ణదేవరాయ లాంధ్రప్రబంధ నిర్మాణమునకు శంకుస్థాపనము చేసినాఁడు. శివకథలా శ్రీనాథునకు రుచింప విష్ణువృత్త మీకృష్ణరాయల నాకర్షించినది. కావున విష్ణుభక్తులకథల నొక ప్రబంధమునఁ జేర్చెను. పెద్దన శ్రోత్రియుఁడు, కర్మఠుఁడు కావున 'మనుసంభవ'ము నాధారముగాఁ జేసికొని కొన్ని పూర్వగాథలను గుదిగ్రుచ్చి గ్రంథమును బెంచినాఁడు. ఈతని వర్ణన నైపుణ్యము, స్వభావ పోషణశక్తి, శైలీలాలిత్యము మొదలగునవి యీతని నాంధ్రకవితాపితామహునిఁ జేసినవి. మొత్తము మీఁద నీతొలిప్రబంధములలో మూలకథ ముక్తసరియగుటయు నవాంతరకథ లల్లిబిల్లి నల్లుకొనుచుండుటయుఁ గారణముగా, మన దృష్టి ప్రధానకథయందు, ప్రధానపురుషులయందు లగ్నము కాకపోయెను. ఈవిషయము నాకాలమునఁ గనిపట్టినవాఁడు ముక్కుతిమ్మనార్యుఁడు. అవాంతరకథలచే చిత్తవిక్షేపము గావింపక యొక్క సరళవిషయము (Simple incident)తోఁ గూడిన చిన్నకథ నొకదానిని గ్రహించి, దానిని చక్కని ప్రబంధముగాఁ దన కల్పనాచాతురిని మెఱయించి ర్చి దిద్ది, వర్ణనలయందుఁ జిక్కక కథావేగముచే మనదృష్టి నాకర్షించు

నట్లొనర్చి, యాకాలమున నొకక్రొత్త యభిరుచిని కల్పించిన వాఁడయినాఁడు. ఆంధ్రప్రబంధలక్షణములన్నియు నీతని గ్రంథమున సరియైన పాళ్లఁబడినవన వచ్చును. అట్టి చక్కని సమ్మేళనము కుదురుటచేతనే దీని కట్టి యపూర్వ రామణీయకము కలిగెను. ఆంధ్రప్రబంధపరిణామ క్రమమున నిదియే యుచ్ఛస్థానమును సూచించుచున్నదని చెప్పవలసియున్నది.

మన యెల్లనార్యుఁడు నీరాయల యాస్థానమున జరుగుచున్న స్వతంత్రాంధ్ర ప్రబంధ నిర్మాణ ప్రయత్నముల నన్నిటిని గమనించుచునే యుండెను. ఇంతకుఁ బూర్వము తానును శ్రీనాథునివలె రాధామాధవాది గ్రంథముల భాషాంతరీ కరణోద్యోగమునే కొనసాగించుచుఁ బెద్దనాదుల మన్ననలనుబడసి రాయలను మెప్పించి యాతనివలన బిరుదమునుగూడఁ బొందియున్నాఁడు. కాని సంస్కృతగ్రంథముల యాంధ్రీకరణముతోఁ దృప్తిఁజెందుకాలము గతించినదనియు, నూతన ప్రబంధయుగము బయలుదేరినదనియు నాతఁడు కనిపట్టెను. శ్రీనాథుని 'హరవిలాస' రచనముకూడ నీతని దృష్టి నాకర్షించినది. హరవిలాసములకంటె విష్ణువిలాసములు మనోహరములు, చిత్తసమ్మోహనములునగు నని యాతఁడు తలంచెను. కానివీనిని గుదిగ్రుచ్చుట యెట్లు? హరవిలాస కథలనన్నిటిని శ్రీనాథుఁడు తానే యేకరువు పెట్టియున్నాఁడు. తాను నట్లే యీ కథల నేకరువుపెట్టుటా? రాయలును, ఆంధ్రకవితా పితామహుఁడును, ఏమిచేసిరని పరిశీలించి యుండును. మనుచరిత్రమునందలి కథలకన్నిటికిని "మనుసంభవము" తోడి సాక్షాత్సంబంధమేమియుఁ గనఁబడలేదు. "ఆముక్తమాల్యద" లోని మూలకథకు నత్యావశ్యకములుగాని యవాంతరగాథలు విశేషముగనే చేరినవి. కాని వీనియందలి యతుకులు కనఁబడకుండఁ జేయుటకు వీరుపడినపాట్లను గమనించెను. విష్ణుని మాయావిలాసకథలకన్నిటికి నొకవిధమగు నేకీభావమును దానును గుదుర్చుకొనవలసియున్నది. ఈసందర్భమున తిమ్మనార్యుని పారిజాతాపహరణ రచన యీతని భావనాశక్తిని ప్రచోదన చేసియుండును. పారిజాతాపహరణకథ కావలికథగా (Sequel) దీని నెత్తుకొనినచో విష్ణువిలాసకథలను దానికి గుదిగ్రుచ్చ వచ్చునని యాతఁడు తలంచెను. సత్యమానినీత్వము, తద్గర్వోపశమనము నాధారముగాఁ జేసికొని యీకథలకు దానితో నైక్యాను సంధానము కలుగఁజేసెను. ఈరెండు భాగములకును నడుమ కొలికిపూస కృష్ణుని నర్మసఖుఁడగు గోవిందశర్మ. కృష్ణుని మాయాకేళీరూప కథాసూత్రముచే నీ హారము నుసంబద్ధంబైనది. ఈవిష్ణుమాయాకేళీవర్ణనమునకుఁ దొలిరంగము సత్యాదేవి సముఖము. ఆమె కీతఁడా కథాహారమును నొసంగి మనఃప్రసాదంబుఁ గలుగఁజేసి యామెవలన పారిజాత మాలికను బహుమానముగాఁ బడసెను. ఈ కథావర్ణనమునకు రెండవ రంగము

ధర్మరాజసభ. సత్యాదేవి యెదుట నీతఁడు వర్ణించిన కథలే యొకప్రబంధమయి విష్ణుమాయానాటకమునాఁగ మహి వెలసినవి. తాను రచింపఁదలఁచిన ప్రబంధము నందు వస్త్వైక్యము సమకూరుచునను తలంపుతో రాధామాధవ కవి గోవిందశర్మ చేతనే విష్ణుమాయానాటకమను ప్రబంధము నొకదానిని రచింపఁజేసి దానిని ధర్మజు సభలో నేకరువుపెట్టించిన ట్లగపడుచునది. ఈ ప్రబంధరూప నాటక మునకుఁ బూర్వరంగమును గల్పించుటలోనే యెల్లనార్యుని ప్రతిభావిశేషము వెల్లడియగుచున్నది. "అనన్య దైవసామాన్య తేజోవిలాసంబుల వెలయు విష్ణుండె పరమపురుషుండని యుపనిషన్మర్మంబులవలనఁ దెలిసిన మహాత్ములును లోకం బులం బ్రవర్తించు టుడిగి తద్దివ్యవిష్ణుధ్యేయతేజోరూపంబు తుదిముట్టం గాంచి తదాత్మకంబునుం బొందక త్రివర్గ ఫలభోగంబు లనుభవించు సల్పసుఖానుసారు లగుచుండుటకుఁ గతంబేమియో సంశయవిచ్ఛేదంబుగా నెఱింగింపవే" యని పరీక్షిన్నరేంద్రుండు శుక బ్రహ్మనడిగిన ప్రశ్నకు సమాధానమే యీ ప్రబంధ వస్తువు. అనఁగా నీ వుపనిషన్మర్మంబుఁ దెలిసినవాఁడవుగదా యీ తేజోరూపా త్మకుండవుగాక యిట్లుండ నేలయని శుకునిఁ బరీక్షి త్తడిగినట్లయినది. దాని కాతఁడు బదులుచెప్పుచు వ్యాసప్రశంస కొంత చేసినాఁడు. ఆతఁడు చెప్పిన సమాధాన మిది! శ్రోతు లనంతములు.

'అం దొక పరమాణ్వంశము
నందైన సకృత్స్పష్టముగఁ దదర్థముఁ దెలియం
బొందుపడదు వ్యాసమహా
ర్షీంద్రప్రముఖులకునైన, నృపకులతిలకా.'

అని చెప్పి విష్ణు మాయాతిశయమును వర్ణించి లక్ష్మీబ్రహ్మరుద్రాదులే యాతనిమాయ నతిక్రమింపలేక పోయిరని తత్కథోపక్రమణము చేయుచు నాతని తాతయగు ధర్మరాజు సభకు నాతనితోపాటు మనలను గొనిపోయెను. అచ్చట నీప్రశ్నయే మరల బయలుదేరినది. వ్యాసుఁడు ప్రత్యక్షముగ సభలోఁ గూర్చుండియున్నాఁడు. ధర్మజునకు నీసందేహమే పొడమినది. 'మాయావేషధారియై జగంబులు నడుపుచుండు నాతని విలసనంబుగానలేక భ్రమసి తిరుగు తనబోంట్లు ముక్తినడయఁ జాలరుగాక; విజ్ఞానదృష్టి నతని మొదలితేజంబుఁ దెలిసి కృతకృత్యు లైన వ్యాసాదులును దత్పరమసాయుజ్యముంబొందక యుండుటకుఁ గారణంబేమి' యని. దానికి వ్యాసుఁ డిట్లు బదులు చెప్పెను "విష్ణుని మాయాతిమిరంబు జగం బులన్నియుఁ గప్పి సకలజనుల నజ్ఞానాంధులఁ గావించును. ఆతనియందు భక్తి యెక్కించిన పరమభాగవతులకుఁ దక్క నితరుల కద్దాని భేదింప నలవి కాదు. అహం కార గ్రంథులై విష్ణుమాయం దిరస్కరించి బ్రహ్మరుద్రాదులే మోసపోయిరి.

మేమెంతవారము." అని వారు మోసపోయినరీతినిఁ దెల్పుకథలను జెప్పనున్న సమయమున హఠాత్తుగా నాకాశమున నొక దివ్యతేజస్సు పొడ సూపుటయు, నంతఁ గృష్ణుని నర్మసఖుఁడగు గోవిందశర్మ మునిబృందముతోఁగూడి ద్వారకనుండి కృష్ణునిపంపున నాధర్మజుని సభ కేతెంచుటయు, వ్యాసుఁడు ధర్మజుని సభయందు విష్ణులీలా కథలను జెప్పనున్న సమయంబుననే ద్వారకలో ముని బృందముకూడ నాకథలను వినఁ గుతూహలులై యుండుట తటస్థించుటం జేసి, కృష్ణుఁ డీవిషయమును గనిపట్టి యేకక్రియచే నర్థద్వయమును సాధింప నెంచి, ముఖ్యముగాఁ దానై చెప్పుటగాని, తనయెదుట నవి చెప్పఁబడుటగాని వారించుటకుఁ గాఁబోలు వారి నందఱిని నర్మసఖునితో నిచ్చటికిఁ బంపుటయుఁ దటస్థింపగా నా గోవిందశర్మ స్వీయవృత్తాంతముతోఁ బ్రారంభించి దానిమూలముగా విష్ణుమాయా కథలను జెప్పుటకు వ్యాసాదుల కంటెఁ దనకెక్కుడు యోగ్యత కలదని వ్యక్తము చేయుచుఁ దన ప్రబంధమును వినుపింప మొదలిడునట్లు చేసి యీసమయంబున నీకవి ధర్మనందన సభాసదుల చిత్తంబులు వలెనే మన చిత్తంబులు నాశ్చర్య కౌతూహలంబులచేఁ దహతహలాడుచుండునట్లుచేసెను. వ్యాసుఁడే యాకథలను జెప్పనున్న సమయమున గోవిందశర్మాగమన రూపమగు నవాంతరగాథ నొకదానినిఁ దెచ్చిపెట్టి యీకవి యీసందర్భమునఁ జదువరులకు గాఢమైన చిత్తవ్యాక్షేపమును (Mental suspense) గల్పించినాఁడు. ఈ నూతనగాథ యీ కథాసన్నివేశమునకు వింత సొంపు నాపాదించినది. వ్యాసునికంటెను కృష్ణుని నర్మసఖుఁడును సహచరుఁడునగు గోవిందశర్మ యాతని వింతచర్యలనుగూర్చి చెప్పుట కెంతయు నర్హుఁడుగదా. మఱియు నీతని మూలముగా బయలువడిన పారిజాతమాలికా వృత్తాంతము కృష్ణుని యంతఃపుర చర్యలను, ఆతని మాయావిలాసముల, వెలిపుచ్చుచు లక్ష్మి బ్రహ్మరుద్ర నారదులనుగూడ నా యారూపముల మోసపుచ్చిన మాయానాటక సూత్రధారుఁ డిప్పు డీకృష్ణరూపముననున్న పరమాత్ముఁడే సుమీ యని ధర్మజాదులకు నచ్చఁజెప్పుటలోఁ బ్రకృతోపయోగముగలదికూడ నైనది.

కథాకథనమున నిట్టి చిత్తవ్యాక్షేపమును గల్పించుటలో నీకవి కసాధారణప్రజ్ఞ కలదు. లక్ష్మిదేవి మాయాలక్ష్మి తపఃప్రకారమును జూచి వెఱఁగందు పట్టునను, ఆకాశవాణి చండదమనుని కథ చెప్పునప్పుడునుగూడ నిట్టి చిత్తవ్యాక్షేపమును గల్పించి యద్భుతరీతిని మన కౌతూహలమును బురికొలుపుచున్నాఁడు. ఇట్లీకథల కత్యద్భుతమగు నూతన సన్నివేశమును గల్పించుటచేతను, వర్ణనాంశములను విశేషముగఁ బెంచి కథావేగము కుంటుపడునట్లు చేయక దాని కనువుగ సహజధారాళము మృదుమధురము నగు సరళశైలిలో నీ గ్రంథమును రచించుటచేతను ఈకవి యాకాలపు ప్రబంధరచనా పద్ధతిలో నొక క్రొత్తత్రోవఁ దీసినాఁడని చెప్పవలసియున్నది. మఱియు ననవసర శబ్దాడంబరము

పొంతఁబోక, పాండిత్యప్రకర్షమునాటు దీర్ఘసమాస గూఢాలంకార కల్పనాదుల యందు విశేష దృష్టి నిడక చమత్కార సన్నివేశములతోఁ గూడిన కథాసందర్భములచేఁ జదువరుల కౌతూహలము ననవరతముఁ బురికొల్పుచు సహజగంభీరమగు శైలిని రచించుటలో నీతఁడు పింగళి సూరనార్యునికి దారి జూపిన వాఁ డనవచ్చును.

రచనాపద్ధతి విషయమున శ్రీనాథుని హరవిలాసము, తిమ్మనార్యుని పారిజాతాపహరణముఁ గొంతవఱకీతనిని ప్రోత్సహించి యుండునని తలంపఁదగి యున్నట్లు, ప్రబంధ వస్తుసంగ్రహణ విషయమున భాగవతము—ప్రాయశః పోతన కృతము—ఈతనికిఁ గొంత సాయపడినదని తలంపవచ్చును. ప్రధానవస్తువగు విష్ణులీలాగాథలనన్నిటిని గుదిగ్రుచ్చు విషయమున పారిజాతాపహరణ కథాసందర్భ మీతని కుపచరించినది. ఇఁక నీప్రబంధవస్తు వంతయుఁగూడ భాగవత కథకుఁ దరువాయికథ యనఁదగునని చెప్పుటకుఁగల కారణ మిది. శుకయోగివలన నచ్యుతక్రీడల నన్నిటిని వినిన తరువాత నాతనికిఁ గలిగిన సందేహముతోడను, దన్మూలకమగు ప్రశ్నతోడను ఈ గ్రంథము ప్రారంభమగుచున్నది.

"భాగవతముఖ్యుఁడగు శుకబ్రహ్మచేత
భాగవతసత్కథాపరబ్రహ్మ విద్య
నెలమి వినుచు బరీక్షిన్నరేంద్ర చంద్రుఁ
డచ్యుతక్రీడ లాత్మ కింపారఁ బలికె."

విష్ణుండు పరమపురుషుండని యుపనిషన్మర్మంబులవలనఁ దెలిసిన మహామతులును సర్గస్థితి ప్రళయ వికారకలితంబులగు లోకంబులం బ్రవర్తించుటుడిగి తదాత్మకంబుఁ బొందక త్రివర్గఫల భోగంబు లనుభవించుచు నల్పసుఖాను సారులగుచుండుటకుఁ గతంబేమి యని యాప్రశ్న. ఆ భాగవతమునందలి పరీక్షిత్తున కీసందేహము కలిగినదో లేదో కాని, మనయెల్లనార్యుని కిట్టి సందేహము కలిగి యుండును. తన్నివారణోపాయాన్వేషణ కారణముననే యీతఁడీవిష్ణుమాయా నాటకరచనము నారంభించి యుండునని యూహింపనగును. దీని కొక విధముగ సమాధానము మొదటనే చెప్పినాఁడు.

సాత్త్వికధీవిభవము గలిగి
"యేకాగ్రనిష్ఠ మహా

ధీరుండై హరిమూర్తి నాత్మనిడు నాధీమంతుఁ డామూర్తి సం
స్కారం బొప్పఁగ నచ్చునట్ల ప్రతిమ యోజం జెందు చందానఁ దే
జోరూపంబున ముక్తుఁడై వెలుఁగును." అని.

ఏ యచ్చులోఁ బోసినవస్తు వారూపమును జెందినట్లు హరిమూర్తి నేకాగ్ర నిష్ఠతో ధ్యానముచేసినవాఁ డాతనిరూపమునే చెందును."యాదృశీ భావనా యస్య సిద్ధి ర్భవతి తా దృశీ" యనున్యాయంబున ధ్యేయవస్తు స్వరూపమునుబట్టి యొవని ముక్తి వానిచేతులోనే యున్నదని దీనివలన సూచించుచున్న ట్లున్నాఁడు. అట్టివాఁడు ముక్తుఁడై తేజోరూపంబున వెలుఁగునట. అనఁగా నాధ్యేయస్వరూపుఁడగు హరియు తేజస్స్వరూపుఁడేయని భావము కాఁబోలును. దీనినిఁబట్టి ముక్తియనునది స్వయం సంపాద్యమేగాని యొకరి కరుణాధీనము కాదన్న ట్లగపడుచున్నది. కాని యిట్టిమతి కలుగుట దుర్లభమఁట; కలిగినను వైష్ణవులకే కలుగునఁట.

"అంత సాత్త్విక క్రియయు నంతనిశ్చల
సూక్ష్మదృష్టియును విశుద్ధమతియు
సంభవించు మానసం బన్య మతముల
వాలకున్న పరమవైష్ణవులకు."

అట్టిమనంబు పరమ వైష్ణవులకువలెనే పరమ శైవులకును సంభవింపనే సంభవింపదు కాఁబోలును. ఇచ్చట నిట్లుచెప్పినను కవియొక్క నిరూఢాభిప్రాయము శివకేశవులకు భేదములేదనియే మార్కండేయుని కథాసందర్భమువలనఁ దెలియ వచ్చుచున్నది. పరమ శివభక్తుఁడగు మార్కండేయుఁడు విష్ణుగర్భమునఁ బ్రవేశించి యచ్చటి భువనంబులఁ గ్రుమ్మరుచు శివునికొఱకే వెదుకసాఁగెను. అచ్చట శివునిఁ జూచి మ్రొక్కి యీవలకు వచ్చినపిదప విష్ణువు 'మునీంద్రా, చంద్రశేఖరుం జూచితివే'యని యడిగి 'నీవు వీరశైవుండవు నాయంశభేదంబగు శివునియందు భక్తి సలుపు మది మదీయ హితప్రవర్తనం'బని కరుణించిన ట్లీకవి తెలిపియున్నాఁడు. సర్వవాంఛలను విడిచి కేవల మోక్షమునే కోరుచు నత్యంతతీవ్రతపంబుసల్పిన చండదమునునికే విష్ణుమాయకు లోఁబడి యాతని యనుగ్రహము కలిగినపిదపఁగాని మోక్ష మబ్బినదికాదఁట. అనఁగా మోక్ష మొకనియనుగ్రహమువలనఁగాని కలుగు నదికాదని చెప్పినట్లయినది. కావుననే కవి యిట్లు చెప్పినాడు:

"కమలదళాక్షుఁ డింతటికిఁ గారణ మా వెడగాని యింద్రజా
లము భువనత్రయంబు సకలక్రియలుం దదభీష్టకేళి తం
త్రము లరయంగ నాతనిమనంబున కెట్టులు దోఁచె నట్ల వి
శ్వము జరియించు నెవ్వరికి శక్యము స్వేచ్ఛభరంబు నొందఁగన్.'

ఇట్లు మోక్షమనునది స్వీయముగ సంపాదింపఁదగినదా, యొకరిచేఁ గటాక్షింపఁదగినదా యనువిషయమును సమన్వయించుటకే యాతఁడు తంటాలుపడినట్లున్నది. ఎట్లయినను సకృత్స్నముగ "తదర్థము తెలియం బొందుపడదు" అనునదియే యీ కవి స్వీయాభిప్రాయమేమో ? "మీవంటివారుకూడ నేల తదాత్మకంబునుం బొందలే"దను ప్రశ్నకు వారుచెప్పిన ప్రత్యుత్తరమునుబట్టి శుకుఁడు, వ్యాసుఁడునుగూడ తాదాత్మ్యమునుబొంది తేజోరూపంబగు ముక్తిని బడయఁగలిగినవారు గాలేదనియే తెలియవచ్చుచున్నది. దీనినిఁ బట్టి సృష్టితత్త్వము మాయాతత్త్వమును మహామునులని పేరుపెట్టుకొనిన వారికినిగూడ నెఱుకపడలేదనియు, వ్యాసునివలెనే యెవరికిఁ దోఁచినట్లు వారు తెలుపుచుందురనియు, నాకారణముచేతనే నీలోకమున ననేకమతములు బయలుదేరినవనియు, నీజగన్నాటక సూత్రధారుఁడందలిపాత్రల నెటులాడించిన నటులాడవలసినదే కాని స్వేచ్ఛఁ జరింప నెవ్వరికిఁ శక్యముకాదనియు మనకు వ్యక్తపఱచుటయే యీ కవి ముఖ్యాభిప్రాయముగాఁ గనఁబడుచున్నది. ఇది "మమ మాయా దురత్యయా" యను గీతావాక్యానుసారంబై యున్నదనుటకు సందేహము లేదు. దీనికి పరిహారముకూడ నచ్చటనే చెప్పఁబడియున్నదిగదా. "మామేవ యే ప్రపద్యంతే మాయా మేతాం తరంతి తే. అని. దీనినిబట్టి కర్మవాదమున కిందు తావు లేనట్లగపడును. నిశ్చలమగు నేకాంత భక్తితో విష్ణువునే పూజించిన పుండరీక మహామునికిని, ఏకావధాన పరమ యోగాధీన మానసుండై బ్రహ్మరుద్రాదులకుఁగూడ నందరాని ముక్తిని బడసి నిరుపమానానందము నొందుదుననియున్న చండదమునునకును విష్ణువు తనమాయను జూపిగాని ముక్తినీయనని పంతంబుపట్టి వారిని దనమాయలోఁ బడవేసెనఁట. పుండరీకుఁడు జగమంతయు మాయాకల్పితమను నారదుని మాటలను విని సంశయగ్రస్తుఁడై మాయను శంకించి దానిని తనకుఁ జూపవలయునని కోరినవాఁడగుటచే నాసంశయమును దీర్చుటకుఁగా విష్ణు వాతనికిఁ దనమాయనుఁ జూపెఁగాక. చండదమునుఁ డొల్లనన్నను "నాతనియుల్లంబు రాజ్యసంపదల వెల్లి గొలిపి, యావల మోక్షమిత్తునని దివ్యచిత్తంబునఁ దలంప"నేటికో ? కేవల సాత్త్వికవృత్తిం బ్రపన్నుఁడుగాక, విష్ణుమాయం బడక ముక్తివడయుదునని తపం బొనర్ప నేలయని పరమపురుషునికిని అలుక వొడమెను గాఁబోలు. ఆతఁడు దయామయుండే ! ఇట్లు ప్రతిజ్ఞ వట్టించుటయు నాతఁడాడించిన యాటయే యేమో ? స్వేచ్ఛ జరింప నెవ్వరికి నశక్యంబని శుకుఁడు చెప్పియే యున్నాఁడుగదా! మఱియు నీతఁడు తొలుత రాజ్యసుఖం బనుభవింపవలయునని తలంచెఁగాక. పిదప సనకుని బోధనంబున నది వాంఛింపఁ దగినది కాదని తెలిసికొని, దానినుండి చిత్తవృత్తిని సంపూర్ణముగా మరల్చి మోక్షమునే కోరి ఘోరతపం బొనర్చినను దొలుత నొకసారి రాజ్యభోగ కాంక్ష గలిగినమాత్రముననే యాతనికిఁ గర్మఫలం బనుభవింపక తీరనిదై

యేర్పడినదని చెప్పుదురుగాక. కాని భావమాత్రము చేతనే యనుభవించి తీర వలసిన కర్మఫల మేర్పడుచుండ నాభావముచేతనే దానిని వెంటనే తిరస్కరించి పశ్చాత్తాపమునుబొంది, పూర్వముకంటెఁ దీవ్రంబగు నేకాగ్రబుద్ధితో మోక్షము కొఱకు ఘోరతపంబు సలిపినపుడు దామోక్షము తనంతన యాతనికి లభింపఁ గూడదా ? మొత్తముమీఁద కర్మవాదమునకును ప్రపత్తికిని సంబంధము కుదుర్చుటలో నీచిక్కు లేర్పడుచున్నట్లున్నవి. విష్ణుభక్తులలో నుత్తమ భక్తుఁడగు నారదునికిఁగూడ నీకర్మబాధ తప్పినదికాదు. ఈతఁడు బ్రహ్మరుద్రాదు లెట్లు మోసపోయిరో ప్రత్యక్షముగఁ జూచినవాఁడును, విష్ణుమాయలన్నిటినిఁ దటస్థుఁడై పరికించుచున్నవాఁడును గావున మాయామోహితుఁడు గాకుండు ననుటలో నాశ్చర్యము లేదు. కాని మాయామోహితుఁడనుగానని యాతఁడు విష్ణునొద్దఁజెప్పుకొనిన తోడనే యాతనికిఁ "బురాకృత కర్మశేషం బనుభవింపఁ గారణంబు గలిగె"నఁట. ఆకర్మశేషం బనుభవించుటకుఁగా "మోహామగ్నంబులైన బ్రహ్మాండ మండలంబులలోనఁ దానొక్కరుండును గులాల కీటకంబునుంబోలె భవపంకంబునం బొరయక ప్రవర్తించు" నట్టి యాతఁడును మాయాప్రేరితుఁడై మహీమండలంబున గోదావరీతీరంబునందలి సర్వవరగ్రామమునకు రావలసివచ్చినది. భవపంకంబునం బొరయుని యీతని మోసపుచ్చి హఠాత్ప్రాప్తంబైన యాకర్మఫలముఁ గుడుపుటకుఁగా విష్ణువు తాపసవేషమును ధరించి వైకుంఠమునుండి యాయూరికి దిగవలసివచ్చినది. ఈకారణముచే నాసర్వవరగ్రామముమాత్రము ముక్తిక్షేత్రమై యప్పటినుండి యిప్పటికిని వెలుఁగొందుచున్నది.

మూఁడవ యాశ్వాసమునందలి మార్కండేయుఁ డహంకారావిష్టుండగు బ్రహ్మకు విష్ణుప్రభావమును జెప్పి యాతనిఁ బ్రబోధించు సందర్భమునకుఁగూడ భాగవతములోని ద్వాదశ స్కంధమునందలి మార్కండేయుని వృత్తాంతమే దారిచూపి యుండవచ్చును. ఈ కథయు నేపురాణమునందైన దెలుపఁబడి యుండె నేమో తెలియరాదు. కాని యిం దీకథయొక్క యెత్తుగడనుబట్టి భాగవతకథ యీతని మనము నంటియుండెనని తలంపఁదగియున్నది. "లోకంబులు కల్పాంత సమయంబునం గబంధమయంబులయి యంధకార బంధురంబులయి యున్నయెడ నేకాకియయి చరించుచు బాలార్క కోటి తేజుండయిన బాలుని హృదయంబు ప్రవేశించి యనేకసహస్ర వత్సరంబులు దిరిగి వటపత్రశాయియయిన యబ్బాలునిఁ గ్రమ్మఱఁగనిమె"నను భాగవతవచన మిచ్చట మార్కండేయుఁడు బ్రహ్మతోఁ బలికిన యీపలుకులఁ దలఁపించుచున్నది.

"నిన్నగాదు మొన్న నీవు జనించుట
నిపుడు సంభవించె నీజగంబు

నీవు పుట్టకమున్ను మున్నీటిమీఁద
బాలవటపల్లవంబున బాలమూర్తి
నొంటి బవళించి హరి దివ్యయోగలీలఁ
దన్నుఁదా నాత్మ భావించు చున్నవేళ."

నేనొక్కరుండ నీటిలోనఁ దోడెవ్వరులేక యెల్లెడలఁ జీకాకుపడుచు నీఁదుచు మునుగుచుఁ గ్రుమ్మరుచు నొక్కవలన విపుల మాయాచరిష్ణుఁ విష్ణుఁగని మిన్నుమోచియున్న యమ్మున్నీటిమీఁదఁ దేలియాడు నాముద్దుగద్దరి బాలుం డెవ్వఁడో యని తలంచి డాయంబోయి .. ..నోఁటుదెఱచిన నేను గిరి గుహా గర్భంబునుంబోని తదభ్యంతరంబుఁ బ్రవేశించి కైలాస వాసుండగు నిందు ధరుని దర్శించి."

బోయదాని తగులమునఁబడిన నైష్ఠికుఁడగు బ్రాహ్మణుని కథ యీగ్రంథ మున నేకాక యీతని తారకబ్రహ్మరాజీయమునను గూడఁ గానవచ్చుచున్నది. ఇది యీతని కంతయాదరపాత్రం బెట్లయ్యెనో తెలియదు. బోయవనితయొక్కయు, బోయకుటుంబముతో గోదావరీతీరమునకు బయలుదేరిన పుండరీకునియొక్కయు వర్ణన మతిస్వాభావికమయి యొప్పుచున్నది.

లక్ష్మీనారాయణులు శివపార్వతులను గౌరవించిన విధముఁజూడ రాయల యాస్థానమునందలి రాజమర్యాదలను జూచి కవి యట్లు వర్ణించెనాయని తోఁపక మానదు. "పసిఁడికంబాలువేయింట బాగుమీఱి మరకతోపల సోపానమార్గ మిడిన, పెద్దమొగసాలమేడ సంప్రీతిఁగాంచి," శివుఁడును పార్వతియు వాహనము డిగ్గుటయు, నది విని నారాయణుండు నెదురుగఁ జనుదెంచెనఁట. అప్పుడు

"హరి యంతఃపురినుండి వచ్చుటయు నయ్యోసేవకై యున్నవా
రురువేగంబున వామదేవ శుకముఖ్యుల్ చేరి కాళాంజి యొ
క్కరుఁ డొక్కం డడపం బొకండు నిజఖడ్గంబు న్వహింపంగ నొ
క్కరుఁ డొప్పారఁగఁ బట్టె నుజ్వలతి ముక్తాచ్ఛత్ర మగ్రంబునన్."

రాయల యాస్థానమున జరుగు మర్యాదలను అనఁగా నాతఁడు కదలుట తోడనే యయ్యోసేవకై యున్నవా రా తనివెంట కాళాంజి, అడపము, ఖడ్గము, ఛత్రము మొదలగు వానిని బట్టుకొని నడచు నాచారమును వైకుంఠంబున శ్రీకృష్ణునికిఁగూడ నీకవి తగిలించియున్నాఁడు. శివుఁడు నారాయణమూర్తి హజారము నొద్దకుఁ బోవునప్పుడు కవిచే వర్ణింపఁబడిన "పసిఁడికంబాలు వేయింట బాగుమీఱి మరకతోపల సోపాన మార్గమిడిన, పెద్ద మొగసాలమేడ"యు రాయల నగరు యొక్క ప్రతిబింబమే యైయుండవచ్చును. కవులు తమ జీవితములందలి యనుభవ విశేషములను దమగ్రంథములయందు దొక్కొకప్పుడు చొనుపుచుందురనుట కిది

యొకనిదర్శనముగా గ్రహింపవచ్చును. బాహ్యవృత్తమును వర్ణించుకవి (Objective poet) యైనను దన దేశకాల స్థితులను స్వానుభవమును మీఱఁ గలఁడనుట యసంభవము గదా!

ఈ యాశ్వాసమునఁ బూబంతి యాడుచున్న మోహినీకాంతా వర్ణనము భాగవతమందలి పోతన వర్ణనమును దలఁపించుచున్నది. "ఎలదీగెలు గప్పిన పొన్ననీడ నున్నెక్కిన రత్నవేది నొక యిక్కువఁ జెంపెసలార వేడుకన్."

సీ. "పయ్యెద దిగజాఱఁ బసిఁడి చాయలు దేరు
చనుదోయి ముత్యాలసరము వెలుఁగ
బహుతాడనాయాసభార జాతస్వేద
కణములు గండభాగముల నురల
ననుగతదృష్టి సంపాతితోఁడ సౌరభా
గతమత్తమధుపసంఘములు చెలఁగ
గ్రహణమోక్షణవేళ ఘళఘళత్కారపద్మ
మణికాచకంకణ రణన మెసఁగఁ

తే. కంపితోత్కటకటిభార కల్పభూజ
పుష్పములు రాలి దిశలఁ బుష్పాళ్లు చెదరఁ
గ్రీడమై తానె పూబంతి యాడుచున్న
యవ్విలాసినిఁ గనియెఁ జంద్రార్థమౌళి."

ఈ విలాసినిని పోతన యెట్లు వర్ణించినాఁడో చూతముగాక:

సీ. ఒక యెల దోఁటలో నొకవీథి నొకనీడఁ
గుచకుంభములమీఁదఁ గొంగు వెలఁగఁ
గబరికాబంధంబు గంపింప నుడుటిపైఁ
జికురజాలంబులు సిక్కువడఁగ
ననుమానమై మధ్య మల్లాడఁ జెక్కులఁ
గర్ణకుండలకాంతి గంతు లిడఁగ
నారోహభరమున నడుగులు దడఁబడ
దృగ్దీప్తి సంఘంబు దిశలఁ గప్ప

తే. వామకరమున జాఱిన వలువఁబట్టి
కనకనూపుర యుగళంబు ఘల్లనంగఁ
గంకణంబులఝుణఝుణత్కార మెసఁగ
బంతిచేనాడు ప్రాయంపుటింతిఁ గనియె."

భాగవత కథానుసారముగనే శివుడు విష్ణుని మోహినీరూపముచే మోహితుడై పట్టంజూచి వంచితుం డయ్యెనని చెప్పెనే కాని స్కాందపురాణాదులలోని కథ ననుసరించి కుమారోత్పత్తి గలిగిన ట్లీతడు చెప్పియుండలేదు. శివునికి జగన్మోహిని యందు శాస్తయను కుమారుడు గలిగినట్లు స్కాందపురాణమువలనం దెలియ వచ్చుచున్నది. ఈ 'శాస్త' నే దక్షిణదేశమున తమిళగ్రంథములు 'సాత్తన్' అని పేర్కొనుచున్నవి. తెలుగుదేశమున గ్రామీణులచేం బూజింపబడుచుండు 'పోతరాజు' అను దైవ మీశివమోహినుల పుత్త్రుడను వాడుకగలదు. ఈ శాస్త యొక్క శిలావిగ్రహము లాతడు ముక్కున వ్రేలు పెట్టుకొని నిలబడియుండినట్లుగాం జెక్కంబడినదట. శాస్త శాసించువాడగుటచే, ననంగా జనులను దుష్ప్రవర్తనమునుండి తొలంగించి సన్మార్గమునం బ్రవర్తింప శాసించువాం డగుటచే ముక్కున వ్రేలుపెట్టుకొని యదలించుచున్నాడను నభిప్రాయమును సూచించుటకుం గా నట్లు చెక్కంబడియుండును. దీనినిగూర్చి యొక చిన్నకథకూడం జెప్పుదురు. ఒకనాడు శిష్యులతోడం బోవుచున్న యప్పయదీక్షితుల కిట్లు ముక్కున వ్రేలుపెట్టికొనియున్న శాస్తవిగ్రహ మొకటి కంటంబడంగా నీతం డిట్లు ముక్కున వ్రేలిడుటకుం గారణమేమి యని యనుచరు లడిగినట్లును, 'నే నా కారణముం జెప్పి యా ముక్కుమీంది వ్రేలు తీయించి వేయుదు'నని చెప్పి యా విగ్రహమును చెంతకుం బోయి.

"అంబేతి లక్ష్మీపతి మాహ్వయామి
పత్న్యాః పితు ర్మాతర ఏవ సర్వాః
కథంను లక్ష్మీ మితి చింతయంతం
శాస్తార మీడే సకలార్థసిద్ధ్యై."

అను పద్యమును జదివినతోడనే నావిగ్రహ రూపమునసున్న శాస్త ముక్కుపైనున్న వ్రేలు తీసివేసెనంట! మొత్తముమీంద శివమోహినుల కొక పుత్త్రుడు కలిగినట్లు తెలుపుగాథల ననుసరింపకుండుటచే నీతడు భాగవతకథనే యనుసరించి రచించినాడని నిశ్చయింపం దగియున్నది.

ఇంక పంచమాశ్వాసము నందలి నారదుడు విష్ణుమూర్తిచే వంచింపబడి స్త్రీరూపమును బొందుటను గూర్చిన కథకు భాగవతమున నాధారమేమియుం గానంబడదు. కాని వ్యాసరచితమే యగు దేవీభాగవతమున నారదుని గూర్చిన కథలు కొన్ని కలవు. వానిలో నీకథయుం గలదు. భాగవతమున నొకనాడు వ్యాసుడు విచారగ్రస్తుడై కూరుచుండియుండ, నారదుం డాతనియొద్దకువచ్చి ప్రపంచము తాను దేవ మాయామయమని చెప్పి, యాతనిలీలా విలాసములను వర్ణింపుమని ప్రార్థింపంగా నాతఁడద్దానిని రచించినట్లు కలదు.

దేవీభాగవతమునఁగూడ నిట్లే వ్యాసుఁడు విచారగ్రస్తుఁడై కూర్చుండి యుండ నారదుఁ డాతనియొద్ద కేతెంచి తన పూర్వజన్మవృత్తాంతమునుగూర్చి చెప్పినసందర్భమే కలదు. కాని యచ్చట వ్యాసుని విచారమునకుఁ గారణ మరణ్యావాస మూలకమగు పాండవులదుస్స్థితి. నారదుఁ డొకనాఁడు తన యాశ్రమమునకు వచ్చినపు డాతఁడు శాంతుఁడై నిశ్చింత నుండుటఁగని, యీ ప్రపంచమునఁ బుట్టువుఁ గాంచుటవలనఁ గలుగు నానంద మెద్దియుఁ గనఁబడదు. అట్లయ్యును దీనిచే మోహితులై మహామతులుగూడఁ గర్మ నెందులకొనర్తు రని యడుగుచు వ్యాసుఁడు తన పుట్టువుపూర్వోత్తరములును, పాండవవనవాసగమనము నాదిగాఁ గల వృత్తాంతములఁ దెలిపి, తన్మూలమునఁ దనకుఁ గలిగిన చిత్తక్షోభను, దుఃఖమును వెల్లడించి యెచ్చటను దుఃఖమేకాని సుఖము గానంబడుటలేదు. ఏమి చేయునని మొఱవెట్టఁగా నారదుఁడు దేహధారియగు పురుషునకు మోహము తప్పదనియు, బ్రహ్మ, రుద్రాదులేకాక దేవర్షులందఱునుగూడ మాయామోహితులయి యీసంసారమున భ్రమించుచున్నారనియుఁ జెప్పి తానునొకప్పుడు సామాన్యమానవునివలెనే విష్ణుమాయచే మోసపోయితినని యావృత్తాంతమును దెలిపెను. అందుఁ దొలుత పర్వతనారదులిద్దఱును దేవలోకమునుండి మర్త్యలోకమునకు రాఁగా నచ్చట సంజయుఁడనురాజు కుమార్తెను నారదుఁడు మోహించుట మూలమునఁ గలిగిన పర్వతుని శాపమువలనఁ దాను గోఁతిముఖకలవాఁడైన వృత్తాంతమును దెల్పి, పిదప తాను మాయామోహితుఁడై స్త్రీరూపమును జెంది యొకరాజుభార్యయై కొడుకులనుగన్న వృత్తాంతమునుగూడఁ జెప్పెను. ఎల్లనార్యునికథ కిదియే మూలమై యుండవచ్చును గాని, యీరెంటికిని కొంత భేదము కలదు. ఎల్లనార్యుఁడే తన కనువగున ట్లీ కథను మార్చినాఁడో, లేక యట్టిమార్పులతోఁగూడిన యీకథ మఱి యేపురాణమునందైనఁ గలదో తెలియరాదు. ఈ కథారంగము దేవీ భాగవతికథలో కన్యాకుబ్జపట్టణ సమీపస్థమైయుండ ఎల్లనార్యుని కథలో 'శేషాహిపవిత్రితతీర్థనిష్ఠ మున్ను వెలసిన ముక్తిక్షేత్రంబగు సర్పవరం'బైనది. మఱియు నీకథల యాద్యంతములలోఁగూడఁ గొంతభేద మగపడుచున్నది. నారదుఁడు తాను మాయాజేతనని పంతంబులు పలుకుటకు సందర్భమును గల్పించినది యెల్లనార్యునికథలోఁ గాంతాసహితుఁడగు విష్ణుని యెదుట మాయాకాంత చేసిన యింద్రజాల విద్యాప్రదర్శనము. ఈ ప్రదర్శనవిషయము దేవీ భాగవత కథలో లేనేలేదు. అక్కడ కథాసందర్భ మిట్లున్నది. విష్ణుదర్శనార్థమై వీణె వాయించుకొనుచు నారదుఁ డొకనాఁడు సత్యలోకమునకుంజని, యచ్చట లక్ష్మీదేవితో నేకాంతమున సల్లాపము సల్పుచున్న విష్ణునియెదుటకుఁ బోవఁగా, వెంటనే లక్ష్మి యచ్చోటువిడిచి యావలికిఁ జనుటయు, నంత నారదుఁ డో జనార్దనా, నేను వచ్చినమాత్రముననే లోకజననియగు లక్ష్మి నిన్ను విడిచి యావలకుఁ

కోనేల! నేను దుర్మార్గుఁడను గానుగదా! ఇంద్రియములను నిగ్రహించి మాయను
జయించిన యతినిగదా నేను. కమలాదేవి యట్లు చనుటకుఁ గారణమేమి యని
యడిగెను. దానికి విష్ణు విట్లు బదులు చెప్పెను. భర్తగాక యే పరపురుషుని వెం
టను స్త్రీ నిలువఁదగదు. నారదా, మాయను జయించుట కడుదుర్లభము. మహా
యోగులే మాయను జయించలేకపోయిరి. నేను జయించితినని నీవు చెప్పఁదగిన
మాటకాదు. అనాదియగు నామాయను బ్రహ్మరుద్రాదులు నేనునుగూడ జయిం
చినవారము గాము. గుణబద్ధుఁడగువాఁడెవ్వఁడైనఁగాని యీమాయను జయింపఁ
లేఁడు. రూపములేని కాలము మాయారూపములలో నొకటయి జగన్నిర్మాణ
కారణ మగుచున్నది. జీవములన్నియుఁ గాలమునకు లోఁబడియుండును. మహా
ధర్మజ్ఞుని సైత మీకాలము భ్రమియింపఁజేయుచుండును. అని విష్ణువు పలుకఁగా
విని నారదుఁడు తాను మాయాస్వరూప మెట్టిదో తెలిసికొనఁ గుతూహలుఁడనై
యుంటిననియుఁ దన కద్దానిని జూపవలయుననియు నడుగఁగా నాత్మవిజయము
నొందనివారికి దానిని జయింప సాధ్యముగాదు. నీకు మాయను వేఱొకనాఁడు
జూపెదను రమ్మని, జనార్దనుఁడు నారదుని గరుడునిపై నెక్కించుకొని కనోజి
పట్టణ సమీపమందలి యొక రమణీయంబగు సరోవరంబునకుఁ దోడ్కొనిపోయి,
దీనియందు స్నానం బొనరించి కనోజిపట్టణమునకుఁ బోవుదము. నీవు ముందు
స్నానం బొనరింపుము. నేను పిదప చేసెదనని యాతని నందుఁ గ్రుంకించెను.
అట్లు మునిఁగిన నారదుఁడు స్త్రీరూపమున లేచునప్పటికి విష్ణువు గరుడారూఢుఁడై
యాతని వీణను దీసికొని తన స్థానమునకుఁ బోయెను. అంత తాళధ్వజుఁడను రా
జొకఁ డచ్చటి కేతెంచి యా స్త్రీరూపమునకు మెచ్చి నీ వెవ్వరని యడుగుటయు,
నేనెవ్వరో నాకుఁదెలియదు; తల్లిదండ్రు లెవరో తెలియదు. ఎవ్వరులేని యనా
థను నన్ను రక్షింపుమని వేఁడఁగా నాతఁ డామె నొకపల్లకిలోఁ గొనిపోయి
వివాహమాడెను. వీరికి సుధన్వుఁడు, వీరవర్మ మొదలగువారు పండ్రెండుగురు
పుత్రులుమాత్రమే గలిగిరి. ఇట్లు కొడుకులు, కోడండ్రు, మనుమలు మొదలగు
వారితో సంసారము పెరుగ వారందఱు తనవాండ్రని తాను రాజపత్నినని యెం
తలంచెనుగాని నారదుఁడ ననుభావమే యాతనికిఁ గలుగలేదు. కొంతకాలమున
కొక శత్రురాజు దండెత్తివచ్చి కనోజిపట్టణమును ముట్టడింపఁగా, నాయుద్ధమునం
దన సంతానమంతయు మడియుటయు, రాజు కోటలోనికిఁ బాఱివచ్చెను. సంతా
నము నశించినందులకు దుఃఖించుచున్న యామెయొద్ద కపుడు బ్రాహ్మణుని వేష
మున జనార్దనుఁడువచ్చి దేవీ, నీవు దుఃఖింపనేల? ఇదియంతయు మోహావశము
వలనఁ గలిగినమాయ నీవెవ్వరో, యీ పుత్రు లెవ్వరివారో యాలోచింపుము,
ముందొక తీర్థమున స్నానముచేసి వారికిఁ దిలోదకముల నిమ్ము. అని యామె
నావెనుకటి సరోవరమునకుఁ దోడ్కొనిపోయి యందు స్నాన మాచరించి నీదుఃఖ

ములను బోఁగొట్టుకొమ్మని చెప్పఁగా నట్లే యాపుంతీర్థమునఁ గ్రుంకి లేచుసరికి
నారదునికి స్వస్వరూపము గల్గెనఁట. భగవంతుఁడగు హరి యాతని విపంచిని చేతఁ
బట్టుకొని కొలనియొడ్డున నిలువఁబడియుండెను. అప్పుడు తాను నారదుఁడనియు హరి
మాయచే నట్లు స్త్రీరూపమును బొందెననియు నాతఁడు గ్రహించెను. అంతట
విష్ణువు 'నారదా, నీటిలో నేమిచేయుచున్నా'వని హెచ్చరించెను. ఇంతలో స్త్రీ
రూపమున మునిఁగి పురుషరూపమును జెందిన నారదునిఁజూచి యాతాళధ్వజుఁడు
తన భార్య కనఁబడకుండుటను హఠాత్తుగా నారదుఁడచ్చటికి వచ్చుటనుజూచి
నివ్వెఱపడి భార్యకై దుఃఖింపసాగెను. అంత హరి యాతని నోదార్చి నీవాస్త్రీ
నిచ్చటనే చేపట్టితివి యిచ్చటనే యాపెమాయమయ్యెను. ఇదియంతయు మాయా
ప్రభావము. కాలగతి నెవ్వరు నడ్డగింప లేరు. ఆస్త్రీ వచ్చినవిధముననే పోయినది.
కావున నింటికిపొమ్మ'ని యోదార్చి పంపివైచి, నారదునిఁజూచి హరి పకపకనవ్వ
సాగెను. అప్పుడు నారదుఁ డీజీవాత్మ యీ మనస్సు నీయింద్రియము లే స్త్రీరూప
మునుబొంది సుఖము లనుభవించినపుడుకూడ నాకుఁ గలవుగదా యీ మోహము
విస్మృతి యెట్లు గలిగెనని భగవంతు నడుఁగ నిదియంతయు మాయాలీల. ప్రాణుల
కిట్టిస్థితు లనేకములు గలుగుచుండును. సుషుప్త్యవస్థయందేమియు నెఱుఁగక మరల
జాగ్రదవస్థయందుఁ బ్రాణి సర్వము నెఱుంగుచున్నాఁడు గదా. స్వప్నావస్థయం
దనేకానుభవములను బొందుచున్నాఁడుగదా. అప్పటి సుఖదుఃఖములు జాగ్రదవ
స్థలో జ్ఞాపకమున్నంతమాత్రమున నవి యెట్లు వాస్తవములుకావో అట్లే యీ
మాయావిలాసములను, మాయాశక్తినిఁ దెలిసికొనుటెవ్వరికిని సాధ్యము కాదు.
దాని లోఁతెవ్వరికినిఁ దెలియదు. అది త్రిగుణాత్మకము. నీవు దాని మహిమ నను
భవించితివిగదా ఇఁక దానిస్వరూపమునుగూర్చి యేల యడిగెదవు.' అనిచెప్పి తన
వాహనము నెక్కి లక్ష్మితోఁగూడి వైకుంఠమునకుఁ జనెను. అని నారదుఁడు
వ్యాసునికిఁ దనవృత్తాంతమును జెప్పి వ్యాసుని విచారమును బాపి చనెను.
వ్యాసుఁడును నారదుని మాటలవలనఁ బ్రబుద్ధుఁడై సరస్వతీనదీతీరమునకుఁ జని
యచ్చట కాలక్షేపముసకుఁగా 'దేవీ భాగవతమును' రచించెనఁట. ఇది దేవీభాగ
వతరచనా వృత్తాంతమునందలి నారదుఁడు స్త్రీత్వమును బొందుటను గూర్చినకథ.

దీనికిని, మన యెల్లనార్యుని కథకును కలభేద మిప్పుడు సువ్యక్తం బగుచునే
యున్నది. తొలుత విష్ణుని యెదుట మాయ తన యింద్రజాలమునుజూపిన సందర్భ
మున నారదుఁడు ప్రగల్భములు పలికినట్లుకాక, లక్ష్మి యీతనినిఁజూచి భర్తను
వదలి యాపలికిఁబోవుటయే యీకథ కంతకుఁ గారణముగాఁ జేయఁబడుటచే నీదేవీ
భాగవతకథయందు నారదుని యాథార్థ్య మంతగా బ్రకటింపఁబడియుండలేదు.
కథకుఁ బ్రధానరంగము కనోజిగాక యాంధ్రదేశమునందలి సర్వవరముగాఁ జేయఁ

బడుట యొక్క విశేషము. మూలకథలో విష్ణువు నారదుని వంచింపవలయు నను పట్టు దలతోఁ జేసిన పనిగాఁ గాక, యాతనికి మాయాస్వభావము చూపవలెనను తలంపుతోఁ జేసిన పనిగా వ్యక్తము చేయఁబడినది. మూలకథలోని తాలధ్వజుఁ డిచ్చట చంద్రకేతుఁడయినాఁడు. అక్కడ వారికి పండ్రెండుగురు పుత్త్రులు మాత్రమే కలుగ వీరికి 100 గురు పుత్త్రులు కలిగినట్లును, యుద్ధములో నిందఱిపుత్త్రులతో పాటు తండ్రియు మృతినొందినట్లును జెప్పఁబడినది. అంతేకాక క్షుద్బాధాపీడితయైన యాస్త్రీ వీరి కళేబరముల నొకదానిపయి నొకటిఁ జేర్చి వానిపయి నెక్కి యొక మామిడిచెట్టుకాయ నందుకొన యత్నించినట్లును చెప్పఁబడినది. ఈవిషయములు దేవీభాగవత కథలో లేకున్నను మఱికొన్ని పురాణములలోఁ గలవు.

వేఱొకచో నీగాథ మఱియొకవిధముగఁ దెలుపఁబడియున్నది. కృష్ణుని దర్శింప నారదుఁడు ద్వారకకుఁ బోయినపు డతఁడు పదునాఱువేలు నెనమండ్రు భార్యలతో నెట్లు కాఁపురము చేయుచున్నాఁడో యను తలంపుతో నీతని ప్రవర్తనను గనిపట్ట నొక్కొకయింటికే పోయి చూచి కృష్ణుఁడు ప్రతిస్త్రీయింట నేదోవిధమునఁ గ్రీడించుచుండుటఁ గనిపట్టి యత్యాశ్చర్యమగ్నుఁడై మగిడి యాస్థాన మంటపమునకు వచ్చునరికి కృష్ణుఁడచ్చట నే యుండెను. అప్పుడు నారదుఁడు 'కృష్ణా, నీ విలాసకృత్యము లతి దుర్జ్ఞేయములు గదా' అని యాతనితోఁ బలుక 'నారదా, నీకును దుర్జ్ఞేయములగునా' యని కృష్ణుఁడు బదులుచెప్పుటయు నారదుఁడు తలయూఁచి యూరుకొనెనఁట. దీనినిఁబట్టి యీతఁడు కొంచెము గర్వితుఁడయ్యెనని కృష్ణుఁడు కనిపెట్టెను. పిదప వీరిద్దఱును విమానముపై సంచారము సేయుచుండ నారదునకు పిపాసగల్గుటయుఁ గృష్ణుఁడాతని నొక కొలనియొద్దకుఁ దీసికొనిపోయి దింపి నీవిచ్చట స్నానముచేయక యే నీరు త్రాగకుమని చెప్పిపంపెను. అతఁడట్లు మునిఁగి లేచునప్పటి కొకస్త్రీ యయ్యెను. కృష్ణుఁడు నాతని విమానము కానరాదయ్యె. అప్పు డాస్త్రీ యొంటరియై జనులెవ్వరైన నగపడుదు రేమో యని యాకాననమునఁ గ్రుమ్మరుచు నొక్కచోఁ దపంబొనర్చు నొకఋషిని గనెను. అతఁడు కన్నులఁ దెఱచి యామెనుజూచి 'నీవెవ్వ' రని యడుగఁగా నామె తానెవ్వరో చెప్పలేక, యాతనికి శిష్యురాలయి పరిచర్య సేయుచుందునని మాత్రము పలికెను. అతఁ డందుల కంగీకరించెను. కొంతకాలమునకు వీరు మన్మథుఁడు ప్రేరేప భార్యాభర్తలయిరి. వారి కరువండ్రుపుత్త్రులు గలిగిరి. ఇట్లు కొంతకాలము వారు సుఖంబుండ హఠాత్తుగా నొకనాఁ డాఋషియుఁ బుత్త్రులును జనిపోయిరి. ఆస్త్రీ వారి కొఱకయి మిక్కిలి దుఃఖించి యేడ్వసాగెను; ఆయరణ్యమున నేకాకినియై వారి కంత్యక్రియలనైనఁ జేయలేకపోయెను. ఇంతలో నామె కాఁకలిబాధయు మెండయ్యె. తినుట కేమియు దొరుకలేదు. దూరముగా నొకమామిడిచెట్టున నొక కాయ యుండుటఁజూచి దానిఁగోసికొన యత్నింప నది యామె కందలేదు. అప్పు

చ్చట మృతినొందినవారి కళేబరములను దెచ్చి యొకదానిపై మఱియొకటి పేర్చి నిపయి కెక్కి యాపండు నందుకొని తినఁబోవుచుండఁగా నచ్చటికి వృద్ధ బ్రాహ్మణుఁ డొకఁడేతెంచి 'భర్త చనిపోయినపిదప స్నానమయినఁజేయక ఫల ట్లు భక్షింతు' వని పల్కి యామెను వారించి యాకొలనిలో నీపండు నొక తితో నీటిపయిఁ బట్టుకొని స్నానముచేసి రమ్మని పంపెను. అట్లు స్నానము సినంతనే యాస్త్రీ నారదుఁ డయ్యెను. కాని చేతిపండును, గాజులును నట్లనే యుండెను. బ్రాహ్మణుఁడు మాయమై శ్రీకృష్ణుఁడు ప్రత్యక్షమయి, 'చేతిని గాజు క్కడి' వని నారదు నడుగఁగా నాతఁడేమియుఁ జెప్పలేకపోయెను. కృష్ణునిపంపున తఁడు మరల స్నానముచేసి వచ్చునప్పటి కాతనిచేతఁ బండునకు బదులు వీణె నవచ్చెను. 'ఏమి యీ మాయ ? ఈ వచ్చినపురుషు లెవ్వరు' అని నారదుఁడు ష్ణు నడుగఁగా, నాపురుషుఁడు కాలపురుషుఁడనియు వారందఱు నాతనిపుత్త్రు నియుఁ జెప్పెను. అప్పుడు తనపుత్త్రుల నామములు శాశ్వతకీర్తిని బడయుఁగాక ని కోరఁగాఁ గృష్ణుఁ డట్లే యగుఁగాక యనిచెప్పెను. వారినామములే ప్రభ దిషష్టి సంవత్సరముల పేళ్లయి నేఁటికిని నిలిచియుండెనఁట ! ఈ విధముగాఁ ష్ణుఁడు నారదునికి గర్వభంగము చేసెను.

ఎల్లనార్యునికథలోనివి, దేవీభాగవతకథలోఁ గానరానివి కొన్ని విషయము థలోఁ గనఁబడుచున్నవి. మొదటియాశ్వాసమునందుఁ దెలుపఁబడిన సత్య క్మిణి మొదలగు పదునాఱువేలు నెనమండ్రు భార్యలయెడలఁ గృష్ణుని లీలావిహార ర్తనములను గూర్చిన కథకు, మూలబీజములు కొన్ని యిం దగపడుచున్నవి. ఇక్కడ రదునకుఁ గలిగినట్లుగాఁ జెప్పఁబడినసందేహ మక్కడ సత్యాదేవియం దారో పఁబడి చమత్కరింపఁబడినది. మఱియు నిక్కడ నీకౌతూహలమే నారదునికి త్రీత్వమును గలిగించి యాతని గర్వభంగమునకుఁ గారణమయినట్లు చెప్పఁబడినది. రూపమున నారదుఁ డొక రాజును వివాహమాడుటకు బదులుగాఁ గాల రూపుఁడగు నొకబ్రాహ్మణుని వివాహమయిన ట్లిందుఁ జెప్పఁబడినను, దేవీ గవతకథలో లేని మామిడికాయనుగూర్చినవృత్తాంత మొకవిధముగా నిం దగపడు న్నది. ఇట్టిపురాణగాథల కొకదారి తెన్ను కనఁబడదు. వీనికన్నిటికి మూలకథ దో, దానినుండి యిన్నిపాఠభేదము లెందు కేర్పడినవో యన్వేషించి తెలిసి నుట యావశ్యకమే యయినను నంత సుసాధ్యముగాఁ గనఁబడదు.

పూర్వ మార్యమహర్షు లార్యావర్తమున నుండిన కాలమున వారిచే ంపఁబడిన యాయాపురాణ గాథలను గ్రహించి తరువాతి కాలపుకవు లాయా థలను సందర్భానుకూలముగ మార్చి తమ కభిమానపాత్రకములగు దేశభాగ లకు క్షేత్రములకు నన్వయించి నూతనగ్రంథములు, క్షేత్రమాహాత్మ్యములు

మొదలగువానిని రచించుచుండుటం జేసి, యేకథ యెక్కడిదో, యెట్లు పుట్టినదో తెలిసికొనుట కడుదుర్లభ మగుచుండును. ఆప్రాంతములవా రాయాగాథలు తమతమ దేశములలోఁ దామెఱింగియున్న యాయాప్రదేశములకు క్షేత్రములకును జెందినవనియే యెంచుచు, వానిమాహాత్మ్యమును బొగడుకొనుచు వాని మూలమునఁ దాము తరించి ముక్తిఁ బడయుదమని తలంచుచుందురు. ఇందుకుఁ బ్రసిద్ధమైన నిదర్శనమొకటి సారంగధరునికథ. ఈతఁ డాంధ్రదేశమునందలి రాజమహేంద్రవరము నేలిన చాళుక్యరాజగు రాజనరేంద్రుని కుమారుఁడనియు, నాతని గూర్చిన కథయంతయు నాపట్టణముననే జరిగినదనియు పలువురు తలంచుచుండుటయేకాక, రాజమహేంద్రవర పట్టణప్రాంతమున నిది సారంగధరుని మెట్టయనియు నిచ్చటనే యాతని కాళ్లు సేతులు తెగ నఱుకఁబడెననియు నిప్పటికిని స్థలజ్ఞులు చూపుచుందురు. ఇంతియేకాదు; చాళుక్యరాజగు రాజరాజనరేంద్రుని యాస్థానమున భారతమును దెనిఁగించిన నన్నయభట్టు రచించినట్లు చెప్పఁబడు 'యాంధ్రశబ్దచింతామణి' యనువ్యాకరణము కారణాంతరములచే నశించినదనియు, తండ్రిచే వధియింపఁబడియు సిద్ధులలోఁగలసి సిద్ధుఁడయి నివసించియున్న సారంగధరుఁడు బాల్యమున నన్నయభట్టునొద్దఁ జదువుకొనుటచే జ్ఞాపకముంచుకొన్న యీ గ్రంథమును దరువాతఁ గొన్ని శతాబ్దముల పిమ్మట నాంధ్రలోకమున కిచ్చెనను ప్రసిద్ధియు కూడఁ గొంతవఱకు వ్యాపించుట తటస్థించినది గదా! "హరిశ్చంద్రద్విపద" రచించిన గౌరనకాలమున కీకథ కాంధ్రదేశముతోఁగాని, రాజమహేంద్రవరముతోఁగాని సంబంధ మేర్పడినట్లు లేదు. ఏలయనఁగా నాతఁడు రచించిన 'నవనాథచరిత్ర' మను దానిలో నీకథ మహారాష్ట్రదేశమునకు సంబంధించినదిగానే చెప్పియున్నాఁడు. ఆకాలములో నీకథకు రాజమహేంద్రవరముతో సంబంధము ప్రసిద్ధమయి యుండిన నాతఁ డద్దాని నభిమానించి యుండునుగదా! దేవీ భాగవతమున నార్యావర్తమునందలి కనోజ్ పట్టణప్రాంతమున జరిగినదిగాఁ జెప్పఁబడిన నారదుని స్త్రీరూపమునుగూర్చిన వృత్తాంతమున కది యాంధ్రకవి చేతులలోఁ బడుటచేఁ గాఁబోలు గోదావరీ తీరమందలి సర్వవర క్షేత్రము నిలయమైనది. మూఁడవ యాశ్వాసమున బోయదాని తగులమునఁబడిన పుండరీకుని నివాసస్థానము యమునానదీతీరమందలి మధుర యని చెప్పఁబడినది. యమునాతీరంబునఁ బిప్పల తరుచ్ఛాయాశీతలప్రదేశంబున సాలగ్రామార్చనము చేయు నతఁడు "కతిపయ దినంబులకే యచట నచట నాకలంబులఁ దినుచు గౌతమీపుణ్యభూమిం జేరి యచట నొక యగ్రహారంబున భిక్షాటనము చేయఁదొడంగెను. దారిలోనున్న "కాళింగమధ్య

ఖండంబు లాంగూల శారదానదులచేఁ జాలఁ బండు" నని యాతఁ డెఱింగించి యున్నను, అచ్చట నీతనికిఁ బట్టెడన్నము దొరకలేదు కాఁబోలును స్వీయదేశను ంటచేత నాగోదావరీ తీరపుఁ బసందలి యొక్క యగ్రహారమునకు నాకలములఁ దినిపిం ంచు నీతనిఁ గతిపయదినములకే యీకవి తీసికొని వచ్చియుండుట! రామాయణ రతకథల విషయమునను వానియందు జనులకుఁగల యభిమానమునుబట్టి యే శములవా రాయా దేశములం దాయాకథ లక్కడక్కడ జరిగినట్లే చెప్పుచుండు యు నాయాస్థలములను జూపుచుండుటయుఁగూడ గలదుగదా ! రామాయణ న వింధ్యసమీపముననే హనుమంతునకు సముద్ర మగపడినట్లును, అచ్చటి ండియే యాతఁడు సముద్రమును దాటినట్లును అగపడుచున్నది. అదియే వాస్తవ నచోఁ గిష్కింధ యెచ్చటనుండెనో, రామేశ్వరప్రాంతముగుండఁ గట్టణపుకోననుండి రిధిఁ గట్టుకెట్లు తటస్థించెనో, వా రపుడు ప్రవేశించిన రావణుని లంక ద్దియో నిశ్చయింప వీలులేనిస్థితి యేర్పడక మానదు. బహుశః ఆర్యజనుల పాటు, వారి నాగరకతతోపాటు, నీకథలు కాలక్రమమున భిన్నప్రదేశములకు గుచుఁ దారుమారయి యుండవచ్చు నని తలంపఁదగియున్నది.

మొత్తముమీఁద సందర్భానుకూలముగ నీ గాథలను సంస్కరించి క్కచోఁ గూర్చుటచే నీకవి యొక్క చక్కని ప్రబంధమును రచింపఁగలిగినాఁడు. కాల మీ రాధామాధవకవి గ్రంథములు ప్రకటింపఁ బడకుండుట రాయల గమునాఁటి వాఙ్మయమున కొకకొఱంతయనియే చెప్పనొప్పును. వసుచరిత్ర వాత పిల్లవసుచరిత్రలు బయలుదేరినట్లే యీతని విష్ణుమాయానాటకము లుదేరినపిదప విష్ణుమాయావిలాసములు పెక్కు బయలుదేరినవి. అందు సనూరి వెంకటపతి' రచించిన దొకటి యిప్పటికిఁ బ్రకటితమైన ట్లగపడు ది. ఎరగుడిపాటి వెంకటకవి మఱియొక 'విష్ణుమాయా విలాసము'ను రచిం . ఇది బిట్రగుంట వేంకటేశ్వరుని కంకితము.

ఆంధ్ర సాహిత్య పరిషత్ప్రతి ప్రాచ్య లిఖిత పుస్తకాలయ ప్రతికంటె మయినదిగాఁ గనబడుచున్నది. ఇందుఁ గొన్ని పాఠభేదములుకలవు. ఒకటి వ సందర్భములలో నిందు లేని పద్యములుగూడ నందుగలవు. అవి యీ థమునఁ జేర్పఁబడినవి. పాఠభేదములు గలచోటుల నుచితమని తోఁచిన ము గ్రహింపఁబడినది. తక్కిన పాఠము లధోభాగమున నీయఁబడినవి. తామంచు, పోతేనేమేలో, నీవేమిసేతు, ఏమనినమ్మెది. వనరుహానేత్రీ'' మొదల కొన్ని ప్రయోగములు కవిబుద్ధిపూర్వకముగఁ జేసినవేగాని లేఖక ప్రమాద ములు కావనుతలంపుతో మార్పసాహసింపలేదు. ఈ రెండు ప్రతులనుబట్టియే

ఈ గ్రంథము సరిచూచి ముద్రింపఁబడినది. వేఱుప్రతులు దొరికినచో నీ ముద్రణమునందలి లోపములు తొలఁగవచ్చును. తమ కార్యస్థానముననున్న యీగ్రంథముయొక్క యసమగ్రమగు తాటియాకుల ప్రతిని దయతో నొసఁగిన ఆంధ్ర సాహిత్యపరిషత్తు వారికి వందనములు.

ప్రాచ్యపరిశోధనాలయము
మద్రాసు.
1-12-1933.

కోరాడ - రామకృష్ణయ్య

శ్రీ ర స్తు.

వి ష్ణు మా యా నా ట క ము.

ఎ ల్ల నా ర్య క వి కృ త ము.

ఆ శ్వా స ము. ౧.

పరీక్షిన్మహారాజు శుకయోగి నడుగుట.

తే. గీ. భాగవత ముఖ్యుఁడగు శుక బ్రహ్మచేత
భాగవత సత్కథాపర బ్రహ్మవిద్య
నెలమి వినుచుఁ బరీక్షిన్న రేంద్రచంద్రుఁ
డచ్యుత క్రీడలాత్మకిం పారఁబలికె.

చ. కనుఁగొన నింద్ర నీలమణి కాంతి నొకప్పుడు పూర్ణచంద్ర చం
దనరుచి నొక్కవేళ యరు ణద్యుతి కుంకుమ దీప్తినొక్కచోఁ
దనరి గుణత్రయాత్ముఁడయి తాన సమస్తమునైన దేవునిన్
వనరుహనాభుఁ బల్మరు మ నంబున భావనచేసి వెండియున్.

సీ. అఖిలంబునిండి ప్ర హ్లాద ప్రమాణోక్తి
వెలయంగ నిలిపిన విశ్వమయుత
ఆబ్రహ్మకీటశూ న్యంబైన పెంబైటి
నీటిలోఁ దేలెడు మేటి తనము
కంసకారాగృహాం గణమున రుద్రాది
జయనాదములఁ గన్న జననకేళి
నిర్వికల్పస్థితి నిర్లేపుఁడై పర
బ్రహ్మంబుదానైన భవ్యమహిమ.

తే. గీ. తలఁపనచ్చెరు వంబుజో దరుని గుణము
లన్నివర్ణింపఁ దరమె ప ద్మాసనునకు
నిట్టిపరమాత్మ నాద్యుని నెఱుఁగు నాతఁ
డతఁడు దానౌట నిస్సంశ యంబు మదికి.

వ. అని వెండియుం బుండరీకాక్షుని యక్షయగుణంబు లొక్కొక్క సమయంబున నపారగంభీర పారావారతరంగ సంఘంబుల చందంబున తండోపతండంబులై పొడముచు, నొక్కొక్క వేళను కాలరాత్రినిబిడనీరంధ్రతమోనిశితాతప జ్యోత్స్నాదిజ్యోతిః కలాపంబుల రూపంబున స్వకీయమాయాంతర్గతంబులై నిల్చుచు, నొక్కకాలంబున జగత్త్రాణ ప్రసరణ ప్రవీణత్వంబున దీపకత్వ నిరూఢంబులై సకలంబునం బ్రవర్తింపుచు నవాఙ్మానస గోచరప్రభావంబున నుండుటకు నరిదిపడి హర్షవిస్మయ స్వరూపంబగు మనంబున నమ్మునీంద్రు నవలోకించి పరీక్షిదీశ్వరుండు ప్రాంజలియై యిట్లనియె. 4

మ. మునినాథోత్తమ విష్ణుదివ్యకలనల్ మోదాద్భుతాపాదక
త్వనిరూఢిం నిగమాంత భావిత ప్రభున్ తత్త్వస్వరూపున్ విభున్
మననధ్యాన సమర్చనాభిమత సన్మానసస్థితిం బొల్చియుం
డున శేషక్రియలందు సన్మునిగరిష్ఠుల్ చాలసే వింపఁగన్. 5

వ. ఇవ్విధంబున ననన్యదైవ సామాన్య తేజోవిలాసంబుల వెలయు నిఖిలభువనైకనాయకుండైన విష్ణుండు పరమపురుషుండని యుపనిషన్మార్గంబులవలనఁ దెలిసి వేదసిద్ధాంత రహస్య వేదులగు మహామతులు, సర్గస్థితి ప్రళయవికార కలితంబులు నశేషప్రాణిగణ సంకీర్ణంబులు నగులోకంబులం బ్రవర్తించుటుడిగి తద్దివ్య విష్ణుధ్యేయ తేజోరూపంబు తుదిముట్టంగాంచితదాత్మకంబునుం బొందక మనంబు బహువిధకర్మ వ్యాపారంబులకుఁ బ్రేరేచి త్రివర్గ ఫలభోగంబు లనుభవించు నల్పసుఖానుసారు లగుచుందురు. దీనికిఁ గతంబేమియో సర్వంబు నభ్యాహరించి సంశయ విచ్ఛేదంబుగా నెఱింగింపవే మహాత్మా! యని ప్రార్థించిన నవ్వివేకనిధికి శుకబ్రహ్మ యిట్లనియె. 6

క. అవునీవు చెప్పినట్ల న
భువనైకస్వామి సకల పూజ్యుఁడు హరి వే
దవిచారణీయ పరత
త్త్వవిలాసము సృష్టినడుపు వాఁడును నరయన్, 7

ఆ. గీ. అతని నైజతత్త్వ మగు తేజమిట్టిది
యతనిగుణములిట్టి వతనిక్రీడ
లిట్టివని నుతింప నెఱుఁగవు వేద వే
దాంతములును నిశ్చయంబుగాను. 8

వేదప్రశంస.

తే. గీ. శ్రుతులనంతములవి యెన్ని చూడ నందు
నర్బుదాంశంబయేమొ స హస్రగతుల
నాదిలో బ్రహ్మ వక్త్రప ద్మాంతరముల
నిండి ఘోషించు మధుకర నినదలీల. 9

క. అందొక పరమాణ్వంశము
నందైన సకృత్స్నముగఁద దర్థము తెలియన్
బొందుపడదు వ్యాసమహ
ర్షీందు ప్రముఖులకు నైన నృపకులతిలకా. 10

వ్యాసప్రశంస.

ఉ. వ్యాసమునీశ్వరుం డపర వారిజనాభుఁ డతండు నిష్ఠన
జ్ఞానను దేవతో త్తము మ హామతిమంతుని సుప్రసన్నునిం
జేసి తదీయ శిక్షనొక చేరికఁ గైకొని కొంతవేదము
భ్యాసము చేసెఁ దాను చతు రాస్యముఖై చననాల్గు వేదముల్. 11

మతప్రశంస.

సీ. ఆవేదములు నాల్గు నవగతంబులు గాఁగ
చదివితదర్థముల్ వెదుక లేమిఁ
దదను రూపమున శా స్త్రములారు నష్టాద
శపురాణములు నోలి సంఘటించె
వేదబీజాంకుర విన్యాస సరణి గా
యత్ర్యాదిమంత్రంబు లనువుపఱచె
మతశాస్త్రములు యోగ మార్గశాస్త్రంబులు
నతిరహస్యములుగా జతనకట్టె

తే. గీ. నమ్మహాభాగుఁడిట్లు[1] వే దాదులందు
దనరు నర్థంబు వివిధ భే దములనడుచు
దానమతములు వెక్కయ్యెఁ దన్మతముల[2]
కన్నిటికిఁ గల్గెనధిదైవ తాంతర[3]ములు. 12

క. తామసరాజసమతములు
భూమి ననేకములు బహుళ ములు తదధీనం
బై మెలఁగు జగము సాత్త్విక
మామతములలోన సూక్ష్మ మై వర్తించున్. 13

---

1. ఆ. పాఠ-డిట్టె 2. ఆ. పాఠము-తన్మతంబులన్నిటికి గల్గెనది దేవతాంతరంబు ! 3. ఆ. పా. తాంతరంబు.

క. మతములు మంత్రంబులు వాం
ఛితములు సేవార్చన[1]లును శిష్టాచార
వ్రతములును బదవిభాగ
స్థితులును భిన్నంబులగుచుఁ జెల్లుధరిత్రిన్. 14

శా. ఈమార్గంబున శాస్త్రవాక్యములు ప్రత్యేకార్థయుక్తంబులై
భూమిం బెక్కుమతంబులన్నడు[2]వఁగా బుద్ధిప్రకారోన్నిష
త్సామర్థ్యంబున నెల్లవారు బహువాదప్రౌఢినాయామతం
బేమేలంచు భ్రమించుచుండ్రు తమకే దిష్టంబు తన్మాత్రతోన్. 15

క. అందఱికి నన్నిమతముల
నందముగాఁ దదధిదేవతాకృతులను గో
విందుఁడె యుచితఫలప్రా
ప్తిందుదిఁ బొందించు తద్విది[3]త లోకములన్. 16

క. సారస్వతసంపద్భో
గారూఢములగుచుఁ దలఁపు లో[4]వర్తించున్
గోరికల తమకమున మో
హారంభము లేదు పద్మజాదులకైనన్. 17

క. కేవలని[5]ర్వాణమునకుఁ
దావలమది సాత్వికంబు తత్పతిహారి యా
త్రోవకు నేరికిఁ జిత్తము
ద్రోవ[6]దు తన్మతయుగంబు త్రోవకుఁ బోలెన్. 18

క. కావున నుత్తమ సాత్విక
ధీవిభవము గలిగి తదధిదేవతయగునా
శ్రీవిష్ణుని నతినిర్మల
భావంబున నిలుపవలయు భక్తినిరూఢిన్. 19

శా. ఈరీతిం నిజసాత్విక క్రియలతో[8] నేకాగ్రనిష్ఠామహా
ధీరుండై హరిమూర్తి నాత్మనిడునా ధీమంతుఁడా మూర్తి సం
స్కారంబొప్పఁగనచ్చునన్[7] బ్రతిమయో జంజెందుచందానఁ దే
జోరూపంబున ముక్తుఁడై మెలఁగుఁ జూ క్షోణీతలాధీశ్వరా. 20

క. వినుసహజ సాత్విక ప్రమ[9]త
మునినిర్మలహృదయ పద్మమునఁ దిరముగ వి

---

1. ఆ. పా. సేవార్చన వ్రతంబులు దమకున్ । గతిమెలగ జేయు భోగ । స్థితులును. 2. ఆ. పా. నడపగా. 3. హిత. 4. లోవర్తించున్. 5. ప్రా. నిర్వా. 6. ద్రోవడు. 7. నంచు బ్రీతిమెయి. 8. వో (నో?) 9. సాత్వికత్వమ్మున.

ష్ణుని నిలుపుచుఁ దాదాత్మ్యం
బునఁ బొందుట దుర్భరంబు § భూవరచంద్రా.[1] 21

ఆ. గీ. అంతసాత్త్వికశక్తి § యయు నంత నిశ్చల
సూక్ష్మదృష్టియును వి § శుద్ధమతియు
సంభవించుమాన § సంబన్యమతనుల
ప్రాలకున్న పరమ § వైష్ణవులకు. 22

విష్ణుమాయానాటక ప్రశంస

చ. కమలదళాక్షుఁడింతటికి § గారణమౌ వెడగాని యింద్రజా
లముభువనత్రయంబు సకలక్రియలుండదదభీష్టకేళితం
త్రములరయంగ నాతని మ § నంబున కెట్టులుదోచెనట్లని
శ్వముజరియించు నెవ్వరికి § శక్యముస్వేచ్ఛభరంబు నొందఁగన్. 23

వ. మహామాయా నాటక సూత్రధారుండగు నప్పరమ పురుషుండును జూపు దివ్యకేళీకృత్యంబులు బహువిధవిచిత్ర ప్రహ్లాద కారణంబు లవి వినవలతువేని సావధాను[2]ండవై యాకర్ణింపుము. 24

సీ. వాగీ[3]శ్వరుండయ్యు § వనరుహగర్భుండు
శ్రుతికదంబము లెక్క § చూడఁగలఁడె
భానుసహస్ర సం § పద గల భానుండు
తిమిరమంతయును ఛే § దింపఁగలఁడె
భువనత్రయము నే లు § దివి జాధినాథుండు
చిత్తతృష్ణావధి § చెప్పఁ[4]గలఁడె.
పటు గరుజ్జవ[5]రేఖఁ § బరగుఖగేంద్రుండు
గగనంబు కడయెఱు § గంగఁగలఁడె

తే. యట్లు తేజోగుణోత్కృష్టుఁ § డైనయనంతుఁ
డైనవిష్ణుని మాయా వి § హారకలన
నమరగంధర్వసిద్ధ వి § ద్యాధ రర్షి
యక్షరక్షోగణంబైన § నరయఁగలదె. 25

మ. ఇదిమధ్యం బిదియాదియంతమిది రూ § పిథ్భంగి యిచ్చోటుత
త్పదమంచున్ హరియున్న రూపుశ్రుతులున్ § భావింపలేవన్నచో
నిదమిత్థంబనిచెప్పనోపుదునె భ § క్తైకావన ఖ్యాతునా
సదయాత్మున్ మదినిల్పుశక్తి ప్రతిభా § సంయుక్తిహాటించె[6]దన్. 26

1. ప్రా. భూరివరేణ్యా, 2. ఆ. సావధానంబున, 3. ఆ. ణీశ్వ, 4. చేయగలడె, 5. గురు జవ, 6. ఆ. బ్రాపించెదన్.

వ. అని యంతశ్శ్రోత్ర మనంత పరధ్యానయోగాధీనంబుగావించి యుదంచిత రోమాంచకంచుకిత దేహుండును సంతోషరస ప్రసవదశ్రుధారా మధూళీబిందు సుందరదృగరవిందద్వంద్వ పునఃపునః ప్రకటీభూత హరిభక్తి సుధాప్రవాహుండును, కరతలముక్తాఫలీకృత ప్రాగ్వచశ్చూడా ప్రౌఢరహస్య వాక్సుహృదుపదిష్టభావి కైవల్య లక్ష్మీవిలాస సర్వస్వసంగ్రహణ[1]వ్యగ్రుండును, మధుర ప్రబోధోదగ్రుండును నగునయ్యోగి కులాగ్రణి రాజకులాగ్రణి కిట్లనియె. 27

క. ధరణీశ్వర 'మమమాయా
దురత్యయా' యనియె నరుని § తో హరిమునుద
త్పరమోక్తికి ననుగుణమై
పరగెడు తన్మాయ విధము § ప్రకటింతుఁ దగన్. 28

వ. అని తత్ప్రకారంబు ప్రపంచించునప్పుడు. 29

విష్ణుమాయాప్రభావంబు శుకయోగి చెప్పఁబూనుట.

సీ. క్రతుదీక్షితర్షిసం § తతికిదుగ్ధరసంబు
గురియునాకనివాస § సురభివోలె
సస్యాభివృద్ధికి § చాలంగ వర్షించు
ప్రావృట్పయోధర § పటలివోలె
వేలాతటంబున § విబుధరక్షార్థంబు
ప్రభవించు నమృతకుం § భంబువోలె
సత్యభామామన § స్స్వామికి నభివాంఛి
తమునిచ్చు పారిజా § తంబువోలె
తే.గీ. పారికాంక్షి పరీక్షిన్నృ § పాలమౌళి
మధుకరస్వాంత సంతోషమయములైన
కోరికలమిం[2]చు శుకముఖాం § భోరుహంబు
నందనందన గా[3]థామ § రందధార. 30

క. మనసునకు గోచరింపని
వనజోదరు తత్త్వకలన § వాగ్వైఖరి వ
ర్ణనసేయ నోరులకెట్లగు
సునిశితవిజ్ఞాన నిధికి § శుకునికిఁ దక్కన్. 31

వ. ఇట్లు చాటుకార వాక్పరంపరా సంపాదకుం[4]డేక ముఖుండయ్యుఁ జతుర్ముఖ సహస్రముఖ జంఘాలిక కళాగర్వ నిర్వాహకంబగు శేముషీ విశేషంబున సరస్వత్సలిలాంతర్మగ్నంబులగు రత్నంబులుంబోలె నామ్నాయ మండల గర్భ

1. ఆ. సంగ్రహ సమగ్రుండును. 2. ప్రా! ముంచె!! 3. ప్రా. 'గాథ", 4. సంపాదకందళితముఖుం."

స్థంబులైన హరికథా సందోహంబులుగూడం దిగిచి వసంతసమయ సమారంభ విజృంభమాణ సురభికుసుమ విసరంబుల పసనసలుగొని దెసల ఘ్రాణ్యగంధంబులు వెదచల్లుచు సత్పురుషహృదయ మధుపాయి నికాయంబుల నాకర్షింప సమకట్టి చెప్పునప్పారికాంతీ యిట్లనియె. 32

విష్ణుమాయాప్రభావము.

క. శ్రేయస్కర విష్ణుమహా
మాయానిబిడాంధకార § మండలిఖద్యో
తాయిత తేజోమూర్తులఁ
దోయజభవముఖులు దిరుగు § దురు వినుమధిపా. 33

చ. జననసమృద్ధినాశములు § చంద్రకళావళి కెట్టులంబరం
బున ఘటియిల్లునట్లన యి § మోఘ దురత్యయ విష్ణుమాయయుం
దనవరతంబులోకనివ § హంబునకున్ బ్రహతంబుగావునన్
జనవర సర్వముంజలజ § నాభుని కైతవమగ్నమారయన్. 34

చ. ఉరగవరైక దండకలి § తోజ్జ్వలలోక పరంపరన్ సురా
సురముఖ జంతుకోటిని డి § చూడ్కికి యతుకరండముట్టులై
పరఁగఁగఁజేసి యెల్లెడల § భక్తమనో నిలయాంగణంబులన్
దిరముగ నిల్పవేడుకలఁ § దేలుచు వైష్ణవమాయ భూవరా. 35

ఉ. నీలపయోధరావలివి § నిర్భరదీధితులాడ కాడకుం
గోలమెఱుంగు[1] తండములఁ § గొల్పి గ్రహించెదు మాడ్కి భానుతే
జోలవ చంద్రికాంశువులఁ § జూపుచుమా[2]పుచునుండు విష్ణుమా
యాలలితేంద్రజాలము ని § జాశ్రితకోటికిఁ బ్రీతిసేయుచున్. 36

క. భూమోజ్యోతిర్వైష్ణవ
మాయానాటక విధాన[3] § మర్దల పాంచా
లీయవనిక భాగవతని
కాయాంతర్నేత్ర కౌతు § కము నొదవించున్. 37

తే. గీ. ఆచతుర్ముఖకీట § పర్యంతజంతు
సంతతులు విష్ణుమాయోరు § జాలపటలి
దగులుచుందురు మత్స్యవి § తతులు వోలె
వితతతృష్ణాబ్ధి నీదుచు § విధి[4]నరేంద్ర. 38

మ. అరిషడ్వర్గగుణత్ర యేంద్రియధర § ణ్యాకాశవాహ్నైతి మ
న్మరుదాశాంతరవత్సరర్తుకలనా § మర్యాదలై జాతిక

1. ఆ. మెఱుంగుదండముల, 2. ఆ. పాయకనుండు, 3. ఆ. 'విధానుమర్దర', 4. విడు.

ర్నరతిక్షాంతి తిరస్క్రియాదురిత ధర్మఖ్యాతి [1]పూజాదులై
చరియించున్ హరిమాయ ప్రాణిగతమై సర్వైక సేవ్యోన్నతిన్. 39

మ. హరిమాయావిభవంబు రాజ్యపదవ ద్యాక్షీనుత ద్విట్సుహృ
త్కరుణాశానుభవోత్సవ వ్యయగృహా ధాన్యాదులై తృప్తియై
పరమాపత్సుఖ సంపదా[2]ర్తిగతులై ప్రాపించులోకంబునన్
సురమర్త్యాసుర ముఖ్యజంతు తతిఁదే ల్బుం[3]దూల్చుఁ గూల్చున్నృపా. 40

ప్రకృతిపురుష స్వరూపంబులు

సీ. మానవేంద్రవినుము మాయనాఁ బ్రకృతిత
త్కర్తవిష్ణుఁ డతఁడు దానెవిష్ణు
డతఁడె మొదలి తేజ మామీఁదమఱిలేదు
దానినెఱుఁగు నిగమ తత్త్వవేది
పంచేంద్రియములకుఁ బరమంబులై యుండు
నర్థంబులఖిల వి ధార్థయుక్తి
నర్థంబులకు నెక్కు వైతనర్చు మనస్సు
నిఖిలప్ర[4]యత్నత నియతిగలిగి
మనసున కధికమై మను[5]నుసద్బుద్ధి ని
శ్చలసూక్ష్మదృష్టికి నిలయమగుచు
బుద్ధికి నుత్కృష్ట భూమిగనై విలసిల్లు
నాత్మ విజ్ఞానసీమాంతమగుచు

తే. గీ. నాత్మకతిరిక్తమగుచు మహత్తువెలయు
నంతకంటెను నవ్యక్త మతిశయిల్లు
నవలబురుషుండు పరకాష్ఠయై వెలుంగు
ప్రకృతిలో నంబుధర గర్భ భానునట్లు. 41

వ. ఇట్లు పరబ్రహ్మ తేజంబున వెలుంగు పురుషుండు ఘటనిహిత ప్రదీపంబునుం బోలె నిబిడమాయావరణ మధ్యస్థుండై నిజతేజంబు సకలంబునక[6] గోచరం బని కేలీ సంచారపరాయణత్వం బపేక్షించి యేకైకకాలవళితంబై (బహు కాలంబు) పరిభ్రమించి కులాలచక్రంబు కరణిఁదిరుగు, స్వకీయ మాయాకాల చక్రంబున నావర్తించు బ్రహ్మాదులలోన పావకశిఖాంకూరంబువలన నంకు రించు దీప[7] కలశపగిది నిజతేజో[8]బలంబున మత్స్యకూర్మవరాహ నారసింహాది బహువిధరూపావతారంబులఁ బ్రతిఫలించుచు సౌందర్య వీర్య శౌర్య ధైర్య

1. ఖ్యాత. 2. ఆ. సుకసంపదర్తిగతులైప్రాపించు లోకంబులన్. 3. పా-దాల్చు. 4. ఆ. ప్రవర్తన. 5. ఆ. 'మలయు' 6. సకలంబునకు. 7. ఆ 'పరంపరల.' 8. ఆ. లవంబున.

ప్రతాప ప్రభావనిగ్రహానుగ్రహ దాక్షిణ్యంబు లత్యుత్కృష్టంబులై వెలయ శంఖచక్ర గదాపద్మ పీతాంబర కౌస్తుభ వనమాలికా శ్రీవత్సలాంఛనప్రముఖ లాంఛనంబులతోఁ జతుర్దశభువనంబులం బ్రవర్తించుచు, సర్గస్థితిప్రళయ కర్తృత్వంబునఁ బ్రాణివర్గంబుల నరయుచుండు, నయ్యవతారంబులలో మిక్కిలి కృష్ణావతార విలసితుండగు విష్ణుండు సహజమాయా మానుషవేష ధారియై తత్పురుష ప్రభావంబు గలిగి విహరింపుచుండు. అతండె కౌరవ కులం బాహుతింగొని ధర్మనందనుఁ బట్టంబుగట్టి భవద్వంశంబునిలిపిన భక్త పరతంత్రుండు. తత్కపట కేళీకృత్యంబులు నుర్వ్యో, మాయావిధానంబులు. నీకుఁ జెప్పనమకట్టిన కథాప్రసంగంబు నదియు వినుము. 42

క. భూమిన్ "సర్వం హస్తి ప
దేమగ్న" మ్మనెడు మాడ్కిఁ దెలియఁగఁ దన్మా
యామగ్నము శివవిధిర
క్షోమరమాయా విధంబు సవనీనాథా. 43

—విష్ణుమాయాతిశయత్వము.—

తే. దేవ గంధర్వ యక్షదైతేయతతికిఁ
గలవు మాయలు విను మల్పకాలగతులు
సలిల జనిబుద్బుదాంబుదచ్ఛాయలట్టు
లన్నిటినిమ్రింగి హరిమాయ యతిశయిల్లు. 44

క. జలరుహ నాభుని మాయా
విలసనమున నుర్లుగొనిన విధమదివినవే
జలజజ శివ వాసవముఖు
లల వడి నుడిగాలిఁబడిన యాకులు వ్రాలెన్. 45

తే. జాతి పుష్పంబునందు వాసనయుఁ బోలె
దీపమునఁ బ్రభ వ్రాలెనా దేవదేవుఁ
గలసి యన్యోన్య సౌభాగ్యగతిఁ జరించు
సిరియు గర్వించి హరిమాయఁ జిక్కువడియె. 46

వ. ఇవ్విధంబున ననవరత సన్నికృష్ట సాంగత్యంబున నద్దేవునికిఁ బ్రాణేశ్వరియై విశాలవక్షస్థల కౌస్తుభరత్నసింహాసనంబున భాసిల్లు సంపద్విలాసినియును, నిరంతర సందర్శన పారాయణ ప్రారంభంబున నయ్యంభోరుహనాభు నాభ్యం భోరుహంబున బంభరాయమాణుండై యుండు నంభోరుహసంభవుండును, నమేయ కల్యాణగుణ సాదృశ్యంబున వేఱులేని మచ్చికలతో హరిహరు లేకాకృతియనుటకు నాద్యైక్యారింగూడి దంటయై నిలిచిన ఫాలలోచ నుండును, సతతంబును నారాయణాష్టాక్షరీమంత్రసంస్మరణశ్రవణ కుతూ

హాలంబున నా పురాణపురుషు నాశ్రయించి తన్మంత్రముఖరియగు వీణెఁ గైకొని పరమభాగవతుండై భవపంకంబునం బడక నిరాతంక సుఖయోగంబునం జెంది, మోహాయత్త విషయరస సంజాత ప్రభూతరోష కషాయితస్వాంతులై పోరలువారిం జూచి ప్రహసించుచు హర్షించుచుఁ జరియించు నారద మహామునీంద్రుండును, మొదలుగాఁగల మహామహిమాఢ్యులు లోకంబుల నల్పప్రాణి మండలంబుల తేజంబులం దమ తేజంబులచేతం గుదియించుచు, నిశాసమయజ్యోతి రింగణ గణద్యుతుల నయ్యైకొలంది మాయించు నతిస్థూల సూక్ష్మ ప్రదీపాంకురంబుల మాడ్కిం బ్రదీపించుచుఁ దమలోన లీలారూపధరుండై తన మూలరూపంబు దాఁచి కలసి మెలసి వర్తించు నయ్యచ్యుతుని నోరసి చూచి యనంత తేజోధాముం డగు ప్రభాకరు సన్నిధింబోలె నిస్తేజులగుదురు. మున్ను చన్న కథలుగలవు. చెప్పెద నాకర్ణింపుము. 47

క. మీతాత ధర్మనందనుఁ
డాతత[1]విభవాధికారయశములఁ దా[2] నే
కాతప వారణముగ వను
ధాతల మొక్కరుఁడ యేలె న్ ధర్మోన్ముఖుఁడై. 48

ధర్మరాజుయొక్క ప్రశంస.

సీ. ధర్మదేవతకు నుద్భవమొంది యత్యంత
ధర్మపరాయణత్వమున నిలిచె
రాజసూయ మహాధ్వర మ్మొనర్పఁగఁ బూని
[3]గుఱుతుగా రాజుల న్ చెఱలుమాన్చె
సత్యప్రతిజ్ఞ విశ్వమునిండ బలవంతుఁ
డయ్యును వనవాస న్ మాచరించె
[4]తేజితఖడ్గధారాజలౌఘంబునఁ
గౌరవవంశ పంకంబుగడిగె

తే. గీ. నిఖిలదిఙ్మండలాధీశనిత్యదత్త
వస్తు విస్తారపూరిత న్ వాజిమేధ
యాగభాగాది నందితేంద్రాదిదివిజ
నిర్మితఖ్యాతి నొప్పునా న్ ధర్మసుతుఁడు. 49

వ. ఒక్కనాఁడు. 50

---

1. విద్యాదిగౌరవాంతంబున 2. అ. పా. పాంత్తంబునసె । శాతప. 3. గురుతర రాజులం. 4. జితఖడ్గధారాజ లౌఘంబుచేతను.

ఉ. ఇందు కులప్రభూతపృధివీశ్వరుఁడో[1]దలపట్టభద్ర ల
క్ష్మీందనరారి యెక్కఁగఁ బ్రసిద్ధికి నెక్కిన యాసముజ్జ్వల
త్సుందరరత్న సింహముల శోభిలుచున్న పసిండిగద్దెఁ జెం
పొందఁగ నింద్రులీలఁ గొలువుండె నమన్నృపదీపితాంఘ్రుఁడై. 51

సీ. కౌరవాధీశోరుకాండద్వయద్రోహి
పటుగదాహస్తుండు పవనజుండు
కర్ణవక్షఃపీఠఘట్టన చణబాణ
జనక గాండీవపాణి సవ్యసాచి
చటుల కౌరవ్య పక్ష [2]విపక్ష నిగ్రహ
వ్యగ్రశౌర్యుఁడు మాద్రి యగ్రసుతుఁడు
కైతవద్యూత విగ్రహకారి సౌబల
హననధుర్యుఁడు నకులానుజుండు
తే. ననుఁగుదమ్ములు నలుగురు నర్థిఁ గొలువ
నింద్రునకు గీష్పతియుఁబోలె నెనయఁ దనకు
ధౌమ్యుఁ డుచితాసనమున సద్ధర్మకథల
వలన రాజర్షిమార్గముల్ దెలుపునపుడు. 52

వ్యాసుని వచ్చుట.

ఉ. కౌరవ పాండవేయ కులకర్త కళింద సుతాంతరీప వి
స్ఫారతరా కరోద్భవ లసద్రుచి సాంద్ర మహేంద్రనీల మం
భోరుహసంభవాకృతి విమోహిత మోహారణప్రచండ వి[3]
ద్యారవిమండలోదయము వ్యాసమహాముని దోఁచె ముందటన్. 53

సీ. జమున పుంభావమై సాక్షాత్కరించెనో
లలిత మహేంద్ర నీలములప్రోవొ
నవ్యసాలగ్రామ నగశృంగ మెగసెనో[4]
సుస్మేరకల్హార సూనవనమొ
కోమల పల్లవాంకురిత తాపింఛమో
ఘనతరామృత మేఘ ఖండభరమొ
సామాధి దైవతోద్దామ విలాసమో
హరిమూర్తి నచ్చొత్తినట్టి రూపొ
తే. యనఁగ దూర్వాంకుర శ్యామలాంగ దివ్య
కాంతి చకచక లాశలఁ గడలుకొనఁగ

1. వీశ్వరమేయుల. 2. (ఆ. పా.) పక్షపాతనిగ్రహ. 3. విమోహా తమోహా తమోహారణ.
. ఆ. పా. మెసలెనో.

నిష్టదైవంబుపోలె సమిద్ధకరుణ
నెదుటఁ దోఁచిన వ్యాసమునీంద్రుఁ జూచి. 54

ధర్మరాజు వ్యాసులవారికి నమస్కరించి పూజించుట.

క. మానసము నిండి వెలువడు
నానంద రసంబుపోలె నశ్రులు దనక
న్నోనల దొరఁగఁగఁ గ్రక్కున
నా నరపతి గద్దెడిగ్గి యంఘ్రుల కెఱఁగెన్. 55

మ. సకలక్ష్మావర సార్వభౌమ పదవీసామ్రాజ్యపీఠస్థుఁడిం
దుకులగ్రామణి ధర్మనందనుఁడు దోడ్తోఁగూడి తత్సోదర
ప్రకరంబున్ నిఖిలోర్వీపాలక సుహృద్వ్రాతంబులున్ మ్రొక్క ర
త్నకిరీట ¹ప్రసవార్చ్చలందనరెఁ దత్పాదద్వయం బయ్యెడన్. 56

వ. ఇట్లు సహజన్మ సామంత సుహృత్సంతానంబుతోఁ బ్రణమిల్లి వినయ వినమిత శరీరముకుళీకృతహస్తారవిందద్వంద్వసందర్శితభక్తితాత్పర్యంబులతోఁ దోడ్కొనివచ్చి సభామంటపమధ్యప్రదేశంబున సమున్నతకుశాసనంబున నునిచి పూజించి తదనుమతంబున నిజసింహాసనాసీనుండై తగినవారలఁ ²దగిననెలవుల నుచితపీఠంబులనుండ నియమించి ప్రాంజలియై యభిముఖుండగు నాధర్మతనయు నవలోకించి కృపాయత్తచిత్తంబున నమ్ముని కులోత్త
ముం డిట్లనియె. 57

వ్యాసుఁడు ధర్మరాజును శ్లాఘించుట.

మ. జననాథోత్తమ ధర్మనందన! హరిశ్చంద్రక్ష్మాభర్తతో
నెనయై నిల్చితి సత్యవాక్యమున ధాత్రీశోత్తమశ్రేణిలో
నని నిన్నె³చ్చెద నట్లకాదె, సుజనుండై నట్టి వాఁడార్యవ
ర్తన వర్తించినఁ గీర్తియున్ సుకృతముం బ్రాపింపదే యెయ్యెడన్. 58

శా. ప్రాలేయాంశు కులావతంసములలో భాన్వన్వయోద్భూతభూ
పాలశ్రేష్ఠులలోన రామునిక్రియం భాస్వద్ఘన బ్రహ్మవి
ద్యాలక్ష్మీప్రభవంబు శౌర్యనయయుక్త ⁴భ్రాతృసౌజన్యముం
ద్త్రైలోక్యంబున నెన్నఁ వెలసి తార్క్ష్యస్తుత్య ధర్మాత్మజా. 59

క. జలరుహసంభవముఖులకుఁ
⁵గొలఁది యెఱుంగంగరాని గోవిందుఁడు నీ

---

1. ఆ. పా. ప్రసవార్చనందనరె. 2. నయ్యెనెలవుల. 3. నని నిన్నెంచగ. అనిమున్నెచ్చెద
4. ఆ. పా. 'నయయుక్తి' 5. కొలదియు నెరుగంగరాని.

శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయము, సుల్తాన్ బజార్, హైదరాబాద్.

కులమునకుఁ గూర్మిచుట్టము
చెలికాఁడును నయ్యె నేమి చెప్పుదు నింకన్. 60

వ. అని హరిందలంచి తద్భక్తవత్సలత్వంబు నూహించి. 61

తే. భక్తపరతంత్రుఁడై నయా పద్మనాభుఁ
డేడుగడయును దానయై యెల్లకడల
మిమ్ముఁ బ్రహ్లాదుఁ బోలెన మేయకరుణఁ
[1]దగిలి రక్షించె ఘోరదుర్దశలవలన. 62

సీ. కావఁడే మానంబు కౌరవసభలోన
పాంచాలికక్షయాంబరములొసఁగి
యాఁకొన్న దుర్వాసు నలుకచేపడకుండ
నరయఁడే నిను పులోకార్థియగుచు
రవిగ్రుంకకుండ సైంధవు ద్రుంచు సవ్యసా
చి ప్రతిజ్ఞ నిలుపఁడే చిక్కఁబెట్టి
ధృతరాష్ట్రు కౌఁగిట మృతిమాననుక్కకం
బము చేతఁ బ్రోవఁడే పవనతనయు

తే. [2]నాదరింపఁడె నారాయణాస్త్రవహ్ని
బలము దెగకుండ ద్రౌణిశాపంబువలన
నుద్ధరింపఁడె మీవంశ ముర్వినెడల
కుండఁ గృష్ణునివంటిహితుండు గలఁడె. 63

వ. వెండియు నాఖండలాదులయెడ నసురులుంబోలె పాపవర్తనులైన ధార్తరాష్ట్రులు మీమేలు సహింపఁజాలక యకారణంబ వైరంబునూది కర్ణసౌబలుల దుర్మంత్రంబున నట మిమ్ముఁ గపటవ్యాపారంబున హింసింప సమకట్టి చేయు దుష్కృతంబులన్నియు మీ రెఱుంగకుండిన సర్వాంతర్యామిగావున నయ్యనంతుండు దూరస్థుఁడయ్యు నికటస్థుండునుంబోలె నిరర్థకంబులు గావించుచుండు. మీరెల్ల నచ్చెరువడిచూడ భగదత్తుండు వైచిన దేవాసుర నిరంకుశంబగు వైష్ణవాంకుశంబు విజయునిం బొలియింపకుండ నడ్డమై ముందట నిలిచి దాని తన కౌస్తుభగ్రైవేయ లక్షితంబైన వక్షస్థలంబున వైజయంతికి దండయగు పూదండగా ధరియించియు నింద్రదత్తయగు నుగ్రశక్తి పార్థునిమీఁద వైవకుండ కర్ణదుర్యోధనాదులకు మఱపుఁబుట్టించియు, నారాధేయుండలిగి యేసినయమోఘనాగాస్త్రంబు తాకుసంబోకుండ రథంబు గ్రుంగనదిమియు, ప్రత్యస్త్ర శూన్యుండైన నరుని తలఁగాచియు, భీష్మద్రోణ కృపాశ్వత్థామ

1. కలిగి రక్షించె ఘోరదుఃఖములవలన, 2. ఆ. పా. ఆశ్వసింపఁడె.

కృతవర్మ ప్రభృతి మహావీరపురుషుల మంత్రవీర్యవంతంబులగు ననన్యవార్య శౌర్యదివ్యాస్త్ర సంఘంబు లసంఖ్యంబులై విలయసమయ ధారాధర ఖండంబులవలనం దొరఁగు [1]పిడుగుల చందంబున పైఁబయింబడుచున్న నద్దేహంబు దహింపకుండఁ దదీయ తేజోవహ్నులంతర్ధానంబు నొందియుండం దోడ్తోన సంస్తంభింపఁజేయుచుఁ, బోరుతుది ధనంజయుం దొలఁగించి యయ్యనల శిఖాముఖంబులకుఁ దురగ సహితంబగు రథంబునాహుతింగాఁ జేసియుఁ, బుత్రశోకార్తింగుందు గాంధారి క్రూరశాప వ్యథాభారంబు మీయందఱకు లేకుండం బరిహరించి తానే వహించియు, నపార కౌరవకుల పారావారంబు నిశ్శేషంబుగా శోషింపంజేసియు నశేషసముద్ర ముద్రితవసుంధరా భార ధౌరంధర్యంబు నీకుఁ బాపరహితంబుగా ననుగ్రహించి నిన్నుం గీర్తిసుకృతంబులకుం బ్రథమగణ్యునిఁగాఁ బ్రసాదించె నదియునుంగాక.— 64

సీ. మేనత్తయని గొంతి ◊ మెయికొని పూజించు
నెమ్మిన మఱందియై ◊ నీకు మ్రొక్కు
ననుఁగు నెచ్చెలి కాని ◊ యట్లపావని మెచ్చు
నర్జునుఁ దనప్రాణ ◊ మని తలంచు
కవలసాత్యకియందుఁ ◊ గలకూర్మి పాటించుఁ
బాంచాలిఁ జూచు సు◊భద్రవోలె
నాత్మకృత్యములుగా ◊ నరయు నీపను లెల్ల
మేలు సేయ నెకోరు ◊ మీకు నెపుడు

తే. తల్లిదండ్రులమీఁద సోదరులమీఁద
ధర్మపత్నులమీఁద నాత్మజులమీఁద
లేదు మీమీఁదఁ గల్గు ప్రహ్లాదభరము
ధర్మనందన! దేవకీ ◊ తనయునకును. 65

మ. అమరేంద్రద్రష్టలచేత మ్రొక్కుగొను నయ్యంభోజ పత్రాక్షుఁడ
య్యమరేంద్రద్రష్టలు చూడ నెమ్మిఁ బ్రణతుండై కంటికిన్ ఱెప్పచం
దమునన్ నీకు సహాయుఁడై తిరుగుచున్నాఁడట్టి నీవంటియు
త్తముఁ డాదివ్యులయందునైనఁ గలఁడే ◊ ధాత్రీశు లింకేటికిన్. 66

వ. అని సాత్యవతేయుండు పలికిన సత్యవచనంబులు విని ధౌమ్యపురోగములైన గురువిద్వజ్జనంబులును, భీమార్జున నకుల సహదేవులును సేవాగతులై యున్న సూర్యసోమవంశ సంభవులగు నుత్తమక్షత్రియులును హితామాత్యవర్గంబులు నట్లయౌనని పరస్పరాలోకన స్వీకృతాంగీకారులై యతిహర్షంబునం బొంది దేవకీనందను దయాదాక్షిణ్యంబుల నభినందించుచున్నం గొలువు

1. వెడిపిడుగు.

భృంగ సంగీతంబులతోఁ జెంగలువకొలను మెలంగినచందంబున నందంబయ్యె,
నమ్మహారాజశ్రేష్ఠుండును మునిగరిష్ఠుని ముఖచంద్రబింబంబు వలనం
దొరఁగిన పుండరీకాక్షుని నామాక్షరంబులను నమృతబిందుబృందంబులు
శ్రుతిపుటంబులం బడిన యప్పటినుండియు నంతర్నిరీక్షణంబున నుత్ఫుల్ల
పులకకలికాభిరామాంగంబుతో నంతరంగంబు నిరంతరానందరససరసి తరం
గంబుల నోలలార్చుచున్నవాఁడై సుఖపారవశ్యంబువలనఁ గొండొకదెలిసి
బ్రహ్మధ్యానానంతరంబున యోగిపుంగవుండునుం బోలె కన్నులువిచ్చి యంద
ఱంగలయ నాలోకించి యమ్మహాభాగున కిట్లనియె. 67

ధర్మరాజు శ్రీకృష్ణప్రభావము వర్ణించుట.

క. ఆహా కృష్ణుని సుగుణ
వ్యాహారము లింతయొప్పు నా విన నవము
క్తాహారకలాపములకు
సాహాయ్యమొనర్చు మీవచస్సామగ్రిన్. 68

క. హరినామోత్కరములు శుభ
కరములు త్రైలోక్యవిజయకరములు శ్రేయ
స్కరములు హితకార్యవశీ
కరములు సత్పురుషసౌఖ్యకరములు వినినన్. 69

చ. కలమృదువల్లకీరవముకంటె వసంతవిహారచారుకో
కిలనినదంబుకంటె నళికీరరుతంబులకంటె తాళసం
కలితమృదంగశబ్దములకంటె మనోహరకామినీవచః
కలనలకంటె నింపొసఁగు నా చెవికిన్ హరినామవర్ణనల్. 70

క. మీ రానతిచ్చినట్లన
నారాయణుఁడార్తరక్షణపరాయణుఁడా
ద్వారవతీపురపతి యా
ధారము లేకున్న బ్రతుకఁ దరమే మాకున్. 71

క. జలరాశి మగ్నవసుధా
తలమెత్తిన క్రోడమూర్తి తాఁ గావున నా
కులముద్ధరించె హరి యి
మ్ములఁ గౌరవ్యార్ణవ[1]మున మునిఁగిన దానిన్. 72

ఆ. భక్తితోడఁ దన్ను భావించు దీనుల
నెలమితోడఁ బ్రోచు నెనరుగలిగి

---

1. వ్యాన్వయమున.

కోరి తన్ను వెతకు ॥ వారికి వెన్నిధి
యట్లదోఁచి ప్రోచు ॥ నచ్యుతుండు. 73

వ. అంతియకాదు. ప్రబలతరతృణస్తంబసముచ్ఛేదనానంతరంబున వర్షధారాభిషేచనంబుచేత సస్యభరంబును, విషవృక్షకంటకలుంఠనానంతరంబున వసంతసమాగమంబుచేత నుద్యానవనంబును, సంసార సంకుల విషయభోగ వైరాగ్యానంతరంబున చిదమలానందలహరిచేతం బరమయోగి హృదయంబును, బహుళ బహుదీర్ఘవ్యాధి మోచనానంతరంబున హితాన్నపానాదిక ద్రవ్యవిభవంబుచేత శరీరంబును, దురహంకారకాకవిద్విపాత్పశు కంఠదారుణ ఘంటా ఘణ ఘణ త్కారనిరాకరణానంతరంబున రసికసుకవికావ్య ప్రసంగ గంభీర వచస్సారస్యంబుచేత నాస్థానంబు నెవ్విధంబున నభివర్ణింప నొప్పు నట్లన క్రూరకౌరవ్యకులపంకకళంకక్షాళనానంతరంబున చక్రధరునికరుణా కటాక్ష నిరీక్షణంబుచేత జగదేకపూజ్యంబైన కరినగర సామ్రాజ్యంబు నాకు సిద్ధించినయది. అమ్మహాప్రసిద్ధియుఁ బ్రతియుగంబునఁ బ్రహ్లాదచరిత్రంబును గజేంద్రమోక్షణ ప్రకారంబును విభీషణ పట్టాభిషేకపుణ్యకీర్తనంబును ధ్రువోపాఖ్యానంబునుంబోలెఁ జంద్ర సూర్య సాగర మేరు ధరణీతలంబులుంగల కాలంబు వెలయు హరిసమకట్టిన వాఁడు. మఱి యట్టి ప్రభావంబు బ్రహ్మ రుద్ర మహేంద్ర గంధర్వ యక్షరాక్షస సిద్ధవిద్యాధర శ్రేణులలో నెవ్వరికైనం గలుగుట వినినయెన నెఱుంగుదుమే. ఈ ముకుందుండే పరమపురుషుండది యెట్లంటేని. 74

చ. హరియును నేముఁ గూడినది ॥ యాదిగ నమ్మహనీయ మూర్తివి
స్ఫురదురుతేజమాత్మఁగని ॥ పొందుగఁ గేలిమనుష్య వేష సుం
దరుఁడగు నాది పూరుషుఁ డితండని మ్రొక్కఁ దలంచి, యాతఁడే
పరువడిమ్రొక్కినం బ్రకృతి ॥ బాంధవుఁడంచును గూర్మిసేయుదుౘ. 75

ఆ. మ్రొక్కి నిలిచినపుడు ॥ మక్కువ మఱఁదిగా
గారవించి శౌరిఁ ॥ గౌఁగిలింతు
వెనుక నితఁడు దైవమనుభీతి వాటిల్ల
భక్తి నుతియొనర్తు ॥ భావ[1]వీధి. 76

మ. గురుభీష్మార్జున సూనులాజిఁ బడినౘ ॥ క్షోభించి మే[2]మార్తిచేఁ
బొరలంజూచుచు మందహాసవదనాం ॥ భోజంబుతో నుండ నె
వ్వరు వడ్డందుది మేలెకాఁదలఁచు భావం [3]బుట్టనేనా మహా
పురుషుం జూచుచునుందు నయ్యడలు దాఁకబోవుందదాలోకనౘ. 77

1. ఆ. పా. విధుల. 2. మోహార్తిచే. 3. ఔట్లు.

క. సంధియొనర్పనె కోరుదు
బంధుక్షోభమునకోడి - పలుమరు నదిని
ర్బంధప్రయత్నమనియును
సంధింపఁడు పెంచు నీరసమె యిరువాగుల్. 78

ఉ. అన్నలు దమ్ములుం గురులు - నాప్తులు విప్రులు నాశ్రితాళియుం
బన్నినపోరు ఘోరమగు - పాతకమేలని మానఁ జూచినన్
మిన్నక సాక్షిమాత్రములు - మీరలు దీనికి మూలమేనె కా
నున్నది కాకపోదనుచు నుల్లముఁ దేర్చుఁ [1]దదీయబుద్ధిచేన్. 79

చ. కురుకులసంతతియుంబు నృపకోటుల చావుత దాప్తమిత్రసం
హారణము తత్కులాంగనల - యార్తరవోత్కట వహ్నిపాతని
ష్ఠురరభసంబు చూడనతిశోకభయంబగు మాకునమ్మహా
పురుషుఁడు భార[2]మెల్లడిగి - పోయెనటంచు[3]హసించునవ్వలన్. 80

వ. అదియునుంగాక. 81

తే. కనకపీతాంబరంబుతోఁ - గౌస్తుభంబు
తోడ నానందమగు హరి - దోచునెపుడు
కమలనేత్రుఁడు నాకన్నుఁ - గవకునెదుట
నిఖిలరూపంబులను జెందు - నీడఁ బోలె. 82

చ. జలధ[4]రకోమలావయవ - సంపదతో వెలిదమ్మిరేకులం
గలకలనవ్వుచున్న తెలి - గన్నులతో హరివచ్చి ముందటన్
నిలిచినఁ జోతుఁ గొండొకవి - నిశ్చలదృష్టులఁ జూడఁ జూడను
జ్జ్వలరుచిరాశియా, నవయ - వంబులు చూపక యేమి చెప్పుదున్. 83

శా. ఆ తేజంబును నీలపీతసితవ - ర్ణాయత్తమై క్రమ్మరన్
శ్వేతంబై నరుణంబయై నసితమై - వేర్వేఱ నిట్లిట్టి[5]దో
చూతంబంచుఁ దలంప నెప్పటిగతిం - నువ్యక్తకృష్ణాగతిం
జేతఃప్రీతియొనర్చు మద్భ్రమపరి - చ్ఛేదంబు నౌనంతటన్. 84

క. ఇదియెల్లనెఱిఁగియునునా
మదిఁ గృష్ణుండాదిపురుష మయుఁడనుతలఁ ప
ట్లాదవఁ గనీ [6]విజ్ఞానం
బదియేమొకో యనుచువగ[7]తు - ననవరతంబున్. 85

---

1. ఆ. పా — నేపుణతదియ్యబుద్ధికిన్, 2. భారమెల్లడగిపోయె, 3. హరిందలఁపునవ్వలనూ,
4. రుహా, 5. వెర్వేర నిల్లెంన్నుచున్, 6. తత్వజ్ఞానంబది, 7 దలతు.

కృష్ణుని యాథార్థ్యము వ్యాసులవారిని ధర్మరాజడుగుట.

వ. ఇవ్వి చిత్ర కృత్యంబు లెట్టివి, యమ్మహానుభావుండు నిగూఢ తేజుండై శాణోత్తేజితంబుగాని మాణిక్యంబు చందంబున నున్నవాఁడు దర్శితాదర్శిత ప్రభావుండై జలధివిలోల వీచీనిచయ ప్రతిబింబిత ప్రభాకరు ననుకరించుచుఁ [1]బ్రవర్తించు. దీని విభజించి కృష్ణుని కలరూపంతయు మీ దివ్యదృష్టిం బరామర్శించి వచింపుఁడు. మీరు త్రికాలవేదులు. సకల విద్యాపారంగతులు నఖిలసచరాచర జగద్వ్యవహార విజ్ఞులును నగు వివేకనిధులు. మీకు నగోచరంబులైన యవి లేవు, పెద్దకాలంబునను[2]బట్టి నామనంబు తత్సందేహాందోలాయమానంబై యున్నయది. మీ సత్యవాక్య కౌశలంబునం గైతవచ్ఛాదితంబైన తత్స్వరూపంబు రాజహంసముఖంబున నుదక సమ్మిశ్రితంబైన దుగ్ధరసంబునుంబోలె నేర్పడునని ప్రార్థనాపూర్వకంబుగాఁ దన్ను ధర్మనందనుం డడిగిన యపూర్వ తాదృక్ప్రశ్నంబునకు నచ్చెరుపడి వేదవ్యాసమునీశ్వరుండు కొండొకదడవు నిష్కంప నిస్తరంగ తరంగమాలి[3]యుంబోలె నూరకుండి తన యంతర్గతంబున నిది విష్ణుమాయా విభ్రమంబని నిశ్చయించి యిట్లనియె. 86

ఇదియంతయు విష్ణుమూర్తి మాయయని వ్యాసులవారు చెప్పుట.

క. ఈయెల్లదియు[4]ను నాతని
మాయానాటకము విష్ణు ఽ మాయ యెఱుంగం
దోయజభవునకు నరిదిత
దాయత్తం బీజగత్త్ర ఽ యంబును నధిపా. 87

చ. తనఘనమాయ లోకము, ని ఽ దానము దానికిఁ దాన కృత్యముల్
దనయవ కర్త దాన సఫ ఽ లత్వము బొందెడువాఁడు దాన ధ
ర్మనియమకారి దాన పర ఽ మంబగు తేజము దానయై జగ
ద్వినుతుఁడు లోకముల్ నడుపు ఽ విష్ణుఁడు సర్వము దానకావునన్. 88

చ. నెఱినిజతత్త్వమేరికిని ఽ నిర్ణయమొందఁగ నీఁడు లీలమై
మెఱపును బోలెఁ గొండఱక ఽ మేయదయాకృతిఁ జూపుఁ జూపిత
న్నెఱిఁగితిమన్న మాయఘటి ఽ యించు నహంకృతిఁ బాసి భక్తిమై
నఱగొఱలేనివారికి ని ఽ రంతరముం గనుపట్టు భూవరా. 89

వ. అతండు కపటనాటకుండు తనమాయా నిర్మితంబగు జగంబెల్లు నడపవలయునట్లు నానారూప వర్తనంబులం గార్యసంసిద్ధిఁ బ్రవర్తించు నీవడిగిన సంశయంబు లెల్ల నేర్పరించెద వినుము. 90

---

1. ప్రా—వెడలి, 2. నకుంబండె. 3. మాలికయుం. 4. ఆ. షా. వినుము.

విష్ణుప్రభావము.

క. వనజాక్షుఁడు నీరూపునఁ
దనతేజము నిల్పి కొంత | దనపనిఁ దీర్పన్
నినుఁ బెద్దఁ జేసి ప్రొక్కను
జనవర సహచరితకార్య | సఫలతకొఱకున్. 91

చ. అనలరవీందు రుద్రజల | జాసన వాసవులందునున్నయి
య్యనుపమదివ్యతేజమును | నాహరియంశము కాదె వారివం
దనములఁ దన్నుఁ జేయుతఁడు | తద్విషయంబులఁ గూడి మర్త్యవ
ర్తనమున నేరికిన్ సహజ | తత్త్వముఁ జూపకమాయ నెంపునన్. 92

వ. కావున నీకు ప్రొక్కుట బంధుభావంబని తలంపకుము, [1]తనను దానే సన్మానించుకొనుటగా వితర్కింపు మతనికి నీవు నేనని భేదంబు లేదు. పూ[2]జ్యపూజక పూజారూపంబులు విష్ణుండ. 93

క. వన[3]జాసను శాసనములు
తనమాయాకృతములగుటఁ | దాఁ బన్నిన మే
లును గీడును జంతువులొం
దినపరహిత మహితమునఁడు | నియమస్థితికిన్. 94

వ భీష్మద్రోణాదులయం[4]దుఁ బితృమా[5]తృకళత్ర పుత్రాది జంతుసంతతియందు నెవ్వరెట్లైన నది యతనికి సంతోషంబుగాని దుఃఖకారణంబుగా దమ్మహాపురుషుండానందమయుండుగాని దుఃఖకలితుండుగాఁడు, మఱిమాయందు ననుగ్రహంబు గలిగి మమ్ము రక్షించుచున్నవాఁడని పలికితి వది యెట్లంటేని.

క. భక్తాధీనుఁడు గావున
భక్తుల నాపదలవలనఁ | బనివడి కాచున్
భక్తప్రవరుల మిము నా
సక్తిన్ రక్షించు టెంత | చక్రధరునకున్. 96

వ. తొల్లి ప్రహ్లాదాదుల నెవ్విధంబుం బ్రతిపాలించె వినవె యతనికి ప్రపన్న ప్రతిపాలనంబు వ్రతంబు. 97

క. వినుభూభారముఁ దీర్పఁగఁ
బని బూనిన చక్రధరుఁడు | పనిచిన పనియె
ట్లానరించిన పాపము లే
దనఘా తాన్మ సేయువాఁడు | నచ్యుతుఁ డరయన్. 98

---

1. తనకు. 2. ఆ. పా. పూజ్యపురుష పూజారూపంబుల విష్ణుండా. 3. జననాథన శాసనములు. 4. యె(డ)ల. 5. భాతృపుత్ర పాత్రాది.

క. మనుజుండే చందంబున
దనచేయు నఘంబులైన ధర్మములైనన్
వనజాక్షు సేతలని మన
మునఁ దలఁచిన నుభయకర్మముక్తుండు దుదిన్. 99

క. మీరణకృత్యము విష్ణు
ప్రారంభముగాన పరమపావన మయ్యెన్
గౌరవ పాండవవీరుల
పోరుత్తమ మనఁగ నెగడు భువనములందున్. 100

ఆ. హరికిఁగానియజ్ఞమైన ననర్థప్ర[1]
బీజ మచ్యుతునకుఁ బ్రీతియొసఁగు
బ్రహ్మహత్యయైన పరమధర్మము ధర్మ
శాస్త్రవాక్యమర్మ సరణి వినుము. 101

వ. అత్యంత సాత్త్వికజ్ఞానవంతుండవుగావున నీకు నట్లకొంత కొంత నిజతేజో విలసనంబు ప్రకాశింపంజేయుట యనుగ్రహంబు. 102

చ. జనన సహస్రపుణ్యఫలశంబరధారలనూని సాత్త్వికం
బనియెడు విత్తునన్మొలచు నచ్యుతభక్తి సురద్రుపల్లి స
జ్జన హృదయాలవాలముల సారెకుఁ బ్రోది యొనర్చుచుండ నం
దున ఫలమై జనార్దనుఁడె తోఁచి ఘటించుఁ దదీయ సౌఖ్యముల్. 103

చ. అనుపమ విష్ణుభక్తియు సమంచిత సాత్త్వికధర్మసత్తపో
ధనతయుఁ గల్గునిన్ను హరిదాన దయున్ జగదేకపూజ్యుఁగాఁ
గనియును నీకు నిట్లు పొడకట్టుట మోక్షము నీఁదలంచి యీ
యనువునఁ గాదె భక్తులఁ గృతార్థులఁ జేయుచునుండు నిచ్చలున్. 104

క. తగ సర్వంవిష్ణుమయం
జగత్తనుట వినవెయట్ల సర్వగతుఁడు త
త్త్వగరిష్ఠులకుం గనుపడు
ప్రగుణములై యందునతని ప్రతిబింబంబుల్. 105

చ. త్రిగుణమయుండు గావునఁ బ్రదీ[2]పుఁడగున్ వివిధప్ర[3]భాప్తి ని
మ్మగనొకవేళ నొక్కెడ మూటను నేర్పడియుండుఁ గేవలుం
డగు పురుషుండు గావున క్రియాపరతంత్రుఁడు గావునన్ సమ
స్తగుణ విలాసమూర్తులఁ బ్రసక్తివహించి నటించు నొక్కచోన్. 106

వ. అని సర్వంబునుం దేటపడఁ బరాశరనందనుండు పలికిన ధర్మనందనుండువిని, మహాత్మా! మీ హృదయంగమ ప్రమాణవాక్యంబుల నాసందేహ నివృత్తి

1. పుత్రేజయచ్యుతు. 2. ఆ. పా. ప్రదీప్తమగున్. 3. వివిధప్రదాప్తి.

మయ్యె. వాసుదేవుండట్టి వాఁడయ్యునైన నింకనొకటి యడిగెద. నప్పురుషోత్తముండు నిజవే[1]షంబు డాచి మాయామానుష వేషధారియై జగంబులు నడుపుచుండు. తద్విలసనం బెద్దియుంగానక భ్రమసితిరుగు మముబోంట్లు తుదిముట్టనెఱింగి ముక్తి వడయఁజాలరు గాక. విజ్ఞానదృష్టిఁ బెక్కుతెఱంగుల నతని మొదలితేజంబుఁదెలిసి కృతకృత్యులైన మీరట్లు తత్పరమసాయుజ్యముక్తిం బొందక యుంటకుం గారణంబేమియనిన నమ్మునియిట్లను. సకలంబు నతని మాయావలితంబు తన్మాయాతిమిరంబు జగంబులన్నియుంగప్పి సకలజనుల నజ్ఞానాంధులం గావించుచున్నది. అది భేదింప నెవ్వరికి నలవిగాదు. దానంజేసి విష్ణుసాయుజ్యంబు దుర్లభంబు క్రమక్రమంబున నతనియందు నక్తిమెక్కించిన పరమభాగవతులకు సిద్ధించు, నహంకారపరులైన వారు మాయాచక్రంబునందు పరిభ్రమింతురు. వీరు వారనవలదు. సకలజనులు ప్రతిభాశౌర్య విద్యాప్రభావంబుల నహంకరించుచుండ్రుగావున ముక్తి వడయనోపరు. సాత్వికగుణంబుగలిగి యతని నెఱుంగుటయరిది. అహంకారగంధులై విష్ణుమాయం దిరస్కరించి బ్రహ్మరుద్రాదులు మోసపోయిరి. మేమెంతవార మెట్లంటేని నేనెఱింగిన కథలు చెప్పెదఁ గొన్నివినుమని పలుకు సమయంబున. 107

ద్వారకనుండి వచ్చెవటు కె వర్యుఁడొకండు వినీలకంధరా
కారుఁడు, గోపిచందన విశేకస్వరఫాలుఁడు, పారిజాత మా
లారమణీయవక్షుఁడు, మిళత్తులసీనవమంజరీ శ్రవో
హారి ద్వితీయ కృష్ణుఁ డనకాటకపుస్తకహస్తుఁడై దివిన్. 108

సనకసనందన నారద
సనత్కుమారులును వాని కె సంగతిఁబిరుదన్
మనుదెంచిరి తత్తను ది
వ్యనితాంత ద్యుతులు పర్వె వడిఁ గొలువెల్లన్. 109

వాసవనీలజాలముల కె వారణరాలెడు మింటనుండియు
న్భాసితలీల వాని పిరుకిదన్నవ పంకజ రాగరత్న ము
క్తాసముదాయముల్ దొరఁగెఁ గె గన్గొనుఁడంచు వటూత్తమాంబు జా
తాసనజాంగ దీధితుల కె కచ్చెరువందిరి సభ్యులందఱున్. 110

ట్లు గొలువువారెల్ల నెద్దియు నిశ్చయింపఁజాలక తత్ప్రభాపటలంబులు న్నుల మిఱుమిట్లు గొలుపుచుఁ దద్భవన ప్రదేశంబాచ్ఛాదింప సొంపారుచుఁ ండొకప్రొద్దు హర్షవిస్మయ రసంబుననున్న నర్జునుండు గగనతలం బవలో

1. ఆ. పా. తేజంబుడాచి. 2. బ్రశాంతిభావ. 3. 'ల్కా' 4. ప్రా. పా, పటూత్త
జాతాసనితాంత.

కించి సాంద్ర మహేంద్ర నీలనీలాకారుండొక [1]బాలుండును సూర్య సంకాశు లైన వారొక్క ముప్వురును, పూర్ణచంద్రోపమానుం డొక్కరుండును నెవ్వరోకాని యేవురు దివ్యపురుషులు విజయంబు సేయుచున్న వారని వెండియుఁ బ్రతీక్షించి యెఱింగితి నివ్వటుండు ద్వారకా నగరంబువాఁడు కృష్ణుని యంతఃపురస్త్రీలకు రుక్మిణ్యాదులకు నుబుసుపోవఁ గథలుచెప్పు గోవిందశర్మయనువాఁడు. వీనియందు సత్యభామా మహాదేవి యనుగ్రహం బతి సమగ్రంబై యుండు, కడమ నలువురును సనకసనందన సనత్కుమార నారదులు. మీరెఱింగినవార. వారి రాకయునిట్టిదకయని తోచుచున్నయది. అనినఁ గృష్ణద్వైపాయనుండునట్ల నిశ్చయించి యీ గోవింద శర్మయనువాఁడు మహాతపస్వి, సకలకథాప్రవీణుండు. మనముపక్రమించిన విష్ణుమాయా రహస్యంబులన్నియు విశదంబుగాఁ జెప్పనేర్చు, నిక్కడి కథాప్రసంగంబు తన దివ్యచిత్తంబున నెఱింగి వాసుదేవుండే పంపినవాఁడు. తదనుమతంబునఁ దద్దేవమునులును వాని వాక్పాటవంబును తదీయ మాయాప్రభావంబును వినువేడుకఁ జనుదెంచినారనిన నందఱుం గుతూహలాయత్త చిత్తులై తదభిమతాగమన ప్రత్యుత్థాన ప్రయత్నాభి ముఖులగుచుండినంత (వారు) ననంత మార్గంబుడిగ్గి తత్సభా సమీపంబున నిలిచిన. 111

{ ధర్మరాజసభకు గోవిందశర్మయనే బ్రహ్మచారియును సనక సనందన సనత్కుమార నారదులును వచ్చుట. }

శా. పారాశర్యుఁడు దక్కఁ దక్కిన మహా ♦ భాగుల్ సభాసీనుల
ద్వారాస్యన్నమితోర్మి సంఘములతే ♦ వన్నిల్చుడుంసంభ్రమం
బారం [2]గద్దియడిగ్గిపోయి ప్రణతుండై ధర్మజుండర్థిమై
వారిందోడ్కొని తెచ్చియిచ్చె కడువిశ్వాసంబుతో నర్చనల్. 112

వ. తగువిధానంబున నేవురం బూజించి సత్యవతీసుతుని సమీపంబున నబ్బాలుండ గ్రభాగంబునం గూర్చున్నఁ దక్కిన నలువురఁ సుఖాసీనులం గావించి తదనుమతంబునఁ గూర్చుండు సమయంబున. 113

ధర్మరాజసభకు ఋషులందఱు వచ్చుట.

సీ. కశ్యపకణ్వమార్కండేయ భృగువసి
ష్ఠమతంగజాబాలిజహ్నుపులహ
వాలఖిల్యాగస్త్య ♦ గాలవమైత్రేయ
జమదగ్నినారద ♦ శంకుకర్ణ

---

1. ఆ. పా. మహాబాహుండును. 2. ఆ. పా. "బారంసానుజుఁడైన ధర్మజుడు ప్రేమాయత్తచిత్తంబుతో వారిం"

కపిలభరద్వాజ గౌతమచ్యవన వి
శ్వామిత్రమౌద్గల్య ఛందదమన
రౌమహర్షణపైల జైమిని మాండవ్య
వరతంతుశరభంగ వత్సకౌత్సు
తే. లాదిగాఁగలపరమ సంయములువచ్చి
రందుగోవిందశర్మ ధర్మాత్మజునకు
విష్ణుమాయాప్రభావంబు విస్తరించు
ధీరమతినంచు విజ్ఞాన దృష్టినెఱిఁగి. 114

వ. అట్లు సరిత్సాగర పర్వతారణ్యాశ్రమంబుల నున్నవారలును, దిక్పాల భరిత బ్రహ్మలోకవాసులును తండోపతండంబులై పాటల జటాభార దండక మండల దర్భసూత్రాక్షమాలావల్కలాజిన ప్రముఖ లాంఛనంబులతో నారాయణనామాక్షరోచ్చారణ పరాయణులగుచు వచ్చి ద్వారదేశంబునం దొట్టిన. 115

క. కని దౌవారిక ముఖ్యుఁడు
వినయాంజలితోడవచ్చి విన్నపమొనరిం
చినవిని కృష్ణద్వైపా
యనుఁడంపఁగ ధర్మపుత్రుఁడతుల ప్రీతిన్. 116

క. అనుజులు దానును సంభ్రమ
మున నెదురుగఁ బోయివినతి పూర్వకముగ స
ద్వినయమున సమ్మునీంద్రులఁ
గొనిచనియర్చించియునిచెఁ గుశపీఠములన్. 117

వ. తదనంతరంబ వారల యాశీర్వాదంబులతో సోదరామాత్య పరివృతుండై [1]కూర్చుండె. సిద్ధమంత్రకళాప్రత్యక్షీకృత నిజాభిమతుండై దైవతంబుల సన్నిధి సిద్ధపురుషుండునుంబోలె నొప్పుచుండె నప్పుడు. 118

ధర్మరాజును నారదుఁడు శ్లాఘించుట.

క. అందఱు సముచితపూజా
నందితులై యున్నఁబలికె నారదుఁడు జనా
నందకరు ధర్మనందను
చందురునందమృతరసము జారెడుభంగిన్. 119

ఉ. గొంతికి ధర్మదేవతకుఁ గూడిమిపుట్టిన పుణ్యమూర్తివ
త్యంతదయావిధేయుఁడవు తాపసముఖ్యులు నీగృహంబునన్

1. ఆ. పా. పరివృతుండై సిద్ధమంత్రతంత్రంబుల సన్నిధి సిద్ధపురుషుండునుంబోలె నొప్పుచుండెనప్పుడు!

సంతతముం బ్రియార్చనల ఽ సంతసమందుచు నున్నవారునీ
యంతటిభాగ్యవంతుఁడర ఽ యఁగ మఱిలేఁడు జగత్త్రయంబునన్. 120

తే. దేవగంధర్వయక్షదై ఽ తేయరాజ
సభలు చూచితినవియునీ ఽ సభకుసాటి
గావుసురరాజు సభయేమొ ఽ కాని కొంత
ధార్మికశ్రేష్ఠ సంపూర్ణ ఽ ధర్మతనయ ! 121

సీ. వాసవదహనాంత ఽ కాసురవరుణమ
రుద్యక్షనాయక ఽ రుద్రపూజ్యు
లనుచరభూతగుహ్యకసిద్ధగంధర్వు
లైన ద్విపేంద్ర మృ ఽ గేంద్రమూర్తు
లమితశాపానుగ్రహ ప్రభావులుహరి
హరహేమగర్భాదు ఽ లఖిలవేద
శాస్త్రోపనిషదర్థ ఽ సన్మంత్రతత్త్వులు
కల్పాంతరస్థుల ఽ నల్పమతులు

తే. సత్యసంధులు తత్త్వనిష్ఠాగరిష్ఠు
లిట్టిమునులిట్లు నీయింటి ఽ కేగుదెంచి
పూజలందుచునుంట నీపుణ్యఫలము
తత్ఫలమునీకు హరినువ్వొ ఽ ధర్మతనయ. 122

సీ. అఖిలలోకైకనా ఽ యకుఁడాదిపురుషుండు
త్రైలోక్యరక్షావి ఽ శాలబుద్ధి
శ్రీకృష్ణుఁడనుపేరు ఽ చెవులకుఁ జల్లఁగా
భువిదేవకీదేవి ఽ కవతరించి
యనుఁగు ముద్దులబిడ్డఁ ఽ డగుచు నందయశోద
లకునిహపర సౌఖ్య ఽ లక్ష్మినొసఁగ
కంసాదిరాక్షస ఽ కౌరవ్యముఖపాప
కారులఁద్రుంచి భూభారమడఁచె

తే. వెలయనక్రూరముచుకుంద ఽ విభుఁగుచేలు
భీష్మవిదురుని మిమ్ము సంప్రీతిమనిచె
వెండియును నాపయోజనేత్రుండు మిమ్ముఁ
గూడివర్తించు పాయనినీడఁబోలె. 123

వ. అని నారదుండు పలికినవట్ల యాసనని యశేషమహర్షి పుంగవకులంబు సవిశేష భాషణంబుల ధర్మనందను భూషించిన శేషపన్నగ సహస్రముఖ నిర్ఘోషంబు ననుకరించె. తదనంతరంబ సనత్కుమారుండు తన యందలినడుమను

తత్కృష్ట తేజోభిరాముండగుచు గ్రహమండలమధ్యంబున బాల భానుండునుం బోలె ప్రకాశించుచుఁ బ్రతిభా విశేషంబున సభానందకందంబై యున్న గోవిందశర్మంజూచి ధర్మనందనున కిట్లనియె. 124

ఉ. ఈవటు చక్రవర్తిహరి కిష్టసఖుండు సమస్తశాస్త్రగా
థావిదుఁడాత్మవేది సతతంబును నవ్విభురాణివాసముల్
భావముపల్లవించి బహుభంగుల మెచ్చఁగఁ జెప్పఁద[1]త్కథల్
శ్రీవెలయన్ రహస్యకృత రీతుల మిక్కిలి ప్రస్తుతించుచున్. 125

వ. ఇది యెఱింగి వినువేడుక మేము నలువురము శ్వేతద్వీపంబుననుండి ద్వారకా నగరంబునకువచ్చి యచ్యుతునిచేత బహుమానంబువడసి. 126

ఆ. కృష్ణ నీవిచిత్రకేలివర్తనములు
కథలుచేసెనట ప్రగల్భబుద్ధిఁ
గూర్మినీసఖుండు గోవిందశర్మమా
కవివినంగవలయు నాదరమున. 127

వ. అనిన మందస్మిత వదనారవిందుండై నందకపాణి గోవిందశర్మం జూచి నీవు నామీఁది సౌహార్దంబునఁ జెప్పిన కథలన్నియు, మత్ప్రియ బాంధవుండగు పాండవేయాగ్రణియు నిపుడు కరినగరంబున నిండు గొలువుండి వ్యాసభట్టారకుండు[2] వచ్చిన, నతనితో నన్నుం బ్రశంసించి నామీఁది వాత్సల్యంబునఁ బ్రసంగవశంబున హరిమాయా కేలిచరిత్రంబులు వినవేడుకయ్యెడుఁ గొన్ని చెప్పుండని యడిగిన నప్పున్ని యేమేనియుం జెప్ప నుపక్రమించినాఁడు. నీవిమ్మునుల వెం[3]టఁబెట్టుకొని యక్కడికి నరిగి యారాజుకుఁ బ్రియంబుగాఁ జెప్పఁ బొమ్మని యానతిచ్చి వీడ్కొలిపిన వచ్చితిమి. ఇక్కడి కథాప్రసంగంబు నట్లయున్నది. అతని సర్వాంతర్యామిత్వంబు ప్రశంసింప నరిది. ఇంక నతని నీవు ప్రార్థించి మా హృదయంబులు ముదంబునం బొంద నిమ్మునిబృందంబునకుఁ గర్ణానందంబుగా నడిగి వినుమనిన, సంతసించి కృతార్థుండనైతినని హరిదయా విశేషంబుదలఁచి పులకించి సత్యవతీ సుతుని యనుజ్ఞవడసి ధర్మపుత్రుండిట్లనియె. 128

ధర్మరాజు గోవిందశర్మను నిజవృత్తాంతమడుగుట.

తే. అనఘ భూసురతనయగుణాభిరామ
యచ్యుతుని యట్ల నీవు మాకరసిచూడ
నీదు వృత్తాంతమంతయు నెమ్మితోడ
నాకు నెఱిఁగింపుమున్న వినంగవలయు. 129

1. ఆ. పా. సత్కథల్, 2. డచ్చటికి చనుదెంచిన, 3. దోకొని.

క. అహితల్పునకుం దక్కను
మహితోజ్జ్వల పారిజాత మాల్యమొరులకున్
మహిఁ దాల్పరాదు నీకున్
[1]వహియింపఁగ నెట్లొదవెను వటుకుల తిలకా. 130

మ. అనినన్ సంతసమంది యానృపతి యత్యాశ్చర్యముం బొంది క
న్గొనఁ గర్ణామృత వాక్పరంపరల నా గోవిందశర్ముండు మ
న్ననఁ జూడుండని యమ్మహామునులకున్ హస్తాబ్జముల్ మోడ్చి ప
ల్కె నితాంత క్రియ గోపకాంతమురళీ గీత ప్రబంధ ధ్వనిన్. 131

గోవిందశర్మ తనవృత్తాంతము చెప్పుట.

సీ. ఘనుఁడు [2]సాందీపని యనెడు విద్వాంసుండు
రామకృష్ణులకు గారాబు గురువు
ఆమహాభాగుని యగ్రపుత్త్రుండైన
ధర్మశీలునకు నందనుఁడ నేను
నాజన్మవేళ నందకపాణి వినుచుండ
నాకాశవాణి వీఁడఖిలశాస్త్ర
వేది యత్యాశ్రమ విశ్రుతకీర్తి గో
విందశర్ముండు గోవింద మిత్త్రుఁ
ఆ. డనుచుఁ బలికెఁ బలికి నట్లనబ్రహ్మచ
ర్యాశ్రమంబుఁ జదువు నలరియుండె
మైత్త్రిఁ గృష్ణు నగరు మరగి వర్తింతు గో
విందశర్మయనఁగ వెలయువాఁడ. 132

క. చెప్పెదుఁ గ్రొత్తలుగాఁ గథ
లప్పద్మదళాయతాక్షున ప్రాజ్ఞులకున్
జొప్పడ నంతఃపురిలో
నెప్పుడు తత్కేళికలన లేర్పడియుండన్. 133

పారిజాత పుష్పమాలికాప్రాప్తి వృత్తాంతము.

వ. మఱియుఁ బుష్పదండ వచ్చినప్రకారంబునుం జెప్పెద నాకర్ణింపుము. 134

ఉ. ఆరయ సత్యభామ హృదయంబెటులుండునొ యంచుమాయ వి
స్తారము చేసి శౌరి ప్రమదంబున రుక్మిణియాదినైన పం
కేరుహపత్త్రలోచనల కేళివనంబుల నొక్కటొక్కటే
పాఱఁగఁ బారిజాత విట[3]పమ్ములనిల్పె సమ[4]త్వమేర్పడన్. 135

---

1. ఆ. పా. 'వహింపనెట్లొదవె చెప్పుమ' 2. దీప్పుడు నవెడు. 3. నివహంబుల.
4. ఆ. పా. సధర్మ

తే. అష్టమహిషులయిండ్ల సహస్రసంఖ్య
లైన గోపాంగనలయిండ్ల నందఱకును
నన్నిరూపంబులై కేలి నలరెవిభుఁడు
పారిజాత ప్రసూన సౌభాగ్యలీల. 136

క. ఇందీవరదళలోచన
లందఱుఁ దన్నాయమెఱుఁగక బ్దాత్ముఁడు నా
యందయనురక్తుఁడని యిం
పొంది [1]తదాసక్తులగుచు నుండిరి ప్రేమన్. 137

వ. ఇవ్విధంబున నయ్యనంతుఁడనంత రూపవిలాసంబుల దక్షిణ నాయకత్వం బవలంబించి యందఱియెడల మనోవాక్కర్మ విలాసకేళీలీల లోకచందం బుగా మెలంగుచు నుండె నంత నొక్కనాఁడు. 138

చ. దళమగు రూపయావనమదంబునఁబైకొని చంద్రపాద ని
ర్మల కలధౌత సౌధమణి మంటప కోమలపుష్పడోలికా
తలమునఁ బద్మలోచనుఁడు దానురమించుచు సత్యభామ తాఁ
దలఁచెమదీయ కేళికినితండె ప్రియుండని నెమ్మనంబునన్. 139

వ. అట్లు దలంచి యనురాగంబు పెంచి. 140

క. తిలకించుచు పులకించుచుఁ
[2]గలకలమని నగుచు విభుని కాఁగిటఁగోర్కెల్
నెలకొలిపి కబరభారో
ద్గళితోత్కట పారిజాత గంధంబెసఁగన్. 141

ఉ. చయ్యనళయ్యడిగ్గి యర జాఱెడు వేణియు మందహాసమున్
బయ్యెదజీరుపాటు నవపాటలితాక్షులు మర్మసీమలన్
వ్రయ్యలు వాసియున్న నెలవంకలు నొప్పఁగ నాలతాంగియొ
య్యొయ్యనవచ్చె వాకిటికి నుబ్బుచు నవ్విభుఁగూడి క్రీడమై. 142

క. చనుదెంచి వికచపంకజ
వనబంధు[3]రసురభిగంధవాసితమై యిం
పొనరించు కేళి దీర్ఘిక
ననువున మజ్జన మొనర్చె నభిమతలీలన్. 143

వ. కనకపీతాంబరంబులు ధరియించి తత్తీరపారిజాత ప్రసూనంబులు మనోహర మండనంబులుగా నలంకరించుకొని, పుష్పొడియలంది మధురసంబుగ్రోలి యానందలహరిం దేలియాడుచుఁ దదంతిక చంద్రోపల వేదికామధ్యంబునఁ

1. సదాసక్తు. 2. కలుషించుచు. 3. ఆ. పా. వనబంధ సుగంధసురభి.

బుష్పాస్తరణంబునం గూర్చుండి చంద్రికాశీతలంబులగు మండపపవన కందళం
బులచేత సురతఖేదంబపనయింపుచుండిరప్పు డమ్మహాదేవి తనమనంబున. 144

శా. నాతోఁగూడి విభుండు సంతతము ను । న్నాఁడిట్లు ప్రేమోల్లస
చ్చేతో మోదమెలర్ప దీనికి మదిన్ । సిగ్గైన నెట్లున్న వా
రోతర్కింపఁగ రుక్మిణీముఖవరా । గోపాల్ తదుద్యోగముల్
¹చూతామంచు దరస్మితాంశుకలనా । సు స్మేరవక్త్రాబ్జయై. 145

తే. ఇంగితాకార చేష్టలె । ఱింగి మనసు
లోనమెలఁగెడు స²ఖులగా । రానఁబిలిచి
యానురద్రుమకుసుమ చ । యములు గొన్ని
యేర్చికోయించి వేర్వేఱ । యేర్పరించి. 146

తే. దివ్య మాణిక్య పాత్రికల్ । దెచ్చియిడినఁ
దత్ప్రసూనంబులన్నియుఁ । దగిన కొలఁది
నోలిఁబెట్టించి యిట్లనె । నొకతెతోడ
నలిననేత్రుఁడు దనలోన । నవ్వుచుండ. 147

క. ³ఈపువ్వులుగొని రుక్మిణి
కేపారుకడంకతోడ । నిచ్చితదీయ
వ్యాపారము తలఁపును గని
రాపొమ్మని యానతిచ్చె । రాజసమొప్పన్. 148

వ. అప్పుడు. 149

చ. సురతరులాభగర్వమును । శోభనయౌవన గర్వమున్ మనో
హరనవరూపగర్వమున । సంగవికార విహారగర్వముం
బరమహితాత్ముఁడైవిభుఁ డు । పాయని గర్వము సత్యభామకున్
సరిపుఁబోండ్లలోనఁ గడు । సాగుటకున్మదిఁ బొంగిరచ్చెలుల్. 150

వ. ఇట్లు పారిజాత ప్రసూనదాన వ్యాజంబున రుక్మిణ్యాదులకు దనమహారాజ
సంబును బ్రాణేశ్వరు తోడంగూడి యనుభవించు మదన సామ్రాజ్య వైభ
వంబును హృదయశల్యంబై యుండవలెనని కాదె ననుబోంట్లఁబంపుట యని
యా⁴పరిచారికారత్నంబు తన్మనః ప్రసాదంబున నెఱింగి, చూపిన పుష్పపా⁵త్రిక
పుచ్చుకొని రుక్మిణీదేవి నగరికిం జనియె. కడమ సవతులయిండ్లకు నట్ల యా
దేవి నియోగించిన సఖీజనంబులుపోయిరి. అట మున్నపోయినది రుక్మిణీదేవి
కేళీభవన ద్వారంబు ప్రవేశించినఁ దద్వారపాలాంగన వాకిటికి నడ్డమై నిలిచి
దానితో నిట్లనియె. 151

1. చూతంబంచు. 2. సుతుని. 3. ఈ పువులుగొన్ని. 4. సంచారికా. 5. ఆ. పా. పుష్పమాలిక,

క. ఏకాంతంబున దేవియు
శ్రీకాంతుఁడు నున్నవారు | చిత్తజకలనా
వ్యాకులితేంద్రియులై తమ
లోకంబై, పోవఁద[1]గునె | లోనికి నీకున్. 152

క. ఇవ్విరులెవ్వరు బంపిరి
యెవ్వరిచెలివనిన నవ్వి | యెఱుఁగవె యిన్నా
ళ్లివ్విరులెవ్వరి కిం గల
వవ్వారిజనేత్రునగరి | యతివలలోనన్. 153

వ. లేని యేకాంతంబులు గల్పించెదు. పువ్వులెవ్వరు పంపిరెవ్వరిదానవని నన్ను నిరాకరించి పలికెదు. పారిజాత ప్రసూన సౌరభ సౌభాగ్యంబు దేవేంద్రుని నందన వనంబు చూఱపెట్టించి తెచ్చిన వీరపత్నీ తిలకంబగు సత్యభామకుం దక్కఁ దక్కిన యీనగరిమగువలకుం గలుగనేర్చునే యని గర్వించిపల్కిన నవ్వేలడి నవ్వేలయు నిట్లనియె. 154

ఆ. పారిజాతమేమి ప్రాఁతియందఱియిండ్ల
[2]నుంటఁజూడవే పయోజనేత్ర
ముడుతురిట్టి పువ్వు[3]లుడిగెంపువారమా
జననినగరిపారి | జాతమొసఁగ. 155

వ. అనిన పలుకులకుఁ గనలి నవ్వుఁ బలుకుగాఁ దిరస్కరించి మా సత్యభామ మీరుక్మిణికిఁ బువ్వులిచ్చి రమ్మని పంపినది. ఈ పువ్వులిచ్చిపోయెదఁ ద్రోవ నిమ్మని పలుకు సమయమ్మున వారిద్దఱి సంవాదంబు నాలకించి యొక్క సంచారికలోననుండి వచ్చి మహాదేవి యానతియమ్యె రమ్మని దానిం దోడ్కొనిపోయె. నటమున్న యభ్యంతరమ్మున. 156

మ. సుమనోనిర్మిత హార్మ్యనిర్మల శశిజ్యోత్స్నారసస్వచ్ఛన
జ్రమరీచిస్ఫుటవేది లేఁజిగురుపర్యంకంబునన్ రుక్మిణీ
రమణీరత్నము శౌరిఁ గూడి రతిసంరంభంబు చాలించియా
కమలానాథుఁడు డింపశయ్యడిగియోన్ | గాఁడిఁగ వేసోలఁగన్. 157

కృష్ణరుక్మిణీ సంభోగము.

సీ. అంకుశనిర్భిన్న | హస్తికుంభములట్లు
కొనగోటినొక్కులకుచములమర
కీరంబువాయి సోకినబింబ ఫలమట్లు
దంతక్షతాధర | దళముదనర

1. దరమె, 2. నుండజూడవే పయోజనేత్రి. 3. అ. పా. 'ఉడిగాలవారమా.'

నెత్తుటందోఁగిన నిశితబాణములట్ల
కరవాఁడి కెంజాయ కన్నులెసఁగ
మృగయాంతమునఁజిక్కు దగిలిన వెడవిల్తు
నురులట్ల చెదరిన కురులుశెరయఁ

తే. గేళిమైనట్లువచ్చి దీర్ఘికకుడిగ్గి
ప్రమదమున మజ్జనంబాడి పసిడిపచ్చ
పట్టుధరియించి తత్తీర పారిజాత
కుసుమభూషణములుదాల్చి కోర్కెనిండ.

ఆ. పువ్వుదేనెఁ గ్రోలి పుప్పొడియలఁదిత
త్పారిజాత మంటపంబులోన
నలరుపాన్పుమీఁద నాసీనులై యుండి
రింపుఁ బవనమొలయ నెలమిఁ బొంది.

క. అక్కడనక్కడ నాక్రియ
దక్కఁగహరిఁగూడి సమ్మదంబెసలారం
జొక్కమయియుండిరందఱు
నక్కట్టడయేమి చెప్పనచ్చెరు[1]వెందున్.

వ. ఇవ్విధంబున వినోదించుచు రుక్మిణీదేవి తనమనంబున నిట్లనియె.

ఉ. నాకును పారిజాతము మనంబెసలారఁ గనిచ్చెఁ బ్రేమతో
నాకడనే యహర్నిశము నాయకుఁ డుండఁగ సంతఁసుందుచున్
వ్యాకులితాత్మయై యెటులు వర్తిలుచున్నదొ సత్యభామ నేఁ
డాకత చూతమంచు దరహాస విలాస విభాసితాస్యయై.

వ. ఒక్క చతుర సంచారికం బిలిచి క్రొవ్విరి పారిజాతమంజరులు గొన్నింటిఁ
పసిండి పళ్లెరంబునం బెట్టించి యవ్విరులు సత్యభామకుం గొనిపొమ్మని
తోనేకాంతంబున.

క. మాకు నొక పారిజాతము
మాకృష్ణుఁడు దెచ్చినాఁడు మగువాయిది గో
నాకల్పకతరువిరులివి
యేకడలేవనుచుఁ జెప్పి యే[2]తెమ్మనుచున్.

వ. పలుకుచున్న సమయంబై యున్న నాసపత్నిసంచారిక డాయంబోయి.

మ. కనియెన్ రుక్మిణిఁ బూర్ణచంద్రవదనం గంజాతులోఁ బారిజా
తనవీనాభరణాభిరామ నభిజా తన్నీరజారుణ్యామం

1. బొందున్. 2. యేతేనగుచున్.

[illegible]
[illegible] 166

వ. [illegible] 167

క. [illegible]
[illegible]
[illegible]
[illegible] 168

క. [illegible]
[illegible]
[illegible]
[illegible] 169

వ. [illegible]

ఉ. [illegible]
[illegible]
[illegible]
[illegible] 171

క. [illegible]
[illegible]
[illegible]
[illegible] 172

ఆ. [illegible]
[illegible]
[illegible]
[illegible] 173

వ. [illegible] 174

క. [illegible]
[illegible]
[illegible]
[illegible] 175

క. అదిమూడఁగ నవ్విరుల
మ్మదవతి వల్లభునిమ్రోల § మండలిఁ దుఱిమెన్
హృదయప్రణయామర్షణ
సదమల దృగ్రాగసూత్ర § సంగతిమెఱయన్. 176

వ. అట్లు రుక్మిణి యా రసికశిఖావతంసంబగు కంసారికిఁ బువ్వులు ముడిచితన వయస్యచేతఁ బువ్వులంపుట మాని యాపువ్వులు దాని పళ్ళెరంబునం బెట్టించి దానికిఁ దనపారిజాతంబు చూపి విభునిఁ గన్నుగీటి నవ్వుచు నిట్లనియె. 177

తే. ఇంతి యీపువ్వు చెట్టు మీ § యింటి పారి
జాతమట్టిదెయౌ నేమొ § చక్కఁ జూడు
మిందుపువ్వుల నెత్తావి § యెందుఁ జూడ
మన్నదనిచెప్పుమీ మీవయస్యతోడ. 178

వ. అని వీడుకొలిపిన నమ్మాట వాడిగసికన్నై మనంబుగాడినం గనలి వెడవెడ నవ్వుతో నమ్మగువ యిట్లనియె 179

చ. అలవుఁ జలంబుచూపి నర § కాసురుఁగెల్చిన వీర సంపదన్
బలరిపువీడుఁ జొచ్చి భువ § నంబులుమెచ్చఁగ సత్యభామ సొం
పలవడఁ దెచ్చియాత్మనిల § యంబుననుంచిన పారిజాత మో
చెలువ తలంప మీపెరటి § చెట్టునకున్ సరిరాక పోయెనే. 180

క. నీ వేమి సేతుమానిని
యీవిభు నాటకముగాక § యిదికానీవే
యావెలఁదిచేరిఁ బడినపు
డీవిధములు చూపకున్న § యిపుడేమిటికిన్. 181

వ. అని పారిజాతంబునకై రుక్మిణి నెకసక్కెంబాడి నెఱవాది తనమున్నన నమ్మురాంతకుఁ బంతంబులు పలికి యాపువ్వులు దృష్టాంతంబులుచేసి యిచటి వృత్తాంతంబంతయు నయ్యాది గర్భేశ్వరికి విన్నవించి సేయంగలపనులు సేయింతునని మరలి శీఘ్రయానంబునం బఱతెంచె. నప్పుడక్కడ సత్యభామయు. 182

క. దరహాస రుచులు నిగుడఁగ
గురు కుచములఁ బ్రియునురమ్ము § గ్రుచ్చుచుఁ దొడపై
నిరవుగఁ గూర్చుండి మద
స్ఫురణంబునఁ జెలికి నెదురు § చూచుచు మదిలోన్. 183

ఆ. చెలియ రాక తడవు § చేసె రుక్మిణి శౌరి
విరహభారవహ్ని § వేఁగుచున్న
నవసరంబు లేమి § నటునుండెఁగాఁ బోలుఁ
గాక పువ్వులిచ్చి § రాకయున్నె, 184

వ. [illegible] 185

శా. [illegible]
[illegible]
[illegible]
[illegible] 186

వ. [illegible] 187

క. [illegible]
[illegible]
[illegible]
[illegible] 188

వ. [illegible] 189

క. [illegible]
[illegible]
[illegible]
[illegible] 190

క. [illegible]
[illegible]
[illegible]
[illegible] 191

వ. [illegible] 192

1. [illegible], 2. [illegible]. 3. [illegible].

సీ. హరియును నీవు నెయ్యముతోడ నిచ్చోట
నుండఁగాఁ గనుగొంటి నుల్లమలర
నచ్చోటఁగంటి నెయ్యముతోడ రుక్మిణీ
లోలుగాఁగ సరోజ లోచనుండు
నచటికెట్లరిగెనో యచటివాఁ డిచటికి
నేలాగువచ్చెనో యేనెఱుంగ
నీవయెఱుంగుదు నీలవర్ణుని మాయ
[1]కాంతయేమందు నీకంటె మిగుల

తే. రాజసంబున [2]రతిరాజ రాజ్యకళయుఁ
గలిగి విభుతోడనున్న యాచెలువ చెలువు
మన్మథునిఁగూడి రతియున్న మహిమదోఁచె
మగువయేమని నమ్మెది మాయకాని. 193

క. నీకిచ్చెఁ బారిజాతము
లోకంబు లెఱుంగమున్న లోలుండై నేఁ
డా కంజాక్షికినిచ్చెను
నీకంటెను గూర్చునా వనిత గృష్ణునకున్. 194

క. ఆ వెలఁది నీకుఁబంపిన
పూవులనెత్తావి చూడు బూమెల వలపుల్
గావించినపతిఁ జూడుము
[3]నావచనము కల్లగాదు నమ్మవయేనిన్. 195

క. చెలినొకతె నంపు రుక్మిణి
నిలయమునకు నిపుడెయనఁగ నిశ్చయముగఁ బు
వ్వులు గొనిపోయిన యందఱు
చెలులొక్కట వచ్చియట్లు సెప్పిరి సతితోన్. 196

చ. అనయమునేక వాక్యముగ నందఱుచెప్పిన యప్డునిప్పు సో
కిన క్రియవెచ్చి యంగలత కేవలతప్త సువర్ణమూర్తియై
కనుబడఁగెంపు సొంపడరు కన్గవతోఁ దరళాక్షిమీనకే
తనుమహితానలాస్త్రము విరోధంబున వచ్చెమురారి పాలికిన్. 197

వ. ఇట్లసూయాజాత ప్రభూతరోష కషాయిత స్వాంతయై తనతోన సకలసఖీ వర్గంబు ననర్గళభంగిన్ బుష్పమణిపాత్రికలతో నేతేర వనదేవతాసంతతితో

1. ఆ. పా. నా కెంత తెలియంగ నలినగంధి. 2. రతిరాజ్య రమ్యకళయు 3. నావచనము కల్లగాదు నమ్మమియనినన్. (నమ్మమటన్నన్ ?)

వచ్చిన వసంతతిలకోత్కర్షయును సమ్మానసహితోల్లాసంబు హారనుండుట నిలిచి యిట్లనియె. 198

క. విను, శార్ఙ్గి లీల నెప్పుడుఁ
దనుఁ బరిగణింప గర్వితసద్గుణమున న
జ్ఞానిచేఁ బలికెడు మాటయు
కనుగొని తెలుపుటయుఁ బలుకు కై తప్పెనుజుమీ. 199

చ. తనునొక పుష్పమిచ్చెను భువనేశుఁడు తెలుపఁగఁ గొంచెమైనను
యవ్వనిమానసాహుగర్వ సమానమూరంగ నచ్చెను పారిజాతములు నా
వనరుహనేత్రలో సతులలో నినుఁ దానంత పద్దతిఁ
మన మలరఁ జేసెనని యా మనుప్రతిమ గాంచిన సత్యభామతోన్. 200

తే. పారిజాతంబు భామ సత్యభామయుంటఁ
గానియంత రుక్మిణీదేవియెంతో కాంక్షఁ గనుఁగొనఁగ
గలుగఁ జేసిన తెలిసి యా పొందు చేసెనో
నేమి మందుల నందించి యీ నాసిన్న. 201

ఆ. సత్యభామ పారిజాతపుష్పము లందు
సంపనాటకోదూలు నామందు మాగ
యుంగి నీరమునూరు యీ లేల యుండెను
యుష్టసభలందు యీ మునుష్యనాన్న. 202

వ. అని సమస్తవిషయ యోగమహాబుద్ధి తంత్రం భోజ యావన్మంగళమును సన్నిధిలో మగు పారిజాతపుష్పం విందున వచ్చిన సంస్కారంబునం గోపస్త్రీలసన్నిధిన్, తత్సన్నిధానంబుననేవెల శేఖరుండును జేయగా, సత్యభామ సన్నిధి లేచి తూగిన పట్టువస్త్రముల మ్రోలసత్కారంబు నానమ్మానసహిత సన్నిధానమున చూపుటకై సంతసించిన ప్రథమంబునంగూర్చి భావము లోనికొంచని గ్రహించి సగంబిచ్చిన పారిజాతంబు నిమిషంబు నేకాంత గూడ ముదంబునఁ జేసియుంచి చెంగలువ పాన్పున మేనుదాచి పొందుటయు, ఘటనపోత తుదలఁదెచ్చి గాంగనయుండగానే మందాకినీ తటంబున సుమనస్సమూహంబు నుండి పుష్పమాలికలను మాగడి యుక్క. బహిర్భాగంబున హనుమత్ కుసుమంబున శోభించి, తద్వ్యయ స్వలసమంచిత సేవావిధానంబు లోనుగాను సమ్యక్ సంతోషంబున విరహా ధర్మం బనలంపించి యామ్నాయ రీతుల నడచునని, దుర్గోత్పత్తి ప్రధాన దేవీజనంబుల యుందును, షోడశసహస్రసుందరీ సందోహంబునందు సనుగరితకై దాల్చిన రూపం బుల క్రీడించుచుఁ జిత్రశాలలంబుల నంతఃపురి గడపి ప్రభాతంబున నానా యాదవాలంబులన్నియు నుపసంహరించి యాదవుండై సప్తము. 203

1. అ. పా, వచ్చిన. 2. నత్యసంపుమన.

క. ఆలీలామిథునము త
త్కాలోచిత విధులుదీర్చి కడువడి నన్యో
న్యాలోకన సదుపాయం
బాలోకించుచును తహతహం పడుచుండన్. 204

సీ. ఆవేళ నేఁబోయి యదిమొల్లఁ దత్పరి
చారికాజనముచేఁ జక్కఁ దెలిసి
హరిఁగాంచ నమ్మహాపురుషుండు దనకేళి
మాయావిధానంబు మందహాస
మెసఁగ నానతియిచ్చె నీ సేతలన్నియు
వెడపోకలని యీర్ష్య విడువఁజేసి
సత్యభామకుఁగోప శాంతిసేయుము పొమ్మ
నావుడు నలతి యాదేవికడకు
తే. సముచితక్రియఁ జనిన యాజలజనేత్ర
నన్ను మన్నించి కనకాసనమునునుంచి
తాను నానతి యిచ్చెత ద్వ్రత్నములు
నాత్మసంచార ఫణితియు నర్మభంగి. 205

క. చెప్పిననంతయు వినినే
నప్పుడు తలయూఁచి యమ్మహాదేవి మొగం
బొప్పారఁజూచి నవ్వినఁ
గప్పర పడినన్నుఁ బలికెఁ గౌతుక మెసఁగన్. 206

వ. కుమారా! దుగ్ధసాగరంబున నమృత పూరంబునుంబోలె నీ నవ్వు మన్ననకు ప్రసాదహేతువై యొక్క విశేషంబుదోఁచె నభిప్రాయంబు చెప్పుమనిన, నంబా! యీసకలంబును నాకపటనాటకుని మాయానాటకంబు. ప్రతిమంది రపారిజాతవిలసనంబును బహురూపకత్వంబును హరి యింద్రజాలంబు, నీ హృదయ ధైర్యసామగ్రిచూడ సమకట్టిన పని యింతప్రొద్దు నిన్ను భ్రమ యించె. నింతియేకాని నిక్కంబుకాదని సంచారికలవలన పరామర్శించి కల్ల చేయకదీనికై నీవంటి మహా ధీరనాయికా రత్నంబునకు సంచలింపనగునే, తొల్లియు శ్రీమహాలక్ష్మి ద్రుహిణ రుద్రాదులు నీవిభుని మాయానాటకం బున భ్రమసి తిరిగిరి. ఆ కథలు చెప్పెద నాకర్ణింపుమనిన, నచ్చెరువంది పరిణమించె నంత నిజవల్లభుండు ప్రణయప్రీతి పూర్వకంబులైన విధానంబు లందన్ను మన్నించి కూడుకొనిన నలరి యద్దేవ దేవుని యనుమతి నన్నుఁ బుత్రవాత్సల్యంబున నారాధించి యా జగజ్జనని నాకు నీ పారిజాత మాలిక

యనుగ్రహించెనని గోవిందభక్త సత్తమసంయమివరుం జెప్పినను విని పరీక్షి
త్తుండట మీఁదటి వృత్తాంతం బెట్టిదయ్యెనని శుకబ్రహ్మ నడుగుటయును. 207

క. నారాయణదేవ స్తుత
పారాయణ భక్తలోక పాలనవిద్యా
కైరవ చంద్రోదయమా
యోగమణీనమాయాన జయసంయతసఖ. 208

ఉ. శ్రీతులసీసరోరుహ శుభాస్పద గోష్ఠవిహారనాగర
త్నాకర భద్రవీక్షణ ప్రభాసితసూర్యతానవత్సల
తూతుహీనాంశుకీర్తి సద్గతి జగత్సుమనఃప్రసూనసం
ధాతృబంధురాయిత నిరీక్షణ దనుజసమూహభీమవిక్రమా. 209

మాలిని. ప్రకృతిపురుషమూర్తీ బ్రహ్మయోగానువర్తీ
సకలసురసమర్థా సాధులోకైకనాథా
ముకుటకలితపింఛా ముక్తసంగాతిలాంఛా
వికచకమలనేత్రా విశ్వరక్షైకగాత్రా. 210

ఇది శ్రీమదనగోపాలపదారవిందసేవానుభావసంభావితకవితావిశారదాస్తర
భట్టారకపౌత్ర చింతలపూడి రామానుజయ్యపుత్ర నరసి
సకలదేవతాపరిపాలనోల్లసన్న్యాసప్రతిష్ఠాపన
విష్ణుమాయావిలాసంబను
ప్రథమాశ్వాసము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ ర స్తు.

విష్ణుమాయానాటకము.

ఆశ్వాసము. ౧.

క. శ్రీరాధాధరమధురసు
ధారసధారా ప్రశాంత దారుణనిశిత
స్మారశరానల ధీరో
దారగుణావాలనవమ దనగోపాలా. 1

తే. అవధరింపుము దేవసం యమివరుండు
సకలవేదాంత విద్యా విశారదుండు
శుకమహాయోగి పలికెను త్సుకతమఱియు
నింపుగా నాపరీక్షిన్న రేంద్రునకును. 2

తే. ఈవిధంబునఁ బారిజాతావనీజ
కుసుమమాలిక తాఁగయి కొన్న తెఱఁగు
చెప్పి వెండియు నానృప శేఖరునకు
ననియె గోవిందశర్మ ప్రహ్లాదమెసఁగ. 3

క. ఆసాధ్వి చిత్తగించుటఁ
జేసి పవిత్రములునతివి చిత్రంబులునై
భాసిల్లెవిష్ణుమాయో
ల్లాసచరిత్రములు వినుమి లాతలనాథా. 4

మ. హరిలీలా మహనీయమై హరవిరిం చ్యామర్త్యసంసేవ్యమై
పరమంబై బహుశాస్త్ర సారమతమై ప్రామాణిక గ్రాహ్యమై
నిరతానంద సుఖైకహేతువయి యున్మేషించిమాయాప్రపం
చరహస్యంబగు తత్కథానివహము శ్రాంతంబులోకంబులన్. 5

విష్ణుమాయావిలాస కథలయొక్క ప్రారంభము.

క. శ్రీయుతమై విష్ణుమహా
మాయానాటకము నాఁగమహిఁ వెలసె మహీ
నాయక తత్కథలన్నియు
నాయతగతి నొకప్రబంధమై నాచేతన్. 6

ఁవిశ్వక్షితిపాలమౌళి వలభీ ఽ విస్ఫారరత్నప్రభా
ముద్దామ పదారవింద త్రిజగత్కల్యాణచారిత్ర పాం
రేంద్రోత్తమపుత్ర యాముని గరిష్ఠుల్ నీవునుంగూడియెం
చుం జిత్తముఁ బోవనీక హరియం ఽ దున్నిల్పిసంప్రీతితోఁ. 7

కొలువు సావధానంబు గావించి. 8

వైకుంఠ పురవర్ణనము.

మున్నీటిలోఁ ఽ బ్రభవించునుదయరా
గంబుతోడి సుధాంశు ఽ బింబమనఁగ
చుగుబ్బలిమీఁద ఽ మించునుదంచిత
కమనీయ ధాతుశృం ఽ గంబనంగ
మఁగొలంకున ఽ నిండారఁ బెరసిన
ప్రత్యగ్రహల్లక ఽ ప్రసవమనఁగ
కంపురాసానపైఁ ఽ బ్రోవుగానిడ్డ
కాశ్మీరకర్దమ ఽ కబళమనఁగ
శకర్పూరరాశి విధంబుగలిగి
ందమైయున్న తెలిదీవియందుఁ దనరు
మాణిక్య రుచిపుంజ దీప్తివ్రజ
పురోద్దామవరమువై ఽ కుంఠపురము. 9

మణీయధామమున నాదిమవిష్ణుఁడు లక్ష్మియుఁ మనో
రిమణిప్రభాస్ఫురిత ఽ హాటకకుట్టిమ చంద్రశాలలో
రతియాదిగాఁగల సుపర్వవధూటులు చేరికొల్వ సొం
పుచు జూదమాడుటకు ఽ నాత్మఁదలంచిరి కౌతుకంబునన్. 10

విష్ణుమూర్తియును లక్ష్మిదేవియును జూదమాడుట.

త్తవృత్తియొకిఁగి ఽ యత్తఱిపవడంపు
లకరత్నసారెలలవరించి
నకరుచిరపాచి ఽ కములుదనర్ధ్యభా
మనసునిచె దివ్య ఽ కాంతయొకతె. 11

చూడా రత్నంబును
రికౌస్తుభ మణియుఁ[3] బందెమయ్యెజయాశా

---

1. ప్రా. పా. పలకల దనరసారెలలరబన్ని, 2. ఆ. పా. కనకఖచిత పాచికలును.
సారెల లరబన్ని. 3. ప్రా. పా. మణికి.

పరతంత్రబుద్ధినపుడొం
డొరులకుఁ జెనఁగొనియె [1]నేర్పునుత్సాహంబుల్. 12

క. గిలకల సారెల మ్రోఁతయుఁ
గలకల కంకణ రవంబు గర్ణో[2]త్సవమై
చెలఁగఁగ నాడిరి ద్ర[3]స్తరి
పలుకులఁ బంతముల నేర్పు పచరించితగన్. 13

క. కాంతుఁడు జయమందఁగ భూ
కాంతామణి గోరు దివ్యకాంతాతతి శ్రీ
కాంతజయము గోరును వా
క్కాంత యుభయజయముఁ గోరుఁ గౌతుక మెసఁగన్. 14

సీ. అడిగిన దాయంబు లందందఁ బడుచున్న
నుల్లంబులో శౌరి యుల్లసిల్లు
నొంటిన సారెకు నొనరదాయమువడ్డ
చంచలేక్షణ ముదలించి పాడుచు
నాటఁగొంచెం పుదాయమున [4]దూగక సార్లు
చచ్చిన వెసనవ్వు చక్రపాణి
తనయాట నయమయ్యెఁ దగుపండుసార్లెత్తు[5]
దాయంబు రాకున్నఁ దరుణికనలు.

ఆ. నాటసగముచేసి యాడించు దనుజారి
[6]పిక్కమొదటి కాలఁ బెట్టునతివ
హరి తిరస్కరించు నంగన గలుషించు
నాటయాగ్రహంబు నగ్గలింప. 15

క. [7]అవమతి సప్తవ్యసన
వ్యవసాయము వలదు సుజన వరులకు సరస[8]
వ్యవహారహాని గావున
నవనీశ్వర జూదమొప్ప దన్నిటికంటెన్. 16

---

1. ఆ. పా. డొండొరులకు జెనగొని యొనపుల నుత్సాహంబున్. 2. ప్రా. పా. కర్ణోత్సుకమై. 3. ఆ. పా. బ్రస్తరి. 4. కొంచెపుదాయమనగూడ కాసారె వొచ్చిన వెడనవ్వు. 5. దగుపంట సాలెత్తు. 6. బెట్టుమొదలి సాలెబెట్టునతివ. 7. ప్రా.పా. అనుపమ. 8. ప్రా.పా. సధ సద్వ్యవహార.

[illegible]

సీ. [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

తే. [illegible]
[illegible]
[illegible]
[illegible] 17

వ. [illegible] బుగలుగం బరస్పరవిజయ కాంక్షల [illegible] గలిమిబోటి యాట నయంబై [illegible] మేలుచేయవ్యోనని సంతోషించి [illegible] చేసి వాటు గొటుంగజేసి పాచికలు వైచి గెలువం [illegible] 18

[illegible]

క. [illegible]
[illegible]
[illegible]
[illegible] 19

క. [illegible]
[illegible]
[illegible]
[illegible] 20

[illegible]

క. [illegible]
[illegible]
[illegible]
[illegible] 21

1. సంభారంబు. 2. వాటు, వాటు.

V—6

తే. సర్వభూకాంతవాణి మౌనంబు దాల్చెఁ
దద్వయస్యలు లజ్జించి తలలువంచి
రబ్జనాభుండు పరిహాస మాడెనపుడు
వానినన్నింటనుడికె సర్వవనిత మనసు. 22

క. జననాథ జూదమున నో
డినవారి మొగంబు వ్రాయఁ డెప్పరమని చె
ప్పినమాట నిజము కమలం
బును బోలెడు శ్రీముఖంబు పొలుపునఁ దఱిఁగెన్. 23

వ. ఇట్లు పరాజయ పరాభవంబు వాటిల్లెననుచుఁ జెక్కుచెమర్ప నేర్పరు
లైన సపత్నీ భర్తలొనర్చు కెలసనంబునకు సొలయుచు ధర్మదేవతనుదూఱి,
యంతఁ గొంతధైర్యంబు దెచ్చుకొని యమ్మహాధీరనాయిక వివేకించి
దా[1]యంబు రాకుండుటకుఁ గతం బేమని విభుండు వైవకుండఁ గమ్మర పాచి
కలు బట్టిచూచి వానియందు [2]ముందటి రేఖల క్రమంబుగాఁ దనయాటకుం
గూడక నలువంకల నొక్కలెక్కయై యధిపుని యాటకుం దగిన పన్నిదం బగు
చున్న తెఱంగు వెఱఁగుపడిచూచి, యది యతనిమాయగా నెఱింగి యద్భుత
క్రోధరసరంజితంబగు మొగంబునం గంటికి నగవు చిగురుకొల్పి యిట్లు
కపటంబు సేయం దగునే యని మందస్మిత వదనారవిందుండై యున్న వెన్ను
నుద్దేశించి. 24

ఉ. జూదరికాని చందములు చూపితివన్నియు మేలుమేలు నీ
గాదిలి భూమిదేవికి వికాసముగా జనులెల్ల నెల్లెడం
జూదము వాదహేతువును చుల్కదనంబును బొంకు నంటదాఁ
గాదనరామినిక్కముగఁ గంటిమి నీ వెడమాయ లచ్యుతా. 25

మ. ననువంచించి జయించి నాశిరము రత్నంబుం బ్రయత్నంబునం
గొని యావల్లభికీ దలంచితివొ నీకుం బ్రేమమట్లయ్యెనేఁ
గొనుమేనిచ్చెద మాయయేల యిదినాకుం బ్రాఁతె రత్నాకరేం
ద్రుని పట్టిన్ సిరినాటెఱుంగవె జగత్తుల్ గోరి సేవింపఁగన్. 26

క. అల్పుల నసురులఁ గొందఱ
వేల్పుల మానవులఁ గొన్ని వెడవెడ మాయల్
గల్పించి త్రిప్పు నీ సం
కల్పము చెల్లునె మదంతికంబునఁ గృష్ణా. 27

ఉ. కేవల మూఢజాతి నడకించెడు నేర్పులు చూపవచ్చితో
నీవెడమాయ నాయెదుట నీళ్ల బ్రాఁత హిమంబు పెంపు మే

---

1. దోయంబు. 2. ఆ. పా. ముందరి లెక్కలున్న క్రమంబుగాక.

ఘూవరణంబు బుద్బుద ఘటావళి వేసవి యెండమావుగాఁ
బోవునె కాక నిల్చునెయ పూర్వవిశేషమె శేషతల్పకా. 28

వ. ఆటవారిని భ్రమియింపనే నీమాయలు, నీమాయ కొలఁదిగాదు నామాయ
లవియెట్లంటేని వినుము. 29

సీ. హరవిరించి పురందరాది బృందములకు
సిద్ధవిద్యాధర శ్రేష్ఠులకును
యక్షగంధర్వ గుహ్యక కులాధిపులకు
పన్నగ కిన్నర పరివృఢులకు
చారణఖచరరా జన్య వర్గములకు
కనకాద్రి ముఖనగ గ్రామణులకు
దైతేయదానవాధ్యక్ష సంఘములకు
విశ్వ విశ్వంభరాధీశ్వరులకు

తే. పదవు లైశ్వర్యములు మహా ప్రాభవములు
మత్కటాక్ష మహామాయ మహిమఁగాదె
విస్తరిల్లుట త్రైలోక్య విభుత నీకుఁ
గలుగుటయె నీకు నేఁ గలుగంగఁ గాదె. 30

సీ. చంద్రబింబంబునఁ జంద్రికరవి మండ
లంబునఁ బ్రభయునలమున దీప్తి
రత్నజాలంబున రంగు, సరోరుహ
వసముల శృంగార వైభవంబు
పురమహోత్సవములు కరిహయరథ భట
సామ్రాజ్య సామగ్రి చారుభూష
ణాంబరలావణ్య హావభావ విలాస
కలనలు త్యాగభోగముల గరిమ

తే. శ్రీమహాలక్ష్మి కళయున్న చెలువయనఁగ
వినవె నా మాయలోకైక విలసితంబు
నిఖిల మిథ్యాకరోపాయ నీదుమాయ
కంటివే రెంటి మేలును కమలనేత్ర. 31

వ. అని యీర్ష్యాజనితలజ్జా విషాదక్రోధంబుల సంతపించి యంతట నిలువక. 32

శా. నీ వైకుంఠమహోత్సవాభ్యుదయముల్ నీమందిరాంతఃపురీ
లావణ్యాతిశయంబు నీమణిగణాలంకార సౌభాగ్యముల్
నావిస్ఫూర్తులునే గ్రహించెద భవన్మాయా విలాసంబు లె
ట్లైవర్తించునొ చూతమంచు నిజదివ్యాకార మేపారఁగన్. 33

లక్ష్మీదేవి కోపముచేతను వైకుంఠ విలాసమును హరించుట

తే. ధరణి గంపింప లోకముల్ ఽ తల్లడిల్ల
భూతపంచక మాక్రోశ ఽ మునఁ జలింప
శారదాదేవి ప్రార్థన ఽ సరకుఁగొనక
మ్రింగె వైకుంఠ సామ్రాజ్య ఽ రేఖ లక్ష్మి. 34

సీ. ప్రాకారగోపుర ఽ ప్రాసాదమంటప
చంద్రశాలల పెంపు ఽ చేటువడియె
పర్యంకభూషణాం ఽ బరపరిమళవస్తు
విస్తారముల మేలు ఽ విన్నఁబోయె
సౌవర్ణమణిమయ ఽ ఛత్రచామరకేత
[1]నంబుల బిరుద చి ఽ హ్నాంబులెడలె
వారణహయభట ఽ వ్రాతరథానేక
సైన్యసంకుల గర్వ ఽ చయముడింగె

తే. రంగవల్లీవితాన తో ఽ రణవిచిత్ర
దీర్ఘికారామవాటికా ఽ దివ్యకేళి
పర్వతప్రోల్లసత్త్వంబు ఽ పాడువారె
నట్టివైకుంఠమున సిరి ఽ యాగ్రహింప. 35

తే. అవ్విధంబున సిరితన ఽ యమృతదృష్టి
మరలఁదిగిచిన వైకుంఠ ఽ పురవరంబు
కువలయప్రియ రుచిలేని ఽ కుముదసూన
మట్లు శూన్యత్వమొందె చం ఽ ద్రాన్వయేంద్ర. 36

అందుకు విష్ణుమూర్తి కలుషించుట.

సీ. అంతయుఁగనికడు ఽ నాత్మలోఁ గలుషించి
వేగిరపడక యా ఽ విశ్వకర్త
యాటవారల నాగ్ర ఽ హాంబింత సేయునే
యక్కటా యీఫలం ఽ బనుభవించుఁ
గాకేమియని భావి ఽ కపటకృత్యము గాన
రాకుండ మాయాను ఽ రాగలీల
ననుపారపరిరంభ ఽ ణము చేసి కోపమి
ట్లేటికె లోకంబు ఽ లేమి సేయు

తే. నవ్వులాటలకై నీకు ఽ నివ్విధంబు
చనునె యిఁకఁ జాలు నీచిత్త ఽ జాలవహ్ని

1. నంబులు.

శాంతిబొందింపు భూతపం చకము వెదర
కుండఁ గరుణామృతము చల్లు ముత్పలాక్షి. 37

క. కోపమువచ్చిన నాపైఁ
జూపవలెంగాక మిగుల సుందరతరమై
చూపట్టెడు వైకుంఠము
వాపుర సౌభాగ్యముడుప సగునే నీకున్. 38

క. కంటివె వైకుంఠము నీ
కంటికృపాశ్రీలఁబాసి కడుశూన్యంబై
యుంటయిది చాలకయ్యో
గెంటింపందలఁచెదవు నిఖిలలోకములన్. 39

వ. సర్వమంగళాధి దేవతయును లోకమాతయునని నిన్నుం బ్రహ్మలు సేవింపనుండి నీకు లోకంబులపై నలుకదగునే. మనము వినోదార్థంబున కాడ సమకట్టిన జూదంబింత చేసె, సరసంబు విరసంబయ్యె, నీదేమిదోషంబు జూదంబు దోషంబుగాక. దీనికేమి యింకఁ బ్రసన్నురాలవు గమ్ము, నీవ గెలిచితివనుచుఁ దన కౌస్తుభ గ్రైవేయంబు నయంబున నయ్యిందిరాదేవి సమున్నత కుచ కుంభ మధ్యంబున నలంకరించి కలంకఁదేర్చి యీదుర్ద్యూత వ్యసనదోష ఖేదంబులు మానఁ గొంతకొంతప్రొద్దు సరస్వంతంబు పొంత విహరింతము రమ్మని, యనుగ్రహంబుగల యప్పుడు వైకుంఠ దివ్య మందిరంబు వెలుంగెడుంగాక శూన్యగృహంబున నుండం దగదని యెలయించి కైదండయిచ్చి తోడ్కొని యంతఃపురోద్యాన మార్గంబున వెడలి చనియెనంత కొంత దూరంబున. 40

లక్ష్మీదేవియును విష్ణుమూర్తియును క్షీరసముద్రమును జూచుట.

ఉత్సాహ. కమలయుంజనార్దనుండు గాంచి రుర్వరావచః
ప్రమదలున్ సురాంగనాళి - పజ్జఁదోడఁ గూడిరా
విమలఫేనకాంతికాంత విస్ఫురత్కళానిధిన్
ఘుమఘుమ త్తరంగసంఘ ఘోషభీషణాంబుధిన్. 41

మానిని. నీదగుసోదర భావముఁజెంది యనిందిత కీర్తివహించె సుధా
పాదసుధాతులసీనవ భాస్కర భాస్వరకౌస్తుభరత్నమరు
త్పాదపపంచక కామగవుల్ బహు భంగుల నెల్లజనుల్ పరమా
మోదముఁజెందఁగ నీయమృతాంబుధి ముద్దియ చూడుము వేడుకతోన్.

సముద్రవస్తువులను లక్ష్మీదేవికిఁ జూపించుట.

స్రగ్విణి. నీరజాతేక్షణా నీకటాక్షాంచలా
ధీరతాభ్యాసమర్థించి కాఁబోలుఁ జూ

చేరిమీనాళివే చిత్రమై దాటెడున్
గోరికల్ మీఱంగ న్గొంటివే వారిధిన్. 43

వనమయూరము. వేల్లితనవీనతర విద్రుమలతోద్య
త్పల్లవవిలగ్నమయి భాసిలెడుముత్తెం
బల్లదె మృగాక్షికల శాంబునిధిలోనీ
యుల్లసిలు మో[1]విఁగడు నొప్పె చిఱునవ్వై. 44

కుసుమితలతావేల్లితవృత్తము.

రాకాచంద్రాస్య యమృతనిధిసం రంభమొప్పంబయోదా
నీకంబా పూరంబులు గడుపడిన్ నిల్చి పానంబుసేయన్
వేకంజేసీవిభ్రమరసమునే వేడ్క నేత్రద్వయంబా
లోకశ్రీలం గ్రోలెడు సువిహితా లోలసంప్రీతిఁ జూపెన్. 45

ఉ. శాతకటాక్షుచూచితివె శంఖమొకండు నితాంతయాతనా
యాతతరంగహస్తముల నావల యీవల యూచుచున్నయ
య్యాతురవృత్తి తావకగ భాభమటన్న సహింపరామి మీ
తాతబహిష్కరింపఁగఁ బవంపడి లేవఁగ లేకయుంబలెన్. 46

వ. వెండియు మదభరంబున మదనమదనోన్మదనాది నిశితశరపరంపరాకంపమానమానసలగుచు నేటి మదిరాక్షులు చక్షురుత్సవంబులైన మదకల కలహంస రశనాక్రేంకార సంకులపులిన ఘనజఘన బింబంబులును, వర్తులావర్తగంభీర నాభీతలంబులును, కోమలశైవాల రోమరాజిలతలును, సముత్తుంగరథాంగ కుచకుంభంబులును, నాళీకనాళహస్తంబులును ప్రశస్త విలాసరేఖలు మెఱయ పుష్పంధయ ధమ్మిల్లవళి బంధంబులుం జెదరఁదరుసురభి కుసుమసౌరభ్య ప్రవాహంబులతో డిండీర ఖండసుందరమందహాస చంద్రికల కలంకారంబై లేఁదరగకటి వంకబొమల మురిపెంబుల నలరు కలికి గలువరేకుల కనుంగవ కెలంకులం దళుకులెసంగు బేడిసచూపుల దీవెలుపుట్టింపుచుఁ, బాయకపైకొనిన దక్షిణనాయకత్వంబున నందఱ నొక్కచందంబగు ప్రేమంబున నుద్దామదీర్ఘతరంగ బాహాదండంబులు సాచి కౌఁగిలించి తదీయ పద్మవదన తదధర నిర్గళిత మధుమధురామృత పానంబున నుప్పొంగు లీలాసంగతివలన శృంగారరసంబును, నిఖిల భువనైక సంభావితంబగు ప్రాభవంబున విశ్వవిశ్వంభరా చక్రంబాక్రమించి సమున్నతాయతోర్మి హస్తస్ఫార పరిస్ఫాలననిపాటిత దిగంతదంతావళ కుంభకూటంబైన పాటవంబువలన వీరరసంబును, [2]ఆఖండల దోర్దండ మండిత చండధారాక్రూరభిదురధురాపాత సంజాత

1. మోము. 2. అఖండ.

త భీతిం గ్రచ్చటి శరణుసొచ్చిన శిలోచ్చయ నాయకుండగు మైనాకుని ను దాక్షిణ్యంబువలనఁ గరుణారసంబును, ప్రావృషేణ్య పయోవాహం భ్రమంబున నదభ్రనీలమణి విభ్రమంబున నింద్రచాపదీపిత దిగ్వటం బునుం గఠిన నిర్ఘాతపాత ప్రకంపిత జంతులోకంబులును విద్యుద్దండ త జగదండ ఖండంబులును, దుర్జయ గర్జాజర్ఝరీ రావతాండవిత శిఖండి లంబులునై కుంభద్రోణ వర్షంబులు వర్షింప, మొల్లంబైన యన్నీటి యెల్లకడలం గడలుగొని యుప్పొంగి తరంగిణీ ముఖంబులం బ్రవేశించు ంను, నిదాఘ సమయ దీర్ఘ దివసకర కిరణ సహస్ర స్వీకృత సరస్వత్ ‐రికూప పానీయంబై యుండి మహీమండలంబు బ్రయ్యలు వాయు ంను చెప్పరాని యగాధ జలగాంభీర్యంబున నుబ్బుసుగ్రుక్కులు లేక యొక్క బుననుండు నఖండమహిమవలన నద్భుతరసంబును, సురాసుర పరివార వృత మందర ధరాధర మంథానమథన సంభ్రమణంబున గంభీర బు చెడి వికల జీవనభంగ ప్రయాసజాత విశ్వాస యాతాయాత సర్వతో ంబులం బొరలంబడుచు ఘోషింపనెఱి దప్పిదెప్పరంబున నాటనుండియు వెట్టుచున్నదో యనునాడిక [1]వలన హాస్యరసంబును, నిరంతరంబును దద్వీ లు నివాసంబులు చేసికొని కినుక ననేక పట్టణ గ్రామ వర్ణాశ్రమ వాసుల షభ శిశు స్త్రీలోకంబులు జీకాకు పడఁగసిమసంగియనువులకుం బాపి ాంస మేదో మస్తిష్క పంక పంకిలంబగు శవనివహంబులు దెచ్చి చ్చలవిడి నిచ్చలు బ్రమత్తులగుచు నక్తంచరులు బుత్తులుగొనఁ దదీయ గంధ బంధురంబులగు గంధవహ ప్రసరణంబులవలన భీభత్సరసంబును, ర విగ్రహ పరిగ్రసన రసరభస క్రోధధా[2]వనసంకులంబై నిశ్శంకంబై రకుంభీనసతిమితిమింగిల కమఠకర్కటాదియాదః పరంపరలు తెంపున ంప, దురవలోక భీకరత్వంబువలన భయానకరసంబును, విలయకాల నిద్ర జగదాభీల మహోత్కీల ఫాలనయనానల జ్వాలాకరాళంబై జిహ్వా సంహతులం [3]బయఃపూరంబులు గ్రోలుచు పొగలఁ దగులక తెగ భగభగనిగుడు పొగరు చిగురుమంటల వెంటమింటికి నుప్పరంబెగయు కుప్పలు చవలతుదలం జెదరి చామరధ్వజ ఛత్త్రాకారంబుల ప్రకారం పలువంకలం [4]దూలిరాలుచుండం బ్రచండ తేజంబున, బ్రహ్మాండమండ కర్పరపర్యంతంబు శతయోజన సమీపసంచర ద్దివ్యవిమానవిహంగ ఖేచరనిచయంబుల భస్మసాత్కరింపుచు ననవరతంబు నీడఁబో[5]కలోకో ంబగుచున్న బడబాగ్నివ్యగ్రతాపోద్రేకంబువలన రౌద్రరసంబును,

---

పా. నాడికల 2. ఆ. పా. క్రోధదావసంకులం. 3. ప్రా. పా. యాదఃపరంపర. దూరిగ్రాలుచుండ, 5. బలోత్కృష్టం బగుచు.

చంద్రచంద్రికాశీతల ధవళస్వభావంబును నమృతరూపంబును నతివిరంగంబును, ననేక సాధుబుధ [1]సేవ్యమానస్థానంబును నగు సౌజన్యశాంతరసంబును దనయందు ప్రకాశింపం బెంపారునపార గుణావారపారావారంబున వారాకర కుమారికి ననేకవిధ విచిత్ర సుందరతరసందోహంబులు సూపుచు నవ్వనమాలి లీలావిహారంబునం గధవ్వుచని.

సముద్రతీర వనవర్ణనము నందలి విహారవర్ణనమును.

ఆ. తాళపూగనారి § కేళహింతాళకే
తకరసాల సరళ § వకుళ కదళి
పనస సింధువార § పారిజాతాది కా
వనిజరాజి నొప్పు § వనము చొచ్చె.

సీ. నిండారు బొన్నల § నెత్తావిఁ గైకొని
పసిడిఁ సంపెంగల § పైకి ను[2]దిరి
నెఱిమించు పొగడల § నెత్తావిచేకొని
లీలనై బొండు మ § ల్లెలకునుఱికి
నిగుడు గొజ్జంగుల § నెత్తావిహరియించి
పొదిగొన్న చేమంతి § [3]పొదలకరిగి
నిం[4]డారజాజుల § నెత్తావి సవరించి
నవపారిజాత సం § తతులఁ ద్రావి

తే. యెలమిఁ దద్దివ్య గంధంబు § లేర్పఱించి
మెలపుతో వాని నన్నింటి § మేళవించి
యింపు నునుగాడ్పు కానుక § యిచ్చె వారి
కాత్మగంధ వహార్థంబు § సార్థకముగ.

చ. పరభృత సద్భటార్భటియు § భాసుర కీరతురంగహేషలం
దరురథవిభ్రమంబు సమ § దభ్రమరద్విరదోగ్ర బృంహిత
స్ఫురణయుమీఱఁ బుష్పశర § భూపతి సర్వజగజ్జయార్థమై
యురుగతి వచ్చిదండు దిగి § యున్నటుల వ్వన మొప్పెఁ జూడఁగన్.

సీ. ఈఱంబులగు పొద § రిండ్ల నీడలవలి
గ్రమ్ముచో శీతల § క్షణము దోఁచుఁ
బూదేనెతుంపురుల్ § పొరి పొరి రాలుచోఁ
బ్రాలేయసమయ సం § పద దనర్చు

1. స్తవ్యమాన. 2. ఆ· పా. నెగసి. 3. పూవులలది. 4. నింపార.

సహకారకిసలయా స్వాది కోకిల నాద
మెసఁగుచో నామని యింపు చూపు
నగరు కాశ్మీర గం ధాన్వితోష్ణానిల
మడరుచో గ్రీష్మర్తు వతిశయిల్లు

తే. నమరు మధుకరగతులమే ఘూగమంబు
నెరయు విచికిలకిరణ చం ద్రిక[1]శరత్తు
అవ్వనంబున నట్టి మహావిభూతి
నాత్మ మెచ్చిరి సిరియున య్యచ్యుతుండు. 51

సీ. కమలా కమలగంధి కచ బంధమునఁ దోఁపెఁ
బారిజాత ద్రుమ ప్రసవభరము
[2]తనరు మహీమహీ ధరకుచకు చముల
హరిచందన పరాగ [3]భరమలందె
రాణవాణీశుక వాణి యాస్వాదించె
మందార మధుర మ రందధార
నెలమి సుపర్వ ప ర్వేందు వక్త్రలుదాల్చి
రసలార సంతాన కిసలయములు

తే. కల్పకము నీడ భక్తసం కల్పదాయి
యయ్యనంతుఁడు గ్రోలెమం దానిలంబు
మహితరతిరాజ రాజ సా మ్రాజ్యలక్ష్మి
నలరు జలనిధి[4]నవిధవ నాంతరమున. 52

క. కుసుమాపచయ రసంబునఁ
గుసుమాయుధ గురుఁడు వలపు గులుకుచులీలన్
గుసుమ[5]సుకుమారి సిరినవ
కుసుమిత తరులతలవెంటఁ గూడి చరించెన్. 53

సీ. సఫల పూగశ్రేణి సౌభాగ్య మగ్గించి
యురగ వల్లుల దండ నుండి యుండి
గురివెంద పందిళ్ల పరువంబు గొనియాడి
మల్లెపూఁ బొదరిండ్ల మలసి మలసి

1. పా. శరర్తు. 2. ఆ. పా. తనరుమహీ ధరతరగురు కుచములు. 3. అ. పా. మలదెగ ంయ 4. ప్రమద. 5. కుమారింసిరి.

ద్రాక్షాఫలస్రవ ద్రసధారలను నా[1]ని
గొజ్జంగిపూఁ దేనెఁ గ్రోలిక్రోలి
సహకార చారుమం జరులకుఁ దలయూఁచి
పొన్నపు ప్పొళ్లు పైఁ బూసి పూసి
తే. భృంగభయదంబులైన సం పంగివిరుల
మురువు ప్రకటించి జాజులు ముడిచి ముడిచి
వెలయువనలక్ష్మి గారాపు విందులనఁగ
హరియుసిరియును క్రీడించి రభిమతముగ. 54

సీ. ఘనవేణికాబంధ మునకుఁ జుట్టము[2] శిఖా
వళియంచు వనశిఖా వళులు గేర
నయనవిస్తారము నకు సయిదోడు సా
రంగియటంచు సా రంగు లాలయ
మధురసల్లాప సం పదలకు ననుఁగుఁ గో
కిలబాలయంచుఁ గో కిలలు మలయఁ
గనకతులాకోటి నినదంబునకుఁ దోడి
యంచ యటంచురా యంచలలర
తే. నెలమి వనదేవతా లతాం గులు చెలంగి
చిగురు చేతులఁబైఁ బువ్వు సేస చల్ల
నవ్విలాసిని చరియించు నవ్వనమున
పద్మనాభుని కన్నుల పండు వగుచు. 55

మ. లవలీపుష్పసుగంధముల్ మరగియే లాలాస్యముల్ చూచుచు
న్నవిదీప్తి ప్రతిమాన విద్రుమవితా నచ్ఛాయ రంజిల్లుచున్
ధవుఁడుండాను సఖీసమూహములతో దవ్వోగలీలాగతిన్
జివురుంగైదువు జోదుతల్లిజలరా శిప్రాంతవన్యావలిన్. 56

విష్ణుమూర్తి లక్ష్మీదేవిని వంచన చేయఁదలఁచుట.

వ. ఇవ్విధంబున నయ్యమృత పయోనిధానసవిధ వనమార్గంబున ననేకవిధ క్రీడా రసపరాయత్త చిత్తయై యత్తమ్మివటాగు మిటారికత్తె సవతియుఁ గోడలును మొదలయిన సఖీజన సమూహంబులతో విహరింపఁదదీయకౌతుక లీలలాలోకించి వైకుంఠవల్లభుండు నెయ్యంపు జూదపుసయ్యాటంబునకై వైకుంఠంబు శూన్యంబు గావించిన నిర్దయురాలిని మోసపుచ్చుటకై యెడరు వేచియున్న వాఁడు గావున నొక్క కపటకృత్యంబు సంస్మరించి. 57

1. సధారకానని. 2. జొట్టపు.

ంప తెన్నెరుపమును
యు వినయంబు లేని § గర్వాంధులుత
పంప తెన్నెరుపములు
దఱుఁగక పశులుగారు § బుద్ధిఁదలంపఁగ. 58
మెనను సుతుఁడైనను
ుఁడైనను మేరఁదప్పి § యెఱుఁగక కడుదు
ృతి గావించిన వారిం
విధిఁ గుదియింప వలయుఁ § బ్రబోధన మొప్పఁగ. 59
గుటం జేసి. 60
మెలనాఁగ గర్వమున § నీభువనత్రయము రాజ్యలక్ష్మి యూ
కువిలాస లేశమని § తెంపున నన్ను గణింప కుగ్రతం
ుక పద్మజాండములు § భస్మములైనను విన్నఁబోనిశో
కుతసంబు మద్భవన § మంతయు శూన్యముచేసె దుష్కృతిఁ. 61
ను దనయైశ్వర్య క
ముసామర్థ్యములు ద § లంపఁగ మన్మా
నిర్మాణంబని మదిఁ
దుతా లక్ష్మి ననెడు § గర్వము చేరఁ. 62
సమును నిర్దయతయుఁ
రత్వము సతులసహజ § గుణములు మిగులఁ
లలోఁజంచలకడు
యసిరి దుర్మదమున § నాశ్రయము గుటఁ. 63

{ విష్ణుమూర్తి లక్ష్మికిఁ బ్రతిలక్ష్మినిఁ గల్పించి వైకుంఠము మిక్కిలి ప్రకాశింపఁ జేయుట. }

ృన నీదుర్మదగ
విర్భావంబుమాన § నతిచిత్రముగాఁ
ంతు వేత్తయొక ల
విభ్రమకల్పనంబు § కేవలమాయఁ. 64
మ్నన్నకంటెఁ గ్రమ్మఱ
ుకు నెక్కుంగఁజేతు § వైకుంఠముదాఁ
ునహరియించితినని
న్నమహత్వము గుదింతు § నొకనిముసమునఁ. 65
యనంతగుణగణ విలాసుండును బ్రహ్మాండ నిర్మాణ కర్మకుశలుండును
ృతి పురుషాధీశ్వరుండును, పరమేశ్వరేశ్వరుండును, నానారూప ప్రవర్త

కుండును, సర్గస్థితి ప్రళయవికార కారణుండును, జగద్వంచనా కపటనాటక సూత్రధారుండును, బ్రహ్మాండకోటి బహి[1]రంతస్థితుండును, సురాసుర గంధర్వ బలపరాక్రమ మాయోపాయ నిరాకరిష్ణుండును నగు నవ్విష్ణుండును దన తేజంబు ప్రకటించిన. 66

వైకుంఠపురవర్ణనము.

క. ఘోటకకరిరథభటసే
నాటోపముపొరకలకి లారంభమును
ద్ఘాటింపనాటికంటెను
మేటిగవైకుంఠపురము మెఱసెసిరులన్. 67

సీ. పద్మసంభవులెల్లఁ బ్రభవించు పురిటిల్లు
ప్రళయదుర్దశలంటఁ బడనిభూమి
కాలాహికోడిసి క్రిందుగాఁగ రానివాకట్టు
తలఁప నచ్చెరువైన తానకంబు
ప్రాకృతుల్ చేరరాని యేకాంత దుర్గంబు
మహితసాత్త్వికకోటి మనికిపట్టు
కైవల్య లక్ష్మీచక్కని కేళిభవనంబు
పంచభూతములఁ గప్పించుగుఱుతు

తే. సహజ తేజోల వ్యగ్రస్థ చంద్రసూర్య
పావకంబమ్మహా దివ్యపదమునై జ
[2]లక్ష్మిబాయునెయ్యా కేళి లక్ష్మిచేత
నిత్యలక్ష్మీశ్వరుఁడు హరినిలుచు నెలవు. 68

వ. ఇట్లమేయ కళ్యాణగుణ సుందరంబగు వైకుంఠ మందిరంబు వద్ద నైశ్వర్య సంపన్నుండగు వెన్నుని మహాప్రసాద సామర్థ్యంబున సిరికి నచ్చెరువగు సిరిఁదొలంకుచుఁ బంకజ హితుమండలంబునుంబోలెఁ దొల్లింటికంటెఁ గన్నుల పండు వై తేజరిల్లుటకు సంతోషాద్భుత రసంబులు జొత్తిల్లు చిత్తంబుల బ్రహ్మరుద్రాది దివిజ సిద్ధచారణ గంధర్వ జయజయనాదంబులతో దివ్య కాంతలు పుష్పాంజలులు సమర్పించిరి. వెండియు. 69

ఆ. సహజకఠిన వజ్రసారమై విలయాంధ
కారనిబిడమైయ గమ్యమహిమ
మహిత దివ్యవిష్ణుమాయావిలాసంబు
పద్మనిలయఁ జెక్కు భ్రమలఁగప్పె. 70

---

1. ఆ. పా. రంతర్దీపితుండును. 2. పా. లక్ష్మిబాయనీమాయకేళి లక్ష్మిచేత.

లక్ష్మీదేవి విష్ణుమాయను భ్రమించి వనమునఁ దిరుగుట.

హరిమాయా మోహితయై
పరమజ్ఞానంబు దివ్య । భావము నెడలన్
సిరి ప్రాకృత సతికైవడిఁ
దిరిగెన్ వనవీధిఁ జెక్కు । లెఱుఁగుల భ్రమలన్. 71

అంత నవ్వనాంతరంబునఁ దన్మాయావశంబున. 72

శోభావిహీనమైన కొలనును జూచుట.

కనుఁగొనియె నగ్రవీథిన్
వనజాలయయొక్క దివ్య । వనజాకరముం
దనువు సెడి వాడఁ బాఱిన
వనరుహ కల్హారకైర । వంబులతోడన్. 73

నిండారఁ జిగిరించి । నిగనిగల్ చాలక
వాడిన నవపల్ల । వములతోడఁ
గలయంగఁ బూచి తే । నెలు చిందు నెత్తావిఁ
బొరయక కందిన । విరులతోడఁ
బరిపాకమునఁ బండి । సరసమాధురి లేక
పదనింకిపోయిన । పండ్లతోడ
[1]మెలకువల్ మాని కొ । మ్మల విన్ననై యున్న
యలిపోత శుకపికా । వలులతోడ
చిన్నవోయిన వనము వీ । క్షించి లక్ష్మి
యనుఁగు చెలులకుఁ జూపుచు । నరిదిపడుచు
నెన్నఁడును జూడ మిటువంటి । హేమవనము
శూన్యమై యున్న దిది యేమి । చోద్యమొక్కొ. 74

అని యాదివ్య వనంబుఁ గలయ నాలోకించి యపూర్వసిద్ధాశ్రమంబని మనంబున నభివర్ణించుచుఁ బ్రవేశించి శంకించుచు నెట్టకేలకు నందఱు గొలంకు దగ్గరి. 75

ఆకొలని యందు ప్రభాహీనమైన దేవతను జూచుట.

నిండి తొలంకు నాకొలని । నెన్నఁడును గనకాంబుజాత మొ
క్కండు వికాసహీనమయి । కప్పక [2]రేకులు వ్రాలి శూన్యమై
యుండఁ దదీయకర్ణికన । నూనహిమాన్విత బాలభానుమ
న్నండలి వ్రాలెఁ గొంత ప్రభ మాసిన దేవతఁ గాంచె నొక్కతెన్. 76

1. అ. పా. మలయుకొమ్మల విన్ననైయున్న, 2. కప్పరరేకులు వ్రాలి,

క. ఒకచేత నక్షమాలయు
నొకచేఁ జిన్ముద్రయును సమున్నత దో[1]ర్ద్వం
ద్వకలితముకుళ కరణముం
బ్రకటిల్లఁగ ధ్యాననియతిఁ బరగెడు దానిన్. 77

ఆదేవతయొక్క వర్ణనము.

క. పరివేష్టించి సరోజాం
తరములపై నిలిచి దివ్యతరుణులు సేవా
పరికరములతో నయత
త్పరులై తనుగొలువనున్న ప్రాభవమూర్తిన్. 78

సీ. పద్మాసనాంకాగ్రభాగాంఘ్రిశుభరేఖ
లఖిలలోకేశ్వరి యగుట నొడువ
చిన్ముద్రచేత మించిన సమాధిక్రియ
కైవల్యలక్ష్మి నిక్కడ వచింప
దీవ్యన్మహాతపస్తేజోవిభూతి ని
జాభిమతా[2]ప్తికి నదసు దెలుప
నాపూర్ణ పరమయోగానందకళ మది
నిష్టదైవంబున్న యింపు చెప్ప
తే. కన్నులకు వెక్కసంబైన చెన్ను మిగిలి
మనసునను నద్భుతంబైన మహిమగలిగి
యైహికాముష్మిక శ్రీవిహారభూమి
యగుచు నొప్పారె బ్రహ్మవిద్యావిధేయ. 79

వ. కని విస్మయంబందుచు నందఱుంగరారవిందాభినయంబునఁ గ్రందుపడకుండ వారించి వారితో నిట్లనియె. 80

చ. ఉరుపరమాత్మయోగమున నున్నది యీశుభమూర్తిఁ గంటిరే
యరుదగు విభ్రమాభ్యుదయ మంగజుఁ బాఁగనినట్లయొప్పెడున్
బరిణత తాపసప్రతిభ బ్రహ్మముఁ దాఁగని నట్ల యొప్పెడున్
నిరుపమనవ్య దివ్యరుచి నిండి తొలంకెడు నంగకంబులన్. 81

మ. సలిలాంతఃప్రతిబింబితార్క రుచియోజంబో[3]ల్చి ధూమచ్ఛటా
కుల[4]కాంతిస్నవహేతియట్లడరుచున్ గుప్తప్రభావంబునై
మలినత్వంబునుగల్గి యోగనిరతిన్ బ్రహ్మన్విలోకించునీ
యలఘుప్రక్రియఁదొల్లి యేసతులయందైనం గనుంగొంటిరే. 82

---

1. దోర్దండ కలిత ముకుళిత్కరణము, 2. తావాప్తియదను. 3. ఆ. పా. బోచ్చి.
4. కులకార్శన్నవ.

వెండియు వాగ్దేవతకరంబవలంబించి యించు విలుకాని తల్లి యిట్ల
ను. 83

యుగ్ర తపముసేయఁగ
పలజిగురాకుఁబోడి కేటికి నోకోము
యుగములఁ జూడములేఁ
యంబునఁ దపమొనర్చు పావనమూర్తిక్. 84
రేడు జగముల నేలుటకోయది
తనమహారాజసంబునకు నెంత
ంబు విభ్రమోన్నతిఁజెందనోయది
తనమోహనాకారమునకు నెంత
లాంగనారత్నమై యుండనో యది
తనదివ్య సామర్థ్యమునకు నెంత
స్థంబు తానయై పరిణమించనో యదె
[2]తనచిదానంద సంతతికి నెంత
కొకోయింత తపము వహించి సేయ
నిర్బంధమునఁ బొందనేల తనకు
గంధర్వ సిద్ధ విద్యాధరర్షి
కులం దెవ్వరోకో యీపరమసాధ్వి. 85
న్నది దేవతల్ ప్రణమిల్ల రేతన
కేటికంజలి ఘటియించదాను
కిది యభిమతార్థమొకాని యభిమతా
ర్థమునకు నభిమతార్థంబు దాను
మెచ్చు [3]నధిదైవతంబును గలదోకో
యఖిలైక దైవతమరయఁదాను
కూర్చి యందఱు తపము సేయుట గాక
యొరుగూర్చి తపము సేయుదురె తాను
హానిష్ఠఁ గృశియింప నేలతనకు
రీష ప్రసూనంబు నవఘులించు
పలతనువల్లి నేటికిమ్మోయిసలంప
కల్యాణిమైనయీ చంద్రముఖికి. 86
లనాశిరోమణికి నీశుభమూర్తికి నీలతాంగికి
లరి దైవమేమిటికి నచ్చెరువైన తపోగ్ని కీలలం

కేమిటికోము. 2. ఆ. పా. 'తనచిదమలానం ద్దతతికియెంత' 3. నోక.

దూలఁగఁ జేసెఁ జేసి[1]యును | దూఁకొని దీనితపంబు పేర్మికిం
బాలనవృత్తి నీవలదె | పాల్పడఁ గ్రమ్మర వాంఛితార్థముల్. 87

తే. హరిహరబ్రహ్మలకు నవశ్యులైన దైవ
మెవ్వరోకాక వారైన | నీ[2]రెకోర్కి
కోర్కి త్రైలోక్యమును నేలుకొలఁది కంటె
నెక్కువై యుండఁ బోలునీ | యిందుముఖికి. 88

క. నాకేశ్వరు సతికంటెను
భూకామినికంటె నద్రి | పుత్రికకంటెన్
నీకంటెను నాకంటెను
లోకోత్తర చరితయిది విలోకింపఁదగన్. 89

వ. అని వెండియు వనంబవలోకించి. 90

ఉ. ఈవనిపూఁచికాచి ఫలియించె శుకాన్యభృతాళి జాతితో
నీవిధిఁజిన్న వ్రొవ్పుటకునేమి గతంబొకొ యీకొలంకుప
ద్మావళియేల వాడెనిది | యచ్చెరు వెన్నఁడుఁ జూడమిట్లనే
దైవము శాపమిచ్చె నొకరుదాయలుకన్ సతితోడఁ గూడఁగన్. 91

వ. ఈ దివ్యవన దివ్యాంగనలకు నీదురవస్థ దైవశాపంబకానోపు, దైవశాపంబగు
నేని యింత యంతర్వికాస తేజంబు లెట్లు సిద్ధించు, నీయపూర్వ సిద్ధాశ్ర
మంబున నిప్పరమ పావని నిగూఢప్రభావంబున నుగ్రతపస్సామగ్రినుండుట
యద్భుత కథాప్రసంగంబు మున్నెన్నఁడు విన్న కన్న యదిగాదు చతుర్దశభు
వనంబుల నెక్కాలంబు [3]నిక్కట్టడయెఱుంగము దీని విధంబంతయు నీ కాంతా
మణిచేత ధ్యానాంతరంబున నడిగి తెలిసికొని పోవుదముగాని కొంచొక తడవు
నిలువుండని యాజలజ కన్యక పలుకునవసరంబున. 92

ఆదేవత యోగసమాధి చాలించి లక్ష్మీదేవి మొదలయినవారిని జూచుట.

గీ. బ్రహ్మయోగంబు చాలించి | పద్మగంధి
యూర్ధ్వబాహుత్వ చిన్ముద్ర | లుజ్జగించి
వెడదకను దమ్ములల్లన | విచ్చిచూచె
నిందిరాముఖ లలిత పూర్ణేందుముఖుల. 93

క. ఆ చంద్రవదనసమధుర
లోచనరుచిచేత నావి | లోలాక్షులు సొం
పేచిరి నవశిశిరాంశుమ
రీచిమహౌషధులు వ్రాలెఁ | బ్రియయోగమునన్. 94

1. ప్రా. పా, చేనది. 2. నిట్టి. 3. ఆ. పా. కాలంబుల నెక్కడ యెరుంగము.

ను పరబ్రహ్మయోగంబు చాలించి యా పద్మాక్షి యక్షిణ తపః ప్రభా
తిశయంబునం జేసి త్రైలోక్యపూజ్యలైన శ్రీభూసరస్వతుల నగ్రభాగంబున
క్షించి సామాన్య స్త్రీలఁగాఁ బరిగణింపుచుఁ దనయున్న పద్మాసనంబు
క యాది గర్భేశ్వరీత్వంబు వహించి సాదరంబున వారితో నిట్లనియె. 95

మాయాలక్ష్మి వారి వృత్తాంతమడుగుట.

రు మీరు మాయునికి ✽ యెక్కడ నామములెవ్వి మీరు మీ
పినాంతరంబునకు ✽ నేటికివచ్చితిరింతులార యా[1]
వ్వపువింతయచ్చరలో ✽ మానవకాంతలో యక్షకన్యలో
వ్వన దేవతామణులో ✽ యించుక నాకెఱింగింపుఁడాతగన్. 96

) యయ్యుత్తమ స్త్రీరత్నంబు పల్కినం జిత్తజాతజనని మాఱుత్తరం బిట్లు
ను. 97

ంమర స్త్రీలము మా
రుములట్లుండనిమ్ము ✽ నలినాక్షి భవ
మర్త్యము వినవలతుము
మంబునఁ జెప్పు నీదు ✽ పేరుమనుపుగాన్. 98

క్ష్మీదేవి యాదేవతను స్తోత్రముచేసి యామె వృత్తాంతమును జెప్పుమని యడుగుట.—

ర తపము కలిమికి
వ్య విలాసమునకు ✽ నీదృఢమతికిన్
నలి! యచ్చెరువయ్యెడు
పెలిమైఁ జెప్పు మ[2]మ్మ ✽ కలతెఱఁగెల్లన్. 99

గినవస్త్రగుప్త ✽ మాణిక్యమునుబోలె
ంగవిసియున్న ✽ నిప్పువ్రాలె
ఁది నీదురూపు ✽ వెలిమాసిలోనింపు
గియుంటకేమి ✽ కారణంబు. 100

ంటి దివ్యకామిని
సుఁదపమాచరింప ✽ నేటికివలసెన్
వకృతంబేమననీ
వముఁ దెలియంగవలయుఁ ✽ బల్కులతాంగీ. 101

) యాదిలక్ష్మి పలికిన నమ్మాయా లక్ష్మి యిట్లనియె. 102

ఆదేవత తన వృత్తాంతముచెప్పుట కారంభించుట.

పనిచెప్పుదాన తరళేక్షణనాదు పురాణ వృత్తముల్
మరసాసనేందుధర ✽ తామరసాక్షపురందరాది స

. లారమీ. 2. చెప్పవమ్మ.

ర్వామరకోటి కాత్మనయ | నాంచలమే విభవాను కారి నా
నామము లక్ష్మియంద్రు భువ | నంబు లెఱుంగ మహావిభూతితోఁ. 103

తే. హరికిఁ బ్రియురాలనై భువ | నైకదివ్య
విభవముల కెల్ల మూలమై | వెలయు నేను
దత్ప్రసాదంబు కలిమిగాఁ | దలఁప లేక
ముదిత గర్వించి యతనిచే | మోసపోతి. 104

వ. అది యెట్లంటేని తత్పరమరహస్యంబు నెఱిగించెద నాకర్ణింపుము. 105

చ. అరయఁగ మూఁడుమూర్తులకు | నవ్వలిమూర్తియుఁ దానయై మహా
పురుషవరేణ్యుఁడై ప్రకృతిఁ | బ్రోచుచుఁ జిద్విముల స్వరూపుఁడై
పరగెడు విష్ణుదేవుఁడు ప్ర | పంచమునన్ బహురూపధారియై
తిరుగుచునుండు లోకములఁ | బ్రదిప్పుచు సర్వసురైక సేవ్యుఁడై. 106

ఆ. అతనివలనఁబుట్టు | నఖిలంబు నాతని
యందు డిందునతఁడె | యాదికర్త
భూతపంచక ప్ర | భూత పద్మభవాండ
మండలంబునతని | మాయసూవె. 107

వ. పరమేశ్వరుండైన యద్దేవదేవుండు కల్పాదియందనంత కోటిసూర్యచంద్ర పావక ప్రకాశంబున నతి శీతోష్ణంబైన యఖండజ్యోతియై వెలుంగుచుఁ బెక్కువేలు దివ్యవర్షంబులు నిలిచి తదనంతరంబ యవ్వేలుంగు సంస్తంభింపఁ జేసి శుద్ధస్ఫటిక సంకాశంబైన రూపంబున నీలజీమూత శ్యామల కాంతియైన యొక్క విలాసినియును దానును కవగూడి సాక్షాత్కరించి సృష్టి ఘటియించి దాని సంరక్షింప నప్పువ్వుఁబోడిఁ జాలించె, నదియువిష్ణుమాయ,యవ్విష్ణుండు పరమ యోగానందంబునఁ గొంతకాలం బేకాకియై తిరిగి క్రమ్మర లోకరక్షణార్థంబు నిలిపిన యవ్వేలందియందు నేను నుదయించిన నన్నుం బరిగ్రహించి నామీఁది యనుగ్రహంబున సకలంబును మత్కటాక్ష వీక్షణంబున బహువిధ సంపద్విలాసంబై వెలయ నమకట్టి లక్ష్మియను పేరును బ్రసిద్ధి గావించి తన తోడునీడగా మెలపుచు ననేక బ్రహ్మాండ కోటులయందు యదృచ్ఛం జరించుచునుండ నొక్కనాఁడు. 108

సీ. రుద్రుండు పద్మగ | ర్భుండు గంధర్వులు
దిక్పతుల్ మునులు దై | తేయయక్ష
పన్నగాదులు మహీ | పతులాది గాఁగల
వారల ప్రాభవై | శ్వర్యములకు

నేన నిదానమై ఽ నిఖిల నిధానాధి
దేవతాధీశ్వరి ఽ నై వెలయుచు
సకలదివ్యాంగనా ఽ భ్యర్చిత మహిమాతి
శయమహారాజన ఽ శక్తులమర
తే. నందఱకు నెక్కుడై భువ ఽ నైకవంద్య
నగుచుఁబతివెన్నురంబు సిం ఽ హాసనముగ
సకలజగములు నేలుచు ఽ సర్వమంగ
ళాధిదేవతనై యుందు ఽ నబ్జవదన. 109
క. మానిని "యొక్కనవానికి
యేనిక గుజ్జంట" నిక్క ఽ మీగతి, పతిస
న్మానింప నుండి కన్నులఁ
గానఁగ లేనైతి నాదిఽగర్భేశ్వరినై. 110
తే. అన్నిఁటికి నన్నుఁ జాలించి ఽ యుదధిపుఁడూర
కున్న యనురాగమెఱుఁగక ఽ యుత్పలాక్షి
ధిక్కరించితి విభునిఁదఽత్తేజ మడియ
నన్మదీయప్రభావంబ ఽ యనిమనమున. 111
ఉ. ఆజగదేక భర్తకుఁ బ్రి ఽ యాంగననైన మహానుభావతన్
బూజకునెక్కి యాదిమవి ఽ భూతికినే నెలవైతినాకునా
తేజము కాఁదలంచితిమఽదీర్ భువనైక విలాససిద్ధికిన్
రాజస దుర్మదంబునఁగఽఠంబభిమానముఁ దాల్చియుగ్మలీ. 112
క. నాతలఁచిన తలఁపదినిజ
మైతోఁచున్ సంతతంబు ఽ నంభోరుహాసం
జాతప్రముఖసుపర్వ
వ్రాతంబులు నాకు మ్రొక్కు ఽ వరరుహనేత్రీ. 113
వ. అట్టి సమయంబున నొక్క కల్పాదియందు. 114
చ. భువనము సృష్టికై కమల ఽ భూకమలారికళాధరుల్ మహా
ర్ణవమునవంతుకుందపమొఽనర్చిరి నిష్ఠననేకవర్షముల్
వివిధవిధి ప్రయుక్తులయి ఽ విష్ణుహితంబుగఁద త్తపోగ్ని నిం
డి వెలుఁగఁజొచ్చెఁ జెంబయిట ఽ నిష్ఠురకీలలు రాలనెల్లెడన్. 115
క. దానికినించుక యేనియు
నానాథుఁడు కరుణపూనిఽనలినభవార్యా
జానుల వరమొసఁగఁడు యో
గానందసుధాబ్ధి మగ్నుఁ ఽ డై యెలనాఁగా. 116

తే. భువననిర్మాణశక్తికై । పూనివిభుని
గోరితపమాచరించుట । వీరితలఁపు
వల్లభుండేలొకో వీరి । వరమొసంగఁ
డనుచుఁ దద్దివ్యచిత్తంబు । నరయలేక. 117

క. వరమీఁజాలకయో ని
ష్కరుణాత్మకుఁడయ్యొ, వేళ । గాదో, తనకున్
హరిభావ మెట్లొ[1]కో యని
పరికించితిఁ గొంతదడవు భావమునందున్. 118

వ. అట్లు పరబ్రహ్మయోగానంద రసపారవశ్యంబునం దన్నుఁదా [2]భావించు
కొనుచు నాతపోధనుల దెసతలంపులేక యూరకున్న విభుని యాలస్యంబును,
వారల తపఃప్రభా[3]వంబు నుపలక్షించి, వరదాన సామర్థ్యంబు చాలక తడ
యుచున్నవాఁడని తన్మాయామోహితనై తలంచి వెండియు నాదు మహి
మాతిశయంబున నింతవాఁడయ్యెంగాక యితనియందు దైవ సామర్థ్యం
బేమియున్నదనుచు నాసంపద్గర్వంబునఁ బతిందిరస్కరించి నగవు దొలంకు
నెమ్మొగంబుతో వారలకడకుంబోయి మీ యిష్టంబైన వరంబు నిచ్చెద
వేడుండనిన కపర్దికనకగర్భులు నాతో నిట్లనిరి. 119

క. కారుమెఱుంగులుబోలెం
శారీరప్రభలునిగుడ । సమధిక తేజ
శ్శ్రీరేఖఁ దోఁచితివి నీ
పేరెవ్వరు చెప్పు మ[4]మ్మ । బిసరుహనేత్రీ. 120

ఉ. ఎన్నఁడుఁజూడ మిట్టి ప్రభ । కెక్కిన దేవతసర్వమూర్తిన
త్యున్నతవైభవాభ్యుదయ । నూర్జిత కారుణి కాంతరంగనున్
మన్నియమాధి దేవతవొ । మా కెఱిఁగింపఁగదమ్మ నిన్నునో
పున్నమనిండు జందురునిఁ । బోలెడు ముద్దుల మోముకోమలీ. 121

శా. కారుణ్యామృత వీచికల్ దొలఁకుసీ । క్రాల్గన్గొనల్ సొంపునిం
పారంగోర్కుల వెల్లివెల్లడరు । శ్రేయశ్శ్రీలు శోభిల్లఁగా
నోరాజానన యస్మదీయ వరదా । నోత్సాహవై తెట్లు నీ
పేరుంజెప్ప వినంగఁగోరెదము సం । ప్రీతాత్మవై చెప్పవే. 122

క. మావరమొసఁగఁగఁజాలు ప్ర
భావము విష్ణునకుఁగాక । భామిని తన్మా
యావిద్ధమతులకుంబెర
దేవతలకుఁ గలుగునే మ । తింబరికింపన్. 123

---

1. మేటకో. 2. అ. పా. దనుసంభావించుకొనుచు. 3. ప్రయాసంబును. 4. చెప్పవమ్మ.

తే. అయినఁ గరుణావిధేయవై యమితతేజ
మొప్పఁ బ్రత్యక్షమై మాకు నోడకిట్లు
వరమొసంగుదునని నీవు వచ్చినపుడ
యఖిలలోకైక జననివై యగుటదోఁచె. 124

వ. దేవీ నీదివ్యచిత్తంబునం గరుణించి త్వద్వృత్తాంతం బెఱింగించి మాకోరిన
వరంబొసంగుమనిన నవ్వి యవ్వారిజాసన శశాంకకళాధరుల కిట్లంటి. 125

సీ. నన్నెఱుంగరె భువనమ్ములు సృజియింప
మనుప మర్దింప సమర్థ నగుచు
సౌభాగ్యభోగ రాజ్యకళావిభూతి ప్ర
భావంబులకు మూల మైపసించి
[1]చెల్లుదు నా కృపా శ్రీలఁ గావింపుచు
నిగ్రహానుగ్రహ నిపుణ నగుదు
నాదిలక్ష్మిని బంకజోదరు జీవితే
శ్వరి జగన్మాతను సభ్యులార

తే. మీవరంబులు కరుణింప మేటి నేన
కాక దైవంబు మఱివేఱె కలదె జగతి
విష్ణుఁడరిదియె మీకు నవిష్ణునకును
మత్కటాక్షంబు సువ్వసామర్థ్యమునకు. 126

క. వావిరి బహుసృష్టిభవ
ద్దేవాసురమర్త్యపక్షి తిర్యఙ్ముఖజీ
వావలి కలిమియు సొబగును
నావిలసనమగుటఁ గనరె నానాగతులన్. 127

క. జలరుహ ఫుల్లాఫుల్లత
జలరుహమిత్రోదయాస్త సంప్రాప్తులచేఁ
బలెఁ ద్రిజగత్కుల నాకల
నలుసంధిల్లును మదీయనయనాంచనలన్. 128

ఉ. ఆదిమశక్తి నేన పరమార్థవిలాస నివాస మేన, బ్ర
హ్మాదిసురేంద్రకోటులకు నాదరువేన, సమస్తలోకసం
పాదనకర్త నేన, మది భావన సేయుఁడు వేఁడుఁ డిష్టమా
హ్లాద మెలర్ప విష్ణునకు నద్భుతభంగిగ నిత్తు సత్కృపన్. 129

క. అనిపలికిన నాపలుకులు
వినిజయజయనాద మెసఁగ వినుతించినను౦

1. ఆ. పా. మేలెల్లనా కృపా శ్రీలగావింపుచు. ప్రా. పా. వసింపచెల్లును.

జననీ మహాప్రసాదం
బనిభక్తివిధేయవినతులై సంప్రీతిన్. 130

వ. మహాసంభ్రమంబున నన్ను వలగొని నిలిచిరప్పుడు బ్రహ్మదేవుండు ప్రాంజలియై యంబా నీవు సర్వలోకశరణ్యవగుదేని నావిన్నపం బాలకించి జగత్సృష్టికరణవిద్యయు సకలసంపత్ప్రదాయినియైన నీవిద్యాకళయును మదీయశాసనంబునం బ్రవర్తింపుచుండవలయు, నివ్వరంబు గరుణింపుమని యడిగిన నట్లయనుగ్రహించితి, నంతరుద్రుండును నవ్వరంబును వేఁడిన వివేకంబు లేక నిలుకడదప్పి నీకును నిచ్చితినని పలికితి నావాక్యప్రమాణంబున నవ్విద్యాకళలు రెండును నొకరియందును నిలుకడ వడయరాక చంచలించి మూర్తివంతులై యిద్దఱి వెసనడయాడుచున్నవారు. విఫలప్రయత్నులై దీనులై యున్నం గనుంగొని దీనికేమి సేయుదాన, భ్రమసి యిద్దఱికి నొక్కచందంబు వరంబు ఘన్యసించితినని, వెరవులేక చీకాకుపడుచున్న సమయంబున దేదీప్యమాన మహేంద్ర నీలమాణిక్య పుత్రియుంబోలె లీలామందహాసంబెసంగ విష్ణుమాయ సాక్షాత్కరించి నాతో నిట్లనియె. 131

మ. త్రిగుణాధారుఁడు విశ్వలోకఘటనా దీక్షాసమర్థుండు స
ర్వగతుండాదికి నాది విష్ణుఁడని నిర్వ్యాజంబుతో నిద్దఱుం
దగనీదివ్యులు భక్తినాహరికిఁ జేతఃప్రీతిసంధిల్ల దు
ల్యగతిం జేయుచునున్నవారు తమ యిష్టావాప్తికై నిష్ఠతోన్. 132

ఆ. ఉగ్రతపము సేయుచున్న యీ యిద్దఱి
యభిమతంబు నేక మరసిచూడ
వీరితమకముడిపి వేర్వేఱవరములీ
వెదకుచున్నవాఁడు విష్ణుఁడిపుడు. 133

వ. ఇట్లున్నచోటఁ దద్దివ్య చిత్తంబుగానక యతండు లీలార్థంబున సహచరింగా ననుగ్రహించి యనురాగంబునం బెద్దచేసిన ప్రియునందు మందమేలంబున మందబుద్ధివై లక్ష్మివిభవ గర్వంబునఁ బతిం దిరస్కరించి. 134

క. భావింపఁగ నీవును నొక
దేవతయును బోలె మీఁదు దెలియక వరమె
ట్లీవచ్చితి యిచ్చినవర
మీవిధమున వ్యర్థమయ్యె నిఁక నెట్లుండున్. 135

చ. పతియసమర్థుఁడంచు మతి భావనఁ జేసితి బ్రహ్మరోహిణీ
పతిశకలావతంసులత పస్సులు విఘ్నము చేసి తద్వర
ద్వితయము విన్నబుచ్చితివి విష్ణుహితంబిది లక్ష్మినంచుదు
ర్మతివయి యాత్మవల్లభ పరాభవదుఃఖముఁ గందుగాకిఁకన్. 136

వ. అని పలికి నీయందు దుర్మదకారణంబులైన రాజసతామస గుణంబులు తత్ప్రాప్తంబులైయున్నవి. దానంజేసి సదసద్విజ్ఞానంబు పుట్టదు, శుద్ధసాత్త్విక ప్రబోధ సుధాసారస్యంబుగలదాఁక నీ లక్ష్మీగర్వ విభవంబుమాని, యంతస్తేజంబుతోఁ గొన్ని దివ్యవర్షంబులు తపంబు సలుపుము, నీవు వసించిన తపోవనంబు కిసలయ కుసుమ ఫలలలిత శుకభ్రమర సంకీర్ణంబయ్యును శూన్యంబై చిత్రరూపంబుకై వడినుండు, నెప్పుడేని నవ్వనంబు వికాసంబు నొందునప్పుడు శాపావధియగు, తత్క్షణంబు క్రమ్మరఁ ద్రిజగత్సేవ్యంబైన వైభవంబుతో నిజప్రభావసామగ్రి గలిగి యెప్పటియట్ల యా పరమేశ్వరుం గూడి యుండఁగలవు. నీకు సహాయ పరిచారికలై శూన్యనిధానాధి దేవతలు ప్రవర్తింతురు. నీకు నిది విష్ణుశాసనంబు దుర్లంఘనీయంబు, పొమ్మని పలికి బ్రహ్మదేవునింగని మీరిద్దఱునేకాభిలాషంబునఁ దపమాచరించుట తగదు. నీవు లోకంబు సృజియించుచు స్రష్ట నామధేయుండవగుము. శివుండు జంతులోకంబుఁ గాలపరిపాకంబున హరింపుచు హరుండగు విష్ణుండు దాను సర్వంబును రక్షించుచు జగద్రక్షకుండను దివ్యనామంబున వెలయువాఁడువని యాజ్ఞాపించి విష్ణుమాయ మాయమయ్యె, నమ్మాయయా శాసనంబున నమ్మువ్వురు నట్ల ప్రవర్తించుచున్నవారు. నేను నవ్విధంబున నాటనుండియుఁ దపంబు సేయుచున్నదాన, నివ్వనంబును నట్లనావచ్చిన యది మొదలు వికాసరహితంబైయున్నయది యీకాంతలా నిధానదేవతలు, కరుణావిధేయుండగు నప్పరమేశ్వరుండింక నెన్నఁడు ప్రసాదించునో కాని యిది మదీయ వృత్తాంతంబు వినుమని యమ్మాయయాలక్ష్మి యాదిలక్ష్మికిం జెప్పుచున్న సమయంబున. 137

మ. కలపుంస్కోకిల గర్వధూర్వహకుహూః ఽ కారంబు కీరాళిసం
కులనాదంబులెసంగనవ్వనము చక్షుఃప్రీతిగావించెనుం
జులతాపల్లవవల్లరీఫలరస ఽ స్ఫూర్తుల్ ప్రవర్తింపనా
జలజాక్షీ నిజదివ్య భాగ్యకలనా ఽ సంప్రాప్తి సూచించుచున్. 138

క. ఆవననవవిలసనల
క్ష్మీవిభవము చూచి మేలు ఽ చేకురెననిమా
యావనరుహవాసిని మో
దావహమతియయ్యె లక్ష్మి ఽ యద్భుతమందన్. 139

శా. ఓలోకేశ్వరి ! యోజగజ్జనని ! యో ఽ యోగీంద్ర వంద్యప్రభా
వాలంకార ! భవత్తపోమహిమచే ఽ హర్షంబుతో నిప్పుడే
నాళీకేక్షణుఁడాదిపూరుషుఁడు నీనాథుండు నీకిచ్చె యీ
నీలక్ష్మి ప్రభయంచు నాగగన వాణీదేవి పల్కెందగన్. 140

—•—◆ సురదుందుభులుమ్రోసి పుష్పవర్షము గురియుట. ◆—•—

క. గంధర్వ మధురగానము
బంధుర దుందుభిరవంబుఁ జైపైనాశా
సంధుల మొరయఁగ దక్షిణ
గంధవహమువీచె దివ్య గంధంబులతోన్. 141

చ. సురతరు పుష్పమంజరుల సోనలుముంచె మదాళిజాలఝం
కరణపయోధర ప్రకట గర్జలు తాండవితాప్సరోవధూ
త్కరనవకేకి సంఘముము దంబాదవింపఁగ సిద్ధసాధ్యని
ర్జరఫణిచారణాశ్వముఖ చాతక సంచరణాభిరామముల్. 142

క. కోరికలువెల్లి విరియఁగ
నారదమునికుంచెవిసరి నాట్యముసలిపెన్
స్వారాట్ప్రముఖ దిశాధిప
వారిజలోచనలు గొలువ వచ్చిరివేడ్కన్. 143

— ఆదేవతకు దివ్య విమానమువచ్చుట సమస్తదేవతలు స్తోత్రములు వందనములు చేయుట. —

చ. జలరుహగర్భముఖ్య సుర సంఘము గొల్వఁగ విష్ణుమాయయు
జ్వలగరుడధ్వజంబు ధృత చామర లాలస దివ్యకామినీ
తిలకనిషేవితంబునగు దివ్యవిమానముఁ దెచ్చినిల్పె నా
నెలఁతుకదండ మండిత మణి ప్రభలాశల నాక్రమింపఁగన్. 144

ఆ. ఆవిమాన పూజితా మరతరు పుష్ప
దివ్యగంధములకుఁ దేటులెసఁగ
లక్ష్మియున్న యాకొలంకు క్రొవ్విరిదమ్మి
పువ్వుఁదేనెఁగ్రోలి పొదలి పొదలి. 145

సీ. దండముల్బెట్టిరా ఖండలాదిదిగంత
నాయకుల్ ప్రణమిల్లె నాగకులము
మ్రొక్కిరి గంధర్వ మూర్ధాభిషిక్తులు
ప్రాంజలు లైరిసు పర్వవరులు
వందనంబొనరించె వాచంయమిశ్రేణి
యానతిచేసె గుహ్యకగణంబు
అభివందనముచేసె యక్షనాయకకోటి
కరములుమోడ్చిరి గరుడపతులు
తే. చారుకరుణాకటాక్ష వీక్షావిభూతి
పాలితాశేషభువనకు బ్రహ్మముఖ్య

దివిజపూజ్యకుఁ బరమసాత్త్వికమతల్లి
కాదిలక్ష్మికి నిత్యకల్యాణవతికి. 146

వ. ఆసమయంబున నమ్మహావిష్ణుమాయ తోయజాసనాదులు విన, దేవీ నీ తపంబు ఫలించె నీవల్లభుండగు విష్ణుండు ప్రసన్నుండై నిజలక్ష్మీ తేజంబు నీకు ననుగ్రహించె నీకు దివ్యవిమానంబు పుత్తెంచినవాఁడు విజయంచేయు మని పలికినఁ దద్వచన ప్రమాణంబున, 147

తే. పంచభూతములును సముత్కదంచితాధి
జాతనిర్ఘోషమొనరించె సకలదిశల
దిశలు విశదప్రభలఁబొందె దివ్యమహిమ
నమ్మహాలక్ష్మి నిజతేజ మాశ్రయింప. 148

క. హరికరుణా సంప్రాప్తిన్
సరసీరుహానయనయపుడు సంతోషరస
స్ఫురణమునఁజూడనొప్పెను
ఖరకరరుచిఁ బొదలునబ్జ కలికయుఁబోలెన్. 149

సీ. శుద్ధసువర్ణంబు సొబగుమించినమేన
బాలసూర్యప్రభల్ ప్రజ్వరిల్లె
పార్వణచంద్రబింబముఁ బోలుమోమున
సుప్రసాదశ్రీల సొంపునెరసె
వెలిదామరల మీఱు వెడదకన్గొనలపై
నైశ్వర్యకందళు లంకురించె
నమృతపూరముఁబోలె నలరుచిత్తంబున
కరుణారసార్ద్రిత గడలుకొనియె

తే. లలితశుభలక్షణాంఘ్రిపల్లవములందు
దివ్యనారీకిరీట సంకల్పితరత్న
దీప్తిపుష్పోపహారముల్ దీటుకొనియె
పతికృపాలబ్ధవిభవకు పద్మముఖికి. 150

తే. నవనిధానాధిదేవతల్ వివిధకళలఁ
బొందిసేవించి రప్పుడప్పువ్వుఁబోణి
నలవసంతాగమమునఁ బుష్పాభిరామ
లతలువనలక్ష్మి నవరించు లాగుదోఁప. 151

ఆమాయాలక్ష్మియొక్క విభవముచూచి
యాదిలక్ష్మి విభ్రాంతిబొంది తనలోఁ దాననుకొనుట.

క. ఆమాయాలక్ష్మిమహా
సామర్థ్యము నిజముపోలె § సమధిక తేజో
ధామంబై త్రైలోక్య
ప్రేమాస్పదమైనఁ గమల § బెగడుచు మదిలోన్. 152

క. నేనేలక్ష్మీకాంతను
నానాథుఁడు విష్ణుఁడఖిల § నలినభవాండ
ప్రాణిగణరక్షకుండని
మానసమునఁదలఁతు దివ్య § మాన్యవిభూతిన్. 153

ఉ. ఆదికినాదియైన పర§మాత్ముఁడు విష్ణుఁడు నావిభుండు నీ
వాదిమలక్ష్మి వంచునుగ్ర § తానతులై యనిశంబు బ్రహ్మరు
ద్రాదులు వీరు దివ్యులుని § జాభిమతార్థములర్థిఁ గోరిన
న్నాదటఁ గొల్వవత్తు రిది§యంతయు లోకమెఱుంగు నేర్పడన్. 154

మ. అదిమిథ్యాకథ నమ్మఁజేసి యిదిగో§నా దేవతాధీశ్వరుల్
మదినుప్పొంగుచు నీశుభాంగిని మహా§లక్ష్మి! జగన్మాత! మ
మ్మదయంజూడుమటంచు మ్రొక్కెదరు నా§మ్రోలం మహాసంభ్రమం
బొదవన్ వెఱాక విష్ణుఁడున్ సిరియునె§ట్లున్నారొకో మాపయిన్. 155

మ. కనినైనన్ వినినైన నేనెఱుఁగనె § క్కాలంబు నీపద్మలో
చనదాలక్ష్మియటంచుఁ జెప్పినకథా § చ్ఛాయాప్రకారంబు చూ
చిన సత్యంబయి తోఁచుచున్నయది ల§క్ష్మిన్నైనయైయున్నదా
న ననేకక్రియలందలంపనిదిగా § న న్నాదునిక్కంబుగాన్. 156

క. కలగంటి నొభ్రమసితినో
[1]పలవరమో యింద్రజాల § పరికరకలనా
కులతయొయివియన్నియువృథ
[2]యలవడునే యింత నిక్క§మై యట్లైనన్. 157

క. నాలక్ష్మికలనలుమి
థ్యాలీలలుగాని యీల§తాతన్విజయ
శ్రీలన్నియు నిక్కముల
క్ష్మీలావణ్య ప్రభా వి§శేషములగుచున్. 158

. ఇన్నియు నిట్లుండఁగ ని
మ్మెన్నఁగ వేఱొక్క విష్ణుఁ§ డీ సతివరమీ

1. పలవర్షో ఆ. పా. కలవరమో. 2. యలవరు.

నున్నాఁడో నావిభుఁడై
యున్న జగత్కర్త విష్ణుఁడో భావింపన్. 159

ఉ. ఈనలినాక్షియాత్మ గురిసేయించిన విష్ణుఁడు నావిభుండయా
నేని, జగత్ప్రసిద్ధముగ నిమ్మహనీయ విభూతిసంపదన్
దీనివరించెనేని యిది దివ్యులుగొల్వఁగ నమ్మహాత్మునిం
బూనఁగఁగూ[1]డి లక్ష్మియయియుండిన నేమగుదాననోసుమీ. 160

మ. ననుమీఱున్నతికెక్కు నీవనితనా నాదివ్యనారీజనం
బును దద్వల్లభులుంగరంబు వినయంబుల్ సేయుచుం గొల్వ లో
చనపద్మాంచల చంద్రికారుచులచే సంపత్కళల్ నింపుచున్
మనుచున్ లోకనుతు[2]లింతయున్ నిజమునై నావిష్ణునిం గూడినన్. 161

తే. పెక్కువేలేండ్లు విష్ణునిఁ బ్రేమఁగూడి
లక్ష్మినై యుంటిఁగాక యీసిలక్ష్మిలీల
యిట్లు భువనైక చిత్రమై యొసఁగుమహిమ
కెక్కియుంటినె గురుతుగా నెన్నఁడైన. 162

ఉ. ఇంతయునేమిగాఁగలదొ యేర్పడఁజూచెఁగాక చిత్రమై
యింతకు వచ్చునట్టి పని యెక్కడఁబోయెడు నంచునయ్యుద
న్వంతునిపుత్రి మానసము నంబెగడొందుచుఁ జూడమోసెనా
శాంతములన్ జయాపహము లావెడలక్ష్మి విమానమెక్కఁగన్. 163

క. కాంచనపంకజమె[3]క్కెడు
కాంచనకలహంసివోలె కమలాలయయా
కాంచనపుష్పకమెక్కెన్
గాంచనమయదేహ రుచులు గడలుకొనంగన్. 164

ఆదిలక్ష్మియొక్క తేజస్సును మాయాలక్ష్మి హరించుట.

క. ఇమ్మెయిఁ బుష్పకమెక్కుడు
నమ్మాయాలక్ష్మి లక్ష్మి యందుల తేజం
బిమ్ముల హరియించెనులో
కమ్మెల్లను విస్మయంబు గాఁగనుచుండన్. 165

ఆ. ఉదయభానుదీప్తి యొడిసిన సారంబు
దెరలియున్న యౌషధియునుబోలె
కపటలక్ష్మి సహజ కాంతి హరింపన
య్యాదిలక్ష్మి విన్నసనయ్యెనపుడు. 166

1. (మూ. పా.) గూట. 2. వింతయై. 3. మెక్కుడు.

వ. వెండియు నమ్మిథ్యాలక్ష్మి లక్ష్మీకనుంగుఁ జెలులై గూడియున్న భూకాంతా
సరస్వతులఁ జూచి [1]నేనయ్యాది విష్ణుంగూడి చతుర్దశభువన సామ్రాజ్యం
బునుం బ్రతిపాలించుచు వైకుంఠ నగరంబున వివిధోప భోగంబు లనుభవించు
చుండుదుఁ, నింక మీరు నాసఖులై యాదివ్యస్త్రీలు పరిచారికలై సేవింప
నుండవలయు నాయనుజ్ఞఁ గైకొని రండని వారిద్దఱ నవ్విమానం బెక్కించు
కొని బ్రహ్మరుద్రాది బృందారక సందోహంబులును విష్వక్సేన ప్రముఖ
దండనాయకులును బరివేష్టింప గంధర్వ మధురగానంబులు నప్సరో నృత్తాన
ధానంబులు నాదరింపుచు శంఖకాహళ భేరీ మృదంగ పటహ వీణావేణు
నాదంబులు చెలంగఁ త్రైలోక్యమహోత్సవంబుగా గగన మార్గంబున
వైకుంఠపురంబునకుం జనియె. తదనంతరంబ. 167

తే. అట్లు తేజోవిహీనయై యబ్ధికన్య
నిబిడనిర్వేద దైన్యముల్ నివ్వటిల్ల
నొంటిఁబడియుండె విగతతారోగ్రతిమిర
జలధరాలీఢ యామినీకలనవోలె. 168

క. త్రైలోక్య వినుత సాధ్వికి
శ్రీలక్ష్మికి నీయవస్థ సిద్ధించెఁబతిన్
మేలమున నెన్నకుండఁగ
నేలాగణియింప నింక నితర స్త్రీలన్. 169

మ. చెలులుం దేజమునుం దొలంగిన మహా చింతాపరి క్రాంతయై
పలుమాఱున్ విధిదూఱి యద్భుతభయ ప్రచ్ఛన్నయై యవ్వలి
వ్వలనెవ్వారును లేక యొంటిఁబడియు వ్వామాక్షి పద్మాక్షునిం
నలుచోట్లంబరికించి కానకమదిన్ శంకించి తానిట్లనున్. 170

చ. కటకట కూర్మినైన చెలికత్తెలటంచును వీరినమ్మి నే
నిటువలె నేలవచ్చితి నిజేశ్వరుసంగడిఁబాసి యొం[2]టిమై
నిటకిదె నన్నుడించి చనిరిందఱు వెంటనెవచ్చి విష్ణుఁడె
చ్చట వసియించె నొక్కొ సుమ సౌరభసంభృత కుంజవాటికన్. 171

వ. అని కొలంకు గెలంకులఁ గలయ నాలోకించి తన వచ్చిన త్రోవ గొండొక
మరలివచ్చి యయ్యెడఁ ద్రొక్కి చూచి క్రమ్మఱి కొలంకు[3]తావునకువచ్చి వీక్షిం
చియు, మగుడిమార్గ తరులేఖలన్వేషించుచు నిక్కంబుగాఁ బ్రాణేశ్వరుం
గానక శోకంబునం జీకాకుపడుచు నేకడకుంబోవఁ గాల్నిరాక యా కలశ
సాగర కుమారి తనమనంబున. 172

1. (మూలప్రతిపాఠము) జూచిన. 2. గోటమై. 3. డాపలికిం బోయి.

సీ. ఆ తపస్విని దివ్యు|లర్చింపలక్ష్మినై
యాది వి[1]ష్ణునిఁ జెంద | నరిగెఁ గడఁక
నాదేవి పిలిచిన | ననుఁగు లైతోఁగూడి
నా సఖుల్ పోయిరి | నన్ను విడిచి
యివ్వని ననుఁగూడి | యేతెంచి వంచించి
ప్రాణేశ్వరుఁడు డాఁగె | నడవిలోన
తొల్లింటి తేజంబు | దొఱఁగి విభ్రాంతనై
యొకటియు నెఱుఁగక | యున్న దాన
తే. [2]నమ్మహావిష్ణు కవగూడ | నాదివిష్ణుఁ
డాత్మ భర్తయ కానోపు | నవ్విధమున
సఖులఁ జేకొని యాసాధ్వి | చనఁగ నిచట
విభుఁడు కనుపడకున్న య | వ్విధము చూడ. 173
క. ననునీ యుగ్రాటవిలో
నెనరు విడిచి పోయె విభుఁడు | నిష్ఠురుఁడై నె
మ్మనమున నిండారెడు దన
యనురాగము లేక నాప|యస్స్యలు దానున్. 174
ఉ. దూరము వచ్చితిన్ మిగుల | దుర్గమహాటవి నొంటిడించి యం
భోరుహలోచనుండరిగె | బోటులు దా[3]మును వింతలక్ష్మి నిం
పారగఁ గూడి వేడుక దలిర్పఁగ దివ్య పదంబు చేరిరె
వ్వారికిఁ దోడు నీడయగు|వారు తలంపఁగ నాకు నీయెడన్. 175
క. పతియాశయుఁ జెలులాశయు
గతజలసేతువు దలంపఁగా|నిఁక తద్వ
ర్జితమతినై వైకుంఠపు
గతిఁ బోయెదఁ గాక యొంటిఁ | గానల వెంటన్. 176
తే. [4]ఎవ్విధంబుననైన నే|నివ్వనంబుఁ
బాసి పురిఁ జేరియుండఁగాఁ | బ్రభుఁడు వచ్చు
నపుడు నా పడ్డపాట్లెల్ల | నడలు గదురఁ
జెప్పి తనువు విసర్జింతుఁ | దప్పదిట్లు. 177
తే. చోరుఁడు నేలేని వైకుంఠ | పురము భర్త
యదియుఁ గాదు మహాశూన్య | మగుటఁ జేసి

---

1. ఆ. పా. ఆదిలక్ష్మిని జెంద. 2. ఆ. పా. అమ్మహాలక్ష్మి కవగూడి యాదివిష్ణు, డాదిభర్త యొకానోపు. 3. ప్రాచ్యపుపాఠ "దానును 4. అవ్విధంబున నేనును నివ్విధంబు దుఃఖాచరణంబులు."

విన్ననై యున్నదాన నవ్విభుఁడు వోలె
నేను నీఁకనందయుండె దనేకతంబ. 17

వ. అని మోహాతిశయంబున నవ్విష్ణు మాయాసముద్రంబు దరియింపంజాల
యాలోకమాత మిథ్యాలక్ష్మి మహోత్సవ సంభ్రమంబును, ప్రియసఖీజనంబ
వాసిపోవుటయును వల్లభుండు వియుక్తుండగుటయుఁ దన మనంబున కసహ్య
[1]దుఃఖకారణంబులగుటంజేసి పరితపించి. 179

సీ. దవ్వువచ్చుటయు మార్దవముచే నొవ్వక
చరణముల్ పొక్కినఁ § బొరలఁబడుచు
వ్రేఁగు పిరుందున § వీఁగు జన్నుల వడిఁ
దూఁగని నడకలఁ § దొట్రుపడుచు
ధృతిలేమిఁ గడునుప్ప § తిల్లెడు శోకాగ్నిఁ
బొడము నిట్టూర్పులఁ § బొనుఁగు పడుచుఁ
దగుసహాయత లేక § దైన్యసంభూతాశ్రు
ధారలఁ జన్నులఁ § దడుపఁబడుచు
తే. దుష్టమృగ దర్శనంబులఁ § దొలఁగఁబడుచు
భ్రమసి మార్గముదప్పి సం § భ్రమము పడుచు
నెట్టకేలకు నిబ్బంగి § నేగుదెంచె
తెలివ వైకుంఠసవిధాబ్ధి § తీరమునకు. 180

వ. ఇట్లు బహువిధప్రయాసగమనఖేదజనిత స్వేదపూరాభిషిక్తంబై సత్వంబు
నడలిన మేనుదీఁగెతో నల్లనచనుదెంచి. 181

వైకుంఠపట్టణ విలాసముఁజూచి యాశ్చర్యపడి
యాదిలక్ష్మి యోచించుట.

ఉ. అచ్చటనుండి చూచెకల § శాంబుధికన్యక నాఁటి కంటెఁగ
న్నిచ్చరువచ్చు దత్పురసమీహిత లీలలు సాలచంద్ర శా
లోచ్చయ రత్నతోరణ సమున్నత కేతన హేమకుంభముల్
మెచ్చొదవించుచున్ దిశల § మించుల ముంచుచుఁ దేజరిల్లగన్. 182

ఉ. చారుమృదంగభేరి జయశంఖ విరావము లాసికాంఘ్రి మం
జీర ఝుళంఝుళధ్వని విశేషము గానకళామనోజ్ఞ వీ
ణారవముం దురంగభటనాగ చరద్రథ పౌరలోక గం
భీర రవంబునుం జెవికిఁ § బెక్కువచూపెఁ బయోధికన్యకున్. 183

1. పాఠాంతరములు-దుఃఖా చరణంబులు దుఃఖాకరణంబులు. 2. ఆ. పా. బొరలు.

నాలుగువంకలన్ సురలు - నమ్రశిరంబులతో సమస్త ది
క్కూలవిజృంభమాణ జయ - ఘోషముతో హరిపూజనార్థమై
పోలఁగవచ్చుచున్ మగుడి - పోవుచునుండెడు సందడిందివిన్
గ్రాలెడు రత్నభూషణ ప-రంపర చిత్రమొనర్చె లక్ష్మికిన్. 184

హరిపూజా సమయార్పితాగరుముఖో-ద్యద్ధూపధూమోత్కరం
బురుసౌధోపరి జాలమార్గములయం-దుద్భూతమై వీథులం
బరిసర్పించుచు గంధబంధురపుర-ప్రాంతస్థలోద్యానముం
దరవాతాహతిఁదూలుచున్ బురికి చి-త్రశ్రీయొనర్చెం గడున్. 185

వెండియు ననంతలక్ష్మీనివాససదనంబై రాశీభూత దివ్యతేజఃపుంజంబై యపరిమిత మహోత్సవాభిరామంబై యపూర్వమణిమాలికాలంకృతంబై దివ్యనారీనరసేవ్యమానంబై వికచకనకారవింద సుందరంబై త్రిభువనానంద కరంబై యొప్పునావైకుంఠపుటభేదనంబుచూచి లక్ష్మి విలక్షహృదయయై తలయూఁచి నేనివ్వీడు పాడు చేసిపోయితిఁ గ్రమ్మఱనింత యైశ్వర్యవంతంబు గావించిన దివ్యప్రభావులెవ్వరొకో యిది జగదేకాశ్చర్యంబు నేనెలవు కొనియున్నాఁడు నిట్టి సంపదయెఱుంగ, దీనితెఱం గెఱుంగవలయు ననుచుఁ దన్నికటప్రదేశంబున ప్రవాళకిసలయచ్ఛేదం బొనర్చుచుఁ బారిజాతకుసుమ మంజరులుగోయుచు నమృతసాగరతీరభూములం దొట్టిన ముక్తాఫలంబు లేరుచు లీలావిహరణంబులఁ బరిభ్రమించుచున్న తీఁగెఁబోండ్లఁ గొందఱ నాలోకించి వారిడాయంబోయి యిట్లనియె. 186

ఏమిసేయుచు నున్నారు - భామలార
యెంతదడవాయె పురినుండి - యేగుదెంచి
వార్త లేమండ్రు నగరిలో - వనజవాస
యనుముకుందుండు నేలాగు - నున్నవారు. 187

అని యయ్యిందిరాదేవి పలికిన నయ్యిందీవరాక్షు లిట్లనిరి. 188

ఎయ్యెడనుండి వచ్చితివి - యీపురిదానవుగావె, యైతివే
నియ్యెడ మమ్ము నిట్లడుగు - దే మరివార్తలు మంచివన్నియున్,
నెయ్యముతోఁ జనార్దనుఁడు - నేఁడొకనూతనలక్ష్మిఁ దెచ్చి నాఁ
డయ్యెల నాఁగవిభ్రమ మ-హత్త్వము లెన్నవశంబె యేరికిన్. 189

తొల్లొకలక్ష్మిఁగూడి పతి-తోరపు మేలుననుండియుండి యా
పల్లవపాణిపై [2]విఱిగి - బ్రహ్మముఖుల్ దనుఁగోరి కొల్వఁగా

1. మూ. పా. రతో. 2. ఆ. పా. 'నలిగి'.

నుల్లము సంతసిల్లఁ దన కొప్పఁ దపంబొనరించె నంచు నే
డెల్ల జగంబులుం బొగడ నింపులఁ గూడె నవాబ్జమందిరన్. 190

క. ఆ లక్ష్మి తిలకంబు మ
హాలక్షణ వతియటంచు నతి[1]భక్తిఁ బుర
స్త్రీలర్చించిరి పతితోఁ
జాలఁగ దీవించి భాగ్య సంపద వెలయన్. 191

తే. అమ్మహాదేవి దివ్యాంగ నాళిఁగొల్వ
భూసతీరత్నమును దాను బొత్తుఁ గూడి
ముద్దుఁగోడలు వాగ్దేవి ముదమొనర్ప
నేలె వైకుంఠ సామ్రాజ్య మేకహేళి. 192

ఆ స్త్రీలు మాయాలక్ష్మి వృత్తాంతము చెప్పఁగా విని
యాదిలక్ష్మి విచారపడుట.

క. ఇవిగో వార్తలు వినుమని
యువిదలు తన దండఁ బాసి యొండొడ కరుగన్
నవలక్ష్మి లీలలకున్
ధవుఁడుం బురజనము ప్రేమఁ దగిలిరటంచున్. 193

చ. మనమునఁ గుందికుంది పలుమాఱు నిజేశవియోగవహ్నితా
కునఁ గడు మ్రంది మ్రంది పటుకోప మహాజ్వరపీడ దట్టమై
మొనసినఁ గంది కంది యతిమోహతమంబునఁ గానదయ్యె న
మ్మనసిజతల్లి, యవ్విభుని మాయలఁ జిక్కనివారు లేరెఁకన్. 194

వ. అట్లు మాయాలక్ష్మి లీలావిలాసలాలసుండై విభుండున్నవాఁడు కాఁ దలంచి దృగంచలంబులం గన్నీరు వెడల నిట్టూర్పు నిగుడించి వెండియు నా దివ్యమందిర సౌందర్యంబు సందర్శించి యింక నవ్విభుని ముందరికి నేమని పోవుదానఁ బోయితినేని క్రొత్త బిత్తరినిందగిలిన యవ్విలాసి పరిహాసంబు సేయుంగాక నన్ను సన్మానించునే, దీనికిఁ బరితపింపనేల, తపంబున మెప్పించి కాదె యీ సాధ్వి యింత వైభవంబు వడసె, నట్లన యనాథనాథుండును కరుణాసాగరుండును భక్తవత్సలుండునునగు నవ్వైకుంఠవల్లభు నుల్లంబున నారాధించి తదీయ తపస్సిద్ధి క్షేత్రంబై పొగడొందిన యాకొలని పసిండికెందమ్మిపువ్వు నంద నేనునుం దపంబుచేసి మెచ్చువడసెదంగాక యని నిశ్చయించి యా గుడి కొలంకుచేరి కృతస్నానయై తత్కర్ణికా పీఠంబునఁ బద్మాసన బంధంబు దృఢంబు గావించి. 195

1. నరుదెంచిపుర.

సీ. వేదాంత నూ[1]పురాన్విత చరణాంభోజు
    హాటక పీతాంబరాభి రాముఁ
గౌస్తుభ గ్రైవేయ కమనీయ కంధరు
    శంఖ చక్ర గదాబ్జ చారుబాహు
మకరకుండల వజ్రమణి కిరీట విలాసు
    సురభిమాల్యా లేప సుందరాంగుఁ
గుందమందస్మితాంకురలోచనాంచలుఁ
    గారుణ్య రససుధాగార హృదయు

తే. హృదయమున విష్ణునాత్మేశుఁ బదిలపఱచి
చిదమలానంద బంధుర సింధులహరి
నోలలాడుచు వసియించె నొక్క కొంత
దడవు శ్రీకాంత యేకాంత తత్వనిష్ఠ.

క. తోయధి తీరవిహారము
మాయాలక్ష్మీవిలాసమయకృత్యములున్
మాయముగావించి విభుం
డాయెడ నొకవింత చంద మందముచేసెన్.

క. వినుధర్మాసనము, కాంచన
వనరుహ పీఠాగ్రయోగ వర్జితమై య
ల్లన గొంత ప్రొద్దునకుఁ దన
కనుదమ్ములు విచ్చిచూచెఁ గడుచిత్రముగాన్.

మ. ఆ వైకుంఠమునందు నొప్పె[2]డి మహాహర్మ్యంబున న్వేడ్కతోన్
నా విశ్వంభరు నంకపీఠమున నెయ్యం బారఁ గూర్చున్న య
ట్లా వారాకరపుత్రి యొప్పెఁ గలగన్నట్లయ్యె నమ్మాయ లీ
లావిర్భూత దరస్మితుండగుచు దైత్యారాతి మోదింపఁగన్.

క. కురిసెం బువ్వుల వానలు
వరుసం దుందుభులు చెలఁగె వైకుంఠమహా
పురి లక్ష్మీనారాయణు
లురులీలల నట్లుగూడి యుండిన వేళన్.

క. ఈ లక్ష్మీనారాయణ
కేళీమాయావిలాస కీర్తనమయయశః
శ్రీలొసగుఁ వినినవారికి
నాలవ పురుషార్థసిద్ధి ననుపారంగన్.

1. ఆ. పా. వేదాంతసుస్వరాన్విత. 2. నెప్పటి.

వ. అని గోవిందశర్మ ధర్మనందనునకుం జెప్పెననిన విని పరీక్షిత్తు అటుమీఁదటి
కథాప్రసంగం బెట్లుండెనని శుకబ్రహ్మనడుగుటయు. 202

ఉ. నందక శంఖచక్ర నలిఽన ప్రతిభాసితనంద సుందరీ
నందన నందన ద్రుమహారిఽణప్రియ గోపవధూసహస్ర గో
బృందకనత్కదంబవిటఽపీ వ్రజకేళివిహార చారుసం
క్రందన చాపదీపిత శిఽఖావళిపింఛ కిరీట లాంఛనా. 203

క. శ్రీవిభవ బ్రహ్మవిద్యా
భావిత బ్రహ్మస్వరూప ఽ పరమపురుష శ్రీ
గోవింద నంద నందన
గోవర్ధనధర ముకుంద ఽ గోకుల రమణా. 204

మత్తకోకిల. ధీరశంఖ సుదర్శనామృతఽదీధితీనయుతాంబకా
చారుశార్ఙ్గ సురేంద్రకార్ముక ఽ సంచరజ్జలదోదయా
హారిహాటకచేల సాంధ్యమఽహా స్ఫురద్రజనీముఖా
మారకోటివిలాస పుష్పసఽమగ్ర నందనకాననా. 205

ఇది శ్రీ మదనగోపాల చరణకమల సేవాధురీణ సత్కళాపారీణకృష్ణ
భట్టారకపౌత్ర చింతలపూడికామయప్రభుపుత్ర సుకవి
వర్యరాధామాధవయల్లనార్య ప్రణీతంబైన
విష్ణుమాయానాటకంబునందు
ద్వితీయాశ్వాసము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీరస్తు.

విష్ణుమాయానాటకము.

ఆశ్వాసము. 3.

క. శ్రీరాధా నఖరక్షత
తారేశకళా నిరంతరదర్పకదర్పో
దారాంధకార జగదా
ధారగుణావాల నవమదనగోపాలా. 1

తే. అవధరింపుము దేవసంయమివరుండు
సకల వేదాంతవిద్యా విశారదుండు
శుకమహాయోగి పలికె నుత్సుకతమరియు
నింపుగాను బరీక్షిన్నరేంద్రునకును. 2

వ. అవ్విధంబున శ్రీమహాలక్ష్మి కథఁజెప్పి గోవిందశర్మ ధర్మనందనునకు బ్రహ్మ
దేవుండు విష్ణుమాయవలన మోసపోయిన తెఱంగు విశదంబుగా నెఱింగింప
సమకట్టి. 3

మ. విను విశ్వక్షితిపాల మౌళివలభీ విస్ఫారరత్న ప్రభా
కనదుద్దామ పదారవింద త్రిజగత్కల్యాణ చారిత్ర పాం
డునరేంద్రోత్తమపుత్ర యాముని గరిష్ఠుల్ నీవునుంగూడి యెం
దునకుం జిత్తముఁబోవనీక హరియందున్నిల్పి సంప్రీతితోన్. 4

క. లోకవిహీనంబై జల
మాకాశము మోచియున్న యపుడంబుధిపై
నేకాంతంబున హరిపెను
చీఁకటిఁబవళించి యుండెఁ జిన్మయలీలన్. 5

తే. అట్లు సకలంబు నణచి యేకాంతలీలఁ
బరమయోగాభిరతిఁ బరబ్రహ్మబోధ
నవసుధాధార నానంద మవధరించి
లీలమై నుండఁగాఁ గొంత కాలమునకుఁ 6

విష్ణు నాభీకమలమునందు బ్రహ్మపుట్టి విష్ణుమూర్తిని స్తోత్రము చేయుట.

మ. హరినాభీ జలజాత రేణు పరమా।ర్ణవాంశంబునం బ్రహ్మ భా
స్వరహేమద్యుతిఁబుట్టె నాత్మకృత పూ।ర్వ ప్రాజ్య పుణ్యోదయ
స్ఫురణన్ దన్మహనీయమాయ కెనయా।శ్చర్య సాధనంబై జగ
త్పరినిర్మాణ విధేయుఁడన్ని గమత।త్త్వజ్ఞాన నిక్షేపమై.[1] 7

తే. ఇవ్విధంబున జనియించి । యవ్విధాత
బిసమహోన్నత కర్ణికా । పీఠమెక్కి
దేవదేవుని ముఖమున । దృష్టినిలిపి
ప్రస్తుతించెఁగరాంజలి । బంధమొప్ప. 8

శా. ఓనారాయణ! యోజగద్వరద! యో । యోగీంద్ర! యోగీంద్రహృ
ధ్ధ్యానధ్యేయఫలాత్మ! యోజనక! యో । యామ్నాయతత్త్వార్థవి
జ్ఞానానందనిధాన! యోపరమ! యో । సర్వేశ! యోమోక్షల
క్ష్మీనిత్యాశ్రయ! యాశ్రితుండనను నె।మ్మింజూడవే సత్కృపన్. 9

క. నీయందె పొడముచుండును
నీయందెయడంగుచుండు । నిఖిలము వేదాం
తాయత్త తత్త్వవిద్యా
శ్రేయోనిధివరయ నీవ । చిన్మయపురుషా. 10

క. నీకంటె నితరదైవము
లేకుండు[2]ట కంబరావ।లీఢతమోంర
త్మాకరములు సాక్షులుజగ
దేకాధిపకీర్తి నీక।యొసఁగు మహాత్మా. 11

మ. సర్వాత్ముండవు సర్వలోకఘటనా । చాతుర్యధీవర్తివిన్
సర్వవ్యాపివి సర్వపూర్ణరుచివిన్ । సర్వైకసేవ్యుండవున్
సర్వోత్కృష్ట మహాప్రభావుఁడవు నెంచ[3] । న్నిన్ని నీవాటకున్
సర్వంవిష్ణుమయంజగత్తనెడిశా । స్త్రంబుల్ ప్రమాణంబులా. 12

సీ. బయలునీయందు సం।భవమైనకతమున
దోయజేక్షణయునం । తుండవైతిఁ
పృథివినీవు సముద్ధ।రించినకతమున
దానవదమనభూ।ధరుఁడవైతి

1. మూ. పా. 'నిక్షిప్తమై' 2. మూ. పా. లేకుండనంబ విధతమో. 3. 'నెన్నన్నిన్ని'.

ప్రధానస్వరూపమై యుండెదు కతమున
నుతకీర్తి నారాయణుండవైతి
వఖిల తేజముఁ బూని యందున్న కతమున
సర్వేశ బ్రహ్మతేజంబవైతి
ప్రాలిఁ బ్రాణానిలంబవై యున్న కతనఁ
బుండరీకాక్ష సర్వాత్మకుండవైతి
ప్రకృతిరక్షావిచక్షణ పరమపురుష
నిరుపమానంద సర్వంబు నీవ తలఁప. 13

పంచభూతాత్మకంబులై పద్మజాండ
మండలంబులు నీమహామాయయందు
నుద్భవించుచు డిందుచు నుండు సలిల
పూరమున బుద్బుదంబులు బోలె సంద్రము. 14

నీవచఃకలనలు నిగమాదివిద్యలు
జగములు నీయింద్రజాలలీల
ద్వాదశాదిత్యులు దహనుండు శశి ప్రజా
పతులు రుద్రులు సురల్ పవనవసువు
లాదిగాఁగల దివ్యులందఱు సృష్టిబీ
జాత్మకులగుచు నీయందు పొడము
చుండ్రు నాశము బొందు చంద్రచ్యుతఖ్యాతి
నీయందవర్తించు నిక్కువంబు
కాలచక్రంబు నీకేళి కల్పనంబు
పరమకూటస్థుఁడవు పరబ్రహ్మతేజ
మై వెలింగెడు తత్త్వంబు నరయ నీవ
యంతయును పరమాత్మ నీవరసి చూడ. 15

బ్రహ్మకు విష్ణుమూర్తి ప్రత్యక్షమై సృష్టిచేయుటకుఁ దగిన సాధనములఁ బ్రసాదించుట.

అని బహుప్రకారంబులఁ బ్రశంసించు విరించికిఁ బ్రసన్నుండై వెన్నుండు జగంబులు నిర్మించు తలంపున ననేక విద్యారహస్యంబు లుపదేశించి సృష్టిరచనా చాతుర్యంబును వాక్సిద్ధియుఁ గామరూప కామసంచార ప్రభావంబుల ననుగ్రహించి తద్వచనానురూపంబున మాయ సంఘటించి యంతర్హితుండయ్యె; తదనంతరంబ. 16

హరినిర్దిష్టవివేక
స్ఫురణంబున గోచరించె భువనవిరచనా

పరిబోధము బ్రహ్మకుఁ ద
ద్గురు విద్యావిభవ మాత్మఁ ఽ గొనసాగంగన్. 17

బ్రహ్మదేవుఁడు బ్రహ్మాండ కల్పనము చేసి ప్రపంచ సృష్టి చేయుట.

వ. ఇట్లు ప్రబంధుండై విద్యానాథుండు. 18

క. కోటీరదివ్యతేజము
దీటుకొనం జేసి యాత్మ ఽ తేజాంశమునన్
హాటకమయాండ మొక్కటి
పాటించి యొనర్చి నీటి ఽ పైఁ దేలించెన్. 19

క. లోపలబయలై ధరణియు
రూపును గర్పరయుఁగాను ఽ రూఢంబగుచున్
వ్యాపింపఁదొడఁగెనంబుధి
లోపలనది పరపులేక ఽ లోలోర్ములమై. 20

క. అంతర్గతుఁడై యపుడు త
దంతరమున నిలిపెఁ జదల ఽ ననిలంబునభ
స్వంతువలన నగ్నిశిఖా
వంతువలన జలము కుశము ఽ వలనఁ బృథివియున్. 21

క. పై సప్తావరణంబులు
భాసిల్లఁగఁ జేసెననల ఽ పవమానపయో
భూసుర వర్త్మాదులచే
నాసరసిజ సంభవుఁడు ద ఽ శఖండంబునకున్. 22

వ. ఇట్లు సృజియించి సకల భువన దురంధరయగు నివ్వసుంధరం దిరంబుగాఁ దద్బ్రహ్మాండంబు క్రిందకర్పరంబు నాలుగంచులు మోవ హత్తించి బహుకోటి యోజన విస్తీర్ణంబగు నందు గొంత భాగంబు గడపలచేసి నట్టనడుమ నాలవాలంబు చందంబుగా చక్రవాళంబునిలిపి తన్మధ్య ప్రదేశంబున మేరు శైలంబు సంస్థాపించి వెండియు వెండికొండ మొదలైన కొండలు పెక్కు గల్పించి దిశాష్టకం బేర్పరించి యయ్యష్టదిక్కోణంబుల నైరావతాది వేదండాష్టకంబుఁ బ్రతిష్ఠించి యంతర్ద్వీపంబులతో నుదన్వంతంబులు సంతరించి యివ్విధంబునం బదిలంబైన మహీమండలంబు మొదలుగా నధోభువనంబు లేడును నిర్మించి. 23

క. పదునాలుగు లోకంబులు
నదనున వెలిఁగింప వేయి ఽ యంశములకు నా
స్పదముగఁ ద్రిగుణాత్మకుఁ డెం
పొదవఁగఁ బుట్టించె నినుని ఽ నురు తేజమునన్. 24

తే. క్రిందిభువనంబు లే[1]డింటి కందు వెలుఁగ
మీఁది భువనంబు లే[2]డింటి కూఁదివెలుఁగ
వేయి వెలుఁగుల సూర్యనారాయణుండు
చక్రవాళాద్రిపై మింటఁ జాగుచుండె.

. అవధిగిరి మధ్యభూమిన
రవిమండల దివ్యదీప్తి రంజన మవలం
దు విజృంభింపదు తిమిరం
బవిరళమైయుండు కజ్జలాకారమునన్.

తే. మేదినీకాంత ముత్యాల మేలుకట్టు
మాడ్కిఁ జూపట్టు నక్షత్ర మండలంబు
గగనమున నిల్చి వెండియుఁ దగినచోట్ల
పెక్కు దివ్యాలయములు దీపింపఁజేసె.

క. ఈరేడు లోకములఁ బరి
పూరితముగ జంతుచయముఁ బుట్టించెను రేం
ద్రారి నరపన్నగాధి ప
మారూఢిగ నుచితకుల గుణాకారములన్.

మ. తగులోకంబులు తద్విశేషవిహిత స్థానంబులుం దక్కలా
నుగుణవ్యాప్తులు జంతుసంతతులకున్ రూపించి తన్నాశమున్
మగుడంబు[3]ట్టువు పృథ్విలోఁగలుగ సంభావించెఁ గాలంబుతోఁ
దెగుతక్కాల మహర్నిశాబ్దగతినాదిత్య ప్రచారంబులన్.

క. అన్నిటికి నూర్ధ్వలోకం
బన్నలువకు నిలయమయ్యె హరియును మాయా
భ్యున్నత తేజోమూర్తుల
వన్నెగ విహరించెఁ బెక్కు వసతులయందున్.

క. హరియంశ భేదమగు శం
కరుఁ డాత్మారాముఁడగుచు కైలాసమహా
గిరిశృంగాగ్రమునందుం
బరమ చిదానంద కేళి పదమున నుండెన్.

సీ. మనువు లింద్రాది దిఙ్మండలాధీశ్వరు
లాశ్వినేయులు రుద్రుల మరవరులు
వసువులు మునులు రాక్షసులు గంధర్వులు
మానవుల్ మొదలైన జ్ఞాననిధులు

---

1. లేనూట. 2. లేనూట. 3. మూ. పా. బుట్టువు పృధ్వీయుం.

ఖగమృగ పశుకీటక ప్రాణులైన య
ల్పజ్ఞానజీవులు పర్వతావ
నీజాతగుల్మలతాజాతులైన య
జాచరణంబులు సంక్రమింప

తే. విష్ణుమాయా పరిభ్రమ ద్వీపులకాల
చక్రవిభ్రాంతమగుచుండె సకల జగము
బహుళ బహువిధ సంపత్ప్రభావ విలస
నముల నభివృద్ధిఁబొందుచు నరవరేణ్య. 32

వ. ఇవ్విధంబునం బ్రభవించిన నిఖిల ప్రాణిగణంబులును సత్త్వరజస్తమో గుణ సంజాత శమద[1]మాహంకార దుర్జ్ఞానమోహ మాత్సర్యాదుల ననుసరించుచుఁ బ్రవర్తించుచుండు. 33

చ. తముఁగడుమించుకొన్న పటుతామసరాజసవృత్తిఁ బూనువా
రమిత మహాగ్రహస్ఫురద న[2]ల్పరుషాదులఁ బాపకారులై
శమకరుణా ప్రమోదములు చాలక వైష్ణవ మాయచేత దు
ర్దమ భవపంకమగ్నులయి క్రాలుదురుత్కట దుఃఖదుర్గతిన్. 34

చ. సుమహిత సాత్త్వికోదయ విశుద్ధమతుల్ వినయప్రకాశితో
త్తమకరుణాశమంబులు నుదార వివేకము గల్గి మోహసం
తమస విదూరులై హరిపదస్థిర చిన్మయసౌఖ్యలీలలం
బ్రమదమునొందుచుండ్రు బహుభంగుల సత్పురుషుల్ నుతింపఁగన్. 35

క. కావున రాజసతామస
భావంబులఁ బొరలఁబడక పటుసాత్త్వికసం
భావితులై సత్పురుషులు
సేవింపఁగ మెలఁగుదురు విశేషవిధిజ్ఞుల్. 36

{ బ్రహ్మదేవుఁడు రాజసగుణముచేత బ్రహ్మాండము తానే కల్పించితిని గదాయని గర్వించుట. }

క. రాజసగుణ కలితుండై
రాజీవభవుం డహంకరణ పరి[3]వృతుఁడై
తేజముచూపుచుఁ ద్రిభువన
పూజితుఁడై ప్రాభవంబు పొదలఁగనుండెన్. 37

వ. ఇవ్విధంబున మహారాజసంబున లోకేశ్వ[4]రత్వం బవలంబించి. 38

1. మూ. పా. 'దయా'. 2. దర్పకరుణాదుల· 3. అ పా. 'పరిణతుఁడై'
4. రుండై ఐశ్వర్యత్వం.

ఉ. తానె బ్రహ్మను, పద్మజాండము స్వజాతంబౌ[1]టఁ దానొక్కఁడే
కానన్యంబిఁక నొండు లేదనుచు సంకల్పించి యాస్రష్ట దు
ర్మాన శ్రీనసలారె వైష్ణవ మహామాయా కృతాజ్ఞానసాం
డానీకంబు లనేకముల్ మఱియు నవ్యైచోట్ల వర్తింపఁగన్. 39

. ఆ పరమేశ్వరు మాయా
రూపంబు జగంబు, తదను రూపంబునను
ద్దీపించితిఁ దాననక, త
దాపిహిత నిజ ప్రబోధుఁడై విధి మఱియున్. 40

. ఒక్కనాఁడు సత్యలోకంబునందు నె[2]నమండ్రు బ్రహ్మలును మహామునులును, మనువులు పురందరాది బృందారక సందోహంబులును, యక్షరాక్షస గరుడ గంధర్వ కిన్నర కింపురుష సిద్ధవిద్యాధ రాప్సరోవ్రాతంబులును, చంద్ర సూర్య గ్రహతారకా సరిత్సాగర పర్వతాదులుం [3]బరివేష్టించి బహువిధ సేవా యత్తంబులగు చిత్తంబులు మొత్తంబులై కొలువ నలువ గొలువునఁ గూర్చుండి. 41

. నాలుగువిధముల లీలాభినయములు
పొసఁగనాడెడు నప్సరసల యొరపు
సప్తస్వరములు మించగను [4]దంత్రులు మీటి
పాడెడు గంధర్వ పతులమేలు
వేణునాదామృత వీచీపరంపర
నలరించు నాగకన్యకల చెలువు
లలితేంద్రజాల విద్యలు చూపి మెప్పించు
సిద్ధవిద్యాధర శ్రేణినేర్పు
తే. బ్రహ్మపురుష సరస్వతీ ప్రాణనాథ
సర్వలోకేశ, సర్వరక్షాధురీణ
యనుచు వినుతించు దివ్యజయారవంబు
నవధరింపుచు సంతోష మావటించె. 42

. తన సృజియించిన యింద్రా
ద్యనిమిషముఖదివ్యకోటు లవ్విధమునఁ ద
న్గొనియాడుచుఁ బూజింపన్
ఘనరాజసమహిమ వెలయఁగా నిట్లనియెన్. 43

---

1. బైన, 2. ప్రా. పా. నవబ్రహ్మలు 3. ఆ. సా. పా. మూ. పా. ప్రవేశించి.
. ఆ. పా. చవిపంచికలు మీటి

క. నాయంత వేల్పుగలఁడే
యేయెడల జగత్ప్రపంచ మిట్లొనరింపన్
బాయకనడుపుచుఁ ద్రిభువన
నాయకుఁడై బ్రహ్మపదమునన్ వర్తింపన్. 44

క. నాకంటె నధికుఁడొక్కఁడు
లోకంబులలేఁడు దివిజలోకములోనన్
నాకల్పించిన యవియు
లోకంబులు, నధికుఁడిందులోనం గలఁడే. 45

ఉ. తానె త్రిలోకనాయకుఁడఁ దానె జగద్రచనాధురీణుఁ డం
దానె జగత్ప్రపోషకుఁడఁ దానె జగత్పరిహర్తఁ బూజ్యుఁడం
దానె సమస్తదివ్యులకుఁ దాపసులార మునీంద్రులార యో
దానవులార నన్నుపరదైవముగా భజియింపుచుండుఁడీ. 46

క. పదునాలుగు లోకంబుల
పదముల మిముఁ బుచ్చఁబెట్టఁ [1]బ్రభువను నై చె
న్నొదవుచు సకలైశ్వర్య
ప్రదుఁడు స్వతంత్రుండు నాఁగఁబరఁగుదు నెందున్. 47

ఆ. ఇంద్రియముల గెల్చి యెక్కటి నిర్విఘ్న
యోగచిత్సుఖామృతోపయోగి
నై య[2]దృచ్ఛఁ దిరుగునట్టి యోగీంద్రుండ
నరయనేనకాని యొరుఁడు లేఁడు. 48

క. ఎన్నఁడు నొండు దలంపక
నన్నే పరబ్రహ్మమని మనంబున నిడియు
త్యున్నతిఁ దపములు సేయుచు
నున్న వివేకులకుఁ గలుగు నురుశుభఫల[3]ముల్. 49

చ. అని తనుదానె చెప్పుకొని హర్షసుధారస వారి రాశిలో
ననయము నోలలాడు హృదయంబునఁ దా నసలారుచున్న య
వ్వనరుహసంభవున్ భువన వందితు నుత్కటదివ్యతేజునిం
గనుఁగొని ప్రాంజలుల్ దనరఁగా సురలోలి నుతించి రొక్కటన్. 50

1. అ. పా. బుచ్చనట్టి ప్రభువను నేనై, యొదవుచు 2. అ. పా. యదేచ్ఛ.
3 శదముల్.

బ్రహ్మర్షులు దేవతలు మొదలయినవారు బ్రహ్మను స్తోత్రము సేయుట.

బ్రహ్మలయ్యెనమంద్రు పరమార్థమని పల్కి-
రిదమిద్ధమనియె మౌనీంద్రగణము
లింద్రాదిదిక్పాలు రీలాగె యౌనని
రాదిత్యు లిదినిశ్చయంబయనిరి
తప్పదీమాట నిదానవులాడిరి
కల్లగాదనియె యక్షవ్రజంబు
సత్యోక్తియనిరి నిర్జరసమూహంబులు
గంధర్వపతులు నిక్కంబయనిరి

యాశ్వినేయులు మనువులు నాదియైన
వారు నట్లనెయనిరి దుర్వారఫణితిఁ
దనర్చహా ఘోషమపుడు మంథాన మథన
సమయసాగర ఘుమఘుమ స్వనము [1]గెలిచె. 51

వనజభవు నంతవాఁడును
ఘనవైష్ణవమాయ కొలఁది గానఁడటన్నం
గను[2]నే ముంతెడు నీళ్లను
మునుఁగుచుఁ గాఱపు లఱచు మూఢుండెందున్. 52

మార్కండేయ మహాముని యాక్షేపించి పలుకుట.

ఇవ్విధంబున విధాత జగదేకాధిపత్యంబు వహించి యాత్మస్తుతి చేసుకొనిన నా[3]దరించి సింహగర్జకుం బ్రతిధ్వనులిచ్చు గిరి గుహాగర్భంబులుం బోలె తదను రూపంబునఁ గంఠశోషణంబుగా నుద్ఘోషింపుచు నవ్విరించిఁ బ్రస్తుతించు విజ్ఞానవిహీనుల దేవదానవాది దివ్యయోనులం జూచి సహింపక లేచి మార్కండేయ మహామునీంద్రుండు బ్రహ్మదండంబునుం బోనిదోర్దండంబెత్తి యందఱంగలయ వారించి ప్రజాపతి నవలోకించి. 53

వేదపురాణ శాస్త్రముఖ విద్యలు మూర్తివహించి పల్కెడున్
[4]సాదరతం బ్రమాణముగ నన్న క్రియం బరమాద్భుతంబుగా
నాదిమునీంద్రముఖ్యుఁడు చిరాయురుపేతుఁడు పూనిపల్కెనం
భోద గభీరనాదమున మోహపరీతుని నబ్జజాతునిన్. 54

1. దెలిపె 2. మూ. పా. 'గనుగొనునే' గారులరను. ముంతెడునీళ్లను మునుగుచు. 3. పా. నాలించి. 4. సాదరణన్ ప్రమోదముగ సత్క్రియలం.

మ. పరదైవంబును బ్రహ్మయోగియు పర ǁ బ్రహ్మైకతేజంబునుం
బురుషుండుం భువనైకనాయకుఁడు నం ǁ భోజాసనాండావలీ
పరినిర్మాతయు హర్తయు న్వరదుఁడుం ǁ భావింప విష్ణుండవై
పరగన్నిన్ను నుతించుకొన్న సుమతుల్ ǁ పాటింతురే పద్మజా. 55

ఆ. నిన్నఁగాదు మొన్న ǁ నీవు జనించుట
నిపుడెసంభవించె ǁ నీజగంబు
నపుడెప్రభుఁడవై తి ǁ వకట మహాప్రభుం
డైన విష్ణుఁడుంట ǁ యరయవైతి. 56

క. నారాయణ నాభీసర
సీరుహమున సుకృతఫలవి ǁ శేషంబునఁ బెం
పారఁగఁబుట్టుట మఱచితి
వే రాజస మేల మఱువనీ[1] ǁ దెట్లినన్. 57

వ. పూర్వజన్మ సహస్రంబుల నేలాగుతపంబు లాచరించితివో తత్ఫల పరిపాకంబున పరమ పురుషుండైన పద్మనాభుని నాభీపద్మంబున నుద్భవించి పద్మసంభవుండను ప్రధాననామంబు వహించి యమ్మహాత్ముని ప్రసాదంబున జగంబును సృజియించి స్రష్టవై పర్యాయంబున బ్రహ్మ[2]ది నామంబులఁ బ్రసిద్ధుడవై ప్రతాపంబు వడసితివి. ఈమేలు ప్రకటించిన బ్రహ్మణ్యదైవంబును బ్రహ్మాండనాయకుండును, బ్రహ్మయోగియు, పరబ్రహ్మంబును, ప్రకృతిపురుషాధీశ్వరుండును, కాలాతీతుండును, కాల స్వరూపుండును, నిత్యుండును, సర్వవ్యాపకుండును, సకల జగత్సృష్టి కర్మకుండును, విష్ణుండ యని తగిన ధీమంతులఁ బ్రబోధింపుచు, స్వామిభృత్యన్యాయంబున నద్దేవుని సే[3]వింపుచుండక దురభిమానంబున నజ్ఞుండవై నేనే దైవంబనని యాడుకొనుట దగునే యని పలికిన, నప్పలుకులు క్రోధోద్బోధకంబులైన సిర్వేదించి యాసత్యసంధునితో నిట్లనియె. 58

అందుకు బ్రహ్మకోపించి విష్ణుమూర్తి నాక్షేపించుట.

చ. హరిపరమాత్ముఁడుం బ్రభుఁడు ǁ నయ్యెనయేనిజగంబు తానెపెం
పరుఁదుగ సంఘటింపవల ǁ దంటినె నే[4]బలె సర్వపూజ్యమై
పరగెడు బ్రహ్మపట్టమున ǁ భాసిలుచున్ సకలైకసేవ్యుఁడై
యురువిభవాన్వితుండగుచు ǁ నుండక యూరకయుండ నేటికిన్. 59

1. క. నెదెట్లినన్. చ. నీదెట్లినన్. (అ-పా) నిందెట్లినన్. 2. బ్రహ్మనామంబుల ప్రసిద్ధుండవై ప్రభావంబుకు 3. అ.పా. గీర్తింపుచుండక, 4. అ. పా. నావలె.

ఆ. అతనినాభియందు ఽ నవతరించిన మాత్ర
సంయమీంద్రు పౌరుషంబు చెడిన
స్థానమొకటిలేక ఽ జనియించునేయట్టి
దైనదానికేమి ఽ యవలవినుము.
సీ. ఉదయింపఁడే సూర్యుఁడుదయాద్రి నుదయాద్రి
[1]కంటెను తేజమై ఽ కానఁబడఁడె
ప్రభవింపఁడే వహ్ని పాదపంబున పాద
పముకంటె ప్రాభవాస్పదముగాదె
అంకురింపదెము త్రియము చిప్పనాచిప్ప
కంటె సత్కాంతి సంగతముగాదె
యుద్భవింపదె ఫల ఽ మొగిఁ బుష్పమునఁబుష్ప
మునకంటె నుపయోగ్య ఽ మనఁగఁబడదె
తే. జననమందదెకర్పూర ఽ మనఁటినంటి
కంటె నిఖిలైకయోగ్యమై ఽ గడలుకొనదె
యట్లు యేనునుహరియందు ఽ నవతరించి
యంతకంటెను బూజ్యుండ ఽ నైతివినుము.
క. నేజనియించిన కతమున
నీజగములు గలిగెఁగాక ఽ యిన్నాళ్లయ్యం
భోజాత్ముఁడు సృజియింప బ్ర
యోజకుఁడగు నేని యూర ఽ కుండునె చెపుమా.
క. నాకల్పించినలోకము
గాకజనార్దనుఁడు వేఱె ఽ గల్పించెనె యా
లోకము గల్గినఁజెప్పుము
నీకన్నదిగలిగె నేని ఽ నిఖిలమునెఱుఁగన్.
మ. ఈమునులీమరుద్గణము ఽ లీదనుజుల్ వినియూరకుండఁగా
నేమని మించి పల్కితివి ఽ యీసభలోపల పద్మనాభుపైఁ
బ్రేమవహించి నాకునొక ఽ చిన్నతనంబుగ నీవు పెద్దవై
యీమొయి నీకుబంటితెలివిక్కడ నేరికి లేకపోయెనే.
మ. ఆరయలోకనాథుఁడు సురాసుర పూజ్యుఁడు కర్తయా[2]విధిం
జేరికినిట్లు గైకొనక ఽ చెల్లునెయాముని దేవకోటిలో
నూరకనోటి క్రొవ్వున దురుక్తులుపల్కఁగనంచునుండఁగా
నేరకధిక్కరించితివి ఽ నిన్నిఁక నేమనవృద్ధతాపసా.

---

1. ప్రా. పా. కంటెతేజంబుగా. 2 కర్తృథర్తయున్. 3. యాత్రియు.

ఆ. అనిన మందహాస మందందరోచులఁ
జంద్రికామయూఖ సదృశమగుచు
రత్నదర్పణాభిరామ సముద్దామ
మృదుకపోలరుచికి మెఱుఁగుగాఁగ. 66

మ. అర్కోదగ్రరుచి ప్రకాశుఁడు ప్రభావాఢ్యుండు వేదార్థసం
పర్క ప్రస్ఫుటసత్యవాక్యుఁడు మహాప్రామాణిక శ్రేష్ఠుఁడౌ
మార్కండేయ మహామునీశ్వరుఁడు పద్మప్రోద్భవున్ మూఢతా
కార్కశ్యం బెడలింపఁగోరి పలికెన్ గంభీర వాక్ప్రౌఢిమన్. 67

మార్కండేయుండు విష్ణుప్రభావ మనేకవిధములఁ జెప్పుట.

తే. హస్తిమశ కాంతరము సహస్రాంతరంబు
విష్ణునకు నీకు నిట్లు భావింపలేక
పలికితివి నీవు నీబ్రహ్మపదము నెంత
యతని దాసానదాసుని ప్రతికిరావు. 68

ఉ. అక్కట కన్నులారఁగనిదైన నెఱుంగవు రాజసంబు పెం
పెక్కఁగ వేదమేదినుతియించెదుఁ జూడవె తద్రహస్యముల్
[1]న్యక్కృత మయ్యె నీకతన నల్పవిచారుఁడ వాటఁజేసి నీ
వెక్కడ విష్ణుఁడెక్కడ సహింతురె యార్య[2]లనర్హవాక్యముల్. 69

క. ఎన్న నినుఁబోటి బ్రహ్మలు
వెన్నుని నాభీసరోజవీధిమరందో
త్పన్నులయి పద్మజాండము
లెన్నెన్నో సృజింపుచుందురీ చందమునన్. 70

క. నా సంభవించినది మొద
లీసందునఁ జేనిరి బ్రహ్మ లిరువురు వినుప
ద్మాసన ! తద్భువనద్వయ
మానరసిజనాభమూర్తి యందున డిందెన్. 71

వ. చిన్మయమూర్తియగు నమ్మహాపురుషునియందు ప్రాణిగణ సంకీర్ణంబులగు బ్రహ్మాండంబులు సర్వతోముఖంబులు తండోప తండంబులై మొండుకొని జంతువులంబోలె నావిర్భవింపుచుం గాలపరిపాకంబున భగ్నంబులై పోవుచుండు కొన్ని బ్రహ్మాండంబులు గగనంబున నక్షత్రంబులుం బోలె దృశ్యాదృశ్యంబులై యుండు. నొక్కవేళ నమ్మహా మాయానాటకుండు తన మాయవలన లోకంబులకుఁ బ్రళయ దశలు గల్పించి వినోదలీలకై నినుఁబోటి

1. మూలపాఠము—స్వక్కడమయ్యె నీకతన నల్పవిచారుడవాటఁజేసి. పక్కడమయ్యె నీకతనవ్వల్ప 2. యార్యుల-నర్హవాక్యముల్. 3. ఫలంబులుం.

బ్రహ్మలం బెక్కండ్రం బుట్టించి వారు పడుచులు బొమ్మరిండ్లు గట్టుకొని యాడునట్లు తనబ్రోల నిటువంటి జగంబులు పన్నుకొని యాడుచున్నవారిలో నొక్కఁడై తిరుగుచుండు నతని దివ్యప్రభావంబు లనేక విధ[1]చిత్రకారణంబులు.

క. తన కపటకృత్యమఖిలము
నన[2]క, జనుల్ బ్రహ్మసృష్టి యని భ్రమయుటకై
నినుఁగని నీచే జగములు
జనియింపఁగఁజేసె హరి విచారింపు తగన్. 73

ఆ. విష్ణుమాయగాఁగ వివరింపుదురు మహా
సూ[3]క్ష్మమతులు మఱియు స్థూలమతులు
బ్రహ్మసృష్టిగాఁగ భావింతు రొండ తె
ద్దియును నెఱుకపడక తిరుగుచుండ్రు. 74

ఆ. హరికి సృష్టికర్తవై జనించుటఁ జేసి
యధిక దివ్యతేజ మడరె నీకు
నన్నుదాది దివిజు లర్చింప వెలసితి
వింతవట్టుచాలదే మహాత్మ. 75

— వటపత్రశయనుఁడైన విష్ణుమూర్తికి మార్కండేయున కు జరిగిన సంభాషణము. —

వ. ఇంక నొక్క రహస్యంబు వినుము. 76

తే. నీవు బుట్టకమున్న మున్నీటిమీఁద
బాలవట పల్లవంబున బాలమూర్తి
నొంటిఁ బవళించి హరిదివ్య యోగలీలఁ
దన్నుఁ దానాత్మ భావించుచున్న వేళ. 77

సీ. [4]నేనొక్కరుఁడ నీటిలోనఁ దోడెవ్వఁడు
లేక యెల్లెడలఁ జీకాకుపడుచు
నీఁదుచు మునుగుచు నెగయుచు గ[5]గ్గోలు
పడి మొరలిడుచు భ్రమసి విభుని
శివుని సంతతము బూజింతు నాదేవుఁడి
య్యెడ డాఁగియున్నాఁడొ యింక నెట్లు
సచరాచరంబులై జగములు పొలసిన
వీవేళ నాకు దిక్కెక్క వసించు

1. విచిత్ర. 2. న నేక. 3. మూ. పా. స్థూలమతులు బ్రహ్మసృష్టిగాఁగ భావించినల్ప మతుల. ఆ. పా. స్థూలమతులు జంగమస్థూలమతులు బ్రహ్మసృష్టిగాగ భావింపుదురు అజ్ఞులదియు.
4. నే నొక్కరుండము న్నీటిలో ధోడెవ్వరును లేక చీకాకునొంది నీట. 5 జన్గోడు.

తే. నెచట నాదేవుఁ గనుగొందు ǂ నేమిసేయు
వాఁడనని క్రుమ్మరుచు నొక్క ǂ వలన మాయ
నట్లు శైశవలీలా వి ǂ హారరసిక
మానసంబు[1]చి దానంద ǂ మందిరముగ. 78

సీ. పరితస్స్ఫుర త్ప్రభో ǂ త్కర రత్నమునుబోలె
క్రొమ్మెఱుంగులు గిరి ǂ కొనెడువాని
నీటుఁదోఁగుచు నిగ ǂ నిగమను చిగురు మ
[2]ట్టాకు పానుపున సొం ǂ పారువాని
మంజీరమేఖలా ǂ మణిమయ గ్రైవేయ
మకరకుండలదీప్తి ǂ మలయువాని
వెలిదమ్మి రేకుచూ ǂ పులఁ జిన్నినవ్వుల
లేఁతవెన్నెల జక్కఁ ǂ లించువాని
తే. బాలుఁడయ్యును బ్రౌఢితోఁ ǂ బరగువాని
గోచరించియు బ్రహ్మమై ǂ తోఁచువాని
సృష్టిలీలాత్మకుండయి ǂ చెలఁగువాని
విపుల మాయాచరిష్ణు న ǂ వ్విష్ణుగంటి. 79

వ. కనిజగత్ప్రళయంబై మిన్నుమోచియున్న యమ్మున్నీటిమీఁదఁ దేలియాడు ముద్దుగద్దరి బాలుండెవ్వఁడో యాశ్చర్యంబై యున్నది. కపటబాలుండై వర్తించునొక్క దివ్యపురుషుండు గాఁబోలు నితని చాదంబు గందమని డాయంబోయి సకలశూన్యంబైన చీకటిం [3]గలిసియున్న వెంబైటి నీటిమీఁద నొక్కరుండవు వెఱపులేక యున్నవాఁడవన్నా నీవెక్కడ పిన్నపాపఁడవు. నీవిధం బెఱిఁగించి నన్ను నూరడింపుము. చేరుగడలేక యున్నవాఁడ చంద్రశేఖరుండెచ్చట నున్నవాఁడు నీవెఱుంగుదువే యనిన నిందులోఁ నున్నవాఁడు పోయి చూడుమని నోరుదెఱచిన నేను గిరిగుహాగర్భంబునుంబోని తదభ్యంతరంబు ప్రవేశించి యందు చంద్రసూర్యగ్రహనక్షత్ర సరిత్సాగర పర్వత వనపవన దహన విలసితంబులును, బ్రహ్మాది దేవదానవమానవ ప్రభృతి జంతుకోటి సమర్ధంబులును, మహోత్సవాడంబరాభిరామంబులునగు చదుర్దశభువనంబులు గానవచ్చిన విస్మయంబంది కామసంచారంబున సకలంబును గలయఁ గ్రుమ్మరియొక్కచోటఁ గైలాసవాసుండగు నిందుధరుని దర్శించి యారాధించి తత్ప్రసాదంబువడసి, యచటనుండక వేండియుఁ గొంత తడవునకుఁ ద[4]ద్వదన ద్వారంబున వెడలిచూచు నప్పుడప్పుండరీకాక్షుండు

1. మానసంబున సచ్చిదానందమయుని. 2, ప్రా ‘ఈచరణములోకుసంధి’—అని యున్నది. 3. ఆ. పా. గవసి. 4. ప్రా. పా. తద్వనద్వారంబునమగుడివెడలి,

వైకుంఠ దివ్యభవన శేషపర్యంకంబున లక్ష్మీసమేతుండై దివ్యాంబరాభరణ గంధమాల్యాలంకృతుండును శంఖ చక్ర గదా పద్మ శోభితుండును మధుర మందస్మిత సుధాధారాభి[1]షిక్త భక్తలోచనుండును నగుచు నానందింపుచున్న లాగు కన్నులకు వెక్కసంబుగాఁ జూచి నలుదిక్కులు ప్రతీక్షించునప్పుడు నీవు గల్పించిన యీప్రపంచంబు గానవచ్చిన నచ్చెరువంది, యాపరమానంద స్వరూపంబునకు నభివందన సహస్రంబులు సమర్పించి, యుదంచితరోమాంచ కంచుకిత దేహుండనై యానందాశ్రు కణంబులు[2]రలంగరంబులు మోడ్చి.

ఓ దివ్యపురుష యోగికరు
[3]ణోదధి యో దేవ దేవ ✽ యోజనక, భవ
త్పాదారాధన యోగ్యుని
[4]గాదృష్టింపవె మహాత్మ ✽ కమల దళాక్షా. 81

తనరు పురాణ సంహితలు[5] ✽ తావలముం దగమెట్టి శాస్త్రపుం
జెనుదలుపుల్ వడిందెఱచి ✽ పెంపున నాగమసౌధ మెక్కి యం
దనుపమ యోగపీఠమున ✽ నంచితలీల వెలుంగుచుండు ని
[6]న్ననుఘనయోగి పుంగవుల ✽ కంటె సుఖస్థితినిట్లు గాంచితిన్. 82

అని నా నేర్చునట్లు వాక్పుష్పాంజలులు సమర్పించినం గనుంగొని నైకొని మందస్మితంబు నిగుడ మునీంద్రా చంద్రశేఖరుం జూచితివేయనిన విని యంజలి బంధంబుతో మహాపురుషా చంద్రశేఖరుండేల విశ్వప్రపంచం బంతయు ననంత విలాసంబుతోఁ జూచితి. దివ్య ప్రభావంబుచూడ నేనెంత వాఁడనని [7]నమస్కరించిన నీవు వీరశైవుండవు నాయంశ భేదంబగు శివుని యందభక్తి సలుపుమదిమదీయ హితప్రవర్తనంబని కరుణించె. నాటనుండియు మృత్యుంజయుని సేవింపుచుఁ దదీయ వరప్రసాద సామర్థ్యంబున మృత్యువు గెలిచినవాఁడఁ గావున లోకంబున నద్దేవ దేవుని మాయలు కొన్నికొన్ని యెఱుఁగుచు నిటువంటి మహత్వంబులు చూచుచు నిట్లున్నవాఁడ నిదినా చూచినయర్థంబు తన్మాయాప్రభావంబు విజ్ఞానహీనులకుఁ దెలియనరిది. తనయందు భక్తిసల్పిన మహాత్ములకు మాయావిధానంబుచూపి తుదింబరమ సాయుజ్యంబు గలుపుకొను నింక నొక్క యితిహాసంబు చెప్పెద. 83

పుండరీకుని కథ.

వినుమధురా పురవరమున
ఘనుఁడుమహా భాగవతుఁడు ✽ గలఁడతఁడు జగ

---

1. ఆ. పా. భిషేకలోచనుండును. 2. మూల. పా. 'ఉరుకన్' 3. ణానిధి.
4. ఆ. పా. గా సృష్టింపదె. 5. "సంహృతలతాపరమున్." 6. న్ననఘునియోగి,
7. ఆ. పా. అనిన మన్నించి నీవు.

ద్వినుతుండు పుండరీకుం
డనువిప్రుఁడు సహజసాత్వి।కాచారుఁడిలన్. 84

క. సావిత్రియుతని యంగన
సావిత్రికి సాటివచ్చు । సాధ్వీతిలకం
బావెలఁది తోడ నాతఁడు
శ్రీవిలసితుఁడైన హరి।చరిత్రము నొందెన్. 85

సీ. శాంతిసద్వృత్తులు । సవతుగా సవరించుఁ
కారుణ్యసౌజన్య । కలితుఁ డగుచుఁ
గర్మధర్మంబులఁ । గపగాఁగ నలగించు
నన్వయాచార న।యజ్ఞుఁడగుచు
సత్యశీలంబులు । సమముగా సవరించు
మితభాషణార్జవ । మిళితుఁడగుచు
శ్రుతి[1]పరిబోధముల్ । ప్రతిగాఁగ నొనరించుఁ
బ్రతిభావి రక్తి సం।పన్నుఁడగుచు
తే. ఫాలమున గోపిచందన । ప్రభయు నరుత
జలరుహాక్షుంపు [3]మాలికల్ । శ్రవణవీథిఁ
దులసిమంజరియును బలు।కుల రమేశు
కీర్తనము నొప్ప వెలయునా । కీర్తిధనుఁడు. 86

సీ. ప్రాణంబుకంటెను । బరమ హితంబుగాఁ
బాటించు నేప్రొద్దు । పద్మనాభు
నాత్మనేపథ్య క్రి।యలకంటె సంప్రీతి
విష్ణుపూజలుగడు । విస్తరించు
నిల్లాలికంటెను । నుల్లంబునకుఁ గడు
నింపుగా హరిభక్తి । నిరవుకొల్పు
లలితపుత్రోపలా । లనకంటె వైష్ణవ
ధర్మమార్గ సపర్య । తూర్మినడుపు
తే. వేదపఠనంబుకంటెఁ బ।విత్రమను[3]చు
హరికథా తత్పరుండగు । యజ్ఞఫలము
కంటెఫలమని తద్వ్రత । క్రమము నలుపుఁ
బుండరీకుండు సుజనసం।పూజ్యుఁడగుచు. 87

క. ధీమహితుఁ డతులసాల
గ్రామ శిలాతలమునందుఁ । గమలాక్షురమా

---

1. మూ. ఫా. "మగుచు." 2. శృతివాక్యబోధముల్. 3. జలరుహాక్షువ్రజంబు లు.

రాముని నర్చించుమన
స్తామరసమునందుఁ బోలెఁ | దద్దయుభక్తిన్. 88

పుండరీకునియొద్దకు నారదమునివచ్చి విష్ణుభక్తి ప్రభావము చెప్పుట.

వ. ఇవ్విధంబున ననుకూలదాంపత్య సౌభాగ్యంబును సాధుబుధ సేవ్యమాన నిజకులోచిత వ్యాపారంబును విష్ణుభక్తియు నంతకుం గొనసాగ నాగమజ్ఞుం డగు నమ్మహానుభావుండొక్కనాఁడు స్వసమారోపిత తులసీకాననంబున యమునా తీరంబునఁ బిప్పల తరుచ్ఛాయ శీతల ప్రదేశంబున నిష్పారుష్యుండై సాలగ్రామ శిలార్చనం బొనర్చువేళ యదృచ్ఛాగతుండైన నారదునింబూజింప నతం డతని శుద్ధసాత్త్విక ధర్మంబునకు సంతోషించి యిట్లనియె. 89

ఉ. ఆరయవేషభాషలు క్రి|యల్ మనమున్ సరియైన సద్గుణో
దారుఁడు గల్గుటచ్చెరువు | ధారుణి నేఁడిదె చూడఁగంటిఁ జెం
పారఁగ వేషభాషలు క్రి|యల్ మనమున్ సరియైన సద్గుణో
దారుని వైష్ణవోత్తముని | ధన్యుని నిన్ను మహీసురాగ్రణీ. 90

క. ఇదిగో గృహస్థధర్మం
బిదిగో యాచారపరత | యిదిగో ముక్తి
ప్రదమార్గము సాలగ్రా
మ దృఢత్పూజనముఁ జూచి | మదహర్షించెన్. 91

క. నీవును సాలగ్రామ శి
లావాసుండైనయట్టి | లక్ష్మీవిభుఁడున్
భావింప నొక్క రూపం
బై వెలిఁగెద రేమిచెప్ప | ననఘచరిత్రా. 92

మ. పట్టంబట్టఁగఁ బోరు నింద్రియములన్ | బంధించి వాంఛల్గడున్
బుట్టింపం బలువైన తద్విషయముల్ | పోఁద్రోలి దుర్మోహముం
బట్టై యుత్కట దుఃఖదుర్గతులకుం | బ్రాపైన సంసారముం
గట్టల్కం దిగఁ ద్రోయ కేల కలుగుం | గంజాక్షుపూజారతుల్. 93

చ. సతులు సుతుల్ సహోదరులు | సంగడికాండ్రు పదార్థజాలముల్
ప్రతిపద దుఃఖమూలములు | పాపసమాచరణాను బంధముల్
మతిఁ బరికింపనంచు గుణ|మాన్యులు తత్పరిముక్తమోహులై
యతుల సుఖైక హేతువగు | నచ్యుతభక్తి భజింతురెంతయున్. 94

క. వినుదీర్ఘ స్వప్నము జగ
మనియుఁ బ్రపంచంబు మిథ్య | యనియును సంసా

రనిబద్ధ బుద్ధిమరలిచి
నినుఁబోటులు విష్ణుభక్తి నిలుపు దురాత్మన్. 95

ఉ. అంతయు విష్ణుమాయ జగదాత్మనెఱుంగ మసత్యలోక వి
భ్రాంతము లోకవర్తనము బ్రహ్మవిదుల్ గనుఁగొంద్రు దీని[1]న
త్యంత వివేకదృష్టిఁ గని తద్విరతిన్నిరతంబు చిత్సుఖా
నంతవిలాససిద్ధి కొఱకచ్యుతు భక్తిభజింతు రెంతయున్. 96

మ. పరిబోధాంజనయుక్త చిత్తనయన ప్రవ్యక్త దుష్ప్రోల్లస
ద్గురుమాయావృత చిన్నిధానమునిమా [2]ద్యుల్ విష్ణునింగాంచి దు
స్తరసంసార విమోహదైన్యమెడ[3]లన్ సంతోష సంప్రాప్తిచేఁ
బరమ బ్రహ్మపద ప్రకృష్ట సుఖసంపత్ప్రౌఢులౌచుండ్రిలన్. 97

క. హరిమంత్ర జపని రూఢియు
హరిపూజా సంభ్రమంబు హరికీర్తనముం
బరమగు సాధనము దు
స్తరభవవిదళన మొనర్చి తత్పదమొసఁగన్. 98

క. కావున నీవును నుత్తమ
ధీవిభవముగల్గి సన్మతిన్ సాలగ్రా
మావాసుం గేశవుఁదుల
సీవనమంజరులఁ బూజ సేయుము భక్తిన్. 99

తులసీప్రభావము.

ఆ. కల్పక ప్రసూన కనకారవిందమా
ణిక్యపూజనముల నెలవుకొనదు
జలజనాభు చిత్త జలజంబు తులసీద
ళార్చనమునఁబోలె ననఘచరిత. 100

క. తులసీకానన మెచ్చట
విలసిల్లుచు నుండునచట విష్ణుఁడునుండున్
జలజాక్షుఁడున్న చోటను
జలజాసన ముఖ్యదివిజ సంఘమునుండున్. 101

ఆ. భక్తజనులయందుఁ బావనతులసీవ
హీజవాటియందు నెట్టివేళ
[4](నుండునట్టివేళ) నుండుఁడుహరిలక్ష్మి
యందుఁ బరమపదమునందు వినుము. 102

---

1. దీన. 2. పా. తాం, యార్యుల్. 3. మెడలెం.. 4. ఈ భాగము మూలములో లేదు.

లసీమహీంద్ర[illegible] షేకంబు
సత్కాభి షేక [illegible]ంబు
లసీతిథ్య [illegible]
[illegible]ంబు
లసీమ[illegible]ంబు
[illegible]
లసీ[illegible]
[illegible]

[illegible]ంబు
[illegible]ంబు
[illegible]ంబు
[illegible].

సీమహీంబంబు [illegible]
[illegible]ంబు
[illegible]ంబు [illegible]
[illegible]
సీ[illegible]ము
[illegible]
సీ[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible].

[illegible]

[illegible]
[illegible]
[illegible].

లసి [illegible]
[illegible]
[illegible]
[illegible] ముసగు.

వ. అని తులసీవనలక్ష్మిం బ్రశంసించి. 107

చ. ప్రతిదివసోపవాసములఁ । బాయక కృస్సియు సత్యదానస
ద్వ్రతములఁబెద్దలయ్యును దు।రంతతపోనలకీలఁ గ్రాఁగియుం
గ్రతునియమార్తి మ్రాఁగియును । గానరు వైష్ణవ దివ్యలోకమ
చ్యుతపదపంకజార్చకుల । చొప్పున విప్రకులైకభూషణా. 108

మ. ప్రతిమాస్థండిల హృజ్జలాగ్ని రవిబిం।బస్థాన లక్ష్యప్రకా
శితునారాయణుఁ గొందఱుత్తమగుణుల్ । సేవింతురార్యుల్ ఘనుల్
ప్రతిభంగొందఱు నీవునుంబలెనె సా।లగ్రామ సాక్షాత్ప్రకా
శితులక్ష్మీవిభుఁ బూజసేతుర మృత । శ్రీవాస సౌఖ్యార్థులై. 109

సాలగ్రామ పూజామాహాత్మ్యము.

క. ఏమిటియందును సాల
గ్రామస్థలియందుఁబోలె । కమలాక్షుఁడు తే
జోమహితుఁడగుచుఁ బూజితుఁ
డై మోక్షశ్రీనొసం[1]గఁడంద్రు మహాత్ముల్. 110

శా. ఉగ్రైనస్తిమిరార్క మండలము ని।త్యోత్కృష్ట దుఃఖాట[2]వీ
వ్యగ్రోదగ్రమహాదవాగ్ని కుమత।వ్యాపారదుర్మోహస
ద్వ్యగ్రస్తాభయదానమానిత కళా।పక్షీంద్ర రూపంబు సా
లగ్రామాచ్యుత పూజనంబు సుజనా।లంకారచూడామణీ. 111

ఆ. కీర్తనీయవజ్ర । కీటవినిర్మిత
చారుచక్రసుప్రసన్నమైన
విష్ణుదివ్యమూర్తి । వెలయు సాలగ్రామ
మల్పమతుల కబ్బ।దర్చలొసఁగ. 112

క. వినుసాలగ్రామ శిలా
ర్చన మెవ్వఁడొనర్చువాని । సకల పితృగణం
బును పితృలోకంబునకును
జనుయమపురినుండి యైన । సత్యం బనఘా. 113

ఆ. అనఘకారియైన । నఘవంతుఁడైన మో
హాంధకార మగ్నుఁడైన భక్తిఁ
బూనివేడ్క నెవ్వఁడేని సాలగ్రామ
పూజసేయునతఁడు । పూజ్యతముఁడు. 114

1. మూ. పా. "నొసంగు (ద) నంద్రు. 2. దుఃఖాదిది.

సీ. దివ్యసాలగ్రామ దేవ మందిరము ప్ర
త్యక్షవైకుంఠ పుణ్యాలయంబు
దివ్యసాలగ్రామ దేవోత్సవక్రీడ
త్రిభువన సామ్రాజ్య దివ్యపదవి
దివ్యసాలగ్రామ దేవ పూజానిష్ఠ
బ్రహ్మ నిర్వాణ సంపన్నలీల
దివ్యసాలగ్రామ దేవ తీర్థ ప్రసా
దములు త్రిలోకసేవ్యములు దలఁప
ఆ. నిదియెఱింగినువ్వొ యెపుడు సాలగ్రామ
పూజసేయుదురు ప్రబుద్ధమతులు
మ్లేచ్ఛశూద్రకుమతతుచ్ఛ చండాల నా
స్తికులు దక్క వినుము ధీరహృదయ. 115

హరినామకీర్తన ప్రభావము.

క. హరినామ కీర్తనమునకు
నరయఁగ నేకులజులయిన నర్హులుపూజా
పరతగల పుణ్యసంపద
హరియొసఁగుం గీర్తనీయుఁడై వారలకున్. 116
క. విస్తారంబగు దుష్కృత
దుస్తర సంసార వార్ధితుదిఁ గోరరమే
శస్తుతి నాకారూఢుల
కస్తోకాత్మలకుఁ గాక యన్యులకగునే. 117
తే. పుత్రమిత్ర కళత్రార్థ భూరివిషయ
సంకులంబగు సంసార చక్రమెల్ల
విష్ణుమాయా మహామోహ విభ్రమంబు
దీని మదివాడికొల్పు భూదేవ వర్య. 118
తే. విష్ణుమాయా పరాధీన విధివిధేయ
ధర్మమల్పార్థభోగ ప్రదంబు వినుము
సర్వధర్మంబులును మాని చక్రధరుని
నాశ్రయింపుము చిత్సుఖావాప్తికొఱకు. 119

పుండరీకుఁడు మిక్కిలిభక్తిచేత హరిపూజచేయుట.

వ. అని యనేక పరమరహస్యంబు లెఱింగించి భవనందనుం డందేనియుం జనియె. తదనంతరంబ యమ్మహీదేవోత్తముండు చిత్తంబున [1]లోకోత్త

1. మూ. పా. చిత్తంబు లోకోత్తరుండ .

రుండగు నారదముని సత్తముని సత్యవచనంబులు వేదప్రమాణంబులని యాదరించి తొల్లింటికంటెను బ్రతిదిన ప్రవర్ధమాన సువ్యక్తభక్తి తాత్పర్యంబులుగలిగి సాలగ్రామ విష్ణుపూజా మహోత్సవంబు లొనర్చుచుఁ దదీయ మంత్ర పరతంత్రుండును దదీయ నామస్మరణ పరాయణుండునునై యనుకూల కులపాలికా సహాయుండగుచు నిజ కులోచిత ధర్మ కర్మంబులు కృష్ణార్పణ బుద్ధిం దగిన కొలందివిడువక నడుపుచుం, దనలోన. 120

ఉ. నారద సంయమీశ్వరుఁడు నా కుపదేశ మొనర్చె విష్ణుపూ
జారతియుం దదీయగుణ సంస్మరణ స్తవమంత్ర తంత్ర వి
ద్యారమణీయ భంగియుఁ గృతార్థుఁడనైతి మదీయజన్మ సం
స్కార విశేషసంపద జగంబుల వర్ణనకెక్కఁ బో[1]యిఁకన్. 121

వ. అని హర్షించి వెండియు. 122

క. ఇస్సీ సంసారంబిది
లెస్సదనంబేమియును [2]ఫలింపక మిగులన్
నిస్సారంబై తోఁచు మ
న స్సంకల్పములు వెక్కు నాశముఁ బొందెన్. 123

ఇదియంతయు విష్ణుమాయయను నర్థమందు పుండరీకుఁడు సందేహపడుట.

ఉ. [3]ఆమునినైతమున్ భువన మంతయు విష్ణునిదివ్యమోహ మా
యామయమంచుఁ బల్కెనిది యట్లనయయ్యెడఁ జూడఁ జూడ మి
థ్యామమతన్ నిజంబుగఁ బదార్థవిసర్జన మాచరింపఁగా
లేమినయాతలంపును జలించెడుగాని యొకించుకాత్మలోన్. 124

వ. అని కొండొక పరమార్థంబు విచారించి విష్ణుమాయా విభ్రమంబున నవ్విచారంబు గొనసాగింపలేక ప్రపంచం బాలోకించి. 125

మ. ఆలుం బిడ్డలు నిండ్లు నర్థమును నవ్యోయన్వయాచారముల్
నాళీకాసన సృష్టికర్తృకములై నానావిధార్హంబులై
యాలీలం బహుకాలముల్ గడవఁగానీ సర్వముల్ విష్ణు మా
యాలాస్యంబిది యాటకున్ మదికి దృష్టాంతంబు నాకెట్లుగన్. 126

మ. ఈ భూమండలి యీసముద్రవలయం బీవాయు వీపావకం
బీభాస్వత్తుహినాంశుదీప్తు లిలుగన్నీజంతు సంపత్తి మా
యా భిన్నమ్ములటంట యెట్టు లవి దృష్టాంతంబులై యుండఁగా
నేభావంబున నిశ్చయింతు నొకచే నీతథ్య మిథ్యాద్వయిన్. 127

1. బాయకన్. 2. అ. పా. ‘ బేమియనుచు ’, 3. ఆమని శేతమున్.

క. నాయాత్మకు దృష్టాంతం
బై యుండిన దాఁక మాయ § యనలేనెపుడుం
దోయజభవ కల్పితమగు
నీయఖిలము మాటలింక § నేటికి వేయున్. 128

క. ఈయాలును నీబిడ్డలు
నీయిండ్లును నీ కులంబు § నిట్లుండఁగ వే
ఱేయొక సంసారస్థితి
నైయుండిన మాయ[1]యనఁగ § నగునఖిలంబున్. 129

వ. అని యివ్విధంబున సందేహ దోలాందోళాయమాన మానసుండగుచుఁ
గ్రమ్మఱఁ బరబ్రహ్మవేదియగు నారదమహామునీంద్రుని సత్యోపదేశంబువలన
సకలంబును విష్ణుమాయా విలసనంబని వినిన తెఱంగు నిశ్చ[2]యంబుగా
నెఱుంగఁగోరి యప్పటప్పటికి స్వామీ నే నీభక్తుండ నీవు భక్తవత్సలుండవు
గావున నించుక నీమాయ చూపవలయునని విష్ణునిం బ్రార్థించుచున్నవాఁడై
యొక్కనాఁడు పితృదివసంబున బ్రాహ్మణుల నిమంత్రణంబుచేసి, ధర్మపత్ని
యగు సావిత్రి కృతస్నానయై పాకయత్నంబు నడుపుచుండఁ దదీయోచిత
ద్రవ్యంబులు సంపాదించి మధ్యాహ్న సమయంబున నదికిం బోయి. 130

ఆ. తీర్థమాడివిధులు § తీర్చి సూర్యోపాస్తిఁ
జేసి విమల పులిన § సీమయందుఁ
బంకజాసనమునఁ § బదిలుఁడై విష్ణు నా
మత్రయము జపించి § మఱియు నతఁడు. 131

క. కుందేందు ధవళమూర్తిని
మందస్మిత మధురవదన § మండలు మాయా
సుందరు విష్ణునిఁ దనమది
సందేహనివృత్తికొఱకు § స్మరియించెఁదుదిన్. 132

పుండరీకుని విష్ణుమాయ యావహించుట.

తే. అన్నువట్టినగతి నిద్ర § యలమినట్లు
మూర్ఛవచ్చిన పగిదిక § న్మో[3]గిచి చిత్త
మింద్రియవ్యాప్తి నుడిగిత § దేకనిష్ఠ
నలరఁగలవ్రాలె హరిమాయ § యాశ్రయించె 133

1. ఆ. పా. నైయుండిన నపుడు మాయయగు నఖిలంబున్. 2. ఆ. పా. దృష్టాంతంబుగా నెఱుంగఁగోరి. 3. కన్మోడ్చు.

తే. పాణి[1]జపియింపఁ దొల్లింటి । భవము తెలివిఁ
గప్పి విపరీత కృత్యమై । ద్రిప్పుచున్న
వినుత చారిత్రమైన యా । విష్ణుమాయ
విప్రసహజ ప్రకృతియును । వేఱుచేసె. 134

వ. ఇట్లు పుండరీకుండును విగత విజ్ఞానుండై యుండు నవసరంబున. 135

ఆతనియొద్ద కొక బోయపడుచు వచ్చుట.

క. [2]మారుని మోహన తీవ్ర వి
కారము స్త్రీరూపమొంది । కదిసినక్రియ సొం
పారి యొక బోయగుబ్బెత
చేరువఁ గనుపట్టె విప్రచిత్తం బలరన్. 136

సీ. పచ్చగాజులయొప్పు । పచరించు చేతుల
సంకుటుంగరముల । చాయలెసఁగ
నిగనిగల్ దొలకాడు । బిగువు చన్నులమీఁదఁ
గురువింద పూ[3]సల । సరము దనర
ధవళతాళపలాశ । తాటంక రుచి మించు
చెక్కులఁ జిఱునవ్వు । జీరువాఱఁ
గొప్పున కందని । కురులు నించుక దోఁచు
నుదుటి జేవురు బొట్టు । కుదురు మెఱయ
తే. సన్నవలిపెంపు [4]టొల్లియ । సగముగట్టి
సగము మునుకిడి యొయ్యార । ముగమెఱుంగు
కంచుమెట్టెలు మొరయుంగఁ గడకవచ్చు
నవ్విలాసినిఁ దగమెచ్చె । నవనిసురుఁడు. 137

క. ఆలీలావతి విభ్రమ
హేలాయావన గుణముల । నెవ్వని తలఁపాం
దోళింపదు ధైర్యచ్యుత
మైలోకమునందు నంగ । జార్తం బగుచున్. 138

తే. అట్లు ముందటఁ బ్రత్యక్ష । మైన మదన
దేవతయుఁ బోలె నొప్పునా । తీఁగఁబోఁడి

1. వాణి జనియింప. 2. ఈ పద్యము ప్రా. ప్రతిలో లేదు. ఆ. ప. ప్రతినుండి గ్రహింపఁబడినది. 3. ప్రా. పా. కురువిందపూగుబ్బ. 4. నునుశాటి.

[1]వలరాయఁడేల మానును
కులశీలములడఁచిజోడు | గూర్పకయెందుర్. 147

వ. ఇవ్విధంబున నొకరియొకరి తలంపులం గామకళాశంక లంకురింప తమకంబు
నం బట్టుకొన గమకింపుచుండిరప్పు డప్పువ్వుబోణి యతని తలంపు దెలిసి
కొనంజూచి కొండొక ధైర్యంబు పట్టుకొని కట్టెదుర బిగువుచనుకట్టు పయ్యెద
దిగ జార్పుచు నదీ జలంబులఁ గాళ్లు చేతులు గడిగికొని యొక్క కెందమ్మి
పూవుఁ దిగిచి పుప్పొడి చిందయందంద కరారవిందంబునఁ ద్రిప్పుచుఁ జక్ర
వాకమిథుననిధువన క్రీడ లాలోకింపుచు, ముసిముసినవ్వులు నవ్వుచు వా[3]ట
కూటమికాశలు గలుగ మగుడిచూచుచున్నఁ దదభిప్రాయంబుదెలిసి మనసి
జుండు ప్రేరేపఁ బుండరీకుండు లేచి యాచమనవ్యాజంబున దాని డాయం
బోయి. 148

బోయదానికిఁ బుండరీకునికి సంభాషణంబు జరుగుట.

ఉ. ఎవ్వరిదాన వెక్కడికి | నేగెద వాయితపాటు తోడ నీ
వివ్వల నొంటిపాటున యథేచ్ఛ రతీశవిహారరేఖఁ దో
డెవ్వరు లేక, ప్రాణవిభుఁ | డెవ్వఁడు నీకుల మెద్ది చెప్పవే
జవ్వని నిన్నుఁజూచి మదిఁ | జాలక వేడుక తొంగలించెడుర్. 149

తే. అనిన నించుక తలవంచి | యాననమున
నలఁతినవ్వును లజ్జయు | నంకురింప
చేతికందిన ఫలమట్లు | చేరఁబడుచు
నెలుఁగురాల్పడనొయ్యన | నిట్టులనియె. 150

బోయది తన వృత్తాంతముచెప్పి పుండరీకుని వరించుట.

. బోయవారిపడుచే | భూసురోత్తమయేను
పెండ్లి లేదు నాకుఁ | బెద్దవారు
గలరు ముసలివారు | తలి దండ్రు లింతియు
యల్లయేటిదాపు | పల్లెదాన. 151

క. మావారిఁ దల్లిదండ్రులఁ
బ్రోవను, ననుగారవింపఁ | బొందైనపతిన్
భావించి గాని పెండిలి
గావించిన నొల్లననుచుఁ | గడుఁజింతింతుర్. 152

ఆ. దానఁ జేసి మగఁడు | (తన) నాకెవ్వఁడును లేఁడు
తగినమగఁడు లేమి | మగనియాశ

1. ఆ. పా· వలరాజువారి విడుచునే. 2. దమక తమక తమకంబున. 3. మాటవాటి.

విడిచియున్న దానఁ, బ్రి[illegible]
మగఁడ [illegible] 153

క. ఆరూఢ యౌవన[illegible]
భారముగాఁ [illegible]
భాగము [illegible]
నీరూప [illegible] 154

క. ఎన్నఁడు [illegible]
గన్నసఁగ యున్న [illegible]
గన్నఁ జేసి, [illegible]
ట్లున్నదొ నా భాగ్యరేఖ [illegible] 155

పుండరీకుఁడు [illegible]

వ. అని [illegible] చంద్రా
పలంబును [illegible] బుండరీకుం డంత
ర్గతంబున. 156

ఉ. [illegible]
[illegible]
[illegible]
[illegible] 157

ఉ. [illegible]
[illegible]
[illegible]
[illegible] 158

తే. ఇంక [illegible]
గంటుండ [illegible]
నాదరు[illegible]
[illegible] 159

క. ఈ చరిత [illegible]
నీచంచల [illegible]
రూచితరతి [illegible]
ప్రాచుర్యం [illegible] 160

వ. అని [illegible] దానితో
నిట్లనియె. 161

క. ఓ వెలఁది నీ చరిత్రము
నీవచన విశేషగతియు నీ వినయము నీ
లావణ్య భావములు మ
ద్భావము మదనానురాగ పదముం జేసెన్. 162

ఉ. నీ యిటువంటి సద్గుణము నీ నవయౌవనరూప లక్షణ
శ్రీయుతిఁ జెందగల్గిన విశేష పురాకృత పుణ్యమేమనన్
దోయజనేత్రి నాదగు మనోరథముల్ ఫలియించు నీవు నా
ప్రేయసివై తివేని విధిపెంపున బోయతవైన నేమగున్. 163

క. నీ మనసులోనఁ బెనఁగెద
నీమాటల కడుగుదాట నిక్కము వినుమా
కాముఁడు రతియును సాక్షులు
గా మృష గాదబలనమ్మి కైకొను నన్నున్. 164

చ. బిగిచనుదోయి క్రొమ్మెనల పెక్కువయుక్కునఁ జక్కనొత్తి యొ
ప్పగ నధరామృతం బొసఁగి పొందికమాటల గారవింపుచున్,
దగమదభీష్ట పుష్పశరతంత్రముల్ సుఖకేళిఁ దేల్పవే
మగువ తకీయ తీరనవ♦మంజుల వంజులకుంజవాటికన్. 165

క. అని యనుమానింపక మన
మున మనసిజ బాణపాతమునఁ బొడమెడు వే
దనఁ బడఁజాలక బాలికఁ
గనుఁగొని తమకించిపట్టి కౌఁగిటఁ జేర్చెన్. 166

క. మును వనితజవ్వనపుసిరిఁ
గనివంశము మఱచెఁబిదపఁ గౌఁగిటిలోనం
దనుమఱచె బ్రాహ్మణుఁడు రతి
నొనరిననిఁక నేమిమఱచునో సుఖకేళిన్. 167

క. అదెరాయిది సాధారణ
మదిరామాత్రమున మఱచు మనుజుఁడు మదవ
న్మదిరాక్షీలీలోత్కట
మదిరారసలహరిచేత మఱువఁడె యెందున్. 168

వ. ఇట్లు మోహపరవశత్వంబున బ్రహ్మకుల సంభవుండు సంభ్రమించి పరిరం
భించి పులక కలితగాత్రాభోగుండును బద్ధానురాగుండునునై కౌఁగిలి
వదలక మదవతినతిప్రయత్నంబున నొయ్యన నెయ్యంబుగాఁ దార్చికొని
తన్నదీసవిధపుష్పితలతానికుంజ క్రోడంబున నిధువనక్రీడ లాచరించి తదనంత
రంబ జోడువాయక వేడుకజొత్తిల్లు చిత్తంబులతోడఁ దద్గృహంబున కేగి,

దాని జననీజనకులను స[illegible] [illegible] [illegible] తన పేరు చెప్పి నమస్క-
రించి, వారి [illegible] [illegible] [illegible] [illegible]ంబును [illegible] [illegible]పురంబు
సేయుచుండి, [illegible] [illegible] [illegible] జన్మసం బనుభ-
వించి యొక్క [illegible] [illegible] [illegible] [illegible]. 169

క. ఆయూళులను నాభి[illegible]
నాయుండ్లను [illegible] [illegible] తే
జేయుక్ సంసారస్థి
త్యయుండెడి [illegible] [illegible]. 170

—— [illegible] [illegible] చేయుట ——

క. ఈ రీతి[illegible]
సార [illegible] [illegible] [illegible]
[illegible]గ్రంథములకెల్ల[illegible]
వారలు [illegible] [illegible]. 171

తే. [illegible] [illegible] [illegible]
మభి[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
చిదముల[illegible] [illegible] [illegible]. 172

క. దుర్వాస[illegible] [illegible]
తద్వత్సలు [illegible] [illegible]
[illegible] [illegible]
నిర్వాహ[illegible] [illegible] [illegible]. 173

వ. అంతట [illegible] [illegible] [illegible] [illegible]. 174

సీ. పగలొక్క[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
ధూమకేతువు [illegible] [illegible] [illegible] బుధ
[illegible] [illegible] [illegible]
గ్రహరాజ [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
దితిసుతాహితమం[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
తే. చంద్ర[illegible] [illegible] [illegible]
ప్రాతరారంభ[illegible] [illegible] [illegible] [illegible]

రాత్రిగగనంబు నక్షత్ర ఽ రమ్యమయ్యె
విను మనావృష్టి దోషఽమా విర్భవింప.

సీ. హరునిచిచ్చుఱ కంటిఽమురువున నిప్పులు
గురిసెఁ జండకరుండు ఽ గోచరముగ
నాడాడనుగ్రద ఽ వాగ్ని శిఖాభీల
మై నీఱుచేసె వఽనాంతరములు
గండభేరుండాది ఽ చండమృగంబులు
గ్రామోపకంఠముల్ ఽ గదలవయ్యె
పటుతరసంతాప ఽ భారకారణములై
వ్యాధులు జీవుల ఽ నలతముంచెఁ

తే. గళ్లరాజులు డెగిరి నిఽష్కారణంబు
దండుగలువట్టె ప్రజనాత్మ ఽ ధరణివిభుఁడు
బందిపట్టులు తఱచయ్యెఁ ఽ బాపకారి
విధికృతంబయియయ్యె నాఽవృష్టికతన.

ఆ. ఏఱులింకెఁ గొలఁకు ఽ లింకె నొద్దనబావు
లింకెనూతులింకె ఽ నింక కున్నె
యయ్యవగ్రహోద ఽ యముననం భోరాశి
యైన నింకుననిన ఽ నబ్జగర్భ!

సీ. కడువాడి కొనమాడి ఽ నుడిసచ్చి వేరెండి
వరులు పెంధూళిమై ఽ ధరణిఁ గలిసె
యావనాళాది సఽస్యములెల్ల భూమిని
పదనులేకయె విత్తు ఽ బడకయుండె
పుష్పఫలాభి సంఽపూర్తి శూన్యతనెల్ల
తరువులు నీరింక ఽ బిరుదువోయె
నీరసంబై నేల ఽ నెరియలువాసిన
తూడిదుంపలు గ్రాగి ఽ మాడిపడియె

తే. నిగుడికావురు దిశలఁబెఽన్బొగలు గవసె
నెండమావులతో మంట ఽ లెగసెఁజేదల
నయ్యవగ్రహసమయ చంఽడాంశుకిరణ
ధగధగద్వహ్ని కీలావి ఽ తానహతిని.

క. ధనికుల యిండ్లం గలిగిన
ధనమింతయు నెత్తుకెత్తు ఽ ధాన్యముఁగొనఁగాఁ

జనధాన్య వాటికాతతు
లనలశిఖా చోరబాధ లవిసరియయ్యెన్. 179

చ. దురితమలీమసాంగమును దుస్సహరోష కఠోర దంష్ట్రలున్
బరిభవ దీర్ఘజిహ్వయును బంధురరోదన సింహనాదమున్
ధరనిశితాసిధారయు నుదగ్రతమీఁ దరిద్రతాని శా
చరి, వికృతాకృతిం గనిమసంగుచుం బైకొనె జంతులోకమున్. 180

వ. ఇండియు నకాండప్రళయంబైన నయ్యనావృష్టి దోషంబునం బ్రాపించిన మహాక్షామంబునం జేసి తద్దేశంబున రాజనంబు తేజంబు దొలంగె, దినసరి సరియయ్యె, సంభావ లేపుదప్పెఁ, గర్పూరభోగి బాగుచెడె, బలుగుత్తి మొత్తంబడియెఁ, గాంబోది బీదురాలె, నలిసె నవసె, నల్లిబ్రాసంగి బ్రుంగె, వంకె డొంకె, మెట్టజిలుగు మాలుగయ్యెఁ, గావర కానరాబడిగె, సత్తెనంగ సత్తువచెడె, పెలసడంబు వెలవెలంబారె, బుడమముడివడె, వరిగె నురిగె, చోహకోమలంబు విడిచె, జొన్నల చెలువుదప్పె, గోధూమంబు నిర్ధూమంబయ్యె, నువ్వు క్రొవ్వరె, పెసరు నుసురునకుందప్పె, మినుము మునుము మునుగె, నను మసుమానంబయ్యె, నులవ చెలువుమాసె, బొబ్బర దబ్బరయ్యె, ననంగ నలంగె, ముసిరి మిసిమిదప్పె, లంకల బింకంబు దఱిగె, నావ ప్రభావంబు వదలెఁ, గందమూలంబులు నిర్మూలంబులయ్యెఁ, జెఱకు గిరకపడె, నాకుదీఁగెలు చీకాకయ్యెఁ, బోకప్రమాకులు తేఁకువచెడె, చూత పనస రంభా ఖర్జూర కపిత్థ తాళ హింతాళ నారికేళ నారంగ జంబు జంబీర మాతులుంగ లవంగ ప్రముఖ ఫలపాదప ప్రధానంబులు లూనంబులయ్యె, సలాబు కూశ్మాండ కర్కటీపటోలికా కారవల్లీ వృంతాకకోశాతకీమూలక ప్రభృతి హితౌషధీ నికరంబు దుష్కరంబయ్యె, దధిక్షీర ఘృత తైల మధుశర్కరా స్తోమంబులు విరామంబులయ్యె, క్షుధాతుర బాలవృద్ధ స్త్రీలోక భీరుక పరిదేవ నార్త నాదంబులును, ఘనగ్రాసనలిలపాన దారిద్ర్యంబునఁ గంటక ప్రాచీన సరస తరుగుల్మలతా సంతతులు నములుచుం గృశించు పశుగణంబు లొనర్చు సంభారవంబులుప్పొంగి గగనంబుఁ గబళింప, 'భిక్షాం దేహి', 'నాస్తిగచ్ఛ' యను దీన నిర్దయజనాలాపంబులును, 'దరిద్రస్య మృతస్య చ' యను దుఃఖార్తుల దీనలపితంబులును 'కాలోవక్రగతిర్భవే' త్తను చింతాపరిక్రాంతుల భయాయత్త భాషణంబులును, 'జాతస్య మరణం ధ్రువమ్మను దేహత్యాగ వైరాగ్య భాషణంబులును, "రక్షంతి పుణ్యాని పురాకృతాని" యను ధార్మిక ప్రమాణోక్తులును, 'దరిద్రతా ధీరతయా విరాజతే" యను సత్పురుషుల యభిమాన వాక్యంబులును, "న దేవాత్సంప్రాప్తినాశః" యను పౌరాణికుల యుపశమన వచనంబులును, జెల్లుచుండం గడుణాద్భుత భయానక భీభత్స

కాద్రరసావహంబగుచుఁ గేదార క్షేత్రంబులు ధూళిమయంబులయ్యె; గ్రామోప కంఠంబులు పశుశల్యంబులయ్యె. గృహాంగణంబులు శవమయంబులయ్యె; [1]పట్టణంబులు శుష్కీభూత మృతకదితురగగర్దభోష్ట్ర కళేబరకబళన వ్యాకీర్ణ కుర్కుర కంకగృధ్ర కాక సాలావృక కోలాహల మయంబులయ్యె; మనుజలోకంబు పరస్పరద్రవ్య పరిహరణ వంచన తాడన మారణ తర్జన గర్జాదివివిధ దుష్కర్మమయంబయ్యె; దిశావలయంబు దుర్గంధమయంబయ్యె; నహోరాత్ర సంధ్యాసమయంబులు పిశాచ మలినచ్ఛాయామయంబులయ్యె, నిట్లు మేలెల్ల నడంచి భూమింగల సారస్యం బెల్లఁదీర్చి చతుర్విధ పురుషార్థంబులను గావుపట్టుచు, వర్షప్రాప్తికై పర్జన్య దేవతాప్రీతిగా నొనర్చు మంత్ర తంత్ర జప తపోధ్యాన హోమకర్మ కలాపంబులు గావింపుచు శాకునిక భాషణంబు లప్రమాణంబులు సేయుచు ననన్యవార్యంబై యనాచారంబునకు నాధారంబును నజ్ఞానంబునకు నిదానంబును, వర్ణసాంకర్యంబునకు నాకరంబును, నరిషడ్వర్గంబునకు నిసర్గంబును, జంతునాశంబునకు నివాసంబునై యావిర్భవించిన యాదుర్భి[2]క్షకాలంబున. 181

సీ. పెట్టినతల్పులు § పెట్టినట్లుండె దే
        వాలయంబుల సమర్చార్చలుడిగె
విప్రమందిరముల § విధిదక్క స్వాహాస్వ
        ధానమః పుణ్యాహశబ్దములులేక
రాజసౌధాంగణ § తేజంబుచెడె వీర
        భట ఘో[3]ష గజవిజృం § భణము వాసె
నంగళ్లసాబగెల్ల § నడఁగెవస్తుక్రయ
        విక్రయంబులు మాని § విజనమగుటఁ
ఆ. దల్లిబిడ్డ కిడని § దశవచ్చె మగఁడాలి
నమ్మియనెడునట్టి § యలఁతవచ్చె
గురుసహోదరాది § పరమబాంధవులకుఁ
బోరుపుట్టెలేమి § కారణమున. 182

మ. క్రతుదీక్షల్ వడుగుల్ వివాహకలనా § ప్రారంభ సీమంతముల్
రతి తంత్రోత్సవమాట పాటలు ప్రియాలంకార సారస్యముల్
వ్రతముల్ వేదపురాణశాస్త్ర పఠనల్ § వర్ణాశ్రమాచారముల్
హతసంస్కారములయ్యె లేమిగదుఁబెక్కై యెల్లెడఁ దోఁచినన్. 183

వ. అట్లు మానిసిమానిసిందినుకఱువుదఱిమిన నుపాయశూన్యులై సకల మహాజనులు నాకటి చిచ్చువెచ్చున మలమలమాడి యెండి కుండ బడుగులై హత

---

1. పట్టణాపట్టణ. 2. ఆ. పా. దుష్టకాలంబున. 3. ఆ. పా. భటకోటి కరటివిజృం.

[illegible] రట్టి ముట్టడి
[illegible] కులసంభవుండు
[illegible] నిట్టనియె. 184

[illegible]
[illegible]
[illegible]
[illegible] 185

[illegible]
[illegible]
[illegible]
[illegible] 186

[illegible]
[illegible]
[illegible]
[illegible] 187

[illegible]
[illegible] నిర్వేదించి
[illegible] యున్న దేయు[illegible]
[illegible] దేశంబని
[illegible]
[illegible] 188

[illegible]
[illegible]
[illegible]
[illegible] 189

[illegible]
[illegible]
[illegible]
[illegible]

1. [illegible] 2. [illegible] 3. ఎడబు నేయ. [illegible] 5. [illegible] 6. [illegible] 7. [illegible]

త్రైలింగ్యమధ్య భూమికలను కృష్ణాగౌత
మీప్రవాహంబుల మిగులఁబండుఁ
గాళింగమధ్య దిక్ఖండంబు లాంగూల
శారదానదులచేఁ జాలఁబండు
తే. వెండియును జిత్రమిట్లనా వృష్టియైన
నంబుజాక్షి నభోనభ స్యద్వయమున
[1]వర్షమొప్పార గౌతమి వరదముంపఁ
బార్శ్వములయూళ్లు పదివేలు పండునెపుడు. 190
సీ. ఏత్రోవఁజూచిన నేప్రొద్దు సలిలాన్న
సత్రశాలాజన సంభ్రమంబు
లేయూరఁజూచిన నెల్ల ధాన్యంబులు
కోరుపట్టెడు ప్రజాఘోషణంబు
లే యిండ్లఁజూచిన నిందిరాకరసంత
తోత్సవతోరణాభ్యుదయరేఖ
లెవ్వరిఁజూచిన నివ్వటిల్లెడు దయా
దాన సౌజన్య విద్యా నిరూఢి
తే. [2]యెచటఁజూచినఁ గనుపండు విందువిదన
నారికేళామ్రపనసపున్నాగముఖ్య
ఫ[3]లితశృంగారవన పరంపరలచేతఁ
గోరికలుము[4]ంచు గౌతమీతీరభూమి. 191
తే. [5]దివ్యమై తగుగౌతమీ తీరభూమి
భోగమోక్షంబులకు జన్మభూమి సువ్వె
జన్మసంస్కారఫల విశేషంబు గలుగు
వారలకుఁగాని కలుగ దవ్వసతిసుఖము. 192
వ. ఈ వృత్తాంతంబు మున్ను పెద్దలవలనవిని యెఱుంగుదు నందులకుం బోద
మని నిశ్చయించి. 193
సీ. కొడుకుఁ జం[6]కటనిడికొని బోయ[7]యిల్లాలిఁ
జక్కఁగా వీపున నంతరించి
గంజిచిత్తడికి నీఁగలు పోకముసిరెడు
ముగ్గంపుకుండచే నొకటిపూని

---

1. ఆ. పా, దర్పమొప్పారగౌతమీ దరులుముంప. పార్శ్వభూములు 2. ఆ. పా. ఏమిచెప్పుదు కనుపండు. 3. ఆ. పా. ఫలిత. 4. ఆ. పా. మించు. 5. ఆ. పా. వారి జానన గౌతమీ తీరవసతి. 6. ఆ. పా. సందిటనిడుకొని బోయయిల్లాలి. 7. ప్రా. పా. పోయియిల్లాలి.

యొక్క కరంబున నెక్కుడించిన విల్లు
గోలలపిడియంబు గూడఁబట్టి
నడుమ నెత్తిపైఁ బ్రాటమడచి చుట్టినచింపి
యీఁతాకుచాప వహించి క్రుంగి
తే. పీనుఁగుల నెత్తుకొని నిజస్థానమునకు
జరుగు వెక్కురు బడుగు పిశాచమనఁగ
మైలపట్టిన మైచాయ మ్రాఁగు[1] పడుచు
పుండరీకుండు గౌతమీ భూమికరిగె. 194
తే. ఇట్లు కతిపయదినముల కచటచట
నాకలంబులు దినుచు నల్లల్లఁ జేరి
పుండరీకుండు గౌతమీ పుణ్యభూమి
నంతపాపక్షయమునకై యబ్జగర్భ. 195
చ. చనిచని కాంచె విప్రుఁడు వికస ప్రసవప్రసరోత్పరాగసం
జనితసుగంధబంధురలసజ్జల శీకరశీతవాతపో
తనిరుపమాన శైత్యనిరత ప్రతివర్ధిత సత్తపోవ్రతా
దినియమ నైష్ఠిక వ్రతతి తీరములంగల గౌతమీనదిన్. 196
వ. ఇట్లుగాంచి యనతిదూరంబునఁ గరంబులు మోడ్చి. 197
ఉ. రంగదనిద్ర సద్రుచివిరాజిత పద్మసుగంధసమ్మిళ
ద్భృంగకనంగ భంగశశి దీప్తకదర్ప కృతానుషంగ కా
శాంగసశీకరోత్కర సముద్రతరంగకు మ్రొక్కె గౌతమీ
గంగక భంగురాభ్యుదయ కారణతారుణి శాంతరంగకున్. 198
చ. తరఁగలవెల్లిఁ గ్రొన్నురువు తండము మొంగుజలత్కణావళీ
విరళతయున్ భ్రమీవలయ విభ్రమమున్ లహరీపరంపరా
సురుచిరభంగియున్ జనము సొంపున బెంపెసలార వచ్చుని
గరిమ త్రిలోకలోచన వికాసము సేయుఁగదమ్మ గౌతమీ. 199
ఉ. కొండలు వ్రక్కలించి పటుకూలనిపాతము నాచరింపుచున్
జండతరోగ్ర నక్రముఖ సత్త్వవిహార సముచ్ఛలన్మహా
ఖండతరంగ హస్తములఁ గంకణముల్ వెదచల్లుచున్ సము
ద్దండత వచ్చునీనిబిడ దర్పము మెత్తుఁగదమ్మ గౌతమీ. 200
వ. అని కొనియాడుచుం బుత్రసహితుండై పుండరీకుండు దత్పుణ్యవాహినీ
ప్రవాహంబున నవగాహించి దప్పిదీర సలిలపూరంబులు గ్రోలి దుష్కర్మ

1. మ్రానుపడుచు. 2. గరిమె.

విముక్తికిం బాత్రంబై వెడలి తత్తీరంబునఁ గొంతదూరంబు చని చేరువ నొక్క యగ్రహారంబుఁజూచి డాయంబోయి. 201

{పుండరీకుండు బోయదానిని చిన్నవానిని మఱ్ఱిచెట్టు క్రిందనుంచి యగ్రహారములోనికి భిక్షమునకుం బోవుట.}

క. గ్రామోపకంఠమున వట
భూమిజమొకటున్నఁ జూచి బుత్రునిదానిం
బ్రేమమునడించిభిక్షకు
భూమీసురుఁడరిగె పత్రపుట హస్తముతోన్. 202

తే. బ్రాహ్మణుఁడు ధర్మపథముచే పట్టియింక
[1]యువతిపుత్రావలోకనాభ్యుదయమొంద
మనకునుండుట దగదని మాయసతియు
మాయబాలుండు నవ్వల మాయమైరి. 203

క. మాయాకారాగృహమున
బోయతయనుపాశబంధమునఁ బాపిరమా
నాయకుఁడు పుండరీకునిఁ
బాయకయిఁక దివ్యరాజ్యపదవియునిచ్చెన్. 204

తే. అధికవిజ్ఞాననిధియైన యవనిసురుఁడు
పుండరీకుండు త్రైలోక్యపూజితుండు
కోరికొని మాయ నీ దురాచారదశకు
వచ్చెఁగాక యతండు దుర్వాంఛితుండె. 205

తే. ఉత్తమజ్ఞానవి[2]ధిఁదేల్చు నొక్కవేళ
నురుకృపామృతమునఁదేల్చు నొక్కవేళ
నెప్పుడెవ్వరి నెటుసేయ నిచ్చగించు
నట్లకావించు లీలార్థమచ్యుతుండు. 206

తే. ఉభయకర్మఫలప్రాప్తినొందఁజేయు
నుభయకర్మవినిర్ముక్తి యోగినొనర్చు
నచ్యుతుఁడె కర్తయనియుండు ననఘమతికి
నొదవు తుదియందు విష్ణుసాయుజ్యలక్ష్మి. 207

వ. ఆ సమయంబున. 208

క. తనమాయాపటలముఁదా
పునహరి సాక్షాత్కరింపఁ బూనివసించెన్

1. ప్రా. పా. బంధుపుత్రా. 2. సిఖ, నిఖి.

వినుతెరలోపల వెలువడి
కనుపండువుగాఁగనిలువఁ గలనటులీలన్. 209

తే. జలధరచ్ఛన్న నక్షత్ర సమితిఁబోలె
మాధవునిఁగొల్చి తన్మహామాయతోన
నారదాది మునీంద్రబృందారకులును
జేరియుండిరి తత్కృపా శ్రీలుచూడ. 210

క. వారున్నయట్ల నచ్చర
లారూఢవిమానలై సమంచితపుష్పా
సారములు గురియనుండిరి
శ్రీరమణుని యాజ్ఞవిప్ర శేఖరుమీఁదన్. 211

వ. ఇవ్విధంబున భాగవతశ్రేష్ఠుండైన పుండరీకుండు వేదగ్రామంబున విష్ణుమంత్రాలయంబు ప్రవేశించి సంసారక్షుధాతాపశాంతికై వైరాగ్యపాత్రంబున నుపనిషద్వాక్యంబులచేతం గైవల్య లక్ష్మిఁ బరమానందామృతభిక్ష యడుగం గోరియున్న యమ్మహాయోగి పుంగవుండు గావున నయ్యగ్రహారంబుఁజొచ్చి యొక్క పుణ్యగృహంబునకుంబోయి యభ్యంతరవర్తిని నయ్యిల్లాలిని 'భిక్షాందేహి'యని పలికిన విని అయ్యా వేళగాదు తిరిగిరమ్మనిన వెండియు నిట్లనియె. 212

క. అల్లదెయాలును బిడ్డఁడు
నుల్లలనుడుకుచును నోర్వకున్నారు కడుం
బెల్లగునాఁకటి చిచ్చునఁ
దల్లీ లేదనక భిక్షదయనిడుమనియెన్. 213

తే. పుండరీకుండు దానునా పువ్వుఁబోణి
తనకులాంగన యాయిల్లుతనదిగాఁగ
నెఱుఁగనేరక భిక్షుఁడాఁ దఱిమియడుగ
నాపతివ్రతపతిమాట తాటమెఱిఁగి. 214

వ. ఇదియేమొకో భర్తనడికింబోయి తీర్థంబాడి వేగిరంబరాక తడవుచేసి మధ్యాహ్నంబు దిరిగెఁ గుతపకాలంబు దప్పక బ్రాహ్మణుల నర్చింపవలయునని విచారించుచున్న దగుటంజేసి సావిత్రి యాలోననే భిక్షాందేహియనిన వేళ గాదనినంబోక యాలుబిడ్డలాకొన్నవారని దయదోప భిక్షార్థియై పలుక నవ్వచనంబు తనమనసుచూడఁ బుండరీకుండు పలికిన కపటంపుఁ బలుకని నవ్వుచు నొక్క తామ్రపాత్రంబు దోముచు నిల్లువెడలివచ్చి ముంగిటనున్న పతినవలోకించి, 215

తే. ఎంతదడవాయె యమునకుఁ నేగిమీరు
తీర్థమాడింతకపుడె యే తేరరాదె
పిడపనను నిట్లు భిక్షువేఁడెవరు గాని
బ్రాహ్మణులఁ గొల్చితెండు శీఘ్రమునఁ బోయి. 216

వ. వేగిరంబవచ్చి వంటయును వేళదప్పకుండ బ్రాహ్మణుల నర్చింపవలయును నగ్నిహోత్ర దేవపూజా విధానంబు లాచరింపవలయు నాయితము సేయుమనిన భ్రమయింపుచు మాయలాడుచు వచ్చి ముని వాకిట వెంబడి యుండారకున్న వారిది యేమనిన మారుత్తరంబీ నేరక కళవళించి. 217

చ. భ్రమసి యతండు వెండియును పట్టెడు నాకళనంబు వెట్టుము
త్తమసుచరిత్ర తల్లియని దైన్యము దోఁపఁగఁ బల్కుచున్న నా
యుపచలియించి యేమియిది యక్కట భూతము సోకెనో కత
న్నుమఱచియాడెఁడుంగదుఁ మనోవ్యథ నుద్భవిల్లెడు నేమి సేయుదున్. 218

సీ. ధాతువుల్ దప్పిన లవకము చందమో
యుక్తివిభ్రమము లేదదియుఁగాదు
నీటిలో నక్రంబు నీడుడభీతిల్లెనో
యుంగకంపంబు లేదదియుఁగాదు
కార్యాంతరాసక్తిఁ గల విలక్ష్యత్వమో
యార్తభావంబు లేదదియుఁగాదు
బ్రహ్మవిద్యాతత్త్వ భావనచలతయో
యానందలహరి లేదదియుఁ గాదు

తే. కానఁదక్కిన వేమియుఁ గనుఁగొనంగ
నొంటినదికేగి రాఁగనత్యుగ్రభూత
వికృతి మైసోకుటయతప్పదకటదీని
కేదిప్రతికృతి చింతింప నెవ్వరింక. 219

సీ. ప్రత్యక్ష విష్ణురూపంబు సాలగ్రామ
మర్చించు భక్తినిత్తైర్థికసిద్ధ
బ్రహ్మంబు హరియకా భావించు నేక త
సావధానమున యోగానురూఢి
సంసారసుఖము నిస్సారంబుగాఁ జూచు
మృగతృష్ణికాజలముగఁ దలంచి
వైష్ణవమాయ సర్వము గవితర్కించు
నారదాదుల బోధనంబు నమ్మి.

తే. శుద్ధసాత్త్వికమూర్తి విశుద్ధబుద్ధి
సత్యసంధుఁడు [illegible]
బ్రహ్మకులసంభవుఁడు [illegible]
నిట్టిదురవస్థ [illegible] ! 220

ఉ. ఈ దురవస్థ [illegible]
డాదివిధాత [illegible]
మోదదుఁడా [illegible]
హ్లాదు [illegible] . 221

తే. భూతములు [illegible]
విష్ణుఁడే భూత [illegible]
బుండరీకుఁ [illegible]
యోఁబతి [illegible]. 222

వ. అని [illegible] విధానంబులకుం బోక
[illegible] మహాప్రభావజనిత విజ్ఞాన
విశేషంబున [illegible] ప్రదీపించినం
బులకించి [illegible]. 223

[illegible]

మ. కరిసెం బుష్ప [illegible]
మొరసెం [illegible]
బెరసెన్ [illegible]
విరిసెన్ [illegible] . 224

ఆ. [illegible]
వి[illegible]
[illegible]
లమ[illegible]. 225

వ. అంత. 226

సీ. [illegible]
[illegible]
[illegible]
[illegible]

---

1. సత్పురుషు.

అభినవకౌస్తుభ ప్రభలతో వక్షస్స్థ
    లస్థరమాదీప్తికలితలునిగుడ
స్వర్ణపీతాంబర చ్ఛాయతో జలరుహ
    రాగకాంచీరుచి రాజిమెఱయ
తే. బాహుదండ సముద్దండ పద్మశంఖ
చక్రకౌమోదకీ మహాశస్త్రమొప్పఁ
దేజములకెల్లనుత్కృష్టతేజమగుచుఁ
గరుణలక్ష్మీశ్వరుండు సాక్షాత్కరించె. 227

వ. అట్లు డెందంబునకు వాక్కునకు నందరాని యమృతచిదానంద స్వరూపంబగు నాదినారాయణదేవుండు ప్రత్యక్షంబైన నద్దేవుని శ్రుతిసీమంతినీ సీమంత సిందూర రజంబులగు శ్రీపాదారవిందంబులవలనం బ్రసరించు నరవిందోద్భవ పురందర ప్రముఖ బృందారక పూజిత పారిజాత ప్రసూనదివ్య సౌరభ సౌభాగ్యంబును, శ్రీవత్సలాంఛన సులక్షితంబగు వక్షస్స్థలంబున నిగుడు కౌతుకోత్సవ శ్రీపరిరంభ సంభ్రమ ప్రసక్తలక్ష్మీపయోధర గంధసార సురభి గంధ పరంపరా సారస్యంబును, చూర్ణకుంతల రేఖా బంధురంబగు ధమ్మిల్ల వలీ బంధంబునం బొలయు గర్భకేతకీభూత కోమల శ్యామల తులసీమంజరీ మంజుపరిమళ ప్రవాహంబును, బహుప్రకారంబుల నాసికాపుట కుటీరంబులం బొగపులు వార మనోహర శారీరభూరి రుచినిచయ చాకచక్యంబులును, దత్ప్రభల నల్లిబిల్లిగొను శంఖ చక్ర కనకాంబరాభరణకిరణ తరంగ సమూహాందోళనంబులును దన్మయూఖరేఖల నోరయు మందస్మిత కరలోచనాంచల మరీచి చంద్రికా ప్రసరణంబులును, గప్పారి యొప్పు నవలావణ్య యౌవన సంపద్విలాసంబును త్రైలోక్యసామ్రాజ్య మూర్ధాభిషేకలాంఛన ప్రాభవ ప్రసాదలక్ష్మీ ప్రభావాతిశయంబును, బెనుబండువు సేయం గన్నులానంద రసమగ్నంబులై నిగుడ సందర్శించుచు మోడ్పుఁగేలుదోయితోఁ బ్రదక్షిణంబుచేసి యగ్రభాగంబున. 228

చ. సనకసనందన ప్రముఖసంయములూహ లొనర్చుతత్త్వము
న్వనజజముఖ్య దేవ పరివారము నేలెడు రాచవారలున్
ఘనతరభక్తియుక్తజన కామఫలప్రదదైవతంబవై
తనరెడునీవు నెచ్చెలి విధంబునఁ దోఁచితినాకు నచ్యుతా. 229

మ. దురితావాసము పుణ్యనాశనముచేతో జాడ్యమూలంబు సం
సరణం బాత్మకళత్రపుత్ర ధనదోషవ్యాధిపీడాకరం
బరయం జిక్కితి దీనఁజాలునిఁక నన్నర్థిం గటాక్షింపవే
హరినారాయణ కృష్ణకేశవ ముకుందా దేవ దామోదరా! 230

క. కుముదగ్రంథసుగంధిసనన
రాగిపర్వతములు చేయు ❁ నాగములను ఘు
మాదిసన్నగిరి ప్రసరించు
టుగానిల్పనిలి చేయగా ❁ యసన్నయసన్నాగము. 231

వ. అని మహాకథాగీతము (శ్రోత్రానందము మునిగీయుంచు కథితంబుండగికాశ్రయుండు ప్రసన్నాంగుండై గంధము మిలితంబుగ గంగాతీరము సుందరస్మితా చంద్రికా పల్లవంబులద్ది జగతీజనతీశ్వనతీతీరపవిత్రము (ప్రసారమునుగ సుధాపూరంబున నభిషేకింపం జేశ్వరు స్తుతించినాను సంసారసాగరము నీవే దయతోగావుమాని మరణ
స్థానుఁడైన మునినాము ప్రక్రమించెను మాన్ఫ దృష్టినిడు. 232

క. నీమనమున సందేహము
నామహాముని తెలియుమన్న ❁ నాదానందమునా
దేహము నిలుపఁ దల్చుచు
నీమనమున తెలియుమ ❁ నిప్పుడు మనఘా. 233

ఆ. అన్నిదిక్కులను ❁ యాజ్ఞపంబును
మాయునిమునుల ❁ నామునిఁ జేర
మునుగనికృపతోడఁ దీర్థంబులను సంతోష
మూలమదతిల దిక్కు ❁ నునుమనుమంత్రము. 234

క. రాజసతామసమతములు
పీడంబులు మాయను ❁ పంచాక్షరము
రాజిల్లు నాత్మనిను గ
ద్వాదశజనుఁ బలుకఁగనము ❁ ధర్మమనుచుఁ బావనుఁడ. 235

వ. కావున సహాయగాన మహాసాధువిస్తారంబులగు రాజసతామసంబులు విసర్జించి యుత్తమసాత్త్విక జ్ఞానంబున నన్ను నారాధించిన నిన్ను మాహాత్మ్యమందలి ఐగద నాటిగుడు గుడి బ్రహ్మర్షిదేశంబు సేయించి యదిపాలన సమయము సంతోషంబులు మాన్పుటకు నపూర్వమాయా విలసితంబగు సంసారంబులగనుండి యిమాత్రవాక్యముయుగాళ్ల దీపింపం జేసి తానవసేవలు పట్టి ప్రజ్జ్వలితము నిర్మలతేజంబులు నాలంగించి యుచిత పదం బొసంగునట్టి యుపాధ్యాయము వోటరమలన నట్లు గావున నీవు నిరంతర మాహవిరాగ దూరముగ్గడ యాజ్ఞవల్క్య తిలకవారి పంకంబున మునుంగుచుం దేలుచుండు మహామసంఘంబుఁ జూచు గోపాలుని చందంబున, నిద్రాముద్రితు లైన వారలకెల్లను మంచు జాగరూకుని మాడ్కి, మదిరా

1. పా. అ. సంసారస్వర్గము. 2. ఆ. పా. ధర్మము. 3. పట్టి.

పానంబున మత్తిల్లి శిథిలీకృతాంగకములతో నింద్రియజ్ఞానంబు లేక నిద్రించు స్త్రీలనడుమ నింద్రియ భ్రంశంబు లేక పరిభ్రమించు శుద్ధాత్ముని కైవడి, మాయావిషయ భోగంబులం జిక్కి మ్రుక్కి పాపంబులం బొరలుచున్న మూఢుల నవలోకించుచు సమస్తవస్తు విస్తారంబునం దపంతర్బింబిత తేజోవిశేషుండ వగుచు సత్పురుషులం బ్రబోధించుచు భూలోకంబునం గొంత కాలంబు మహా భాగవతుండవై ప్రసిద్ధివహించి తుదినాయందు జెందగలవని ప్రసాదించి హరి యంతర్హితుండయ్యెఁ దద్వాక్య ప్రమాణంబున నా పుండరీకుండును బ్రహ్లాద నారద పరాశర ప్రముఖ మహాభాగవత శ్రేష్ఠులతో జగద్వర్ణనీయుండై యట్లనె కొండొక కాలంబు బుధపుంగవులకు హర్షోత్కర్షంబు గావించుచు హరి నారా ధించుచు నుభయకర్మ నిర్ముక్తుండై ధర్మకళత్రంబైన సావిత్రియుం దానును జ్వాలాసహిత ప్రదీపంబునుంబోలె సాలగ్రామ గర్భ బ్రహ్మ నిర్యాణ తేజస్స నాథుండయ్యె నిది జగద్విఖ్యాతంబు. 236

క. ఈపుండరీక చరితము
పాపపుసంసారతిమిర పటలంబడఁచుఁ
దీపింపఁజేయుబోధము
దీపము క్రియమాయ యింటఁ దిరిగెడు వేళన్. 237

వ. అని యివ్విధంబున మార్కండేయ మహామునీంద్రుండు ముని[1]బృందారకుల విస్మితులం గావించి విరించితో నిట్లనియె. 238

మ. జలజాతోద్భవ పుండరీకుఁడు విశేషజ్ఞానియైయుండియుం
బలుపాట్లంబడె విష్ణుమాయ నికఁ జెప్పన్వే[2]డి నిర్వ్యాజని
శ్చలితబ్రహ్మ విదుండొకండు నిలుపన్ శక్తుండె తన్మాయన్
వెలయం దత్కరుణాశ్రితుండు వలిగా విశ్వంభరామండలిన్. 239

క. నావుడుఁ దద్వచనముఁదన
భావంబునఁ దిరుగఁ దిరుగ భావించియుబో
ధావహితుఁడు గానేరక
యావిధిహరిమాయ ద్రిప్ప నపుడిట్లనియెన్. 240

మ. అకటా యేమిమునీంద్రబాలుఁడవొ మూఢాత్ముండవో వెఱ్ఱివో
సకలబ్రహ్మమునీంద్ర దైత్యదివిషత్సంఘంబు నిన్మెచ్చునే
యొకమర్త్యాధముఁ బుండరీకుఁదనమా యోపాయకృత్యంబులన్
వికలస్వాంతునిఁ జేసెనంచు గుఱిగా విష్ణుం బ్రశంసించినన్. 241

---

1. ఆ. పా. మునీంద్ర మహేంద్రాది బృందారకుల. 2. ప్పన్వేండి.

{ బ్రహ్మదేవుఁ డహంకరించి యీ విష్ణుమాయఁ దనపైఁ బన్నింపు మని మార్కండేయునితో వాదించుట. }

ని. కథలేల చెప్పెద
న్నిచుక్ మోసపుచ్చుటిది చిత్రంబే
న్నినమాయలు నాపైఁ
న్నింపుము నిర్వహింపఁబడిలుఁడవైనన్. 242

తనిచేఁగాకుండిన
తపమునఁగల్గు బల్మి నెరపుచునైనన్
ర్యాతిగ నను భ్రమియింపుము
హాతము నీకేమియిదియె చోద్యముగాదే. 243

హరిదనమాయ పన్నినను సంగతి వెట్టులఁ జేసినట్లయీ
పరలు మునీంద్రులుం బొగడఁ జోద్యముగా భ్రమియించియో మునీ
శ్వరయిఁక విష్ణుమాయ గెలువంతరమే యని నీవు మెచ్చఁగాఁ
రఁగెడుఁగాక బ్రహ్మమును పద్మభవాండము దానె యేలుచున్. 244

అని క్రోధించి. 245

నేనున్ బ్రహ్మనె హరిమా
యానాటకచక్ర విభ్రమాయత్తుఁడనై
మునిని గతి దిరుగుదునఁట
యీ నీచోక్తులను వింటి నేయెయ్యెడలన్. 246

ఈ సురసంఘము నీవును
గాసామర్థ్యంబు పద్మనాభునినిజమా
యాసామర్థ్యముఁ జూచెద
గాసన్నంబైన వేళ యది యట్లుండెన్. 247

ఇదిగో నేఁడు నేను చరాచర నిర్మాణ కర్మంబులు విసర్జించి లోకపరిపాలనంబులు పాలించి నిర్విఘ్న పరబ్రహ్మయోగాధీనమానసుండనై నిర్వాణ తత్త్వంబంగీకరించి యొక్కవిహిత పుణ్యస్థానంబునఁ దపంబు సల్పుచుండెద, నేఁడాసిపోయిన వెనుక సృష్టి చీకట్లుగాని లోకంబులకు దిక్కులేక జంతులోకంబు చీకాకుపడుచుండ నిర్వహింపఁజాలక వట్టి యింద్రజాలంబులు పన్నుగాని యాడుచు మిముబోంట్ల భ్రమియింపుచున్న విష్ణుండును నీవును, దేవముని సంఘంబులతోడవచ్చి జగత్పరిపాలనంబునకు నన్నుఁ బ్రార్థింపుచున్నప్పుడు నిన్ను మందలించెదఁగాక యిప్పుడు వృథా ప్రతిజ్ఞలాడనేల యని

1. ఆ. పా. నుండి యిదియు దీనిక్రింది కందము గ్రహింపబడినవి. ప్రా. పా. లో నివిలేవు.

దిగ్గనంగొలువువిచ్చి యా ప్రజాపతి యొక్కరుండును ఖేచర గమః
మందర పర్వతంబునకుం జనియె నంత.

సీ. బ్రహ్మపోయినఁదోఁడి । బ్రహ్మలు వోయిరి
సృష్టిక్రియాలీలఁ । జిక్కుపఱచి
వేదశాస్త్రాదిక । విద్యలెల్లను మ్రింగి
యాసరస్వతియత్త । నాశ్రయించె
బ్రహ్మరథంబు ని । ర్వ్యాపారమైననం
చెలువిచ్చి మానస । సరసికరిగె
బ్రహ్మతేజస్స్ఫూర్తి । బాసిన సత్యలో
కంబు పెంజీకటిఁ । గవిసియుండె

తే. పద్మసింహాసనాగ్రంబు । పాడువారె
దానసత్యతపోజ్ఞాన । ధర్మపరులు
బ్రహ్మపదవాసు లట భయ । భ్రాంతులైరి
తద్విధంబేమి చెప్పుదు । ధర్మతనయ.

సీ. ప్రభమాసెనర్క బిం । బంబునఁ జంద్రికల్
సడలెచంద్రునియందు । జాతవేదు
దాహకత్వముమానె । తారాగ్రహచ్ఛాయ
లెడలెనోషధుల యం । దింకెసత్వ
మబ్ధిఁదరంగంబు । లడఁగె నేఱులవేగ
ముడిగె వాయువులు వీ । యుటలుదక్కెఁ
గాలమార్గంబు వ । క్రతనొందె జపతపః
క్రతుకర్మ ధర్మసం । గతులు పొలిసె

తే. జననములు లేక జంతుసం । క్షయము గలిగె
దైత్యముని దేవతాకోటి । తల్లడిల్లె
బ్రహ్మతేజంబువాసిన । పద్మజాండ
మండలంబెల్ల చీకటి । ప్రమానుపడియె.

{ అటుతర్వాత మార్కండేయుఁడు విష్ణుమూర్తిని స్మరింప నాతఁడు ప్రత్యక్షమాట. }

క. ఆయజుఁడు పోవశూన్యం
బై యుండిన జగముఁజూచి । యచ్చెరుపడుచుం
బోయిరి సురాసురాదులు
నాయెడ గమివిచ్చి వెగడి । యన్యోగతులన్.

ఉ. అంతయు నామృకండుసుతుఁ డాత్మఁ గనుంగొని పద్మయోనిన
త్యంతవిమూఢుఁ గావఁగ చి§యవ్విధి లోకము లెల్ల మాయుచున్
జంతువినాశమై సృజన § చాలక కాలము విన్ననైన శ్రీ
కాంతు భయాపహారిఁ ద్రిజ§గత్పతి సంస్మరియించె భక్తితోన్. 252

ఇట్లు కన్నులు మూసికొని యంతర్ధ్యానంబున సంస్మరించిన నాక్షణంబ. 253

దినకరకోటి ప్రభతో
మునిముందటఁ దోఁచి పలికె § ముదమున మేఘ
ధ్వనిఁ గేవలుఁ డవ్విష్ణుఁడు
జననాయకయమృత ధార § జాఱెడుభంగిన్. 254

పరమమునీంద్ర యోభువన § పాత్రచరిత్ర మృకండుపుత్ర నీ
గురుపరమార్థబోధమున§కున్ మదిఁ గొల్పక బ్రహ్మదా నహం
కరణపరాయణత్వమునఁ § గానకనన్ను నధఃకరించి దు
ష్కరతరపీడ చేసెఁ ద్రిజ§గంబులకంచుఁ దలంక నేటికిన్. 255

అని నిజాభిప్రాయంబెఱుకపడం బలుకుచు ముందట బ్రహ్మ తేజోరూపంబున నున్నం గన్నులువిచ్చి మార్కండేయుండు. 256

అవ్యక్తుఁడైన విష్ణుని
నవ్యక్తధ్యానయోగ § సుందరమూర్తిన్
దివ్యజ్యోతిర్మండలు
నవ్యాహత శంఖచక్ర § హస్తునిఁ గనియెన్. 257

కనుఁగొని యశ్రుబిందువులు § గారఁగ నంజలి బంధ మొప్పఁగాఁ
దనువునఁ గంటకాంకుర వి§తానములీనఁగ భక్తిగద్గద
స్వనమున వేదవాక్యముల § సన్నుతిఁ జేసె మహాద్భుతోత్సవం
బునఁ దనుఁ దానెఱుంగక ప్ర§మోదసుధాంబుధి నోలలాడుచున్. 258

నారాయణ దేవకృపా
పారాయణ భక్తలోక § పాలన విద్యా
కైరవ చంద్రోదయ మా
యారమణీరమణ యక్ష § యానందనిధీ. 259

కేవలమగు నీతత్త్వము
భావింపఁగ నెంతవాఁడ § భవదీయకృపాం
భోవాహసుధాధారల
నీవిభవము గలిగెఁ గాక § యీశ్వర నాకున్. 260

—◆— మార్కండేయునికి విష్ణుదేవుండు దివ్యదృష్టి నివ్వఁగా సమస్తమును జక్కఁగాఁ గనఁబడుట. —◆—

వ. దేవా విధాత దుర్నీతిం జేసి భువనంబులకు నపాయంబు వాటిల్లె, ప్రాణిగణంబు సంక్షీణంబయ్యె, భయభ్రాంతులై సురాసుర వరేణ్యులు దిరుగుచున్నవారు వీరిం గమనించి లోకంబుల కభయదానంబు ప్రసాదింపవేయని ప్రార్థించిన నా పరమపురుషుం డిట్లనియె. మునీంద్రా! లోకంబులు మదీయ మాయా నిర్మాణంబులని కానక విధాత తనచేత సృష్టం[1]బులైనవని యహంకరించి దురభిమానంబున నిట్లు చేసినవాఁడుగాక లోకంబుల కతనిచేత నపాయం బెట్లు ప్రాపించు నతని దృష్టికట్లుండదోచె నంతియ చక్కం జూడుమని దివ్య దృష్టి ప్రసాదించిన చరాచర[2] ప్రమాదంబులు వీతంబులై చంద్రసూర్య పావక ప్రభాభిరామంబులయి జగంబులు గానవచ్చిన నచ్చెరువంది వందన సహస్రంబు లాచరించిన నతని మన్నించి వెండియు నిట్లనియె. 261

ఆ. అస్మదీయమాయ § యఖిలంబుననక తా
బ్రహ్మననుచు లోక § పతి నటంచు
యోగిననుచు నున్న § యుబ్బెల్ల నడఁగించి
పిదప లోకమునకు § ముద మొనర్తు. 262

వ. కొండొక గాలంబు చూచుచుండుమని తన యభిప్రాయం బెఱిఁగించి హరి యంతర్హితుండయ్యె నంత. 263

—◆— బ్రహ్మదేవుఁడు తపస్సు నారంభించుటకుఁ బోవుట. —◆—

సీ. రాజేంద్ర వినుమట్లు § రాజీవసంభవుఁ
డాగ్రహంబున మంచ § రాత్రియందు
నుగ్రతపంబు సేయుటకునై పోవంగ
నడుమ ననేక § విఘ్నములు దోఁచె
మదిమదినుండి § బ్రహ్మపదంబు వాయుట
గాదని మ్రోసె § నాకాశవాణి
హరిమాయఁ గడపరా § దని యొక్కఁ డెట్టున
దర్పించి పలికె § భూతవ్రజంబు

తే. తలఁపనట్లన యాఁగదా § తంద్రి దైవ
మనక యవమాన మొనరించు § నధమజాతి
కేటి విజ్ఞానసంపద § యేటి తపము
లేల సిద్ధింప నేర్చు § నభీష్టఫలము. 264

1. సృజితంబులై. 2. చరాచర ప్రమోదకలితంబులై, (?)

అతిరాజసతామసమతు
లతులానంద ప్రకాశకమగు యోగకళా
రతినిర్వహింపశక్తులై
సతతబ్రహ్మజ్ఞ శుద్ధసాత్త్వికులగతిన్.

కనుఁగొనియె నట్లుచని య
వ్వనరుహసంభవుఁడు మణిసువర్ణమయోద్య
ద్ఘనశృంగ సంగతస్వ
ర్వనితాసాహస్రసుందరము మందరముఁ.

కని యమ్మహానగంబధిరోహించి.

సరళాదిపాదపచ్ఛాయలఁజిన్ముద్ర
నురుతరధ్యానులై యున్నమునుల
సానుదేశంబుల సమధిక నిష్ఠతోఁ
బంచాగ్నితప్తులై పరగుమునులఁ
దలక్రిందుగాఁగ శాఖలయందు వ్రేలుచు
నత్యుగ్ర నియతిఁజెంపారుమునులఁ
గందరాగర్భంబులందుఁ జాములుప్రాక
దృఢయోగరూఢి వర్తించుమునుల
నిరశన వ్రతజపముల నెగడుమునులఁ
గేవల బ్రహ్మకళఁ బరికించుమునులఁ
గాంచె లక్షోపలక్షులఁ గమలభవుఁడు
ధరణినాయక యమ్మహీధరమునందు.

అనలగవీందు మండలసహస్రసముజ్జ్వల దీప్తులోలిఁ బ
ర్వినక్రియనమ్మహీధర వరేణ్యమునందుఁ దపంబొనర్చు నమ్మునుల

... ...

... ...

... ...

ఇట్టితపఃప్రభావులకు నిచ్చునభీష్టవరంబు లెట్టివో
గట్టిగ వీరికేను బొడకట్టి తదర్థము లిచ్చుటొప్పని
ప్పట్టుననంచు దివ్యరుచి పర్వఁగ డాసివిధాత యిట్లనున్.

మెచ్చితి మీతపములకే
నిచ్చెదఁ బ్రార్థింపుఁడెద్ది యేనియు ననినం
జెచ్చెర నతులై యమ్మును
లిచ్చిరి మారుత్తరంబు లెలనవ్వొలయన్.

ఆమునులకు బ్రహ్మకు సంవాదమగుట.

క. మాకోరిన వరమొసఁగఁగ
నీకు నశక్యంబు పొమ్ము నీరజభవ నీ
కేకాదు నీవు మొదలుగ
శ్రీకంఠాదులకు నైనఁ జింతింపఁదగన్. 272

వ. అది యెయ్యది యంటేని. 273

ఉ. దానము సత్యమున్దపము ధర్మము యజ్ఞము బ్రహ్మవాద వి
జ్ఞానము ధైర్యముంగలిగి సాత్వికులై పరమార్థవేదు లె
వ్వాని కృపావిశేషమున వర్థిలు చుందురు విమోహముక్తి నా
శ్రీనిధిమాయ గెల్చుటకుఁ జేయుటమాతపమబ్జసంభవా. 274

వ. తన్నిమిత్తంబునం జేసి తదధినాయకుండు విష్ణుండుగావున నద్దేవదేవునిం గూర్చి
తపంబు సేయుచున్నవారము నిన్నుఁ గోరికాము, సమర్థుండవైతివేని యధిదేవ
తవై మాతపః ఫలంబు స్వీకరించి యస్వరంబొసంగుము, నీకసాధ్యంబగునేని
నీవు పోయెడి త్రోవంబొమ్మనిన నవ్విరించి క్రోధించి. 275

సీ. సంయమీశ్వరులార సకలవేదాగమ
విద్యా రహస్యముల్ వెదకినారు
ప్రాజ్ఞులు మహితతపస్సిద్ధులిట్టి మీ
రజ్ఞులభంగిని ట్లాడఁదగునె
సచరాచరములైన జగములు గల్పించి
యఖిలంబునకుఁ గర్త నైన నన్ను
బ్రహ్మదేవునిఁగూర్చి ప్రార్థించునర్థమే
విష్ణుమాయాజయ వికటబుద్ధి

తే. మృత్యురాక్షస శత్రుదారిద్ర్యజయమె
విష్ణుమాయాజయంబవి వేకులార
బ్రహ్మశివవాసవాదిత్య పదనిరూఢి
యడుగకెట్లడిగితిరిట్టి యధమవరము. 276

క. దాఁకొనిమార్కండేయుఁడు
ప్రాకృతులను బోలె మిమ్ము భ్రమయించెనొకో
కాకాభేద్యము హరిమా
యాకల్పనమనుచు బ్రహ్మ యచ్యుతుఁడనుచున్. 277

వ. అట్లు కాఁబోలుంగాక లేకున్న మీకు నీవృథావిష్ణుమాయా భ్రాంతి పుట్టునే,
మిమ్ము బోధించినట్లు విరతింబుట్టించి దివ్యపదభ్రష్టులంగావించి యేకాకులం
జేసి యనేకులఁ జీకాకుపఱచె, నదియునుంగాక దేవముని సంఘంబులలో నేఁడ

ముఖంబున నాసృష్టియెల్లనుం దృణీకరించి సర్వంబును విష్ణుమాయగాఁ
క్షించి విష్ణుని పరబ్రహ్మంబుగా నూఁది, నన్నుం దిరస్కరించె, దానికినేఁ
ంచి శాపదగ్ధునిం జేయుందలంచి శాపదగ్ధునింజేయుట పౌరుషహానియని
స్కరించి యది విసర్జించి సర్వంబును విష్ణుమాయయను నతని యవివేకంబు
న్నిపిదపం జేయువలసినట్లు చేసెదనని లోకంబులు శూన్యంబులు గావిం
యేకాంతంబునం దపంబుసేయువాఁడనై వచ్చితి, మీఁటటి పనులమీఁకుం
నేల నాకంటె విష్ణుండు సమర్థుండయ్యెనేని మీవరంబులు వేడుకొమ్మని
కడందొలంగి శిఖరాగ్రంబునకుంబోయి ప్రజకీడ రూపంబున శిలాపట
ముభేదించి తద్రంధ్రంబునలోపలం జొచ్చి దశయోజన విస్తారంబుగా నొక
గా కల్పించి. 278

—బ్రహ్మతపమారంభించుట.—

పూర్వరూపంబు ✱ దాల్చినిజప్రాభ
వంబున నొక్కవశనంబుకొలను
ంచితిమిరవిశకల్పనార్థము బ్రహ్మ
తేజము దివిఁజుగా ✱ నోజనటించి
రస్తిరమం✱దార భూజము నీడ
విమల చంద్రోపల ✱ వేదిమీఁద
కజాసన బంధ ✱ బంధురుండ చలుఁడై
యంతర్ని రీక్షణం ✱ బాచరించి
హ్మ నిర్వాణ తేజంబు ✱ భావవీధి
నమొనరించు నిలుకడ ✱ దప్పియపుడు
కములు లోకగతియును ✱ లోక కృతియు
న్మరింపంగఁదొడఁగెనా ✱ జలజభవుఁడు. 279

కలిత ధ్యాననియతి బ్రహ్మంబుఁగాంచి
మలానంద రసనుధా ✱ శీకరముల
త్మఁదనుపంగ లేఁడాయె ✱ నబ్జసూతి
ట్లు సిద్ధించునే విష✱యాతురునకు. 280

తియెఱుంగక యోగా
ణంబున ధ్యానినైన ✱ జనునకు బ్రహ్మ
బుద్ధియేలతోఁచెడుఁ
రిహరి సంసారకృత్య ✱ ములె కాకమదిన్.   281

రమ బ్రహ్మముధ్యేయముమున్ ఫలమునన్ ✱ భావింపఁగా వైష్ణవ
రయోగ స్ఫురణంబ, యోగితతికే ✱ త్రోవన్ విచారించినన్

సరసీజాసనుఁ డల్లటింగియును దన్మాయాపరిభ్రాంతి నా
పరమాత్మవ్యతిరిక్త యోగమె మదిన్ భావించె నుర్వీశ్వరా. 282

వ. ఇవ్విధంబున ననన్యభేద్యంబగు మందరగిరి గర్భంబున నిశ్చలసమాధింగన్ను దెఱవక పదివేలుదివ్యవర్షంబులు తపంబుచేసె, నంతనొక్కనాఁడు సర్వాంతర్యామియగు విష్ణునిమాయా బలంబున. 283

సీ. స్వర్ణరంభాతరు స్తంభసంభృతము వి
ద్రుమఖండవలభి ప్రగోపితంబు
విలసితకుందకుట్మల మౌక్తిక శ్రేణి
కరవీరదళ విటంక వ్రజంబు
మాలతీ జాలక మార్గంబునవకేత
కచ్ఛదఫలకప్ర కల్పితంబు
కల్హారతోరణ కలితంబు మల్లికా
పుష్పవితాన సంపూజితంబు

తే. పద్మకోరక కనకకుంభస్ఫుటంబు
చూతలతికాచతుర్ద్వారశోభితంబు
బహుళబహువిధపరిమళ బంధురంబు
నగుచు నొకమేడసంభూత మయ్యెనచట. 284

క. చంద్రాధి దేవతయనం
జంద్రసమానాస్యహాస[1] చంద్రికతోడం
జంద్రకులేశ్వర వాణీ
చంద్రాననయయ్యెమాయ శౌరిమతమునన్. 285

ఉ. శ్రీమదహర్ముఖద్యుమణి చెల్వున నుజ్జ్వలరాగరేఖఁ జూ
డామణి మీఱఁదారలవడంబడఁజేయఁగఁజాలు తారహా
రామలదీప్తి పర్వఁగననంగ ధనుర్గుణ భృంగఝంక్రియో
ద్దామ సువర్ణనూపుర పద ద్వయితో సతియొప్పెఁ జూడఁగన్. 286

చ. కనకముఁ జెక్కుపుచ్చిన ప్రకారమునన్ గిరిగొన్న వన్నియుం
దనరునితంబ బింబమును దామర మొగ్గల యగ్గలంబుఁగా
దనుకుచ కుంభయుగ్మము, సుదగ్రసుధారస పల్లవోష్ఠముం
గనుఁగొన నొప్పునింతికి జగత్త్రయజైత్ర చరిత్రసంపదన్. 287

1. ప్రా. పా. నాస్య హాస్య చంద్రిక. 2. ప్రా. "నూపురవరద్వయి."

సీ. నెత్తమ్మిరేకుల ఽ నెఱిమించునడుగులఁ
గ్రొత్తలత్తుక నీరు ఽ గులుకుచుండఁ
గోమలరంభాభి ఽ రామంబులగు తొడల్
బిగియారునును జా[illegible]ఽనిగల నిగుడఁ
గలికి జక్కవసోయఽగము మీఱు కుచకుంభ
సౌభాగ్య గర్వంబు ఽ సంభ్రమింప
మరునారసంబుల ఽ మాడ్కి మిటారంపుఁ
గ్రొవ్వాడికొన గోళ్లు ఽ నివ్వటిల్ల
తే. నలరుఁగెమ్మోవి నమృతహాఽసంబు దొలఁక
వెడదకన్నుల మదరేఖ ఽ విస్తరిల్ల
మనసునిండిన నిండు జఽవ్వనముతోడ
మరులుగొలుపంగఁ దొడఁగె నఽమ్మాయయుమగువ. 288
సీ. కుచములమెత్తిన ఽ కుంకుమగంధంబు
నీరనురాగంబు ఽ నెలవు చెప్ప
నిటలభాగంబున ఽ నెలవంక కస్తూరి
కారేఖవలపు చీఽకట్లు గొలుపఁ
గొప్పునఁ దుఱిమిన ఽ గొజ్జంగి రేకుల
నెత్తావిపవనంబు ఽ నిర్వహింప
వలుదపిరుందుపైఁ ఽ జెలువారు వెలిపట్టు
వలువ వెన్నెలరేకు ఽ వన్నెఁ దాల్ప
తే. నాసికారత్న తాటంక ఽ నవ్యహార
చారుకంకణ కాంచిమంఽజీరరుచులు
మేలి తనులక్ష్మికొసఁగు నిఽవాళిగాఁగఁ
జెలువరతియోగ్య భూష[1]ణ ఽ శ్రీలఁదోఁచె. 289
మ. మదగర్వంబును యౌవనోదయము రఽమ్యత్వంబు మాధుర్యమున్
మృదులాలాప దరస్మితాంశుకలనాఽస్మేరాననాబ్జంబు పెం
పొదవన్ మన్మథరాజ్యలక్ష్మి క్రియ నేఽత్రోత్సాహ సంపత్కళా
సదనంబై విలసిల్లె నాకపట భాఽషాదేవి లీలాగతిన్. 290
ఉ. అంగనయంగదీప్తి యమృఽతాంశుమయూఖతరంగరేఖను
ప్పొంగుచుదీపమై యచటఁ ఽ బొల్పెసలారెడు బ్రహ్మతేజమున్
మ్రంగపడంగఁ జేసె నభిఽరామ గుణాంబికఁ జెప్పనేల య
య్యంగజ దివ్యతేజమున ఽ కడ్డమెయావెడ బ్రహ్మతేజమున్. 291

1. "లక్షణశ్రీల."

క. అమ్మాయ పొలతిఁ జూచిన
నమ్మాయానాటకుండు హరిదాసైనం
నెమ్మది ధైర్యము వదలఁడె
యిమ్మెఁజపలాత్ము బ్రహ్మ నేటికిఁ జెప్పన్. 292

తే. ఆవిలాసిని రసహావ భావలీల
మరుఁడు బహురూప ధారియై మానవేంద్ర
నిశితపుష్పాస్త్ర పూర్ణతూణీర సహితుఁ
డగుచుఁ గార్ముకగుణనాద మడరఁ జేసె. 293

క. వెన్నెలరేకు విధంబునఁ
జెన్నగు వెలిదమ్మి పరపుచే నలరుచు న
త్యున్నత డోలాతల్పం
బన్నలతుక దండరతుల యానలఁ జూపెన్. 294

క. ఉల్లము మదనసాగర
కల్లోలంబనఁగ డోలికాపర్యంకం
బల్లనగాడ్పునఁ దూఁగుచు
నల్లనాహంసి కాశ్రయంబై యొప్పెన్. 295

వ. ఇట్లు త్రిలోకవిజయ ధ్వజినియగు రతిరాజతేజంబునకు వన్నె పెట్టుచుఁ గన్నెలకు వెక్కసంబైన చందంబైన నమ్మాయాసరస్వతి సనత్కుమారికావరుని శాసనంబు శిరంబునందాల్చి వాసనావశంవద మదాళి జాలంబగుచు సురత సమరఖురళీ నివాసంబై యొప్పనప్పువ్వుమేడలోన మధ్యప్రదేశంబునఁ బుష్ప పీఠంబున సుఖాసీనయై పురోభాగంబున వాహన హంసంబును గెలంకున వజ్ర పంజరంబునఁ బ్రియకీర రమణియునుండ నియమించి, కుచకుంభంబునఁ బసిండి వీణమోపి జాలుపయ్యెదతోఁ గర్ణావతంసకల్హార సౌరభమధూళిబిందు సందోహంబునకుం బరిభ్రమించు చంచరీకాంగనలు పట్టు శ్రుతులంగీకరించిన కరాంచలంబులం దంత్రులుమీటుచు మధురగానంబున బ్రహ్మనాదంబుగూర్చి బ్రహ్మవశీకార కామరాజమంత్రకలిత శృంగారగీతంబులు పాడుచుండె నప్పుడు. 296

క. గోపాల వేషధరుఁడై
శ్రీపతి వేణుస్వనంబు చెలఁగించు క్రియన్
బ్రాపించె దన్మహా మా
యా పాటలగంధివీణికయయు నునుమ్రోఁతన్. 297

వ. వెండియుఁ దనకుండానే సంకల్పదశావిశేషంబున. 298

మాయాసరస్వతి వికారములఁ గనఁబఱచుట.

సీ. కన్నీరునించుఁ దాం – గలిరెప్పలల్లాడ
నొకమాటు ప్రియుఁడు రాకునికిఁ జేసి
కంపించు నొకమాటు – కాఁదిఁగా చెమరింప
భర్త కౌఁగిటఁ జేర్పఁ – బట్టెననుచు
నవ్వులఁ దేలు నాకొనన మొప్ప నొకమాటు
పతితోడ భావించు – భావరతికిఁ
బులకించు నొకమాటు – వలపుచన్నుల క్రేవ
లదరవల్లభులీల – నాత్మఁ గోరి
తే. యంగజుఁడు వెల్లి గొల్పంగ – నంగకముల
నెల్లకళజాలు ధైర్యంబు – వల్లటిల్ల
బ్రహ్మదేవునిపైఁ బ్రేమఁ – బొఱవిడిచి
వీణియును మీటిపాడుచు – విద్రుమోష్ఠి. 299

వ. ఇవ్విధంబున నపయావన మదోద్రేకంబున నుష్పాంగు మన్మథరసోల్లాసంబున నవ్విలాసిని యలవోకగా వీణవాయించుచు బ్రహ్మదేవునిం బ్రేరేపఁ దివురుచుండె నానమయంబున. 300

క. ఆరామపుష్పమాలా
శారీసుగంధ భరము – సన్న[1]ందమరు
త్ప్రేరితమై పైఁబర్విన
సారసభవు నింద్రియములు – సంచలియించెన్. 301

క. పై గాలి వారెసంతనె
యోగము చెడి మనసు గరఁగ – నొగి బ్రహ్మకుఁ గాం
తాగమకుచ పరిరంభా
భోగంబున నేమి చెప్పఁ – బురుషుల తలఁపుల్. 302

క. తనదీర్ఘయోగ భావన
కొనసాగక యింద్రియములఁ – గోరెడు మదిన
వ్వనజజుఁడు తాల్మి జాలక
తనువున మహామోహలహరి – దగులుకొనంగన్. 303

వ. కొంతతడవెద్దియుఁ దలంపనేరక యూరకుండి యీవివిక్త ప్రదేశంబునఁ జిత్తంబు మదనాయత్తంబయ్యె దీనికిఁ గతంబేమియనుచుఁ గన్నులు విచ్చి యచ్చట నచ్చ వెన్నెలచ్ఛాయం బ్రజ్వరిల్లుచు బ్రహ్మతేజంబున ధిక్కరించి యమృత ప్రవాహంబు చందంబున నయనానంద కందంబై ఉం[2]దడించు

1. సద్గంధ. 2. కందళించు.

నమ్మించు దీఁగెఁబోఁడి మైచాయంజూచి యిదియేటి దీప్తియొకో, తెలియ వలయుననుచు లేచి ముందట మన్మథపుష్పకంబునుం బోని పువ్వుమేడఁగనుం గొని వెఱఁగుపడుచు డాయంబోయి. 304

మ. శ్రవణోత్తంస వినీల నీరజ[1] గుణాశా సంభ్రమద్భృంగమం,
[2]ద్రవిరావశ్రుతి వీణెమీటుచు సుధాశ్రీధారామనోహారి గా
నవిశేషంబునఁ గంటకాంకురవితానస్వేదముల్ వైకొనన్
బువుగద్దెన్ విలసిల్లుచుండెఁ గలికి మై శ్రీ పుష్పాస్త్రు మేల్కొల్పుచున్. 305

బ్రహ్మదేవుఁడు మాయాసరస్వతినిఁజూచి యత్యంతమోహమును బొందుట.

క. గురుకుచములఁ బయ్యెదకొం
గరజాఱఁగ మేను మఱచి శ్రీ యనురాగముతోఁ
బరిపరివిధముల తను నా
దరమున నంకించి పాడుశ్రీతరుణిం జూచెన్. 306

క. కన్నులకు వెక్కసంబై
యన్నెలతకు మదన పరవశాకార విలా
సోన్నతి శిత ధృతి ధృతియును
మున్నీటికి మందరాద్రి శ్రీ మూర్తి వహించెన్. 307

వ. ఇవ్విధంబున నుల్లంబు పల్లవింపంజేయు నా పల్లవచరణ రమణీయత్వంబును, నారంభోరు యూరుచారు భావంబును, నాపులినజఘన జఘనఘనత్వంబును నానతనాభి నాభిసౌభాగ్యంబును, నాతనుమధ్య మధ్యా[3]నుమితత్వంబును, నాలతాంగి యంగలౌల్యంబును, నాగురుకుచకుంభ కుచకుంభగాంభీర్యంబును, [4]నాబిసహస్త హస్తప్రశస్తలావణ్యంబును, నాకంబుకంఠి కంఠసముత్కంఠిత విభ్రమంబును, నాచంద్రవదన వదనప్రసాదమాధుర్యంబును, నాబింబాధర యధరసుధారస ధారయు, నాసుదతి దంతపంక్తి సొబగు కాంతియు, నామృదు కపోల కపోలపాలికాలాలిత్యంబును, నాచంపకనాస నాసికానిశ్వాససౌరభ్యంబును, నాచకోరాక్షి తీక్ష్ణకటాక్షంబును, నాసుకర్ణ కర్ణవర్ణనీయ శ్రీకార రేఖయు, నాశీతాంశుఫాల ఫాలభాగ పరభాగంబును, నానీలకచ కచనిచయ చాకచక్యంబును, నాసుకుమారి సౌకుమార్యంబును, నాసుందరి సౌందర్యంబును, నాయువతి యౌవనవర్ధంబును, నావిలాసిని విలాససామగ్రియుఁ గౌతుకాశ్చర్య ధుర్యంబగు మనంబున నేకాగ్రదృష్టిఁ బుట్టించిన మో[5]హాతిశయంబున. 308

1. ఆ. పా. నీరద. 2. మందవిరావాకృతి. 3. ఆ. పా. తనుమధ్యమధ్యాన వద్యత్వంబును. 4. ఆ. పా. నాబిసరుహస్తసహస్త ప్రశస్తలావణ్యంబు. 5. ఆ. పా. వాంఛాతిశయ.

క. బాలా నీవెవ్వరు నీ
వేలాగున వచ్చియుంటి ¦ విచ్చట నీకీ
కేళీ గృహమెట్లాదవె, గు
ణాలంకృత చెప్పవే ప్రి¦యంబున నాకున్. 317

క. నీపేరుచెప్పి మధురా
లాపసుధాధార చేత ¦ లలన మనోభూ
చాపధ్వని నిర్ఘాతమ
హాపరితాపంబు మాన్పు¦మా కృపతోడన్. 318

వ. అని కామార్తుండై యధైర్యంబు దోపఁబలుక నిట్లనియె. 319

సీ. దేవ మహాత్మ నీదేవి నన్నెఱుఁగవే
సేవకురాలి వా¦ణీవధూటి
నట్లు మార్కండేయుఁ ¦ డాడినఁ గోపించి
యబ్జజాండంబు శూ¦న్యంబుచేసి
మీరు విచ్చేసిన ¦ మీతోడఁగూడి యీ
గుహకునే తెంచితిఁ ¦ గూర్మితోడ
బ్రహ్మవలోకన¦పరత నాపైదృష్టి
యునుపకుండితి గాక ¦ యుగ్రనిష్ఠ

తే. తావకాయల్లకార్తి సం¦తాపమంది
నాటనుండియు మిముఁగూర్చి ¦ నాసవిడిచి
చేయుచుండుదుఁ దపమిట్లు ¦ చిత్తభవుని
బారిపడలేక యీలీలఁ ¦ బరిభవించి. 320

క. దేవ మహాయోగివి నీ
కీవిధమున నార్తిఁబొంద ¦ నేటికి నేనీ
దేవిని స్వకీయఁగానే
కావింపుము చిత్తకాంతు ¦ కరుణాదృష్టిన్. 321

వ. అన నెవ్వరు నెఱుంగని యేకాంత స్థలంబగుటను నితరసామాన్య స్త్రీగాక స్వతంత్రకులపాలికయగుటకు సంతోషించి యంతరంగంబున నుప్పొంగు ననంగ సాగరకల్లోలంబుల మునింగి నిర్నిరోధంబున నయ్యంగనం గవుంగలించి మించుటూగుటుయ్యాల యెక్కించి పంచశరకేళి ప్రపంచంబు విస్తరించి వలసి నట్లు పెక్కువేలేండ్లు గ్రీడించె. 322

తే. ఊర్ధ్వరేతస్కుఁడై దృఢ ¦ యోగశక్తిఁ
బటుతపోజ్వాలఁగ్రాగు త¦పస్వియైన

చెదరుసతిఁగన్న వాణీశుఁ । జెప్పనేల
మనసు పండని సన్యాసి । మతమువాని. 323

సీ. అతిసూక్ష్మయోగ శా।స్త్రార్థంబు శోధించి
విజ్ఞానసంపద । విస్తరించి
కడుఁ బ్రపంచము మిథ్య । గాఁగ సిద్ధాంతించి
ద్వంద్వమోహంబుల । తెగులువిడిచి
యేకాంతియై యింద్రి।యేచ్ఛఁబోవక యుంట
దృఢముగాఁ జిత్త మా।త్మీకరించి
తనువులఁ బులకలు । జనియింప నిర్మల
బ్రహ్మతేజోధ్యాన । పరతనొంది

తే. యక్షయానంద రససుధ।నాని యాని
తానె చిద్రూపమైయుండు । తపముతపము
గాక తనకేల సిద్ధించుఁ । గమలజునకు
భూమి భ్రమియింపఁ బోయిన । బోటితపము. 324

సీ. అర్థార్థములమీఁద । నరుచిపుట్టినదాఁక
సంసారమొకపాటి । జరుపవలయు
నరుచిపుట్టిన పరుం।డగుచు నాసంసార
విషయభోగముదిగ । విడువ వలయు
విడిచిమనంబు ని।ల్కడఁజెందు నందాఁక
నుచితసజ్జనగోష్ఠి । నుండవలయు
మనసు నిల్చినదాని । మఱచి బ్రహ్మముఁగన్న
దాఁకతపంబులఁ । దలపవలయు

తే. బ్రహ్మమీక్షించి తపముల । భారమెడలి
యవ్యయానందలహరి నిం।పారవలయుఁ
గాక తమకించి పట్టియా।గ్రహముపూని
సేయుతామస తపమెందు । సిద్ధిఁబొందు. 325

వ. అని యోగనిరూఢి యెఱింగించి గోవిందశర్మ ధర్మనందనునకు నటమీఁది కథ యిట్లనియె. 326

తే. తనవి చాలక దినదినో।త్సాహరతికి
మనసుగొలుపుచు మన్మథో।న్మాద వికృతి
మఱచెఁ దనబ్రహ్మయోగ స।మాధి బ్రహ్మ
మన్మథ బ్రహ్మయోగ స।మాధిఁబొంది. 327

సీ. అంతకంతకు లతాం । తాస్త్రరసాంభోధి
నోలలాడుచుఁ దృప్తి । నొందలేక
బహువిధ రతులలోఁ । బడి చిక్కి నుగ్గుఁ...
దష్టాధరుండు ని । ర్దళితనఖుఁడు
గాఢపరీరంభ । గంభీరకుచకుంభ
ఘర్మాంబు కలితవ । క్షస్స్థలుండు
నగుచుమన్మథ ముద్ర । లవయవంబులకు నా
భరణంబు లై యుండఁ । గరము మెఱసి
తే. ఘనతపోధ్యాన సంధ్యాది । కములు విధులు[1]
తనకు రతితంత్రములె కాఁగఁ । దలఁపునిలిపి
వేదవిద్యా రహస్య వి । వేకమెల్ల
దగ్ధమైపోవఁ బ్రాల్మాలి । తమ్మిచూలి. 328
ఆ. లోలుఁడగుచు నిట్లు । నాళీకజాతుండు
నిముసమైనఁ బాసి । నిలువకెనయు
గాఢరతులకోర్వఁ । గాఁజాలకా మాయ
లలననూరు రూపములు ధరించె. 329

మాయాసరస్వతి శతరూపములు ధరించి బ్రహ్మనుమిక్కిలి మోహింపఁ జేయుట.

సీ. తారహారంబులు । ధరియించి వెలిపట్టు
వలువతో నొకమూర్తి । వన్నె మెఱసె
నలిననాగ విభూష । ణములు ధరించి చెం
గావితో నొకమూర్తి । చేవఁ జూపె
నవరత్నభూషణో । న్నతిఁ జెంది చిత్రాంబ
రంబుతో నొకమూర్తి । రంగుమీఱె
విరులసొమ్ములును దా । మరనూలిచీరయుఁ
గై చేసి యొకమూర్తి । కరము దనరె.
తే. మృగమదశ్రీల నొకమూర్తి । మేళగించె
కుంకుమాదృతి నొకమూర్తి । కొమరుమిగిలె
మఱియు వేఱ్వేఱు విధముల । మండనముల
నలరె మాయాసరస్వతి । నలువయెదుట. 330
క. ఇందుముఖి నూరురూపులఁ
జెందిమనో జాతకళలఁ । జెలఁగినఁ గడునా

---

1. విధుఁడు.

నందించి బ్రహ్మప్రీతిం
బొందిశతానందుఁడనగఁ బొగడొందె నృపా. 331

వ. అట్లు శతరూప విలాసంబులఁ గరంగించిన యమ్మించు దీఁగెబోఁడియందు శతానందుండు ననేక సంవత్సరంబులు సురత సౌఖ్యంబను భవించె. అంత నా రూపంబులన్నియు నుపసంహరించి యెప్పటి రూపంబునెయ్యంబు చూపుచున్న గారవించి యొక్కనాఁడు సుఖపారవశ్యంబునఁ బట్టంబోయినఁ బట్టుబడక కొలంకుల నొదిగియుఁ బొదరిండ్లు దూరియు నోలంబులడాగియు నెలయించుచు గుహ వెడలి తదీయద్వారంబున నిర్గమింప విరహభారంబున కోర్వక వెనువెంట వెలికివచ్చిన నచ్చట నగ్రభాగంబున నటమున్న యదృచ్ఛాగతుండైన యమ్మునిశ్రేష్ఠుఁడు మునులతోఁ బ్రత్యుత్థానంబు చేసెనప్పుడు. 332

క. వెనువెంట బ్రహ్మ దగులఁగ
వనజాసను తగులుపడక వచ్చి తదగ్రం
బున మెఱుఁగు దీఁగె వ్రాలెం
జననాథ యదృశ్యమయ్యె సభ్యులు చూడన్. 333

చ. పొలఁతి యదృశ్యభావమును బొందిన తాపసవర్యు లద్భుతా
కలిత మనస్కులై దిశలు గన్గొని యొండొరుఁ జూచి ముందటన్
వలపుల సోలుచున్ మరుని పాలిక తూపులగండ్లతోడ నా
విలమతినున్న పద్మజు వివేకవిహీనునిఁ జూచిరందఱున్. 334

క. ఆదిగులుపాటు కంపము
నాదైన్యము నావిలత్వ నాకారము నా
ఖేదము లజ్జయు నజుదుః
ఖోదధి కల్లోలదోల నూఁచె నరేంద్రా! 335

వ. అంత నంతయు విష్ణుమాయా వికారంబుగా నెఱింగి హరిందలంచి మోహనిద్రాముద్రితుండగు చతుర్మ్ముఖునిఁ బ్రబోధింపసమయంబగుటకు సంతోషించి బ్రహ్మవాదియగు మార్కండేయుండు మునిసంఘంబుతోఁ జేరంబోయి నమస్కరించి యవ్విరించి కిట్లనియె. 336

సీ. దేవ మహాత్మనీ దివ్యావతారంబు
ప్రణుతింపఁ ద్రైలోక్య పావనంబు
సృష్టికిఁ గర్తవు సేవ్యుండవఖిలవే
దాగమవిద్యార హస్యవేది

వరయ నీవిట్టిమ హానుభావుఁడ వజ్ఞు
నట్ల చింతాక్రాంతి నలఁగఁదగునె
యమరసంయమికోటి కారాధ్యుఁడగు విష్ణు
నాజ్ఞపూనుటకు నీ కనుచితంబె

తే. నలఁగితివి పెక్కు విధముల నాన విడిచి
తెలియు మిఁకనైన హరిమాయ తేఁట పడఁగ
నదిసరస్వతిగాదు మా యావధూటి
దానికిఁ బరితపింపకు మానసమున. 337

క. విడువు మహంకారము మదిఁ
బొడమింపుము బోధ సకల భువనస్తుతమై
యడరెడు సాత్త్వికగుణమున
నడుపుము హరిఁదలఁపు మనమునను సేవ్యునిఁగన్. 338

మ. విలసద్బోధపథంబు సాత్త్వికగుణావేశంబు తద్వృత్తిఁ బు
ణ్యులవర్తుల్ చరియించుచో నితర సౌఖ్య శ్రీలు చేకొంద్రు, దు
ర్మలినాహంకృతి నిర్మథించి వినుమార్యస్తుత్య సత్యంబహం
యులు తత్సాత్త్వికవర్యులల్లుగ శుభం యుల్గారుసూ చూడఁగన్. 339

సీ. హరిమాయ జగములు హరిమాయ యాకాశ
మరుదగ్నిసలిల భూమండలములు
హరిమాయ బ్రహ్మలు హరిమాయ యింద్రాది
సురకిన్నరోరగా సురగణంబు
హరిమాయ సూర్యుండు హరిమాయ చంద్రతా
రాగ్రహాతపతిమి రవ్యవస్థ
హరిమాయ గుణములు హరిమాయ పంచేంద్రి
యస్మరవికృతి కామాదికంబు

తే. ప్రాభవోత్సాహ వీర్య శౌర్యములు జయము
భయము రక్షయు హాని లాభములు కృపయుఁ
గర్మతంత్రంబు హరిమాయ నిర్మలాత్మ
సత్యసాత్త్విక విజ్ఞాన సరణిఁజూడు. 340

సీ. బ్రహ్మంబు హరిగాఁగ భావింపు బ్రహ్మాండ
భాండంబు హరిగాఁగ మతియొనర్పు
సత్యుండు నిత్యుండు శాంతుండు వైద్యుండు
చింత్యుండు హరిగాఁగఁ జిత్తగింపు

ముద్భవస్థితివిల । యోత్పాదన క్రియా
నిర్ణేత హరిఁగా । నిశ్చయింపు
వేద వేదాంతాది । విద్యార్థ తత్త్వంబు
హరినిరంజనునిగా । ననుమతింపు

తే. విమల విజ్ఞాన దీపంబు । వెలుఁగఁజేసి
మూఢతాహంక్రియా క్రోధ । ముద్రవిడిచి
యాత్మనాయకు నవ్విభు । నాశ్రయింపు
శాశ్వతైశ్వర్య సౌఖ్యంబు । సంగ్రహింపు. 341

వ. అని సమబుద్ధియగు నవ్వృద్ధముని యుపదేశించిన సత్యవాక్యంబులఁ బ్రబోధి
తుండై పితామహుండు విజ్ఞాన సుధాధౌత దురహంకార పంకకళంకంబై
విమలంబైన హృదయంబున భక్తినిల్పుకొని యశ్రుధారా పూరంబులు
దొరఁగు నయనంబుల దైన్యంబుదోఁప నూర్ధ్వబాహుండై ముకుళితహస్తం
బులతోఁ గరుణాసాగరుండగుహరి నుద్దేశించి. 342

{ బ్రహ్మకు జ్ఞానోదయమై విష్ణుమూర్తిని స్తోత్రముచేసి యపరాధ క్షమ చేయుమని వేఁడుట. }

ఆ. ఓ యనాథనాథ । యో కరుణోదధి
యో భయాపహారి । యో మహాత్మ
యో జగత్త్రయేశ । యోసురాసుర పూజ్య
కలుషబుద్ధినైతిఁ । గావవయ్య. 343

ఉ. నన్నపరాధిఁ గావుము వి । నమ్రుఁడ దీనుఁడ నీచకర్ముఁడన్
సన్నపుబుద్ధి వాఁడఁగలు । షక్రియుఁడన్ శరణాగతావనా
భ్యున్నతమైన నీబిరుదు । భూవినుతంబు మదీయదుష్కృతం
బెన్నకు దివ్యచిత్తమున । నెగ్గులుపెట్టునె తండ్రి పుత్రుపై. 344

ఉ. నీ మహనీయమాయను గ । ణింపఁగ నెంతటి వాఁడనేను మా
యామయదుర్వికారుఁడ న । హంయుఁడ సంయమిభావితాత్మ ది
వ్యామరసేవ్యతావక శు । భాకృతిఁ జూపి కృతార్థుఁజేయవే
స్వామి సహస్రకోటి శిఖి । చంద్ర దివాకరతేజ సత్కృపన్. 345

సీ. సంతాపముడుపవే । జలజాయతేక్షణ
కృపఁజూడవే జగ । ద్వినుత కీర్తి
దీనతమాన్పవే । త్రిభువనాధీశ్వర
యభయ మీవే దేవ । తాగ్రగణ్య

నిర్వేదముడుపవే నిర్నిరోధానంద
　　యండగావే సముద్దండశౌర్య
వికలతవారింపవే భక్తవత్సల
　　సన్నిధిగావె ప్రసన్నహృదయ

తే. దివ్యరూపంబు చూపవే దేవదేవ
యాశ్వసింపవె సంరక్షితాశ్రితౌఘ
గారవింపవె సుజన మందార భూజ
యాత్మనాయక నామొర యాలకించి 346

బ్రహ్మాదులకు విష్ణుమూర్తి విరాడ్రూపము కనుపఱచుట.

క. పరమవిరాడ్రూపంబున
హరి సాక్షాత్కారమొందె నాదిత్య సహ
స్రరుచిఁ వెలుఁగుచు బ్రహ్మకు
వరదుండై మోహతమము వారింపంగన్. 347

వ. ఇట్లు పరమపురుషుండగు విష్ణుండు బాలసూర్య ప్రభాపటలచటుల పద్మరాగ మణి మకుట విటంక విలంబమాన పారిజాత ప్రసూన సౌరభ సౌభాగ్యంబు విస్తరించు మస్తక సహస్రంబును, శరచ్చంద్ర చంద్రికా సాంద్ర ప్రభాఖండ పుండరీకదళంబుల వెదచల్లు విలోచన సహస్రంబును, మంత్రకళాధిదైవత మధుకర నికర సంకలిత ఛందోబృందమంజీర మంజరీ రంజితంబైన చరణార విందసహస్రంబును, శంఖ చక్ర కౌమోదకీ శార్ఙ్గనందక ప్రముఖ దివ్యాయుధమయూఖరేఖా సమాశ్రయంబైన దీర్ఘబాహా సహస్రంబును, శోభిల్లఁ గనకమణిఖచిత మకరకుండల హారకేయూర కంకణముద్రికా కాంచీలతాది దివ్యాభరణ భూషితుండును, వక్షస్థ్సలస్థిత వైజయంతీ స్రగావరణా మధ్య ప్రభాసిత కౌస్తుభపదక ప్రేంఖోళిత లీలాభినందితేందిరాసుందరీ మందస్మిత ద్యోతమానగండస్థలీ ముకురబింబిత ముఖమండలుండును దివ్య పీతాంబర ధరుండును, దివ్య గంధానులేప మనోహరుండును, దివ్యసౌందర్య ధుర్యుండునునై చరణాంగుష్ఠ నిష్ఠ్యూతసురసరిత్పూరంబుల నఖకిరణ కదంబ కాదంబంబుల నోలలాడించుచు, దివ్యమాణిక్య శృంగసంగతంబై మూర్తివంతంబై తోఁచిన మహామేరువు చందంబున నపరిమితతేజోరాశియై శృంగార వీర కరుణాద్భుత రసస్వరూపంబగు రూపంబునం బ్రదీపించుచు నిత్యముక్తులైన సనక సనందన సనత్కుమార వామదేవ నారదాది బ్రహ్మయోగీంద్రులు చామరచ్ఛత్రధ్వజాది సేవావిధానంబుల నుభయపక్షంబులం గింకరులై సేవింప నాభివలన నంతరిక్షంబును, ప్రాణంబులవలన పవనంబును, ముఖంబు

[illegible]న బ్రహ్మ[illegible]ంబులును, [illegible]ంబులవలన నదనదీ సముద్రంబులును, పాదం
[illegible]లవలన భూమియును, [illegible]లవలన సూర్యుండును, మనస్సువలనఁ జంద్రుం
డును, శ్రోత్రంబులవలన దిశలును నిర్మించి, బ్రహ్మనాదంబున నోంకారంబును,
[illegible]భాష[illegible]ంబులు [illegible]ంబులును, శరీర నాసికారంధ్ర రోమకూపంబులవలన
[illegible] విద్యాధర[illegible] గణంబులును,
[illegible] జంతు[illegible]ంబును సృష్టించుచేయును, నవాఙ్మానసగోచర
[illegible] మార్కండేయాది
[illegible] ప్రార్థించు నప్పారిందికిని దివ్యదృష్టి ప్రసా
[illegible] 348

[illegible]
[illegible]
[illegible]
[illegible] 349

[illegible]
[illegible]
[illegible]
[illegible] బుద్ధిన్. 350

[illegible]
[illegible]
[illegible]
[illegible] 351

[illegible]
[illegible]
[illegible]
[illegible] 352

[illegible] సాష్టాంగ [illegible] ప్రణామశతంబులు సమర్పించి తప్పక పద్మసంభవుండు
[illegible] బ్రహ్మలను సురాసురాదిజంతు సంతానం
[illegible]ను బుట్టించుచుఁ, [illegible] విరియింపుచుండెఁ దేజోరాశి
[illegible]యున్న [illegible] పులకించి దృగంచలంబుల వెడలున
[illegible] నోంకారపురస్స
[illegible] నారాయణోపనిషత్తును జదివి వేదశాస్త్ర పురా
ణేతిహాస [illegible]ంబున నిట్లని స్తుతియించె. 353

సీ. జయపరబ్రహ్మ శాశ్వత నిరంజననిర్వి
కల్పనిత్యానంద కవివరేణ్య
జయ త్రిగుణాతీత సత్యస్వరూప ని
ర్మలశాంత పుష్కలారాధ్య చరిత
జయమహాయోగీంద్ర జయసాంద్ర కారుణ్య
జయయగణ్యాకార జయయనంత
... ...
... ...
తే. ... ...
... ...
... ...
... ... 354

సీ. వేదాఘములు నీవ వేదోపనిష దర్థ
రాద్ధాంత తత్వసారంబు నీవ
ధ్యానంబు నీవ ధ్యేయస్వరూపము నీవ
తత్ఫలారూఢ మోదంబు నీవ
ప్రకటిత బహుతర బ్రహ్మాండ నిర్మాణ
కుశలుండ వీవ తద్గురుఁడ వీవ
జననరక్షాలయాచరణ దక్షుఁడ వీవ
జీవాత్మ పరమాత్మ భావమీవ
తే. పూజ్యపూజక పూజా విభూతినీవ
పంచతత్వాశ్రయము నీవ పరమపురుష
వర్తివీవ చిదానంద మూర్తివీవ
త్రిభువనోదార చారిత్ర శ్రీకళత్ర. 355

సీ. బ్రహ్మాండ కోటులు ప్రభవించు నీమహా
మాయఁదద్బ్రహ్మాండ మండలముల
కధిపతులైన బ్రహ్మలనేకు లఖిల చ
రాచర విధసృష్టి యాచరించు
వారు తత్సదృశులుదార తేజులు బ్రహ్మ
మను మహేంద్రాదులు మఱియుఁ గలరు
పరికింప లోకాధిపత్యమాత్రము బ్రహ్మ
గాని సామర్థ్యంబు కలిమినంత

తే. కంటి యోగీంద్ర దివ్యసంఘంబు గలదు
తలఁప నిటువంటి దగుసృష్టి నీ కలనలోన
నాకఁడ రాజస దురహంక్రియోద్ధతుండ
నీశనీతత్త్వ మెఱుఁగ నే నెంతవాఁడ. 356

క. నీపాద సేవకులలో
నేపారఁగ నొకనిగాఁగ నెఱపుము కరుణా
రూపమున బ్రహ్మపదవీ
వ్యాపారము చాలునాకు నఖిలాధిపతీ. 357

చ. ఘనుఁడు మృకండు పుత్త్రుఁడు జగద్వినుతుం డతఁ డేమి చెప్పఁ జె
ప్పిన హితభాషణంబులవి బేలతనంబునఁ జేయనైతి నాఁ
డనుమతిఁ జేసి మత్సర మహార్ణవ మగ్నుఁడనై చలంబునన్
జనక తదీయ దోషము మనంబునఁ బెట్టక ప్రోవవే దయన్. 358

క. నీతత్త్వ నిశ్చయస్థితి
నాతరమె యొనర్ప లోకనాయక విద్యో
పేతులు యోగీంద్ర వరులు
నాతురమానసులుగాఁగ నవ్యయపురుషా. 359

వ. అని విన్నవించిన విరించి ననుగ్రహించి క్రమ్మర బ్రహ్మాధిపత్యంబును విజ్ఞానో
దయంబును గరుణించి చతుర్దశ భువనంబులకుం బ్రమదంబొనర్చి సకల
సురాసురార్చితుండై మార్కండేయుని వీడుకొల్పి తనుగూర్చి మాయా
జయంబునకై తపంబు సేయు నమ్మందరగిరివాసులగు మునీంద్రులకు దివ్య
సాయుజ్యంబు ప్రసాదించి యంతర్హితుండయ్యె నప్పుడు. 360

బ్రహ్మ కథాప్రకారంబు బ్రహ్మాధిపత్యంబు సేయుట.

తే. బ్రహ్మతేజంబు తోఁదొంటి పగిది బ్రహ్మ
బ్రహ్మసింహాసనాగ్ర విభాసియగుచు
భువనములు నడ్పుచుండె విభూతి మెఱసి
బ్రహ్మముని దేవదానవ ప్రతతి గొలువ. 361

ఈ కథయొక్క ఫలస్తుతి.

క. బ్రహ్మస్వరూపమగు హరి
బ్రహ్మకుఁ దన కేళిచూపి పరగినపరమ
బ్రహ్మోపదేశ చరితము
బ్రహ్మానందము నొసంగుఁ బార్థివచంద్రా. 362

వ. అని గోవిందశర్మ ధర్మనందనునకుం జెప్పెననిన విని పరీక్షిత్తట మీఁదటి కథాప్రసంగం బెట్లుండెనని శుకబ్రహ్మ నడుగుటయును. 363

శా. గంగా సంగపదాంబుజ ద్వయయశో గంగాతరంగావళీ
రంగత్పద్మ భవాండకుండలికులేంద్ర ప్రౌఢ పర్యంక సా
రంగాంకా భరణాద్భుత ప్రకృతకర్మ స్ఫారసంసార ఘో
రాంగారార్త సుధాపయోధర జగద్వ్యాకీర్ణ పుణ్యోదయా. 364

క. శుకసనక సనందన శౌ
నక భీష్మవ్యాసవిదుర నారద పవమా
నకుమార ప్రహ్లాద బ
లికిరీటి వసిష్ఠముఖ ఫలిత సురభూజా. 365

తే. చతుర్వేదవేద్యా చతుర్వక్త్ర చోద్యా
చతుష్ముక్తి దాతా సతీయుక్తవత్సా
సతీవామపతూ సతీమాతృపాదా
... ... 366

ఇది శ్రీ మదనగోపాల చరణకమల సేవాధురీణ సత్కళాపారీణకృష్ణ
భట్టారకపౌత్ర చింతలపూడికామయప్రభుపుత్ర సుకవి
వర్యరాధామాధవయల్లనార్య ప్రణీతంబైన
విష్ణుమాయానాటకంబునందు
తృతీయాశ్వాసము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ ర స్తు.

విష్ణుమాయానాటకము.

ఆశ్వాసము. ౪.

క. శ్రీరాధా మదవద్వ
క్షోరుహామకరీ కలాపశోభనముద్రా
ప్రారంభ జృంభి[1]సునిశిత
ధారానఖజాల నవమదన గోపాలా. 1

తే. అవధరింపుము దేవ సంయమివరుండు
సకల వేదాంత విద్యా విశారదుండు
శుకమహాయోగి పలికె నుత్సుకతమరియు
నింపుగా నాపరీక్షిన్నరేంద్రుతోడ. 2

వ. ఇవ్విధంబున శతానందుని కథ చెప్పి గోవిందశర్మ ధర్మనందనునకు విష్ణుమాయవలన శివుండు మోసపోయిన తెఱంగు విశదంబుగా నెఱిఁగింప సమకట్టి.

మ. విను విశ్వక్షితిపాల మౌళివలభీ విస్ఫారరత్న ప్రభా
కనదుద్దామ పదారవింద త్రిజగత్కల్యాణచారిత్ర పాం
డు నరేంద్రోత్తమపుత్ర యీమునిగరిష్ఠుల్ నీవునుంగూడి యెం
దునకుం జిత్తముఁ బోవనీక హరియందున్నిల్పి సంప్రీతితోఁ. 4

వ. అని కొలువు సావధానంబు గావించి. 5

సముద్ర మథనప్రశంస.

సీ. ఆదికాలమున మాయావక్రియగు చక్రి
యనుమతి నమృతార్థ మమరగణము
నమరారిగణము దుగ్ధాంభోధి మందర
మంథానదండ సమగ్రశక్తి
నహిరాజ దామకంబడరించి మథియింపఁ
బుట్టె నుగ్రానలస్ఫూర్తిఁ దొలుతఁ
గాలకూటము దానిగతి కోర్వఁగాలేక
దేవదానవులార్తిఁ దిరుగుపడఁగ

1. ఆ. పా. జృంభ.

తే. హరికిఁ బ్రియముగ వారికి । నభయమిచ్చి
యావిషజ్వాల ఘాలాత్ముఁ దా హరించి
కాలకూటాశనుండనా । ఖ్యాతివడసి
తారగిరి కూటమున కేగె । ధర్మతనయ. 6

సీ. కల్పపాదప పింఛికము నప్సరస్త్రీలు
కామధేనువును జింతామణియును
నుచ్చైశ్శ్రవంబు మదోత్కటంబగు చతు
ర్దంతియు జనియించెఁ । దరువఁ దరువ
నవి యింద్రయోగ్యంబు । లయ్యె వెండియు లక్ష్మి
యును దులసియు జనించిన విరించి
జనకుండు విష్ణుండు । సంప్రీతిఁ గైకొనెఁ
గ్రమ్మఱ నమృతకుంభమ్ముతోడ

తే. సకలలోకైక రతుఁడౌ విశాలబుద్ధి
యంత ధన్వంతరియు నుదయంబునొందె
మహితమందర మంథానమథ్యమాన
మానితాంభోనిధానంబు । మధ్యవీథి. 7

క. కుముదముద జృంభితంబగు
హిమకర బింబంబుపోలె । హృదయోత్సవమై
విమలస్ఫటిక ఘటంబున
నమృతము పరిపూర్ణరుచుల । నమరెన్ జూడన్. 8

ఉ. అయ్యమృతంబుచూచి యమరాసుర సంఘములబ్ధిఁ ద్రచ్చుటన్
సయ్యనమానిరంత బలి । శాసనమూఁది సురారులుద్ధతిన్
గొయ్యతనంబుతో నమృత । కుంభముఁ గ్రక్కున నాక్రమించి మూ
కయ్యిరివేతె యొక్కయెడ । నందఱుఁ బాలిడ కోహటింపు[1]చున్. 9

క. వెలవెలఁ బాఱిరి వేల్పులు
తలచెదరి సుధాఘటంబు । దైత్యులు గొనినన్
బలవంతులు గొనునర్థము
బలహీనులు దిరుగ[2]ఁ గొనుట । భావ్యముగాదే. 10

క. పాలిక యమృతకలశం
బాలీల సురారికోటి । హరియించినదే
వాలి యుపాయవిహీనత
నాలంబొనరింపసేన । నడరించుటయున్. 11

1. అ. పా. "పగాన్." 2. అ. పా. మగుడ.

భూత భావిభవత్కాలకముల విశేష
గతులు దెలిసిన యమ్మహా । కార్యవేది
శౌరి యిదివేళగాదని । సంజ్ఞఁ జేసి
జంభమర్దన సైన్యసం।రంభ ముడిపె 12

హరిహయుఁ డబ్జలోచనుని । యాజ్ఞ బలంబుల గుస్తరించి సం
గరమెడలించి తియ్యమెసఁ।గ న్నయవాక్యవిశేష చాతురీ
గరిమను బాలు పెట్టుఁడు స।గంబమృతంబని చేరి పల్కుచున్
వెరవున రాక్షసేశ్వరుల । వేడుచునుండఁగ నంతనవ్వలన్. 13

విష్ణువు మోహినీకాంత యగుట

త్రిజగన్మోహన మూర్తియైన హరినా।రీ రత్నరూపంబునన్
గజయానంబున నందియల్మొరయ వీ।క్షాపుండరీక చ్ఛద
వ్రజముల్ సల్లుచు మందహాసమెసఁగ । న్వక్షోజముక్తావళీ
భజనన్ వేచను దెంచెఁ గామకలనా । పాథోధికల్లో[1]లయై. 14

అలసయానంబుతో వచ్చి । యమరదైత్య
బలము నడుమ విలాసంబు । పరిఢవింప
మోహమాయాంధకారంబు । ముంచుకొనఁగ
నిలిచె శృంగారమూర్తి నా । నీలవేణి. 15

వెండియు దుగ్ధసాగరము । వెల్వడివచ్చెనొ లక్ష్మినామరు
న్మండలము న్మరుద్విమత । మండలముల్ మదనార్తిఁ బొంది యొం
డొండ సమాకులంబగుచు । నుల్లసిలన్ దరహాస చంద్రికా
మండిత దృక్సుధాలహరి । మానిని ముంచె సమస్తలోకముల్. 16

తరళత్వంబు విలోచనంబులకుఁ జే।తఃపంకజ శ్రేణికా
తురభావంబు నిదాఘమంగములకున్ । దోడ్తోన పాటిల్లఁగా
సరసీజానన పుష్పసాయక సహా।స్ర శ్రీకళశృంగార సా
గరమూర్తిం జనుదెంచినిల్చిన దివౌ।కః పూర్వదేవాళికిన్. 17

తరుణారుణాంఘ్రి పద్మద్వయీ లాక్షాప్ర
భాస్ఫూర్తులింద్ర గోపములుగాఁగ
నవరత్న ఖచితమం[2]డన బహుచ్ఛాయా క
దంబంబు శక్రచాపంబుగాఁగ

---

1. ఆ. పా. కల్లోలి. 2. ఆ. పా. నవరత్నమండ నోన్నత భవచ్ఛాయాక.

కుచకుంభచిత్రిత గోరోచనాపత్ర
లతలు సౌదామినీలతలుగాఁగ
గమన లీలోచ్చల త్కుచభార విచికిల
సూనముల్ వడగండ్లు సొంపుగాఁగ

తే. కాంచి ఘంటా నినాదంబు గర్జగాఁగ
లలనకందర్ప పర్జన్య లక్ష్మివోలె
దివిజదైతేయ చాతకోత్సవముగాఁగ
వాలు జూపుల నమృతంపు వానఁగురిసె. 18

సీ. ఆత్మసంజాత రోషానలచ్ఛట వెంపు
విరహసద్దావాగ్ని బురువుకొనియె
వైరిబాణోన్ముఖత్వంబు నేత్రాపాంగ
పై శాత శరపరంపరలఁ దొడరె
నన్యోన్యలక్ష్మీసమాహరణప్రీతి
యౌవన సంపత్తి నావహించె
సమరభూ జయసముజ్జ్వలకీర్తి సంప్రాప్తి
వికచహాసేందు చంద్రికలఁగలిసె

తే. నమృతకుంభంబు పైనున్న యాశఁరుచుల
మించు కుచకుంభయుగళంబు మీఁద నిలిచె
నేమిచెప్పుదు నింద్రాసురేంద్ర ముఖుల
రాజగన్మోహనాంగి ప్రత్యక్షమైన. 19

సీ. అభినవలీలా సితాంభోరుహంబని
కమనీయ ధవళశంఖంబనియును
శృంగారముగ నిండు చెంగల్వకచ్ఛని
ప్రభమించు కౌస్తుభాభరణమనియుఁ
బసపు కుంకుమచాయ పట్టు పుట్టంబని
సిరిమించు కనక కౌశేయ మనియుఁ
గ్రొత్తహత్తించిన లత్తుక రసమని
కమలరజోమిళ ద్గంగయనియుఁ

తే. గామవశ వశస్థమైయున్న కామినియని
విష్ణుకితవవిలాసి నీవేషమనియుఁ
దలఁచు నమరాసురర్షి సంతతి పొలంతి
యైన దైత్యారిమేని చిహ్నములఁ జూచి. 20

మోహినీకాంతఁ జూచి సురాసురులు మోహపడుట.

. అటుల నమ్మోహినీదేవి । నమరగణము
నసురగణమును నీక్షింప । నసమబాణ
కల్పలతవోలె మదనాగ్ని । కళికవోలె
సంతసంబును దాపంబు । సంభవించె. 21

. మాయానిర్మిత విశ్వలోకుఁడగు శ్రీమద్వాసుదేవుండు తా
మాయామానినియై విలాసకలనా । మాధుర్యముం జూపఁగా
నాయింద్రాసుర రాజసైన్యము లెయేలా ! మోహవిభ్రాంతులై
శ్రేయస్సిద్ధ మునీంద్రులైన మదనార్చిష్మచ్ఛిఖం గ్రాఁగరే. 22

. ఆలీలావతి సర్వమోహన కళాహంకార రేఖాస్థితిన్
లీలాలంకరణాభిరామయగుచున్ । లేఖాసురశ్రేణితో
మేలంబాడుచు రాఁగ నింద్రబలులున్ । మీనాక్షి వేడాసి ర
ట్లాలోకింపఁగఁ గర్ణయుగ్మక మవిద్యం జెందు చందంబునన్. 23

. అప్పుడు. 24

క. ఇది తన యిచ్ఛనుండెడిదో । యెవ్వనికైన నధీనమైనదో
మదననిధాన దేవతకు । మాఱటయై విలసిల్లుచున్నదీ
మదవతి యెవ్వతేనియును । మానక పట్టెద నేననేన యి
య్యదనున నంచు నందఱుఁ బ్రయత్నము నొందిరి రెండుసేనలన్. 25

. ఆమాయామోహినియును
నామై దరహాసచంద్రికామృతవీచీ
దామముల వాని వానికిఁ
గామించిన యట్లుమేలు । గైకొల్పెన్నృపా. 26

వ. అవ్విధంబున నాదేవేంద్ర బలిదానవేంద్రులు సాంద్రానురాగంబున డగ్గరిన మొగ్గరంబులువిరిసి సకలసైన్యంబులు నొక్కపెట్టునఁ జెలియలికట్ట నతిక్రమించి వచ్చు సమయసముద్రతరంగ సంఘంబులభంగిఁ జుట్టుకొని యాలతాంగి యంగలావణ్య సరోవరంబున నోలలాడుచూపులును, వానికి మున్నాడి యయ్యిందువదన దరహాస చంద్రికామృతపూరం బాస్వాదింపం దివురు నాలుకయును, దానిందలకడచి యాపద్మగంధి బంధురశారీర సౌరభం బాఘ్రాణింపందలంచు నాసికయును దానింద్రోచి యాశుకవాణి వీణామధుర భాషణ మకరందబిందు శైత్యంబునం బరిణమింపఁ దలపెట్టు చెవులును, వాని నతిక్రమించి యాయువతి యౌవనమదోద్వృత్తపయోధరకుంభపరిరంభణంబునకు నభిముఖంబులై గరుపారు చేతులునునై, పంచేంద్రియంబులు నిస్తం

ద్రంబులై హృదయంబును బోధింపం జూచుచుండె నయ్యవసరంబున నా
బింబాధరకు దేవరాజ దనుజరాజు లిట్లనిరి. 27

ఉ. ఎక్కడనుండివచ్చితివి § యెయ్యవి నీశుభనామ వర్ణముల్
నిక్కము చెప్పి వీనులకు § నెయ్యమొనర్పుము స్వేచ్ఛదానవవ్రా
యొక్కని యాలవ్రాసురనరోరగ ముఖ్యులలోన నీక్రమం
బక్కజమయ్యెడిన్ సరసిజానన చూడము నిన్ను నెన్నడున్. 28

క. మాయంతఃకరణంబులు
నీయెడ ననురాగ లీల § నిలిచినవి యన
న్యాయత్తములై చిత్త భ
వాయుధకృత్తంబులై సురాసురపూజ్యా. 29

వ. అని పలికిన నాకలికిచిగురాకుఁబోఁడి వాడిదేరిన నిడువాలుచూపుల సేన
పయిం గలువరేకులవాన గురియుచు మందహాస మధురంబులైన మృదు
వాక్యంబుల నిట్లనియె. 30

శా. ఏనిచ్ఛావతినై చరింతుఁ బతిలేఁ § డెవ్వాఁడు నాకొక్కరుం
డేనాఁడుంగను దృష్టిపెట్టి మదిలో § నెవ్వాఁడు నేవాని బ్ర
హ్మానందంబునఁ దేల్తువేఱెయొకచో § నాసక్తుఁడెవ్వాఁడు దా
వానిం గైకొన, తాపదగ్ధుఁ డయిపోవం జేతు నాపోకలన్. 31

సీ. నానెఱిఁజూచిన § ననుపారి యతులైనఁ
దలఁపొందు దిక్కులఁ § దగులనీరు
నా నామవర్ణముల్ § వీనులఁ బడెనేని
విజితేంద్రియులకైన § వేడ్కనిలుచు
నాదృష్టిసోకిన § మోదించి నిర్వాణ
మతులైన నాయొద్ద § మరగియుండ్రు
పొందుగా నామైత్రిఁ § జెందిన బ్రహ్మ యో
గీంద్రులకైనను § నింపుబుట్టు

తే. చూచిచూడఁగ లేరునా § సొబగు జనులు
మేలుగలచోట వర్తింతుఁ § గేళిగతుల
నెవ్వరేలాగు ననుఁగూడ § నిచ్చగింతు
రట్లనేనును వారల § ననుసరింతు. 32

వ. ఇది యస్మదీయ ప్రవర్తనంబు మీరలు దుగ్ధజలనిధిమథించి యమృతంబు
సంపాదించి సహృదయంబునం బంచుకొననేరక విరసించి పోరఁదలంచితిరని
గగనవాణివలన విని మీయిరువాగునకుం బోరులేకుండ నమృతంబు పంచి
పెట్టెదనని వచ్చితి. మీ రెండు దెఱంగులవారికి సమ్మతంబగునేని యొక్క

పక్షంబున నానేర్చినట్లు పంచిపెట్టెద కాదేని యొండేనియుం బోయెదనని యను
రాగంబు నెఱపి తగవుదోఁపఁ బలికిన నందఱు నేకవాక్యంబున నిట్లనిరి. 33

ఉ. వీనులు సంతసిల్లె నరవింద దళేక్షణ తావకీనవా
చానయమాధురిన్ సకల సమ్మతమయ్యె భవత్ప్రయోజనం
బీనిపుణత్వ మీజగతి నెవ్వరికున్నది మమ్ము మన్మథా
ధీనుల నీసురాసురుల నేలుము పుణ్యకటాక్ష దృష్టులన్. 34

కం. అమృతము మాకేటికి నీ
యమృతోత్కృష్టంబులైన యాలాపములన్
మమకారంబును జాలదె
రమణీ నీయాజ్ఞ మా శిరంబుల నిలిచెన్. 35

కం. నీమాట కడుగు దాఁటము
నేమెవ్వరమిందు మాకు నియమముగా నీ
కోమల చరణాబ్జంబులు
భామిని ముట్టుదుమె నీకుఁ బ్రత్యయ మొందన్. 36

వ. అని సమయంబుచేసి రప్పుడు. 37

మ. అమృతం బేటికిఁ బ్రాణమేమిటికి రాజ్యంబేల యన్యాభిలా
షములం జెందు సుఖంబు లేల మదనోత్సాహోద్భవైతద్వధూ
కమనీయాధర పానసంజనిత సౌఖ్యం బబ్బినం జాలునం
చమృతం బిచ్చిరి దానవుల్ హరికి మాయా మోహినీమూర్తికిన్. 38

ఆ. అమృతకుంభమిచ్చి రంభోజపత్రాక్షి
కాత్మజీవరక్ష యనక యసుర
లేణలోచనలకు నీరానివస్తువు
గలదె యెట్టిదైనఁ గాముకులకు. 39

వ. అట్లు పలికి ప్రముఖులైన రాక్షసులు దయాధర్మవివాసులు గావునఁ జేతి
కందినఫలం బనుభవింపనేరక యయ్యమృతంబు మాయావియైన హరిచేతి
కిచ్చి యొక్క బంతిఁ గూర్చుండి రప్పుడు పురందర ప్రముఖ బృందారకులును
దారొక్కవంకయై కూర్చుండి రిట్లు రెండు తెఱంగులవారును రెండుబంతులై
యయ్యింతి తమకమృతంబు వడ్డింపంగుడుచు వేడుకనుండి రంత. 40

చ. అమృతము హస్తపంకజమునందు వహించి మురారి దేవతా
సమితికి నైజరూపమె ప్రసన్నము సేయుచుఁ జూపెఁ జేతి య
య్యమృతము, దానవాళికిఁక నాడుదనంబె ప్రకాశమానమై
యమరఁగఁ జేసి చూపె దరహాసరసామృత మాదరంబునన్. 41

క. కనకాంబర పల్లవయును
కనకాభరణ ప్రసూన ✽ కళికయునై యా
వనఫల భరమున నొప్పెఁ
వనమాలిని దనుజకల్ప ✽ వల్లికపోలెఁ. 42

వ. ఇవ్విధంబున దేవతలు తూర్పుమొగంబునుం బూర్వదేవతలు పడమటిమొగం
బునునై ముందటం గనకమణిపాత్రంబులు వెలుంగం గూర్చుండిన నవ్వ
ధూరత్నంబు ప్రయత్నంబున నమృతకుంభంబును నెత్తుగా వామహస్తపంక
జంబున ధరించి కనకదర్వీకలిత దక్షిణకరారవిందయై యుత్తరముఖంబై
నిలిచి రెండు బంతులుగలయ నాలోకించి మొదలిబంతి నగ్రస్థానంబున నున్న
దేవతాచార్యునకు బృహస్పతికి వడ్డించి తదనంతరంబ యంతరాంతర విశేషం
బులు దెలిసి యాగంబులం బ్రథమహవిర్భాగ యోగ్యుండైన యింద్రుండును
జతుర్విధాహారంబులును దనజిహ్వాముఖంబులం బరిపాకంబు చేసి తొలుతం జవి
గొన నర్హుండైన వైశ్వానరుండును, సకల ధర్మంబులకు నాధారభూతుండైన
ధర్మరాజును, బుణ్యతపో విభవంబున దేవభావంబు సహించిన పుణ్యజనుం
డును, షడ్రసాధిపతియై యమృతజనకుండునైన వరుణుండును, జగత్ప్రాణుం
డైన పవమానుండును, నవనిధానాధీశ్వరుండైన పౌలస్త్యుండును, నిఖిలై
శ్వర్య ధుర్యుండైన యీశానుండును మొదలుగాఁగల వసురుద్రాశ్వినేయ
ప్రముఖులకు వడ్డించుచు నప్పటప్పటికిం దనయొయ్యారంబు చూపుచు, 43

సీ. అమృతకుంభము ద్రెడ్డు ✽ నలవ్రేక నొకచేతఁ
బట్టి పయ్యెదకొంగు ✽ బాగుపఱచు,
నలవున నిలిచి యొయ్యనమేని చెమటలు
మందానిలమునకు ✽ విందుపెట్టు
ఫాలభాగంబునఁ ✽ బలుమాఱు చెరలాడఁ
గొనగోళ్ల ముంగురుల్ ✽ గూడదువ్వు
నవనతయై లీల ✽ నమృతంబు వెట్టుచు
నందెలు మొరయించు ✽ మందగతుల

తే. దొడ్డపిరుదున వేగంబు ✽ దొట్రుపడఁగ
వ్రేఁగుజన్నుల సందునఁ ✽ దూఁగలేక
మరుఁడు సహచరుఁడై తోడు ✽ మలయుచుండ
నమరకోటికి వడ్డించు ✽ నమృతరసము. 44

ఆ. అత్తలవి చేతు ✽ లంగడియవికన్ను
లనెడుజాడఁ జూపె ✽ నబ్జవదన

యమృత మమరకోటి కలవక వడ్డించు
దివిజవరులమీఁద దృష్టిఁగలిపి. 45

సీ. తనకుచంబులుచూడఁ గనుపెట్టువానికి
సన్నపయ్యెదకొంగు జాఱవిడుచుఁ
దనయానమాటలు వినఁదలంచినవానిఁ
దగిలియొయ్యనజాణ తనములాడుఁ
దనమనోభావంబు నెనయఁగోరినవాని
కలఁతియై దరహాస కలనఁజేయుఁ
దన మన్మథోత్సుకత్వంబు నారయువానిఁ
గనుసన్నలోనన యనుమతించు

తే. నమృతమునకంటెఁ దీపునై నాత్మలోన
నుభయసైన్యంబులకు లోచనోత్సవముగ
నాఁడువారల వెడబూమె లాడుఁగొంత
యమర కార్యాభిలాషి నారాయణుండు. 46

క. మాయా విలసనలీలల
నాయువతి సురారికోటి నటుభ్రమయించెన్
దోయజనేత్రుల వలపులు
మాయలుగాకవియునిజమె మహిమాహింపన్. 47

తే. అమృతపూరంబుఁ గ్రోలిన యమరతతికి
నాత్మకింపైన తృప్తి లేకదాయె నపుడు
రమణిమందస్మితామృత రసముఁగ్రోలు
నసుర సంఘంబునకుఁబోలె నవనినాథ. 48

వ. ఇట్లు వడ్డించుచు వచ్చివచ్చి కడపటిబంతియందుఁ దనకీర్తి ప్రతాపంబులుబోలె వెలుఁగారు చంద్ర సూర్యులకు నమృతంబొసంగి తనరాక కెదురుచూచుచు వేగిరపడుచున్న క్రవ్యాదులు చెదరకుండ నభిముఖుండై మదనవికారలీలలు చూపుచుఁ బరాకునఁ దాడిబడం దత్సమీపముననున్న సింహికాసూనునకు మాయాదేవ భావకలితుండగుటఁ దలంపక యమృతంబువెట్టిన, వాఁడమృతం బుపయోగించు సమయంబున నా చంద్ర సూర్యులు వీఁడమరారి రాహువని చక్రధరుని కెఱింగించి రప్పుడు. 49

చ. సరిగ మురారి రాహువును జంద్రుఁడు సూర్యుఁడు బల్కుకం టెముర్
హరియు నెఱింగి వీనిఁ దెగటార్చెదు నన్న తలంపులోనె తా
నరసి సహస్రభానుసదృశాకార సహస్ర సుదర్శనంబు భీ
కరగతివచ్చి వానితలఁ గ్రక్కునఁద్రుంచె నిమేషమాత్రలోన్. 50

క. రాహువు తలఁద్రుంచి మహో
త్సాహంబున భ్రమరితిరిగి చక్రమవార్యం
బై హరి నిలయమునకు జగ
దాహాకారైకలీల నరిగెన్మింటన్. 51

క. కమలాక్షు దత్తమగునా
యమృతము సోకుటయు నమృతమై రాహువు మ
స్తము వెలిఁగె నాటనుండియు
నమృత కరార్కులకు వైరమై యది యుండెన్. 52

ఆ. మాయనైననెట్టి మతముననైన నే
మరలునైనఁ బగరమునికిఁ జెఱిచి
ధర్మపరులఁ బ్రోవఁ దగు మహామతులకు
సాక్షి యానొకాఁడో చక్రధరుఁడు. 53

క. బృందారకులకు నమృతం
బందఱకు నొసంగి యపుడు హరి దనుజకదా
నందకర పురుషరూపము
నందుఁ బ్రకాశించె దివ్యమగు రూపముతోన్. 54

వ. వెండియు దేవకార్య నిర్వాహకుండై నారాయణుండు తదవశేష సుధా కలశంబు సంరక్షింపుమని దేవేంద్రుని చేతికిచ్చి కౌస్తుభాభరణ భాసితుండును, శ్రీతులసీ విలసితుండును లక్ష్మీసమేతుండునునై విష్వక్సేనాదులు గొలువ గరుడవాహియై వైకుంఠపురంబునకు విజయంబు చేసెనప్పుడు. 55

ఉ. అంతయుఁజూచి నివ్వెఱగునంది బలిప్రముఖుల్ నిశాచరుల్
కంతునిరిమ్మవాసి మదికంపము నొందుచుఁ గాలహీనులై
చింతయు వంతయుంగనలు జిక్కురు వక్కురు సేయ లేచి దు
ర్దాంత సముద్రఘోషమునఁ దాకిరి వాసవదివ్య ముఖ్యులన్. 56

దేవతలకు రాక్షసులకుఁ గలహమవుట. దేవతలు జయమును బొందుట.

మ. అమరేంద్రుండును నుగ్రుఁడై శిఖియమాద్యాశాధిప శ్రేణితో
సమరోత్సాహ రసప్రసన్నముఖుఁ[1]డై సైన్యంబుమున్నాడి దు
ర్దమదోర్మండిత మండలాలి[2]ఘన కోదండాస్త్ర సన్నాహసం
భ్రమమొప్పన్ దరుమంగ వీఁగఁబొడిచెన్ రాత్రించరవ్యూహమున్. 57

1. ప్రా. పా. 'లై.' 2. లాలఘన.

క. కార్యంబు చెడినకతమున
వీర్యాధికులయ్యుదనుజ వీరులు మదిలో
... ...
... ... 58

శా. ... ...
... ...
గారామార సుధాఘటంబుఁగొని లోకంబుల్ ప్రశంసింపఁగా
ధీరుండై యమరావతీపురికి నర్థింబోయెఁ జౌదంతిపై. 59

మ. దురహంకార మహానలార్చియగు నా దుర్వాసుశాపంబునన్
శరధింబడ్డ సురేంద్రలక్ష్మిఁదిరుగన్ సాధించి దైత్యేంద్రుల
న్నరలంబెట్టి సుధాఘటంబుఁ గొనియెన్ రక్షించె దేవావళిన్
సరిలేరింక నిజాశ్రితావన సుహృత్సంరక్షకుల్ దైవముల్. 60

వ. అని జగంబులు గొనియాడుచుండె నా వృత్తాంతంబంతయు నెఱింగి కలహ
ప్రియుండగు నారదమహామునీంద్రుండు తత్ప్రకారంబు శంభునకు విన్నవించి
వెఱగుపఱతునని గగన ఘంటాపదంబునంజని. 61

విష్ణుని మోహినీ రూపకథను శివునితోఁ నారదుఁడు చెప్పఁబోవుట.

ఉ. కాంచన గర్భనందనుఁడు గాంచె విలంబపయోదగర్జితో
దంచిత రత్నశృంగ కృత తాండవమత్త శిఖండి సాంద్రమున్
చంచలగాంగ భంగ పరిషంగపయోధి నిషంగదేహ రు
గ్వంచిత పూర్ణచంద్రము నకల్మషతారధరాధరేంద్రమున్. 62

సీ. పార్వతీ శంభుదంపతులకేళీ సౌధ
మమర కన్యకల క్రీడాచలంబు
కనకనగస్వామి కెనయైన చెలికాఁడు
భూకామినీ శిరోభూషణుండు
జలజ జాండాధార సంభృత స్తంభంబు
దశకంధరునిచేతి తమ్మిబంతి
గగన గంగా పతాకామణి దండంబు
పుష్కరశ్రీదేవి పువ్వుగద్దె

తే. కీర్తనలు సేయఁదగు భాస్వవర్తమాన
మందపవమాన చలగరున్మధుప లీన
వినుత కల్పద్రుమవితాన వికచసూన
వాసనా శ్రీధరంబు కైలాస ధరము. 63

ఉ. రావణబాహుదండముల వ్రయ్యలువాసినరాలు రేకుల[1]
కై విలసిల్లఁ గోణములయందు వెలింగెడు నింద్రనీ[2]లరే
ఖా విభవంబు తుమ్మెదలుగా రజతాచల రాజ మొప్పు ధా
త్రీవనితాలలామ కరదీపిత కేళి సితాంబుజచ్ఛవిన్. 64

చ. భుజబలలీల నారజతభూధరకూటము లన్మృగేంద్రముల్
గజములఁ బట్టఁగొన్ని భయకంపమునన్ వడిఁ గాలుజారి యు
క్కజముగ గండశైలముల కైవడి డొల్లఁగ వానిఁ బట్టి వా
యుజవముతోడఁ దూలు శరభోత్కరముల్ గగనాంగణంబునన్. 65

మ. కటకాగ్రంబులఁ గేసరుల్ కరులవీకం బట్టుచోఁ బుట్టు త
త్పటుగర్జల్ దిశలన్ బ్రతిధ్వనులు చూపం దారశైలంబు దు
ర్ఘట నిర్ఘోషము నొందు నుగ్రముఖ జాగ్రన్నరసింహోదయో
త్కటహుంకార హిరణ్యదానవ సభాస్తంభంబు చందంబునన్. 66

చ. ఘలఘలఁ బాఱు నభ్రనది కాలువ లున్నతచంద్రమశ్శిలా
తలమునఁ బడ్డఁ బెల్లెగయు తత్కణమండలి మింటఁ దట్టమై
యలవడు వెండికొండఁ గొలువై వసియించిన చంద్రమౌళికిన్
జెలువలరంగ మీఁద విరచించిన ముత్తెపు మేలుకట్టనన్. 67

సీ. కుండలీకృత భోగమండితోన్నతఫణో
దారమై యున్న శేషాహివరుఁడొ
ప్రతికృష్ణపక్ష విభ్రష్టేందు కళలు ప
ద్మాసనుండొక ప్రోవుఁ జేసినాఁడొ
అసమాస్త్రులావణ్య రసము జాలుచునున్న
యుర్వీధరం బగుచున్న యదియొ
యల్లనాఁడురులింగమై మిన్నుగాడిన
శాంభవోజ్జ్వల రుచిస్తంభ మిదియొ

తే. యనుచు శతకోటిచంద్ర చంద్రాతపంబు
తళుకు నిగనిగలాశలఁ దగులుకొనఁగఁ
జూడ నొప్పారు నమ్మహాక్షోణిధరముఁ
బద్మసంభవ భవుఁడెక్కెఁ బ్రమద మెసఁగ. 68

వ. ఇట్లు గన్నులపండువైన యవ్వెండికొండ నధిరోహించి తదగ్రరత్నశిఖరా
భోగంబునఁ గనకమణిమయ ప్రాకార గోపుర సౌధవీధికాబద్ధ తోరణ వైజ
యంతీ విరాజితంబును, సతతవికసిత సురభి సురతరుకుసుమ విసరవిసృమర
పరిమళ మిళిత తరుపవన సహచరముఖర మధుకర నికర మృదునినద హృద

1. రేకులికై, రేకువికై. 2. నింద్రజాల.

శ్రీకృష్ణ దేవరాయాంధ్ర
సుల్తాన్ బజార్, హైదరాబాద్ 1.

యంగమంబును, ప్రతిగృహ గర్భనిర్భర ప్రతిశబ్ద బద్ధానద్ధ ఘుమఘుమ ధ్వానమానితంబును, బలిసమయ సమాందోళిత కనకఘంటా ఘణత్కార మనోహరంబును, ప్రాసాదగోపుర పురోభాగ ప్రతిష్ఠిత వృషభధ్వజంబును, కనకకలధౌత దండమండితా ఖండమాణిక్య దీపమాలికా ప్రకాశితాంతర్గేహంబును, పంచాక్షరీప్రముఖ పాశుపతజపధ్యాన పారాయణంబును, ప్రమథగణ మహితముక్తి మంటప సహస్రంబును, నందికేశ్వర దండనాయక సభాసీన పురందర ప్రభృతి నిఖిలదేవతాముని మండల మండితంబును, ప్రతిద్వార ద్వారపాలకరకలిత కనకవేత్రలతాశత దురవలోకితంబును, నై జగదేక పూజ్యంబైన శివాలయంబు ప్రవేశించి తదభ్యంతరంబున. 69

సీ. గంగాకణాకీర్ణ | ఘనజటాళిక్రీడఁ బు
ష్పిత కల్పకములీల | బెరయువానిఁ
గంఠహాలాహల | కచ్ఛురచ్ఛవితోడ
నుదితపూర్ణమృగాంకు | నోరయువాని
సామ్యైన శేషాహి | చూడామణిశ్రీల
తోడ సహస్రాంశు | దోరయువానిఁ
కరుణార సోర్మికా | గాంభీర్యములతోడ
నుదధిరాజుని భంగి | నున్నవానిఁ

తే. కామకళయొద్దనిదిక్కునఁ | గడలుకొనఁగ
బ్రహ్మతేజంబు కుడివంకఁ | బ్రజ్వరిల్ల
యోగసింహాసనంబున | నున్నవాని
శివునిదర్శించె మునికుల | శ్రేష్ఠుఁడపుడు. 70

వ. ఇట్లు దర్శించి జయజయ ముఖరితవచన పురస్సరంబుగాఁ బ్రదక్షిణంబు చేసి బహుప్రకారంబులం బ్రస్తుతించినం గరుణించి కాలకూట హరణానంతర సముద్రమథనకథా ప్రసంగంబు విసఁ జిత్తగించి విరించిసంభవునకు శ్రీకంఠుం డిట్లనియె. 71

తే. ఉదధి మథియించువేళ నీవున్నవాఁడ
వే కదా కాలకూటంబు | వెనుకనందు
సంయమీశ్వర యేమేమి | సంభవించె
నెవ్వరేమేమి గైకొని | రెఱుఁగఁ జెపుమ. 72

క. అని విషకంధరుఁ డడిగిన
వినిహార్ద్రావేశ మొదవ | వినయాంజలియై
మునివిన్నవించె నప్పుడు
తనచూచిన యంతవట్టుఁ | దత్పరమతితోన్. 73

చ. గగనము మోచి బాడబశిఖానిచయంబుఁ దృణీకరించి క్రొం
బొగలు దిశావకాశములఁ బొంగ నభంగవిషాగ్ని యుగ్రమై
జగములు గ్రింగఁ జూచినఁ బ్రసన్నుఁడవై యుపసంహరించి దే
వగణముఁ గాచి దేవరవు వచ్చినపిమ్మట నాపయోనిధిన్. 74

మ. తరువంద[1]ర్పఁగఁ బుట్టె కౌస్తుభము చింతారత్నముల్ గల్పభూ
మిరుహైరావత లేఖవాజులును లక్ష్మీనాకవేశ్యా సుధా
కరబృందావనముల్ సుధారసము లోకఖ్యాతిగా వాని శ్రీ
హరిదాఁ గొన్ని హరించి తక్కినవి దివ్యశ్రేణికిచ్చెన్ గృపన్. 75

శా. ఆకర్ణింపుము దేవ యొక్కటి త్రిలోకైకాశ్చర్యకృత్యంబు నా
కౌకోద్వేషులు మున్ సుధాఘటము గర్వోద్రిక్తులై బల్మిఁ దా
రే కైకొన్న సురాళి విన్ననయి యూహింపంగఁ గంజాక్షియై
యాకంజాక్షుఁడు గ్రమ్మరం గొనియె దైత్యశ్రేణిచే లీలమై. 76

క. కొనితన త్రిభువనమోహన
వనితాలీలావిలాస వైఖరిచేతన్
దనుజులకు నిడక యమృతం
బనిమిషులకు నొసఁగెఁ జువ్వె యార్యారమణా. 77

క. ఆహరిలీలామాయా
మోహినియై మరులుగొలుప ముల్లోకములున్
మోహించె నసురవీరుల
మోహాంధులఁ జెప్పనేల మురజిన్మిత్రా. 78

సీ. అప్సరస్త్రీలు వ్రీడానమ్రముఖులై తమ
మించు విభ్రమము నిందించుకొనిరి
యందఱనాయల్ల కార్తులఁ గావించు
వెడవిలుకాఁడును వెఱ్ఱియయ్యె
నూర్ధ్వరేతస్కులై యుండు తాపసులకు
నధరరేతస్కందమయ్యె నపుడు
తనువెత్తి పంచభూతంబులు సైతము
విరహభా[2]వంబున విహ్వలించె

తే. పద్మసంభవముఖులు విభ్రాంతులైరి
మొదల నసురాధిపతులతి మూఢజనులఁ
జెప్పఁగానేల లోకముల్ చిక్కువడియె
విష్ణుమాయావిలాసినీ విలసనమున. 79

1. రువ 2. ప్రా. పా. 'భాగంబున'

క. ఎన్నఁడు విన్నది కన్నది
యెన్నిన యదిగాదు నువ్వె యేయుగములన
వ్వెన్నని మాయాస్త్రీత్వము
పన్నగధర పొగడఁదరమె బ్రహ్మాదులకున్. 80

వ. అని సర్వమోహనాకృతంబైన విష్ణుమాయాచరితంబు విన్నవించిన విని శివుండు వెఱగుపడి నారదు మొగంబుచూచి చిఱునవ్వునవ్వి నాసికావిన్యస్త హస్తాంగుళి పల్లవుండై తలయూఁచి యెంత వృషఁబలికె నీమునీశ్వరుండనుచుఁ బ్రియకాంత నవలోకించి. 81

క. హరియీ భువనత్రయమును
దరుణీలీలా మనోజ్ఞతలఁ గడు మోహా
తురముగఁ జేసెనటే యా
సరసతవేఁ జూడ కేల సమ్మతి పడుదున్. 82

క. వైకుంఠంబునకుం జని
శ్రీకాంతుని కపటసుందరీ విలసనమా
లోకించి వత్తునిపుడయ
నాకులమతి తోడనుండు మంబుజనేత్రీ. 83

వ. అని ముక్కంటి పలికిన మందస్మితం బొనరించి యంబికా మహాదేవి యిట్లనియె. 84

పార్వతి శివుని నివారించుట.

క. దేవరవు మిక్కిలియుఁగాం
తావివశాత్ముఁడవు మనసు ధైర్యము చలనం
బై వచ్చెనేని మఱతువు
భావింపఁగ సర్వభూప్రపంచంబెల్లన్. 85

చ. జగములుమూఁడు నాతని వశంబుననున్నవి మాయఁజిక్కి యీ
జగతి ప్రధానదైత్య సురసంయములుం గమలాసనుండు నా
దిగఁగలవారలెల్ల వికృతిం బడుచుండ్రు తదీయలీలనే
మగునో సుమీ మహాత్మ జలజాక్షుని చేత భవత్ప్రతాపమున్. 86

తే. తలఁపు ధైర్యంబు పదిలంబు గలిగెనేని
గట్టిగాఁగామునకు బొమ్మ గట్టితేని
నమ్మిపొమ్మని నగుచు నానగజ పలికె
హరుఁడు నప్పుడు నాయింతి కనియె మఱియు. 87

తే. సర్వమోహాంధమైన యీ జగముఁజక్రి
మాయఁగొల్పుట యిదియెంత మహిమ చెపుమ

భూమి శిశువుల భ్రమియించు బూమెకాండ్ల
చేత నార్యుఁడు భ్రమయునే చిత్రవిధి. 88

ఉ. నాయవియింద్రియంబులు ; మరినం బెటుపోయిన దానిసంగతిన్
బోయెదు వాఁడఁగాను నిసుబోటుల లోకవిహారలీలకై
పాయక యుంటగాక మరుబారికి లోఁబడి యే ! మృగాక్షి ! నేఁ
డియ్యెడ నాజితేంద్రియత యెల్లను జూచెదు నిశ్చయంబుగన్. 89

వ. అని పలికిన హరుని యుద్యోగంబు నిశ్చయంబుసేయంగోరి నారదుం డిట్లనియె. 90

శివుని నారదుఁడు తిరిగి పురికొల్పి రోషమెక్కించుట.

తే. ఆ మనోహరకామినీ హావభావ
విలసనంబును జూచిన వెఱ్ఱియెత్తి
దేవ భ్రమసి తిరుగుదువు దీనవృత్తి
నింక పదివేలమాటల నేలచెప్ప. 91

వ. అనినం గనలి యతనివచనంబు నిరాకరించి తన మహానుభావత్వంబు ప్రకటించి యీశ్వరుండు ప్రమథగణములతో నిట్లనియె. 92

శివుఁడు మిక్కిలి రోషముచే విష్ణుమాయకు లోఁబడనని పంతమాడుట.

ఉ. సిద్ధమతిన్ జితేంద్రియతఁ జెందితి దుర్విషయాభిలాషసం
బద్ధుఁడఁగాక దుష్కృతిని భావజుఁ గెల్చినవాఁడ సత్తపో
వృద్ధ మనోవికాస మొదవించు చిదంశమ, నిట్టినాకు దు
ర్బుద్ధులకామినీజనుల పోకలచిత్తము సంభ్రమించునే. 93

క. నావుడుఁ దద్వచనంబులు
భావించి విరించి సుతుని భాషణములు సం
భావింపక ప్రమథులు గిరి
జావల్లభుతోడననిరి సందడిపడుచున్. 94

ఉ. దేవర ముందటం గపటధీయుతుఁడైన సరోజనేత్రు మా
యావికృతుల్ సురాసురులయందు బలెం బ్రసరింప నేర్చునే
భూవలయంబు దక్కులు నభోగతియుం గబళించు నంధకా
రావృతులేమియాఁ జెపుమ యుక్కుని ముందర నిందుశేఖరా. 95

క. మిమునెక్కడ భ్రమయించెడు
మము భ్రమయించిననెచాలు మాయాతరుణీ

1. ప్రా. పాతప్రతి. అని వెడనవునవ్వి యవ్వేలందికి నిందుశేఖరుం డిట్లనియె.

క్రమదుర్వికారముల నా
క్రమలాత్ముఁడు పెక్కు పలుకఁగా నేమిటికిన్. 96

వ. అనిన మందహాసంబెసంగు సుందరాస్యంబుతో వారి నవలోకించి. 97

క. ఇప్పుడు మనకీపంతము
చెప్పఁగనేమిటికి ననని చేసియురూపం
బొప్పారఁ జూచి భ్రమయని
యప్పుడుగా యనుచు లేచె సభ నృపుండంతన్. 98

క. హరుఁడా వైకుంఠునకు
నరిగెడు సంభ్రమమున హాస్యోత్సాహి నారదునిన్
బరితుష్టాత్మునిఁ జేసెను
సురదుందుభి నినదమెసఁగ సురపథవీథిన్. 99

సీ. భర్మసూత్రంబునఁ బదిలంబుగాఁగ ఘ
నవ్యాఘ్ర నాగాజినములుగట్టి
మంత్రపవిత్ర నిర్మలభూతి సర్వాంగ
కముల సాంద్రంబుగాఁ గలయ నలఁది
తరళజిహ్వా[1]భీల దర్వీకర స్వామి
నలవ్రాక పేరుగా నలవరించి
పటుజటా జూటాగ్రభాగంబుపైఁ జంద్ర
ఖండంబు వెడఫువ్వుగాఁగ దోప

తే. దర్పకునిఁ గిన్క దహనునేత్రంపు దీప్తు
లిరియఁగప్పిన గొప్పలయొడల నిగుడ
దివ్య యోగీంద్రమూర్తిమై దివ్యతేజ
మెసఁగ రూపంబుగైకొన నీశ్వరుండు. 100

క. ఆపాద ఫాలభస్మ
ద్దీపితుఁడై నిర్వికల్ప తేజోమహిమన్
బ్రాపించి యోగవిద్యా
రూపంబిదియనఁగ నపుడు రుద్రుఁడు పొలిచెన్. 101

వ. ఇట్లు నిర్వికారంబగు రూపంబుదాల్చి నిజపంచాక్షరీ మంత్ర విద్యాబలంబున దుర్విషయ కలుషేంద్రియ మహాభుజంగంబులకు వాకట్టుగట్టి పంచబాణుని బిరుదు పెండేరంబువెట్టి చిత్తంబు సుత్తనుయోగంబునకుఁ దగులుపెట్టి దృఢ నిశ్చయంబున. 102

1. ప్రా. జిహ్వాఖిల.

క. హిమగిరిజా సహితుండై
హిమకరశేఖరుఁడు చనియె వృషభేంద్రమహో
ద్యమలీలాగతి విచల
ద్విమలశ్రుతికుండలాంశు విభ్రమరేఖన్. 103

క. ప్రేరకుఁడై ముందరనా
నారదముని వల్లభుండు నడువఁగఁ బ్రమథుల్
చేరి యిరుగడల సేనా
పారీణతఁ జనిరి విజిత భావముతోడన్. 104

శా. చూడం బోయిరి పావకేందు రవి తేజుల్ బ్రహ్మవిద్యాధికుల్
వ్రీడాశూన్య కటీరమండలులు నిర్విఘ్నాత్మయోగుల్ పరి
వ్రాడీశుల్ విజితేంద్రియుల్ శివునిభావస్థైర్యమున్ వైష్ణవ
క్రీడామాయయు నెట్టులయ్యెడినొ తర్కింపంగ నంచున్వడిన్. 105

క. హరిమాయా చాతుర్యము
హరుఁడే క్రియఁ దెలియఁగలఁడొ యరయుదమనుచున్
సురలున్ నలుగడ నడచిరి
పోరిఁబోరి వైకుంఠ నగరమునకుం బ్రీతిన్. 106

వ. ఇట్లు చనుచునందు గొందఱు దివ్యపురుషులు విష్ణుమాయా పరీక్షేచ్ఛుండై
యేగువిరూపాక్షుని యక్షీణతేజోరూపంబు గనుంగొని తమలోన. 107

శా. కుంఠీభూత దురింద్రియాగ్రహుఁడు చక్షుఃపీత పుష్పాయుధో
త్కంఠుం డుగ్రవిలోచనుండు ఘనయోగధ్యాన చిన్మూర్తి శ్రీ
కంఠుండట్టి మహాత్మునిం భ్రమలఁ జిక్కంబెట్టు నెట్లైన వై
కుంఠుం డెవ్వరి మోసపుచ్చఁడొకనత్ క్షుద్రైకమాయాగతిన్. 108

వ. అని వితర్కించిరంత నమ్ముందట. 109

శా. భేరీశంఖ మృదంగనాదములు ప్రస్ఫీతాంబరాభాగ భా
గ్ధీరోద్య ద్విహగేంద్రకేతనము ప్రీతిన్ జేసె చక్షుఃశ్రవో
హారశ్రోత్ర విలోకనంబులకు లోకానందకందైక ల
క్ష్మీరమ్యాచ్యుత రాజధాని కెదుటం జేరంగరా దవ్వులన్. 110

ఉ. మేలిమి ధూపధూపములు మించి మధువ్రతలీలఁ గ్రాల ను
త్తాల సువర్ణకేతన వితానదళంబులఁ [1]దెల్లదీవిపైఁ
బోలఁగ మెట్టి చెంగలువపోల్కి మదంబునఁ దేల్చు రత్న రే
ఖాలలితాంశు గోపురము కంజదళాక్షు పురంబు శంభునిన్. 111

---

1 పా. ప్రతి. తెల్లదీపమై.

క. ఆతత పుణ్యోపేతము
శ్వేతద్వీపము తదగ్రసీమఁ బరిధీ
భూతాబ్ధిపురము లోక
ఖ్యాతంబది వేఱె పొగడఁగా నేమిటికిన్. 112

తే. నెఱిఁ జతుర్విధ పురుషార్థ నిధులు మిన్ను
ముట్టియున్నట్టు లొప్పు నప్పట్టణమున
గుఱుతుమీఱఁ జతుర్ద్వార గోపురములు
వికచమణిమయ వైజయంతికలతోడ. 113

చ. అమలిన హారిహాటకమయంబును నగ్రసరోజ రాగకుం
భములును నైనమేడలఁ బ్రభాకరబింబము దోఁచి తన్మహా
ద్యమరుచి పుంజముల్ మెఱుఁగుతండము లీనఁగ భానుకోటి తే
జమున వెలుంగునప్పుర మజస్రము ఖేచరదుర్నిరీక్ష్యమై. 114

చ. స్ఫటికమణి ప్రభాపటల భాసురగోపుర శృంగకోటి సం
ఘటనగ నేడు కోటలును గాక పదంపడి విశ్వకర్మ యు
త్కటమతిఁ బెట్టుకోటయనఁగాఁ గనుపండువు సేయు రాకలం
జటుల సుధాబ్ధిభంగము లసంఖ్యము లాపురిచుట్టుఁ దూలుచున్. 115

చ. వలయిత రత్నవప్రము సువర్ణశిరోగృహ రాజసంచయో
జ్జ్వలితమునైన యప్పురము సాగరమధ్య తటంబునందు ని
ర్మల పరివేష చక్రరుచి మండన మండిత చంద్రభాను మం
డల[1] ప్రతిబింబమోయనఁగనం గడునొప్పుఁ ద్రిలోకపర్వమై. 116

ఉ. సింగపు మోములుంగలుగు చిత్తరురూపము లప్పురోత్తమో
త్తుంగ సువర్ణ హర్మ్యములఁ దోరములై యటువేల్పుటేటి నీ
టంగడు బింబితంబులగుటన్ గని నీళ్లకుఁ దెచ్చి యభ్రమా
తంగము భీతిమాన్పుదురు తచ్చలితాచలితప్రవాహులై. 117

చ. వననిధి వీచికోచ్చలిత వారికణంబులు నా పురంబులో
ఘనతరహర్మ్య కేతువుల గాడ్పులఁ దూలుచురాలు నభ్రవా
హిని జలబిందువుల్ చదలనింపగు దన్మిథునోత్సవంబునన్
జనసురగామరాంగనలు చేల్లెడు సేసలనంగ వెన్నెలన్. 118

చ. హరియెదుటన్ బురేందిర నటాంగనయై యలరించు మస్త[2]భా
నురకనకాగ్ర దండపరిశోభిత పూర్ణఘటాలివోలెఁ ద
ద్గురు గృహరాజసౌధమణి కుంభపథంబున నూర్ధ్వలోకముల్
గరము వెలుంగు దిక్కులఁబోగత్తుకు నెక్కి విచిత్రవైఖరిన్. 119

1. డలి. 2. మస్తుభా.

మ. హరినీలేందు శిలాభిరామమగుచున్ హర్మ్యంబొకండభ్రభా
స్వరమాణిక్యఘటంబుఁ గేతనపటీ సంపత్తియుంగల్గి యు
ప్పరి వామాంగముఁ దామ్రజూటము మహాభోగంబు హారంబునుం
గర మొప్పారెడు సానదాశివుని రేఖన్ బొల్చుచున్నున్నతిన్. 120

చ. నవ నలినప్రియోర్ధ్వకిరణ ప్రతతుల్ పురి వెండి మేడలం
బ్రవిమలరాగ పల్లవవిభాసినులై లతలట్లు సాగఁగాఁ
బవడఁపుఁదీఁగె లెక్కడికిఁ బ్రాకెడునంచుఁ దదగ్రసంచర
ద్యువతులుబట్టి చేఁదగులకుండఁగ నవ్వెదు రద్భుతంబునన్. 121

చ. త్రిపథగయే చతుష్పథగ దేవతరంగిణి చూడుఁడంచు రే
యిపురిఁజతుష్పథాగ్రమున నిందుఁడు నిల్చిన నాల్గువీథులుం
జపలతరస్ఫురత్కనక సౌధ పరంపరలన్ సుధాకరా
తపరసపూరముల్ నిగుడఁ బెద్దయుఁజూతురు పౌరశాలికల్. 122

మ. హరిసౌధాగ్ర సుదర్శనార కలితంబై చిత్రవర్ణాకృతిన్
[1]సురుఁగన్ వ్రేలుచుఁ గేతనాంబరము పొల్చున్నాఁడు రాహుగ్రహా
ధురమూర్ధం బటఁద్రుంచి వైచునెడ నెందుంబోక రక్తాంకమై
పరిభాసిల్లు తదీయభోగలతయన్ భావంబునం దత్పురిన్. 123

చ. బహుకుసుమోపహారములఁ బ్రస్ఫుటమార్తిక రంగవల్లులన్
బ్రహిత విచిత్రతోరణ పరంపరలన్ శశికాంత వేదులన్
రహిఁబచరించు నప్పురవరంబు పథంబులు శ్రీకరంబులై
సహజమె శ్రీనివాసములు సంతతమున్ సదలంక్రియాస్థితుల్. 124

శా. కేళీసౌధము కేళిడోలికయునుం కేళీనగశ్రేణియుం
గేళీశైలము కేళిదీర్ఘికయునుం కేళీమరాళంబులున్
బోలన్ లేని గృహంబులే దొకటియుం బూఁబోండ్లు ప్రాణేశులన్
శ్రీలక్ష్మీ హరిమూర్తిభేదములు వర్ణింపంగ నిం కేటికిన్. 125

మ. బలభిన్నీలమణి ప్రతానకృత సోపానంబునం బన్నరా
గలసత్కంధర మందిరంబులు గళత్కల్పద్రు పుష్పావళీ
కలితస్వర్గ విశాలసానువులునై కన్పట్టు క్రీడాద్రులన్
లలనల్ మేఘవియుక్త చంచలలలీలం బొల్తురప్పాటిలోన్. 126

ఉ. రాకొమరుండు మన్మథుఁడు రాజనమొప్పఁగ నప్పురంబులో
నేకధనుర్ధరుం డగుచు నెమ్మొలుచూపు గుణీకృతాళి లీ
లాకల ఝంకృతుల్ సుదతులం బతులంగడు నొంచు నమ్మహా
భీకరమాని వైరికతి భీకరభంగి చెలంగఁ జేయుచున్. 127

---

1. మూలపాఠము—శరధిన్.

హరినాభీనవ పుండరీకమకరం । దాసారముఁ గ్రోలి త
ద్వారకర్పూర మయూరు సౌధనుమనో । వాతాయన ద్వారసం
చరణక్రీడ లొనర్చుచుం దిగుచు ని । చ్ఛాభంగ సంగీతను
స్వరభంగీతతి మందమారుతము ప । జ్జంగ్రు[1]మ్మరుఁ దత్పురిన్. 128

పాలమున్నీటి లో । తులనెంత దవ్వైన
జానుదఘ్నంబుగా । సంచరించుఁ
దివుటఁ దొండముసాచి । దిక్కరిణీ శ్రేణి
చరమాంస దేశముల్ । సంస్పృశించుఁ
కైలాసమేరు శృం । గముల వప్రక్రీడఁ
గొమ్ముల నలవ్రాకఁ । గూలఁద్రోచు,
సమదఘీంకారని । స్వనములఁ జక్రవా
ళాచల గుహాల సిం । హములఁ గలఁచు
సమదరక్షోధినాథ వ । క్షఃకవాట
పాటనోద్దండ తరచండ । బలభరమునఁ
బ్రకటకట దానపాన సం । భ్రమ దళీంద్ర
గానముల నొప్పునప్పురి । కరివరములు. 129

రూపముతోడి గాడ్పులు గ । రుత్తులు లేని ఖగంబు లశ్వలీ
లాపరినర్త నోల్లసిత । లాసిక వర్గము శౌర్యవార్ధిపీ
చీపటలంబు నాఁగవిల । సిల్లుచునుండు మనోజవంబుతోఁ
నాపురివాజిరాజి హరి । దశ్వుని యశ్వములన్న నవ్వుచున్. 130

భూరిబలోగ్ర హేమకశి । పు ప్రముఖాసురులం జయించి యు
వ్వీరులబొమ్మ పెండెమున । వ్రేలఁగ సంఘుల దిగ్విలీన ని
స్సార విరోధులై సుభట । సంజ్ఞకు మోహన చక్రలాంఛనో
దారభుజా క[2]లాపులయి । తత్పురిఁ గాల్వురు వ్రుల్తు రిమ్ములన్. 131

పరభృతచంచు సంచలిత । పల్లవముల్ మధులోల బంభరో
త్కరగత సూనముల్ శుకము । ఖ ప్రవిభిన్న ఫలంబుఁ గేలిసం
చరదబలా ప్రియప్రసవ । సద్మములై స[3]కలర్తుయుక్తమై
పురివన వైభవంబలరు । భూరిమనోహర సౌరభస్థితిన్. 132

రసికవధూవరుల్ కనక । రత్న విభూషణ విభ్రమంబుపై
విసికిపరిత్యజించి వెడ । విల్తుని కన్నులపండువైన సొం
పెసఁగఁగఁ బువ్వుసొమ్ము ధరి । యించి పరస్పరరూప దర్శనో
ల్లసిత పునఃపునస్స్మరత । లంపటులై సుఖియింతు రాపురిన్. 133

---

1. ఆ. పా. పజ్జంగ్రమ్మరం దత్పురిన్. 2. సుధీనులయి. 3. నకరార్తు.

చ. నిరతము నిర్మలామృతము ♦ నిండితలంకు కొలంకులంతరాం
తరములనుండ వేల్పుగను ♦ దమ్ములకుం బ్రియమాచరించుచుః
బరిఘుదనర్చుఁ దన్నగర ♦ పంకజవాసకటీ స్థలంబునం
గరము వెలుంగు వజ్రఫలకంబుల మేఖలలీలఁ గ్రాలుచున్. 134

మ. పరమబ్రహ్మము విష్ణుఁడీజగము లుత్పాదించి తద్రక్షకై
పురుషాకారముఁ దాల్చునాఁడు సిరితో భోగింప నీదుగ్ధసా
గరమధ్యంబున సర్వమోహనముగాఁ ♦ గల్పించినాఁ డమ్మహా
పురివైకుంఠము దానియొప్పు పొగడన్ ♦ భోగీంద్రుఁడుఁ జాలునే. 135

వ. ఇవ్విధంబున నపరిమితైశ్వర్య రేఖాలంకృతంబైన యావైకుంఠ దివ్యనగరం
బట్లు త్రిలోచనుండు లోచన పర్వంబుగాఁ జూచి సంతసంబునం బ్రవేశించి
రాజమార్గంబునం జనునప్పుడు. 136

శివుఁడు వైకుంఠములోఁ బ్రవేశించుట.

తే. తోరణాంభోజమకరంద ♦ ధారనర్ఘ్య
మొసఁగి మధుకర[1] మధురర ♦ వోక్తిఁ గుశల
మడిగి బాంధవ సంభావ ♦ నానుకూల
యయ్యెఁ బురలక్ష్మి పార్వతీ ♦ హరుల కపుడు. 137

తే. హరుని తనుదీప్తిచే నీల ♦ హర్మ్య చంద్ర
కాంత పాషాణముల జల ♦ కణములురుల
నాడెఁ బ్రోదినెమళ్లు కే ♦ కారవములఁ
గనకనూపుర ఘుళఘుళా ♦ త్కార మొసఁగ. 138

సీ. మృగమదాలేపము ♦ మెఱయు వేదికనద్రి
కూలభాగంబని ♦ కొమ్మఁ జిమ్మ
మరకత సౌధకో ♦ మల రుచులకుఁ దృణ
ప్రీతిమైనందంద ♦ మూతిఁ జాచు
నాపణరత్న ది ♦ వ్యచ్ఛాయ నిర్ఝరా
కృతిమైన నుఱక ♦ లంఘింపఁ జూచుఁ
దననీడ మణిభిత్తిఁ ♦ గని ప్రతీపకకుద్మ
దాశంకఁ గనలి[2] ఘుల్లనుచుఁ దిరుగు
తే. వెండితె[3]గడున నిలిచిన ♦ వీథులందు
తాండవము చూపునూపుర ♦ ధ్వనులతోడఁ

---

1. ఆ. పా. మొసగి మధుకర మధురోక్తిఁ గుశలమడిగి, బాంధవాయత్త సంభావనాను కూలమయ్యె. ప్రా. పా. మధుకర మధుకరవ్యోక్తి 2. ఆ. పా. గుర్రనుచు 3. ప్రా. పా. తెగడునవిలిచిన అ. పా. తగటునని నిలిచిన.

పసిడి మువ్వలపేరు జొంపంబు మెఱయ
నందికేశ్వరుఁ డీశ్వరానందలీల. 139

ముత్తెపుఁ జెఱఁగుల చిత్తంబు నిండించుఁ
గనకాంశుకంబుల కట్టుదనరఁ
బసపు కుంకుమచాయ నెసఁగు కుచంబుల
మందార పుష్పదామములు గ్రేల
నెలవంక తిరుణాము గలనెన్ను దుళ్లఁ గెం
పులచుక్క బొట్టులు చెలువు మీఱఁ
దాటంకవజ్రాంశుధాళధళ్యంబుతోఁ
జెక్కులచిఱునవ్వు చెంగలింప
శంఖచక్రాంక భుజలతల్ చారుముఖులు
పురపురంధ్రులు సంభ్రమంబునను వచ్చి
నిలయచత్వర వేదుల నిలిచి చూచి
రద్రిజాశంకరులను నెయ్యంబు తోడ. 140

శుకముఖోదితముక్తి సూచకభాగవ
తవిధేయులైన భాగవతవరులు
నుపనిషచ్ఛాస్త్ర సముత్కృష్ట గీతార్థ
గరిమ శోధించు భాగవతవరులు
ధృతివిశిష్టాద్వైతమత వైష్ణవాచార
గతి నివేదించు భాగవతవరులు
సావర్ణిముక్తి లక్షణము వచించు నా
గమయుక్తి మెచ్చు భాగవతవరులు
నింటిముంగిళ్ల నగరులనెనసి యున్న
యాసనంబులపై లేచి యచటనచటఁ
దమకు సముచిత సంభావనములు సేయ
నద్రిజయు నీశ్వరుండును సరిగియరిగి. 141

అంతఁ గొంతదవ్వనం బురమధ్యంబున ననేకకోటి సూర్యబింబ ప్రతిబింబ కంబు లనం బ్రతిభాసిల్లు పద్మరాగమణిఖండంబు లెడయెడలం గలిగి కనక రుచినిచయచకచకవ్యాకీర్ణంబై యగ్రభాగంబునఁ గృత్రిమమరాళ ద్వంద్వ మధ్యంబులం గెందామరపువ్వుల మువ్వంబున నివ్వటిల్లు పసిండి కుండలచాలు శోభిల్ల నాకాశంబొరయు ప్రాకారంబుతోడం గూడి ప్రత్యగ్రవిద్రుమద్వార స్తంభసముజ్జ్వల వజ్రకవాట ఘటితంబును, ధళధళాయమాన నవరత్నకీలితం

బును, బుష్పతోరణాభిరామంబును, బహిరంతర్వికచ చంద్రోపలవితర్దికా
శోభితంబును, దౌవారిక సహస్రదురవలోకితంబును నగు ప్రథమగోపుర
ద్వారంబు ప్రవేశించి వెండియును గుంకుమపంకాను లేపంబున నిగనిగలు
వారుచు నకాల సంధ్యారాగంబు సంపాదించుచు వివిధకుసుమకోరక నికరవిర
చిత రంగవల్లీసముల్లసితంబులగు ననేక ద్వారగోపుర ప్రాంగణంబులు
చూచుచునయ్యై ద్వారపాలక కృతావధానంబుల నభినందించుచుం బోయి
ముందట. 142

శివుఁడు నారాయణమూర్తి హజారమునొద్దకుఁ బోవుట.

సీ. శతధనుర్విస్తార చత్వరరత్నకు
ట్టిమభూమి మెఱుఁగు తండడములనీన
మండిత నవపుష్ప మాలికా సంకీర్ణ
భృంగసంగీత ప్రసంగ మడర
బహుపద్మరాగకుంభముల బాలాదిత్య
పాటలాంశువులు పైఁ బ్ర[1]బ్బికొనఁగ
నవరత్న చిత్రితప్రవిమలోల్లోలకాం
తులు క్రిందఁబెక్కువన్నెలు రచింప
తే. పసిడికంబాలు వేయింట బాగుమీఱి
మరకతోపల సోపాన మార్గమిడిన
పెద్దమొగసాల మేడసంప్రీతిగాంచి
వాహనముడిగ్గె శివుఁడు పార్వతియుఁదాను. 143

వ. ఇవ్విధంబున శంభుండు ప్రమథగణ పరివృతుండై ప్రియకాంతయుం దానును
వచ్చి పెద్ద కొలువుకూటంబుముందర వాహనావతరణంబు చేసియుండుట
వేత్రపాలురవలన విని నారాయణుండు. 144

నారాయణమూర్తి శివపార్వతుల కెదురుగావచ్చినప్పటి విధము.

క. తనమాయా[2]శ్రీలీలలు
వినిక్రమ్మరఁ జూడవచ్చు విధమిదియనినె
మ్మనమున నవ్వుచు నెదురుగఁ
జనుదెంచెన్ లోననుండి సంప్రీతిదగన్. 145

మ. హరి యంతఃపురినుండి వచ్చుటయు నయ్యైసేవకై యున్నవా
రు రువేగంబున వాసుదేవ శుకముఖ్యుల్ చేరి కాళాంజి యొ

1. ఆ. పా. ప్రజ్వరిల్ల. 2. ఆ. పా. విభ్రమకులు.

క్కరుఁడొక్కఁ డడపంబొకండు నిజఖడ్గంబు న్వహింపంగ నొ
క్కరుఁ డొప్పారఁగఁ బట్టెను జ్వలితముక్తాచ్ఛత్ర మగ్రంబునన్. 146

వెండియు విష్వక్సేనుండు కైదండ యొసంగం గనక వేత్రపాణులగుచుఁ జండ
ప్రచండ జయవిజయకుముద కుముదాక్షులు ముందట ని[1]తయితో మహాదేవ
యను నాలోకశబ్దంబులు బలుకం బసిఁడిగొడుగు పావాలుగిలుకలకుం దోడై
శ్రీపాదపద్మంబుల నిగమాంత నూపుర ఝుళంఝుళ ధ్వానంబులు చెలంగఁ
దరంగరేఖాభంగి నపాంగంబులం గరుణారసంబు దొలఁకఁ బంకజలోచనా
సహస్రంబులు ధవళచామరంబులు వీవఁ గనకపీతాంబర మయూఖరేఖాలం
కృతుండై, మూర్తిమంతంబులై శంఖ చక్రంబు లిరువంకలంజనుదేర ననంత
విలాసవైభవంబున శుద్ధాంత కేళీభవనంబులు వెలువడి గంభీరయానంబునఁ
జనుదెంచి యాద పతుల నవలోకించి. 147

శ్రీరమణీ గురుకుచ కా
శ్మీర[2]ద్రవసిక్తమగుచు మెఱయు నురమునన్
వారిజ నాభుండప్పుడు
గారవమునఁ బ్రమథనాథుఁ గౌఁగిటఁ జేర్చెన్. 148

ఇట్లు కౌఁగిలించి యన్యోన్య మధురాలోకన జనిత కౌతుకంబునం బొదలి
యద్రిజఁ గుశలంబడిగి పద్మనాభుండు సబహుమానంబుగా నయ్యిద్దఱిఁ
దోడ్కొని కొలువుకూటంబునకు విజయంచేసి వారికి నొక్క భద్రపీఠంబు
చూపి నిజసింహాసనాగ్రంబు నలంకరించె, నంతఁ గ్రమక్రమంబునఁ బితా
మహప్రముఖ దేవగణంబులు గంధర్వాప్సరస్సిద్ధ విద్యాధర వ్రాతంబు
నరుగుదెంచి యద్దేవదేవునకుం బొడసూపి యుచితస్థానంబులం గొలిచియుండి
రాసమయంబున, 149

అవధాన తత్పరంబై
యవనీశ్వర చూడనొప్పె హరికొలువపుడా
శివపద్మోద్భవ వాసవ
దివిజర్షి ప్రమథపూజ్య దివ్యవిభూతిన్. 150

లక్ష్మీ పార్వతులు కలుసుకొనుట.

తే. గౌరివచ్చుట యెఱిఁగి శ్రీకాంత దివ్య
కామినులు గొల్వ శుద్ధాంత సీమనుండి
కౌతుకస్మేర వక్త్ర పంకజముతోడ
వచ్చెఁ గొలువెల్ల సంతోషవార్ధిఁ దేల. 151

1 నితాంతాయతో మహాదేవ. 2. ప్రా. పా. భ్రమ.

తే. కలిమిచూపుల నెత్తమ్మి కంటికెదురు
గాఁగవచ్చిన నగజాతఁ గౌఁగిలించి
తగినపూజలఁదనిపి సంతసముతోడ
నేక పీఠస్థయయ్యె నయ్యింతితోడ. 152

నారదుఁడు విష్ణుమాయాగానము సేయుట.

క. ఆవేళ నారదుఁడు వీ
ణావాదన కేళిఁ దేల్చి నారాయణు నా
నావిధ తన్నిజమాయా
వ్యావృత్తుల గీతసరణి నమరులు మెచ్చన్. 153

వ. వెండియుఁ బర్యాయంబున గంధర్వ యక్షకిన్నర కింపురుష సిద్ధవిద్యాధరాదు
లయ్యై విద్యల వైశారద్యంబులు చూపిరి. తదనంతరంబ నముచితగోష్ఠి సలిపి
తన వచ్చినరాక ముఖావలోకనంబునం బ్రమథులకు నెఱుకపఱచి యలతి
నవ్వు నివ్వటిల్ల శివుండు పుండరీకాక్షునకు నిట్లనియె. 154

విష్ణుమూర్తియొక్క మాయామోహినీరూపము చూడవలెనని సాంబమూర్తి కోరుట.

చ. [1]తరలకవార్ధిఁ ద్రచ్చి యమృతం బొడఁగూర్చి బలాఢ్యులై నిశా
చరులుహరించినం గపటచంచలలోచనవై [2]హరించి నీ
వెరవునఁబుచ్చి దివ్యులకు విందులుబెట్టి త్రిలోకపర్వమై
తిరిగిన నీ వినోదము మఱిదిం బ్రియమయ్యెడుఁజూడ నచ్యుతా. 155

క. నారదుఁడుచెప్పె మదనో
దారభవత్కామినీ విహారవిలాస
శ్రీరామణీయకంబును
నారాయణ నామనంబునకుఁ బండువుగాన్. 156

ఉ. ఏమెయినింతరూపము వహించితొ యెంత విలాససంపదన్
గాముని నాక్రమించితివొ కౌతుకమొప్పఁగ నే క్రమంబునన్
బూమెలఁదేల్చితో దనుజపుంగవ దేవమునీంద్ర వర్యులన్
దామరసాక్ష నాకుఁ బ్రమదంబునఁ జూపుము తద్వినోదముల్. 157

తే. హరివధూలీల మోహించె నఖిలజగము
నావిలాసంబు చూచిన నథపనీవు
నంగజభ్రాంతిఁ జరియింతు వనుచు నన్నుఁ
బంతముగనాడె నారద పారికాంక్షి. 158

1. ఆ. పా. తడయక. 2. ఆ. పా. కరంచి నెవెరవున.

క. దేవాసురమును లట్లన
నీవును మోహింతువనిన నీచోక్తులకున్
భావమునఁ గనలి వచ్చితిఁ
గావింపుము మాయ నీప్రగల్భతఁ జూతున్. 159

ఉ. దానవదేవ సిద్ధమునిఖేచరమానవ ముఖ్యులందఱున్
నీనలినేక్షణాంగ రమణీయగుణంబుల మోహితాత్ములన్
దీనతనొంది క్రుమ్మరుట తెల్లమి వారలు వీరివీరిలో
నా నెఱియుంభవత్కపట నాటకమున్ విభజింతు మియ్యెడన్. 160

ఉ. నామది నిర్వికారమును నావిజితేంద్రియతా నిరూఢియుం
నీమహనీయ మాయయును నేఁడమరుల్ గనిమెత్తురందఱుం
దామరసాక్షచూపు జెడిదంబుగ నీకలమాయ యెల్లనా
దీమస మెల్లఁ జూపెద నతిస్థిరయోగ నిరూఢిపెంపునన్. 161

వ. అని మహాయోగి పుంగవుండైన యనంగదమునుండు తనయొద్దమున్న విష్ణుమాయం బ్రకటించి సకలంబును హరిమాయా మగ్నంబనియును పరమసాత్త్విక జ్ఞానవంతులగు హరిభక్తులకుం దక్కఁ దక్కిన వారెవ్వరికి నమ్మాయ గడప రాదనియును మఱియంతటం బోక సామాన్యదేవదానవులం బలెనే మహానుభావుండగు దన్నుం బరిగణింపక నీవైన నమ్మాయవలనఁ దరింపలేవనియును దిరస్కారగర్భంబుగాఁ బలికిన కలహప్రియు నప్పటికిఁ గోపింపక సైరించి కార్యానంతరంబున వారించువాఁడై మచ్చరంబునవచ్చి చిత్తక్షోభంబుతోడ వనజనాభుతో నంతఃకోపతా[1]మసుఁడై పలుకునవ్విరూపాక్షుని రూక్షవచనంబులకు ననుగుణంబుగాఁ బ్రమథశ్రేష్ఠులు క్రోధపరుషభాషణంబులం గడకన్నులం గెంపుదోఁప నిట్లనిరి. 162

ప్రమథులు నదేప్రకారమహంకరించి పలుకుట.

తే. కూపమండూకమును బోలెఁ గొంచెమైన
నీదు వెడమా[2]ట దామున్ను నీచబుద్ధి
యధికగుణగణ్యుఁడైన యీయభవునాడె
నితరులను బోలె నీమాని యెఱుకమాలి. 163

ఉ. [3]మాయలముంచు నిన్నయిన మచ్చరికించిన విష్ణుఁడంచు నుం
బాయక రుద్రునిం బలికెఁ బల్కినయప్పుడె పండ్లు డుల్లఁగా
వ్రేయుదు మీవెడంగు మునివేగిరమేలని భర్త మాన్పఁగాఁ
బోయెనుగాక యీపనులు బోయినపిమ్మటఁ జెప్పనేటికిన్. 164

1. ప్రా. కోపతాపసుండై. 2. వెడమాయదాముని నీచబుద్ధి 3. మాయలు ముంచు, నిన్ననిన మచ్చరకించునా విష్ణుడంచు.

ఉ. ఆతనికల్ల నేమిటికి నాతఁడు పల్కినయట్లు నీవు నీ
గాతలెపల్కి మాయలఁ బ్రగల్భతఁ జూపినఁ జూచిరోసియ
జ్ఞాతభవాది దివ్యముని సంఘము ముందటఁ బొల్లువుచ్చి వి
ఖ్యాతిగఁ గ్రమ్మఱంజనుట కార్యముగాక తలంచి చూచినన్. 165

క. నీమాయకోలఁది యీముని
యేమై మున్నెఱిఁగి నాఁడొ యెఱుఁగకయున్నన్
దామెఱసి పంతమాడునె
భూమింగల చోట్లనెల్ల బూమెలు గాఁగన్. 166

చ. మొదల నిశాచరాధముల మూఢులదుర్విషయాభిలాషులన్
మదనవికారతత్పరుల మాయలఁబెట్టుట చెప్పనేల య
య్యదనునసిద్ధ సంయమి మహావిజితేంద్రియులు న్మనోభవ
ప్రదరవిభిన్నులై రనుచుఁ బల్కె మునీంద్రుఁడు నీవధూక్రియన్. 167

ఉ. నీతరుణీ విలాసమున నెమ్మదిఁదాల్మినిఁదూలి యమ్మనో
జాతనిశాతబాణములఁ జంచలులైన మునీంద్రు లెవ్వరో
చూతము వీరు వారనుచుఁ జూపిన నీసభలోనె లే[1] రెకాం
తాతరళాత్ములున్ననులె తాపసులే విజితేంద్రియాత్మలే. 168

వ. అని ప్రమథులు పతిహితంబుగాఁ బెక్కుభంగుల నారదుని భర్జించి హరిని ధిక్కరించి బీరంబులు పలుకుచుండి రాసమయంబున. 169

అందుకు విష్ణుమూర్తి యోచన సేయుట.

చ. ప్రమథగణంబులాడు బహుభాషలు శంకరుఁ డీరసంబునన్
దమకముతోడవచ్చిన విధంబును నారదు నిశ్చయంపు భా
వముగని మందహాస మొదవన్ వనతాననుఁడై నిమేషమా
త్రము హరియూరకుండె నుచితక్రమమూరయుచున్ మనంబున్. 170

వ. అప్పుడు. 171

సీ. మాఱుత్తరములేక మాధవుం డున్నవాఁ
డది యేమొకో యని యరయువారు
మనబోంట్లఁగాక యీమాయలు సోకునే
దర్పకాంతకునని తలఁచువారు
నేఁడేని యిద్దఱి నెఱతనంబులుగాన
నయ్యెడుమని మదినరయువారు
హరునేవిధంబున నైన యీ హరి మాయ
నెలయించునని నిశ్చయించువారు

1. వేరె.

తే. నైరిసురమునిముఖులు తదవసరమున
నాప్రతిజ్ఞాప్రతిష్ఠ యొనర్పమున్న
భావమిదియని విభుఁడున్న భావమెల్ల
నారదుఁడు తన్మనఃప్రసన్నత నెఱింగె. 172

క. అందఱునయ్యో విధముల
నందకధరచిత్తవృత్తి నాటినతలఁపె
ల్లం దమతమ మతముల కొలఁ
దందరయుచు నుండిరమరు లాసమయమునన్. 173

వ. సర్వాంతర్యామి యగు నయ్యనంతుండు తన యంతర్గతంబున నమృతార్థంబు దుష్టదానవ వంచనంబునకై పూనినమదీయ మానినీరూపవిలసనంబు చూచిన వాఁడై నారదుండు [1]వార్తావాహుండు గావున సకలలోకంబుల బహుప్రకారంబులఁ బ్రకటించుచు వచ్చివచ్చి తన ప్రోలవినోదంబుగాఁ బ్రసంగించినఁ బ్రమథులుం దానును నేమని యాక్షేపించినాఁడో, దానికై కథానుకథనంబున దేవరవైనం జూచిన మోహింతువని యత్యాశ్చర్యంబుగాఁ బ్రస్తుతించిన నదితన్మందిరస్వీకారంబు సేయుటగాఁ దలంచి యభిమానించి క్రమ్మఱ నాకపటసుందరీ సౌందర్యంబుచూచి మోహింపక నిర్వికారంబునం బోవు వాఁడనని సంకల్పించుకొని వచ్చినవాఁడు, సాంత్వవచనంబులం బోవు వాఁడు కాఁడు, దీనికేమిసేయువాఁడ, నమ్మహాత్మునిచిత్తంబు సంక్షోభింపం జేయవలసె, నీతని తమకంబు కొలందిగాదు, ప్రమథులు నిర్వాణత్వంబు చూపి బీరంబులు పలుకుచున్నవారు, వీరినెవ్విధంబుననైన నీ వేళకుం ద్రోచి పంపితినేని నారదునకుఁ దలయెత్తుకొనరాదు, నేఁడు వీరిని మోసపుచ్చి సిగ్గు పఱుపకుంటినేని గెంటసంబాడి నవ్వుదురని నానావిధంబుల నూహించి మాధవుండు కొండొకప్రొద్దునకు మాయామందస్మిత సుందరంబగు వదనారవిందం బల్లనయెత్తి భూతభర్త కిట్లనియె. 174

మోహినీరూప మేలచూడవలె నీపంతము మానుమని శివునితో విష్ణువు చెప్పుట.

క. అమృతార్థంబమరులకై
కమలేక్షణ నై విశార కలనన్ మాయా
భ్రమలంబెట్టితిఁగాక
ట్లమరునె యోగీశ్వరుండ వగు నీయెదుటన్. 175

ఉ. నీవు మహానుభావుఁడవు నిర్మలయోగ నిరూఢమాని సం
భావిత దివ్యమూర్తివి ప్రభావసమగ్రుఁడ విట్టినీకు చే

1. ప్రా. ప్ర. వార్తార్థుండుగావున. ఆ. పా. వార్తవాహుండు.

తోవికృతి ప్రపంచములు దోచునె యింతుల దుర్వికార మా
యావిషమ ప్రకారముల నన్యులకుంబలె భూతనాయకా. 176

మ. మముసఖ్యంబునఁ జూడవచ్చి హితసన్నాహంబులం బూజలం
బ్రమదంబందక యల్పకార్యమునకై భావంబు వేఱొక్క చం
దము గావించుచు నీగుణంబు గడుఁజిత్తక్షోభముం జెంది దు
ర్దమవాఙ్నిష్ఠుర వృత్తిఁజూపుటకు నాకత్నన్ మెచ్చెది[1] ల్లోటికిన్. 177

క. కనకాస్యాదులకై చూ
పినావని[2] తా విలాస వేళలగుణముల్
మనుదెలియవె యా భంగిని
దనుజులకుం జూపినాఁడ దర్పకదమనా. 178

చ. అదియును నీకుఁజూడఁ బ్రియమైన నొకానొక కార్యవేళఁ జూ
పెద నిపుడేల యింద్రియ విశేషదముఁబొంది మనంబు తాల్మిబి
ట్టదరఁగఁజేసి యూరక మహాత్ముల నిశ్చయదివ్యయోగ సం
పదఁగుదియింప నీసుజన మండలియందు నవేందుశేఖరా. 179

ఉ. నావుడు శంభుఁడిట్లనియె నారదు పంతము నిల్పుటొండె నే
భావజునేఁడుగెల్చి కృతిభంగిఁ బ్రసిద్ధికి నెక్కుటొండె గా
కీ వెడమాటలం జనుదునే మురమర్దననేఁడు నువ్వె కా
ర్యావసరంబు నీకును మహద్భ్రము మాయల పెంపుచూపఁగన్. 180

క. నామీఁదయానసుమ్మీ
తామరసదళాక్షయన్యథా చిత్తుఁడవై
నీమాయా స్త్రీరూపము
నాముందటఁ జూపకున్న నమ్మన్ గ్రీడన్. 181

క. అని రుద్రుఁడు వాలాయము
తనునొత్తిలి పలుకఁబలుకఁ దగనిట్లనియెన్.
వనజాక్షుఁడు బ్రహ్మమర
మునులకుఁ గర్ణోత్సవముగ ముగ్ధేందు ధరున్. 182

చ. పలుమఱు మాన్యుఁడంచు నినుభంగమొనర్పక సఖ్యమూఁది నీ
యలుకకునోర్చి నీప్రమథులాడెడు కర్ణకఠోరభాషలన్
దలఁకకనీకునేఁ బ్రియము తద్దయుఁ జెప్పిన నియ్యకొనక నా
పొలఁతుక రూపుచూచుటకె పొంగెదు చూచెదుగాక యేమనన్. 183

1. మెచ్చితిల్లోటికిన్. 2. ఆ. పా. మాయావిలాస.

వ. అని భక్తవచన ప్రతిపాలకుండును జగన్నాటక సూత్రధారుండును [1]సకలగుణ సంపన్నుండునునగు వెన్నుండు చిన్నినగవు మొగంబునం జిగురుకొల్పి నారదుని ప్రతిజ్ఞ నిల్పువాఁడై యతని నవలోకించి. 184

క. ఫాలవిలోచన పద్మా
జ్వాలల మరు నేర్చినాఁడు సర్వజ్ఞుఁడు కాం
తాలీలల మోహించునె
యేలాపంతంబు పలికి తీహరుతోడన్. 185

వ. అనినఁ గరంబులు ముకుళించి విరించిసూనుండు కలహాభోజనుండు గావున నయ్యిద్దఱకు వివాదంబగుటకు సంతసించుచు హరియభిప్రాయం బెఱింగి యిట్లనియె. 186

నారదుఁడు విష్ణుమూర్తిని, నాతనిమాయను నుత్కర్షచేయుట.

శా. దేవా దేవర దివ్యతత్వము మహాధీరుల్ పరబ్రహ్మ వి
ద్యావేదుల్ నిజసాత్వికోత్తములు, సత్యజ్ఞానవంతుల్ మదిన్
భావింపంగలరేమొ కాక యితరుల్ భావింపఁగా శక్తులే
యీవాణీశ శివామరుల్ దెలియరే యీ యర్థమాత్మేశ్వరా. 187

క. ఛందంబునకును వాక్కున
కందఁగరాకున్న నీ చిదాకృతి విద్యా
మందు లెఱుంగరు విజ్ఞా
నేందుజ్యోత్స్నా ప్రసన్న హృదయులు దక్కన్. 188

తే. అట్లు బ్రహ్మైక తేజమై యలరునీవు
భూరిమాయా బలంబున భువనచయము
బహుచరాచరకోటి సంపదలనించి
ప్రభుఁడవై యుంట యిది వేదభాషితంబు. 189

క. ఇటువంటి నీవు మాయా
నటనకళా ప్రౌఢిచూపి నన్ భ్రమయుక యెం
తటివారు యోగవిద్యా
పటుబుద్ధివహించి నిల్వఁబడువా రుర్విన్. 190

మ. అదియో యేల యెఱుంగరే మునులు నీ యంభోజజాతుండు నీ
మదవత్యుత్కటరూప విభ్రమమునన్ మానంబు వేతూలినన్
మదమాద్యన్మదనాస్త్ర నిర్దళిత మర్మస్థానులై పోక బ
ల్లిదులై యెవ్వరు నిర్వికారమునఁ దాల్మిన్ జెంద లేకుండుటల్. 191

1. సత్యసంపన్నుండు

వ. దేవగవట్లు సముద్రమథన సంభవంబైన యమృతకుంభంబు హరియించిన యసురుల మోసపుచ్చి యమృతంబు గొనుటకై కపటకామినీ రూపంబుఁ దాల్చి యానక్తంచరులు మున్నుగా సకల లోకంబులను మోహింపఁ జేయుట జగంబులం బ్రసంగించుచుఁ బోయిపోయి కైలాసంబునఁ బ్రమథగణ పరివృతుండైన యమ్మహాదేవుని సన్నిధానంబున నుతియించిన మిథ్యాలాపంబులని నన్ను నపహసించి తన నిర్వికారత్వంబు ప్రకటించుకొని యహంకరించిన. 192

శా. పంతంబాడితిఁ ఫాలలోచనునితోఁ బ్రహ్మాదులుం బోలెనా
వంతైనన్ గడువంగలేక హరిమాయామోహచక్రంబునన్
భ్రాంతింబొందుదు వా జగత్పతివధూ రతోల్లసత్క్రీడలన్
జెంతన్నిల్చిన నీవునంచుఁ ద్రిజగత్సిద్ధంబుగాఁ దత్సభన్. 193

క. ఇది యపరాధంబని మీ
మదిఁజూడక భక్తవరద మనమునకింపై
నదియాచరింపు మనుచుం
దుదిఁదోపం బలికె నారదుఁడు సకలంబున్. 194

ఉ. అంతయు దివ్యచిత్తమున నారసిమాయలు సంఘటించి శ్రీ
కాంతుఁడు తత్సభాసదులఁ గాలగళుం బ్రియమారఁజూచె వ
క్త్రాంతర సుప్రసాద దరహాసరసామృతవీచిదోపఁగా
నంతటనేమి చెప్పుదు ధరాధిప వల్లభయద్భుతంబుగన్. 195

{ విష్ణుమాయా ప్రభావముచేత ముందుగానే శివునికి మన్మథ వికారములు పుట్టుట. }

క. ఆయంగజగురు నగవున
నాయంగజవైరి యంగజానందకళా
శ్రీయుక్తుఁడయ్యె వెన్నెల
సోయగమునఁ గైరవ ప్రసూనము పోలెన్. 196

సీ. అవయవంబులు గరుపారె నానందాశ్రు
కణములు దొరఁగె మై కంపమడరె
జడతవాటిల్లె వైస్వర్యంబు జనియించెఁ
బులకాంకురంబులు పొడమెఁ గలయ
మోములు వైవర్ణ్యమునఁ బొందెనందంద
శ్రమవారి పూరంబు జాలువాఱె
నుల్లాసమునఁ బొందె నుల్లంబు నంగజో
త్సాహాను రాగముల్ సందడించె

తే. భావివైష్ణవ మాయాసతీవిలాస
జాతపరితాప భారసూచకముగాఁగ
నప్పుడేమని చెప్పుదు - నవనినాథ
కొలువు వారికినెల్లఁ గోర్కులు దలిర్ప. 197

మాయామోహిని యవతరించి వచ్చుట.

క. హరి యోగమాయ మదిసం
స్మరియించిన మాత్రనపుడె - మనుజేశ్వర యా
పురహర ముఖులముఖంబులఁ
గరమరుదుగ మదనకాంతి - కళ దైవారన్. 198

చ. కలకలనవ్వు నెమ్మొగము - కాటుకరేఖల సోయగంపు చూ
పులు నెలవంక నెన్నుదురు - భ్రూలతికావలనంబు మన్మథా
కులహృదయంబుఁ గల్గి కుచ - కుంభభరానత మధ్యవల్లితోఁ
జెలఁగుచువచ్చె నొక్కముద - సింధురయాన సభాగ్రసీమకున్. 199

సీ. నాసాపుటముల కానంద సంపాదియై
పచరించె నొకవింత - పరిమళంబు
చెవులకుఁ బండువై - చిత్తంబు ఝల్లనఁ
గెరలెనపూర్వ భృంగీస్వనంబు
కనుఁగొనల్ మిఱుమిట్లు - గొనఁదళుక్కునఁ బర్వె
గుఱుతు సేయఁగరాని - మెఱుఁగు దీఁగె
యంగంబులుప్పొంగ - హర్మ్యరత్నశ్రేణి
మోహనపుత్రికా - మూర్తిదోఁచె
తే. నతివ చనుదేర ముందఱ - నంతనంత
నవ్యతనుగంధమును నూపురారవంబు
నంగదీప్తియు సతిరూపునయ్యెఁ బిదపఁ
జోద్యమందుచు సభవారు - చూడఁజూడ. 200

ఆమోహినీ కాంతఁ జూచి సకలమైనవారు మెచ్చుకొనుట.

చ. మదననిధాన దేవతయొ - మానినియై తిలకింపవచ్చు స
మ్మదరసపూరమో సురత - మంత్రనియంత్రిత యంత్రమూర్తియో
సదమల దివ్యయోగిజన - సంఘముపాలిటి విష్ణుశక్తియో
యదియని యవ్విలాసవతి - నందఱుఁజూచిరి యుత్సవంబునన్. 201

శా. మందాందోళిత కుండలద్వయముతో - మందస్మిత శ్రీలతో
మందార ప్రసవాంచితాలకమిళ - న్మత్తాళిగానంబుతోఁ

గందర్పక్షితి పాలగంధ గజరాడ్గంభీర యానంబుతో
సౌందర్యాకలమైన యాఁపాలఁతి యాస్థానంబు వే జాసినన్. 202

చ. కొలువున నున్నయచ్చరలు సుందరి మైందవ చంద్రికారుచిన్
నలినులభంగి సిగ్గునఁ బెనంగిరి శ్రీనగజావధూమణుల్
వెలవెలఁబాఱెఁ దద్భవన విస్ఫుటకృత్రిమ రత్నపుత్రికా
విలసన మవ్విలాసవతి విభ్రమకాంతులు మింటఁదోఁచినన్. 203

మోహినీకాంతా విలాస వర్ణనము.

సీ. వేయుమన్మథుల పూర్వింటికోలల బారు
పరుసున దృక్స్వరం పరలు నిగుడ
లక్షపద్మముల యుల్లాసంబు పొది గొన్న
కరణి నెమ్మోమును వికాస మడరఁ
గోటిచంద్ర ద్యుతుల్ కొనసాగుచున్న రూ
పంబునఁ దనుదీప్తి ప్రజ్వరిల్ల
శతకోటి రతివధూ సౌభాగ్యమెసలారు
పగిదిలావణ్య సంపద దనర్ప

తే. నఖిలదివ్యాంగనా సమభ్యర్చితాంగ
విభ్రమాసక్తి మరుఁడు వెన్వెంటరాఁగఁ
జొచ్చె నాస్థానసదనంబు శోభనాంగి
చంద్రకౌముదిఁ గుముదపుష్పంబువోలె. 204

వ. ఇట్లు మదనకామధేనువు చందంబున ననంగ మంగళాధిదేవత తెఱంగున,
సంకల్పభవ కల్పలతికలాగునఁ గామసముద్ర కల్లోలిక విధంబునం గుసుమశర
వర్షాగమ తటిద్వల్లి మురిపెంబున నిక్షుకోదండవీర లక్ష్మీలక్షణంబున సాక్షా
త్కరించిన, లత్తుకరసంబు జొత్తిల్లుచుం బ్రణయాపరాధనాయక వక్షస్తాడన
ప్రసాదదాన శౌండంబులై వందనీయంబులైన యడుగు కెందమ్ములును,
ప్రసూనతూణీర లావణ్యంబు గణింపక భుజంగ భయంకరంబులై మరుని
మువ్వల కోలలుపోలె రవ్వళింజూపు రవలయందియలుగల జంఘాకాండం
బులును, నునుపసిండి నిగనిగ లలరారుచు వల్లభ భద్రదంతావళంబుల
బంధించి కట్టుగంబంబులైన మెఱుంగుఁ దొడలును, ననంగ మంగళ గృహోప
కంఠ నాభీ సరోవరకనక సైకతంబై విటరాజహంస విహారణపదంబైన నితంబ
బింబంబును, మందపవన కంపితంబగు లేఁదీఁగెభాగున జలదరింపుచు యువ
శ్రేష్ఠులకు నస్తినాస్తి వివాదసందేహ హేతువైన తనుమధ్యంబును, రతిరాజ
పట్టాభిషేకసమయ సమభ్యర్చిత కనక కలశంబుల విలాసంబుల నవకుంకుమ
స్థాసక పుష్పమాల్యా లంకృతంబులై రసికకాముక గాఢాలింగనబంధ

భ్రమానుబంధ బంధురంబులైన గురుకుచ కోరకంబులును, పంకజనాళ శంకాకరంబులై వియుక్తదయిత మోహపాశంబు లనుటకుందగిన శాతనఖాగ్రంబులైన హస్తంబులును, త్రిరేఖా విలసితంబై వల్లభ రతిరాజ్యప్రవేశసమయ విజయ శంఖంబైన గళంబును, ప్రణయరంభానునయపరికర గ్రాహ్యంబై కోమలతాళీ శలాటుబీజ విరాజితంబైన చుబుకంబును, పున్నమనిండు చందురుని చందంబునం బ్రసన్నంబై పాంథజన మనస్సంతాపహరణ కారణ సుధారస రసికమందస్మిత సుందరంబైన నెమ్మొగంబును పరిపక్వబింబికాఫలరూపంబున, రసమయంబై ప్రాణేశ్వరతృష్ణాపిపాసా ప్రశమన సమర్థంబగు నమృతం బాస్వాదింప నింపైన యరుణాధరంబును, మనోహర సౌరభసౌభాగ్య నిశ్వాసమారుతంబునం బ్రియులముఖ కమలంబులు వాసించు నాసికాచంపకంబును, శ్రీకారసదృశంబులై వియోగిదురభిమాన లతోచ్ఛేదనరత మదన నిశాత చక్రంబులనం బ్రజ్వరిల్లు వజ్రతాటంక చక్రంబులుగల శ్రవణంబులును, మందస్మిత స్మేరంబులై మనోరమణ రమణీయముఖావలోకనముకురబింబంబులై విడంబించు మృదుకపోల పాలికలును, ముత్తియంపు చిప్పల యొప్పిదంబున విప్పారి, హృదయకమలసముద్భూతమదనానురాగ మకరందంబుచిందుచు వెక్కసంబైన వెన్నెల రసంబు పుక్కిలించు చకోరంబులన నలరు దరహసిత విలోచనంబులును, పారిజాత ప్రసూనగర్భ నిర్భరంబులై విరహి మర్మభవనంబులై పెంజీకటి సిరులనించు నింద్రనీలఖండ ఖచితమయూర పింఛసమానంబైన సాలక కేశపాశంబులును, దనకు సహజాలంకారంబులై పొలుపార సముచిత దివ్యాంబరాభరణ భూషితయై మదాలసత్వంబును, మనోహరలీలా మధురిమంబును, వ్రీడానమ్రభావంబును, వీక్షావిలసనంబును, నంతర్హాసంబును, ననంగ తౌల్యంబును క్షణక్షణ సాత్త్వికోదయంబును, బుట్టింపంజాలు యౌవనంపుసిరులు దైవాఱ సర్వమోహినియై సంసార సుఖసారంబైన మన్మథ బ్రహ్మవిద్యాతత్త్వంబే ప్రమాణంబని చిదానంద కళలు తనయందకాని లేవను నుద్యోగంబుగలిగి యక్కలువకంటి పురోభాగంబున నిలిచిన. 205

{ మోహినీకాంతను జూడఁగానే శివునికిని బ్రహ్మర్షులు మొదలైన వారికిని సాత్త్వికోదయమగుట చిత్త వైకల్యము పుట్టుట. }

౧. కలఁగెంజిత్తముగుండె ఝల్లుమని యొంగంపించె దేహంబు క
న్నులఁ గెన్నెక్కెఁ జలించె ధాతువులు వేన్నుండట్లు మాయాసతీ
కలనన్ గామకళా సహస్రరసికోత్కంఠన్ విజృంభించినన్
వలరాజంటని యోగినంచు విరతిన్ వర్తించునాశూలికిన్. 206

తే. బ్రహ్మ యోగీంద్రదేవ దిక్పాలవరులు
భ్రమనుపడి చూచుచుండిరి మగువచెలువు
ప్రమథులన్యోన్య పరిరంభ బద్ధులైరి
వికలితేంద్రియులై వెడవిలుతుచేత. 207

ఉ. ఎంతటివారు ధైర్యము వహింపఁగ నెంతటివారు మోహ వి
భ్రాంతులుగాక యీజగతిపై నిక రుద్రునికంటె యౌవనా
నంత విలాసరేఖఁ దరళాక్షి రతోత్సవ సంభ్రమంబునం
జింతవహించి తేనగవుఁ జిల్కుచు మన్మథుఁ బ్రోదిచేసినన్. 208

సీ. నిశ్చలితధ్యాన నియమంబు లలితాంగి
తోరంపు రూపంబు దోఁచుదాఁక
మహనీయ జపనిష్ఠ మత్తేభగామినీ
శోభనాగమనంబు చూచుదాఁక
నిజకులాచారంబు నీరేజపత్రాక్షి
కడకంటి చూపుపైఁ బడినదాఁక
నుగ్రతపోవృత్తి యువతీశిరోమణి
యౌవన సౌభాగ్య మబ్బుదాఁక

తే. సంతతేంద్రియ నిర్బంధ శక్తియబల
యలతిసిగ్గున సొబగుమే నదురుదాఁక
గాక యామీఁద సాగునే కంతుచేతఁ
గాళగళుఁడైన బ్రహ్మర్షి గణములైన. 209

ఉ. ఏమని చెప్పుదుం గురుకులేశ్వర వైష్ణవమాయ కొల్వునం
దామర సాక్షుఁ డప్పటి విధంబున నున్నటులుండఁగానె బ్ర
హ్మమరమౌని కోటులకు నచ్చెరువై పరమాత్మయోగ వి
ద్యామణియైన శంభుహృదయంబు ముదంబునఁ దేల్చె నాక్రియన్. 210

మోహినీకాంతనుఁజూచి శివుఁడు మెచ్చుకొని వర్ణించుట.

తే. ఇవ్విధంబునఁ గొలువెల్ల నిందువదన
భువనమోహనలీల నొప్పారె నపుడు
పూర్ణిమా చంద్ర చంద్రికాస్ఫూర్తిచేతఁ
బాలకడలియుఁబోలె భూపాలచంద్ర. 211

క. కొలువెల్లఁ దనవశంబై
తిలకింపఁగఁ జేసి మదవతీ రత్నము ని
ర్మలచంద్ర దేవతాకృతిఁ
జెలువారఁగఁ జూచి శివుఁడు చిత్తములోనన్. 212

క. భళిరే! సతినైపుట్టిన
వలదా యిటువంటిరూప § వైఖరి లీలా
విలసనముఁజూపి పురుషుల
తలఁపులు ఛేదించి వలపు § దలకొలుపంగన్. 213

శా. వందారుప్రియ ఫాలభాగమున న§వ్యాజప్రసాదంబుతో
నందంబైన యలంక్రియా సరణిలా§క్షాంకంబు సోఁకించుచున్
గెందమ్ముల్ దనయన్నదమ్ములయి రా§గిల్లన్ మనఃప్రీతిఁ బెం
పొందుం దాని పదద్వయంబు సరికె§క్కెట్లొప్పున్ జిగుల్లెన్నఁగన్. 214

శా. బంగారంపు మెఱుంగులం దనరి రం§భాభూజముల్ తొల్లి యే
భంగిన్ బంకజసంభవుం దగ భజిం§పంజాలెనో నిష్ఠమై
రంగన్మన్మథడోలికాస్థిత సువ§ర్ణస్తంభయుగ్మంబు లీ
లం గన్పట్టెడు దీనియూరువులఁ బో§ల్పంగల్గె భాగ్యంబిలన్. 215

చ. కనకపు నిగ్గులుంగలిగి § కాఁగిటికిం గడువెక్కసంబులై
నునుజిగి మీఱు గోరకోన § నొక్కుల [1]జిగియవాటి యున్నమ
ద్ఘనవన జాతకోరక యు§గంబు క్రియన్ గొనవాఁడులైన యీ
వనితపయోధరంబులకు § వారణకుంభము లీడువచ్చునే. 216

చ. సితకరబింబ మే తపము § చేసెనో పంకజ సూన మేమి స
ద్వ్రతము సమాచరించెనో సు§ధారసకాంతియు సౌరభంబు పూ
ర్ణతయు వికాసముం గలిగి § నాఁడెముగా నొకవేళనైన యీ
యతివ మొగంబుఁ బోల్పఁదగి§నట్టి పదార్థము లాటకున్ భువిన్. 217

చ. అమృతము చల్లు[2]బారు తుహి§నాంశు మరీచుల యల్లిబిల్లి ము
త్తెముల ప్రచారమబ్జవన § దేశముకుందు మెఱుంగులేఁగె తం
డము మొగసారి యీసతి బె§డంగు కనుంగవచూపు లు[3]త్కటా
సమశరమోహనాస్త్రముల § సంగతి మూర్ఛల పాలుసేయవే. 218

సీ. విజితేంద్రియుల మనో § విరతి శాంబ[4]ములకు
గండకత్తెర దీని § కలికిచూపు
సిద్ధయోగీంద్రుల § చిరయోగ వారాశి
కౌర్వానలము దీని § యలఁతినవ్వు

1. నునుజిగి మీరగోరకోన నొక్కులకున్ బిగియారియున్న మద్ఘన వనజాత. 2. ప్రా. పా. చల్లబారు. 3. ఆ. పా. లక్కటాసును ప్రా. రసజాత. 4. శం(ఖ)బమునకు ఆ. పా. వీరశంఖములకు.

పటుతపోధనుల త§పఃపర్వతములకుఁ
గులిశాయుధము దీని § కౌమరువయను
బ్రహ్మవేత్తల బ్రహ్మ § పరిబోధ చంద్రిక
కరుణోదయము దీని § పరిచయంబు
తే. సకలనిష్ఠలు నీపూర్ణ § చంద్రవదనఁ
జేరి బిగియారు కౌఁగిటఁ § జేర్చుదాఁక
కాక యామీఁద ఫలమేమి § కలదుచూండ
ననుచుఁ దర్కించె శివుఁడు మోహాంధుఁడగుచు. 219
వ. అప్పుడు. 220
క. కొలువెల్లఁ దన్నుఁ జూడఁగ
దళదరవిందాక్షి చూచెఁ § దరళకటాక్షాం
చలములఁ బ్రేమయుఁ దమకము
నెలనగవును నంకురింప § నిందుకిరీటున్. 221
చ. అసితపయోజ పత్రముల § యంచుల మించులువాఱు చంద్రికా
రసకణరాజి చెందమున § రాజిలు రాజనిభాస్యకజ్జల
ప్రసరలసత్కటాక్షములఁ § బర్వెడులే నగవుల్ గఱంచె న
య్యసమశరారి డెంద మన§లాంకురముల్ నవనీతముంబలెన్. 222
క. తన చూపుకంటె మిక్కిలి
వనితామణి మేలుచూపు § వాంఛాలతలక్
తెనిచిన శంభుఁడు మదనుని
ననిశిత బాణాగ్ని శిఖల § సోఁకునఁ[1] బ్రేలెన్. 223

శివుఁడు వివేకశూన్యతచేత మోహినియందు లోలుఁడౌట.

సీ. నారదమాని పం§తము చిత్తగింపక
నలినాసనాదులు § నగుదురనక
ప్రమథులనెఱవాది § పలుకులు దలఁపక
గిరిజయారసమునఁ గెరలుననక
హరిమాయయోయని § యాత్మ శంకింపక
తన దృఢయోగ వ§ర్తనముఁగనక
సర్వజ్ఞతాశ§క్తి సడలుట యెఱుఁగక
చిత్త సంక్షోభంబు § చెందుననక
తే. మించి కామాంధకారంబు § ముంచిముంచి
మనసుఁగప్పిన సకలంబు § మఱచి శివుఁడు

1. అ. పా. ‘శిఖలసోఁకువ వచ్చెనూ’

బాలలీలావిలాస విభ్రమపయోధి
లోలకల్లోలములలోనె యోలలాడె. 224

తే. చూచు సతిరూపువెండియు సొంపుమీఱఁ
బడతి ప్రేమంబుచూపు[1]నఁ బరిణమించు
నిట్లు నన్యోన్య దృష్టులునే కమైన
భావ మాహ్లాద మొనరింప భావజారి. 225

ఆ. లేచిపోయి పట్టఁజూచుఁ గ్రమ్మఱమాను
నవసరంబు గామి కాత్మఁగలఁగుఁ
దరుణిఁజూచుఁ గొలువుపరికించి పరికించి
వెచ్చనూర్పుమిగుల విహ్వలించు. 226

తే. ఎట్టకేలకు ధైర్యంబు మట్టుకొలిపి
వేళగామికి సమ్మహా వేగముడిగి
కొలువువీడ్కొని దీనినే బలిమి నెత్తు
కొనిరయంబునఁ బోయెద ననితలంచి. 227

ఆ. ఒక్కభంగిధైర్య మూఁది తత్క్రీడలఁ
దగిలియున్నచూడ్కి[2] మగుడఁదిగిచి
వీడుకోలువడయు వినయంబు సంధించి
శూలికొలువువంకఁ జూచునపుడు. 228

క. హరియును సిరియును మొదలుగ
సరసిజగర్భాది దివిజ సంయములచటన్
ధరణీశ లేకతక్కిరి
హరుచూడ్కికి నేమిచెప్ప నచ్చెరువొందున్. 229

క. హరియును వేల్పులు నెయ్యెడ
కరిగిరొకో యనుచుఁ బార్శ్వ మవలోకింపఁ
గిరిరాజ[4]సుతయుఁ బ్రమథులు
పరిజనములు లేరయచటఁ బరికింపంగన్. 230

శివుఁడు చూచుచుండగానే యా సభామందిరము మాయమై యాస్థలము శృంగారవనమవుట.

వ. వెండియు విస్మితుండై కామఘస్మరుండు నలుదిక్కులుగలయ నాలోకించు నప్పుడు కొలువుకూటంబు మొదలుగాఁగల కనకకలధౌతచంద్ర శాలాద్వార కవాట గోపుర ప్రాకారాది గృహసన్నాహంబులేక యాప్రదేశంబు చూత

1. చూపుసం బరిణమిచ్చు. ఆ. పా. 2. మాడ్కి. 3. ప్రా. పా. వందన్. 4. ప్రా. పా.

పనసరంభా ఖర్జూరజంబు జంబీర నారికేళ కురవకాశోకవకుళ కరవీర పారిజాత సింధువారాది పాదపప్రతానంబును, నేలాలవంగలుంగ మాతులుంగ తక్కోల ద్రాక్షామాధవీయూథికామల్లీమతల్లికా ప్రముఖ లతామంటప కుసుమిత నికుంజ పుంజంబులును, వికచకమలకైరవోత్పలషండ మండిత సరోవర దీర్ఘికాసముదయంబులును, మణిమయ దరీగృహద్వారవేదికా శిలాఫలక కలితకేళీశైలంబును, పుష్పతరుశాఖా సమాందోళిత సువర్ణడోలా తల్పంబును, పల్లవోల్లసిత కుసుమరస ఫలరసధారా ప్రవాహంబులును, మంద మారుత పరిపూరిత దిశావకాశ బహువిధ మోదభారంబును, కోకిలారవ కోలాహలంబును, శుకనికర కలాలాపంబులును, చంచరీక ఝుంకారంబులును, హరిణమిథున సంచారంబులును, మయూర నృత్తావధానంబులును, కలహంస లసదలస క్రేంకార నాదంబులునుంగలిగి యొక్క యభినవోద్యానంబై యుండెనంత. 231

క. అది సహజోద్యానంబై
మదికిం బొనరింపఁదాను మఱుగువయుఁ దక్కన్
వెదక మఱియొరులు లేమికి
మదనారియుఁ బ్రమదమగ్న మానసుఁడయ్యెన్. 232

క. తనరాకయు హరికొలువున
నునికియు నాస్థానభూమి యుద్యానంబై
తనరుటయు మఱచె శంభుఁడు
కనియును హరియింద్రజాల కౌతుకలీలన్. 233

శా. ఆచందంబున నిర్జనంబయిన యుద్యానంబుఁ బ్రాణేశ్వరిం
జూచెంగోర్కి ఫలించెనంచు హరుఁడత్తు వైరికపుష్పాస్త్ర నా
రాచశ్రేణులతోడఁగూడి పికకీరవ్రాత భృంగీరవ
ప్రాచుర్యంబు గలందె నవ్విభుని శుంభద్ధైర్య సారాంశమున్. 234

వ. అంత. 235

శివుఁడు మోహినీకాంతను బట్టఁదలఁచి లేఁగా నా మోహిని మాయమగుట.

తే. ఏకతముననున్న యింతిఁ బట్టెడు వేడ్క
నాసనంబు డిగ్గియురిగె హరుఁడు
సతియునొక్క తీఁగెచాటున వడిడాఁగి
పోయె నవలఁద్రోచి బొమ్మవోలె. 236

క. డాఁగిన యాలతమాటున
కేగి లలాటాక్షుఁడచట నిందునిభాస్యన్

డాఁగానక తల్లడపడి
వేఁగడుఁజిత్తమును మేను ‡ విరవిరబోవన్. 237

ఉ. ఇక్కడనన్ను డాయ నెల‡యించిన దీలత మాటులోన నీ
టక్కరికత్తెయేవలన ‡ డాఁగెనొ నవ్వ్వులకంచుఁ బొంచి నల్
దిక్కులు చూచునప్పుడెల ‡ దీఁగెలుగప్పిన పొన్ననీడను
న్నొక్కన రత్నవేది నొక ‡ యిక్కువఁ బెంపెసలార వేడుకన్. 238

సీ. పయ్యెదదిగజాఱఁ ‡ బసిఁడి చాయలుదేర
చనుదోయి ముత్యాల ‡ సరము వెలుఁగ
బహులతాడ నాయాస ‡ భారజాతస్వేద
కణములు గండ భా‡గములనురల
ననుగత దృష్టి సం‡హాతితోడ సౌరభా
గతమత్త మధుపసం‡ఘములు చెలఁగ
గ్రహణమోచనవేళ ‡ ఘళఘళత్కార పద్మ
మణికాచకంకణ ‡ రణనమెసఁగఁ
తే. గంపితోత్కట కటిభార ‡ కల్పభూజ
పుష్పములు రాలి దిశలఁ బు‡ష్పాళ్లు చెదరఁ
గ్రీడమై తానె పూబంతి ‡ యాడుచున్న
యవ్విలాసినిఁ గనియె చం‡ద్రార్ధమౌళి. 239

శివుఁడు మోహినిని మఱలపట్టఁ జూచుట.

క. కని పేద వెన్నిధానముఁ
గనినట్టుల్లంబు పరమ ‡ కౌతుకలీలన్
గొనసాగ నల్లనల్లన
చనిపట్టెద నని తలంచి ‡ సరసప్రౌఢిన్. 240

మ. చరణాబ్జంబులు భూమిభాగమున ని‡శ్శబ్దంబుగా మోపుచున్
దరుషండంబుల దండనండ గొనుచున్ ‡ దత్కౌతుకోల్లాస నుం
దరసంక్రీడల నేమరించి యమితో‡త్సాహంబుతో బిట్టు త
త్పరతం జేరువఁ బొన్నమాటుగొనియు ‡ ద్యద్వేగ సంరంభుఁడై. 241

ఆ. మ్రానుచాటు విడిచి ‡ మగువయున్నెడకు లం
ఘించిప్రేమఁ గౌఁగి‡లించి నపుడె
పడఁతి లేక బట్ట‡బయలయ్యెఁ గలవోలె
[1]లేమిఁబట్టి కౌఁగి‡లించుటయ్యె. 242

1. ఆ. పా. గలలోన లేమబట్టి కౌఁగిలించుటయ్యె.

శా. అస్తంయాత వివేకుఁడై యపుడు చంద్రాపీడుఁ డుల్లంబునన్
హస్తప్రాప్తధనంబు పోయినటు లత్యంతంబుఁ జింతించి వి
ధ్వస్తేందీవరలోచనా ప్రియతమ వ్యాపారలీలా పరి
స్రస్తాంగంబులతోడ దైన్య[1]మడరన్ సంతాపముం బొందుచున్. 243

వ. కొండొక తడవెద్దియుం బరికింపంగానక నిర్వేదించి. 244

క. నిక్కముగఁ గౌఁగిలించితి
గ్రక్కుననిది లేకపోయెఁ గౌఁగిటిలోనన్
జక్కెర విలుతుఁడు పన్నిన
వెక్కసమగు నింద్రజాల విద్యయపోలెన్. 245

క. ఇప్పువ్వుఁబొదలలోపలఁ
జొప్పడఁచెనొ చూతమనుచుఁ జూపులు దిశలన్
విప్పారఁజెక్కు నెలవులు
తప్పక పరికించి మోహదశ ప్రాపింపన్. 246

శివుఁడు విభ్రాంతుఁడై వనమందుఁ దిరుగుట.

సీ. మదశిఖావళియొక్క పొదలోనఁ దోఁగినఁ
దొయ్యలి యనిపోయి తొంగిచూచుఁ
గలకంఠనాద మొక్కెడనైన వినఁబడ్డఁ
జెలువ భాషణమని చిత్తగించు
నెలదేఁటితండ మొయ్యెడ మ్రోలఁబొలసినఁ
బడతుక నెఱులని పట్టఁదివురుఁ
గాడ్పునఁబై వ్రాలుకలికిమై దీఁగె నం
గనవచ్చెనని పట్టి కౌఁగిలించుఁ
తే. జెదరిపూఁదేనె వాతెఱఁ జెందనిందు
వదన యధరామృతంబని వలసిగ్రోలుఁ
జేతనాచేతన జ్ఞాన శిథిల హృదయుఁ
డగుచు మదనారి మిథ్యావనాంతరమున. 247

వ. ఇట్లుపరిభ్రమించుచుం బోయిపోయి యొక సంఫుల్లమల్లికా మంటపంబున.

1. ఆ. పా. ధైర్యమడరన్ సంతాపము, బొందుచున్. ప్రా. పా. సంతోషము బొందుచున్.

శివుఁడు తిరిగి మోహినీకాంతను దూఁగుటుయ్యాలపైఁ జూచుట.

సీ. జిగిగుబ్బ పాలిండ్లఁ । జేలాంచలంబును
దొడలపై ముంగొంగు । దొలఁగి యాడ
ధరమెట్టియూఁగు నుద్ధతిఘల్లుమని బిట్టు
రమణీయమణి నూపురములు మ్రోయఁ
బువ్వుఁదీఁగెలఁ గరంబులఁబట్టి నిగుడెడు
తీవ్రత మైచాయ । తీఁగెసాగ
రాకపోకల త్రోవ । నాకాశలక్ష్మికిఁ
జరణాంబుజముల యర్చనలుగాఁగ
తే. నెలమి వనదేవతలకు నిం । పెసఁగ నసను
శరునిఁబాడుచు మందహాసంబుతోడఁ
గేలిడోలా మహోత్సవ । క్రీలఁ దేలు
బాలఁ గ్రమ్మఱఁ గనియె నా । శూలపాణి. 249

క. ఏణాంకధరుఁడు పోయిన
ప్రాణకళయుఁబోలె మగుడఁ । బ్రాపించిన యా
ప్రాణేశ్వరిఁ గనుఁగొనియెఁ
క్షోణీశ్వర రెప్పకప్పు । గుడియని చూడ్కిన్. 250

వ. ఇవ్విధంబున నిందుముఖి సందర్శనానంద పారవశ్యంబునంబొంది యప్పటి యట్ల వంచించి కానకుండం బట్టుకొనువాఁడై పశ్చాద్భాగంబునఁ బొదల మాటున నొదిగి యొదిగి యాయుయ్యాల డాసి పట్టనుంకించిన. 251

క. ఇందుధరుగమన మారసి
ముందటికై యూఁగియుచట । ముద్దియ యుటికేఁ
గందువ మణినూపురములు
నందంబున ఘల్లుఘల్లుమని మ్రోయంగన్. 252

మోహిని తిరిగి యదృశ్య యగుట.

శా. డోలాతల్పము డిగ్గదాఁటి మదనాటోపంబు దీపింపఁగా
బాలారత్నము స్రస్తబంధకబరీ । భారంబునం బుష్పముల్
రాలన్ లంఘన చాతురిం జకిత సారంగాంగనాభంగి నా
శూలిం గిక్కురుపెట్టిపోయె లతికాస్తోమాంతరాళంబులన్. 253

మ. తనువంచించి విహంగియై యెగసి చేతంజిక్క కట్లేగినన్
గని నిశ్చేష్టిత లోచనాంబుజ దళోగ్రవ్యగ్రబాష్పాంబువుల్
తనుకంపంబునరాల గద్గదికతో । దైవంబు నిందించి వే
చేని నిట్టూర్పులతోడ డాకొనియె నా । చంద్రాస్యడోలాలతన్. 254

వ. ఇట్లు డాకొని తదీయ మనోహరాంగ శోభనాంగరాగసత్వంబు[1] గలిగి తద్వి
హరణ లీలాయోగ్యంబైన యాతూఁగుటుయ్యేల తీఁగఁ గౌఁగిలించి. 255

క. ఏ పుణ్యంబులు చేసెనొ
యీపువ్వుందీఁగె బోటి నెప్పుడు డోలా
రూపమున ననఁగి పెనఁగెడు
నీ పరితోషంబు గనియె నివ్వన భూమిన్. 256

వ. అని యభినందించి యమ్మోహిని దీగెఁబోఁడి యుఱికిపోయిన కడకుంబోయి.

క. కచబంధంబున జాఱిన
విచికిలదామంబు ప్రణయ వివశతఁ గొనియా
రుచిరాంగిఁబోలెఁ గౌఁగిట
నచలసుతావరుఁడు సేర్చి యానందించెన్. 258

క. తరుణీకుచనిపతిత ని
ర్భర పరిమళగంధసార పంకదళంబుల్
హరుఁడెత్తిఁగి మదనరతిః
పరిరక్షాతిలక మిడియె ఫాలాగ్రమునన్. 259

వ. వెండియు నమ్మోందట నిందువదన పదారవిందంబులు గనుంగొని. 260

ఉ. చారుశిరీష కోమలము సారసపత్ర మనోహరంబు వి
స్ఫారిత భాగ్యవర్ణము విభాసురకుంకుమ పంకిలంబునై
కోరికముంచు నీ సమదకుంజర యాన పదద్వయంబు సాం
పారఁగనస్మదీయ నిటలాగ్రము సోకుట యెప్పుడో సుమీ. 261

క. అని సురభి కుసుమముల న
వ్వనితామణి దివ్యపాద వారిజములు స
ద్వినయంబున నర్చించుచుఁ
జనియా శివుఁడొక్క కేళి శైలముదండన్. 262

క. అరవిందేందీవర బం
ధుర కేళీ హంసగణ మనోహర పద్మా
కరకల్లోల పరంపర
నకుదారఁగఁదాను నొక్క హంసియుఁబోలెన్. 263

—●●◆ మోహిని జలక్రీడలాడుచు శివునకుఁ గనఁబడుట. ◆●●—

సీ. గురుతరోన్నత కుచకుంభ యుగ్మముఁదాఁకి
వీచీ పరంపరల్ విఱిగిపడఁగ
జలమునఁనొందు నుత్సవకేళిఁగనిత ద
భ్యాసవశంబులై యంచేలలర

1. సత్వంబు.

కమలముల్ దొఱఁగి యుత్కట సౌరభముఁజల్లు
మోమున నెలదేఁటి ౹ మొత్తమాడ
వలరాజుకేతన ౹ జలచరార్థము వైచు
పువ్వులువ్రాలె చూపులు దనర్ప
తే. మృదులపవమాన వీజన ౹ మేనుఁజెంది
కంజకింజల్క మధురజః ౹ కాండమలర
వేడ్కజలకేళి సలుపు నవ్వేలఁదిఁ జూచి
యిందుశేఖరుఁ డద్భుతా ౹ నందలీల. 264

వ. చూచి యౌనో కాదో యను సంశయంబున. 265

క. అరవిందవదన మోమో
యరవిందమొ నీలవేణి ౹ యలకలొ తేంట్లో
తరళాక్షి చూపులో జల
చరములొ గుబ్బెత కుచములొ ౹ చక్రద్వయమో. 266

వ. అని భావించి. 267

ఉ. చేరి తదీయలీల తనచిత్తమునంగలశాంబురాశి వీ
చీరుచిరప్రవాళలత ౹ చెల్వన నింపెసలారుచున్న వి
స్తారతలోచనాబ్జముల ౹ సంతసమారఁగఁజూచి యిట్లనే
ర్పారఁగఁ బట్టువేడుక ప్రయత్నమునన్ సడిదాకి నెమ్మదిన్. 268

ఉ. ఏగతిఁ బట్టువాఁడ నొకొ ౹ యెప్పుడు మున్నొనరించి పట్టును
[1]ద్యోగము లెల్ల నిష్ఫలత ౹ నొందఁ బదంపడి కంటిభాగ్యరే
ఖాగరిమన్ దటాకమునఁ ౹ గం[2]జని వాసినిఁబోలె నంబుకే
ళీగత దివ్యచిత్తమున ౹ లేనుచరించెడు నూర్మిపంక్తులన్. 269

శివుఁడు తిరిగి మోహినీకాంతను బట్టఁబోవుట.

క. జలకేళీ మహితోత్సవ
కలనానందమున నొరులఁగానక హంసా
వళిలోనఁ దేలుచున్నది
వెలఁదిం బట్టంగ నిదియె ౹ వేళ యటంచున్. 270

క. చరమ ప్రదేశమున నా
సరసిరుహాకరముఁజొచ్చె ౹ సర్వజ్ఞుఁడు త
ద్విరహాగ్ని తప్తదేహము
బొరయుడు, నుదుకెత్తి నీరుబుగ్గలు వొడమన్. 271

1. ద్వేగము. 2. ప్రా. తటాకమున (క)నబ్జ.

మ. హరజూటా హరిణాంక ఖండరుచి నెయ్యంబారఁగాఁ గైరవ్రా
త్కరముల్లాసముఁ బొందెఁ గుండె జలజాత శ్రేణిహంసావళీ
గరుదోఘంబున మించె సోయగము చక్రద్వంద్వమున్మన్మథా
తురవృత్తింగవ విచ్చి పోఁదొడఁగెఁ దోడ్తోఁ దత్తటాకంబునన్. 272

మోహిని తప్పించుకొని శివున కగపడక పోవుట.

వ. ఇట్లు రభసంబునం బట్టవచ్చు కామాతురత్వంబుఁ గనుంగొని యంతర్హా
సంబున నయ్యింతి వెడసిగ్గుతో విలీనయై వివస్త్రనై యున్నదాన రాకురాకు
మని నివారించి నీరువెడలి తీరంబుచేరి చీరఁగట్టుకొని. 273

క. బెడఁగారు పువ్వుసొమ్ములు
వెడవెడ నొకకొన్నిదొడిగి వెలిదామర పు
ప్పొడి మేన నలఁదివేఱొక
యెడనవ్వనికుంజ సమసమీహితశయ్యన్. 274

శా. పూవుం గ్రోవులఁదమ్మి మొగ్గలను సంపూర్ణంబుగా నిచ్చనె
త్తావుల్ గ్రమ్మమరందపూరము ప్రమోదం బారఁగాఁ గ్రోలుచున్
భావోద్భూత ప్రదీప్రమత్త[1]యగుచున్ బాలిండ్లు ముక్తాంబర
శ్రీవిన్యాసము నొందనుండె సురత క్రీడోన్ముఖ స్వాంతయై. 275

వ. అంత నమ్మహాదేవుండు నట్లు నివారితుండై కొండొక నిలిచి యచ్చపల
లోచన మోమాట మోటకు సంతసించి. 276

మ. పలికెం దేనియలొల్క నవ్వెఁ బ్రియమొప్పంజూచె నాశాలతా
వళులన్ జక్కన డెందమున్ గనియె నివ్వామాక్షియుంచుం బ్రియం
బలరం దమ్మికొలంకు వెల్వడి సరోజాక్షీ శిరోరత్నమె
వ్వలివంకన్ ఘనునిల్చె నచ్చటికిఁ బోపం దత్ప్రదేశంబునన్. 277

శివుఁడు చింతసేయుట.

మ. సతిలేకున్నఁ గలంగి గుండె చెదరన్ శంభుండు నిర్విణ్ణుఁడై
ప్రతి దిగ్భావితనేత్ర పంకజగళద్బాష్పాంబువుల్ మీటుచున్
శతపత్రాకర సైకతోర్మిగత హంసశ్రేణులం గ్రమ్మఱన్
జతనం బారఁగఁజూచి యాత్మకృతదోషంబున్ బ్రశంసించుచున్. 278

ఆ. అపుడుపట్టనైతి నణకించి పోయె నీ
మాయలాడి మగువ మరులుకొల్పి
యకటమోసపోతి నరయంగ లేనైతి
తలఁపు కొలఁదిగాక తప్పిపోయె. 279

1. మత్తమగుచున్.

ఆ. విగతవస్త్రయైన § వెలఁదిగాక సవస్త్ర
యేలకాముకునకు § నెఱుఁగనైతి
సతివివస్త్ర నన్ను § జడిసితిఁ బట్టక
భాగ్యహీనుఁ డేల § ఫలము నొందు. 280

వ. అని వగచి తదీయ లీలాగుణంబులు దలంచి. 281

సీ. ఆమహాగంభీర § యానంబు మఱిపెమా
బలుపిరుందునఁ గ్రమ్ము § పసిడినిగ్గు
లాగుబ్బపాలిండ్ల§పై గబ్బిచందమా
చిగురాకు మోవిపై § చిన్నినగవు
లాముద్దు మోమున § నడరు సంతోష మా
నిడువాలు చూపుల § నిశితధార
లాలలాటాంతకాం§తాలక శ్రేణి యా
చరణావతంసక§జలరుహంబు

తే. లాతతోత్సవ లీలావి§హారరసిక
మానవస్వేద భంగి నా § మానసమున
మఱువరాకున్న యవి నన్ను § మరులుకొల్పె
నింక నేలాగు బ్రాపించు § నిందువదన. 282

క. వేడుకనిది యలయించెడు
జాడరయొ మాయామృగంబు § సఖియై కపట
క్రీడల భ్రమియించి తుదిఁ
గూడక నను మొఱఁగిపోవు § కుత్సిత గతియో. 283

వ. మెఱుగుందీఁగె తెఱంగునందోఁచియు, మృగతృష్ణికారూపంబునం బట్టు పన లేకయు, నింద్రజాలంబు చందంబున నిజంబుకాకయు, స్వప్నావస్థలాగున భ్రమయించియు, దర్పణచ్ఛాయయుంబోలె దురవగమ్యయయ్యును, దగులు బడక పోవుచున్నది. దీనికేమిసేయువాఁడనని విరహోన్మాద వికలచేత స్కుండై యచటనుండం గొలుపక వెండియు నన్వేషించుచు నక్కలువ కంటి యున్న పువ్వింటికిం బోయి. 284

క. తనుఁజూచి సిగ్గు ప్రేమయుఁ
బెనఁగొనఁబూఁ బాన్పుడిగ్గి § బిసరుహదళలో
చన నగవు దొలఁక నెడగల
సి నిలిచినం గోర్కు లడర § శివుఁడిట్లనియెన్. 285

ఉ. పానుపుడిగ్గనేమిటికిఁ § బంకజలోచన నన్ను మన్మథా
ధీనవియోగతాపశిఖి § హేతినిపీడితుఁ గౌఁగిలించి యిం

పున నహిమాంబు శీతలప।యో ధరచందన సార్ద్రదేహునిం
గా నొనరింపవే రతుల । కందువఁజెంది కృపాతరంగిణీ. 286

క. అని విరహభార విహ్వల
ఘనమదనో న్మాదవికృతిఁ । గానక దీనా
ననుఁడగుచుఁ బెక్కుమాటలు
పనియేమని యశ్రుజలము । పయిపయిఁ దొరఁగన్. 287

ఉ. చిక్కితి దుర్వియోగమునఁ । జిక్కితిఁ జక్కెర వింటి వాని చేఁ
జిక్కితి మోహబంధమున । శీతకరానన కౌఁగిలింపవే
మ్రొక్కెదనంచు హస్తములు । మోడ్చుచు శంభుఁడు డాయఁబోయి యా
చక్కని మాయలాడి బిగి । చన్నుల పయ్యెదఁ బట్టె నుద్ధతిన్. 238

ఆ. ఫాలలోచనుండు । పయ్యెదఁబట్టినఁ
బట్టుబడకపోయెఁ । బద్మనేత్రి
పట్టుబడునెయెన్ని । పాటులు బడ్డ నా
విష్ణుమాయ శివుఁడు । వెఱ్ఱిగాక. 289

క. ఆతఱి నిలువక గ్రక్కున
చేతోభవకేళి లేక । శివునకుఁ బెలుచన్
రేతఃపూరము గంగా
స్రోతో రూపమునఁ దొరఁగెఁ । జోద్యంబడరన్. 290

క. అయ్యింద్రియ రసమంతయు
నయ్యెడ రజతంబుశుద్ధ । హాటకమున్నై
నెయ్యమున నొప్పెఁగనుఁగొన
నయ్యాస్థానంబు వారి । కచ్చెరువగుచున్. 291

శివునకు పరబ్రహ్మజ్ఞాన ముదయించుట.

క. రాజీవాక్షుం డాక్రియఁ
దేజము పొలిజెఱపి, మాయ । తెరఁదిగిచిన నా
రాజార్ధ శేఖరున క
వ్యాజ పరబ్రహ్మబోధ । మడరెన్ బుద్ధిన్. 292

శా. మారారాతి, విముక్త మోహుఁడయినన్ । మాయావనక్రీడలుం
నారీమోహనలీలలుం దొలఁగె నా।నాదేవతాశ్రేణితోఁ
దోరంబై మునుబోలెఁ గొల్వఁదనరెన్ । దుర్వారతేజంబుతోన్
ధీరుండై మణిభద్రపీఠిఁ జెలువొం।దె న్విష్ణుఁడున్ నవ్వుచున్. 293

క. కురిసెన్ బువ్వులవానలు
హరిపై నానందలీల న।మరులు మెచ్చన్

బరిపరి విధముల ముందట
నరనాయక ! జడలుదూల నారదుఁ డాడెన్. 294

సీ. మ్రొక్కిరి సురముని మూర్ధాభిషిక్తులు
మోడ్పుచేతులు మస్తకముల ఘటించి
పొగడిరి శేషాది భుజగాధినాథులు
బిరుద ప్రబంధ గంభీరయుక్తి
పాడిరి గంధర్వ పతులు వీణావేణు
కలనాదములతోడి గానసరణి
నాడి రచ్చర లేమ లభినవ నృత్యంబు
లభినయవిన్యస్త హస్తలీల
తే. బ్రహ్మ ప్రాంజలియై వేదభాషణముల
బ్రహ్మతేజో విలాసంబుఁ బ్రస్తుతించెఁ
బ్రమథ గణనాయకుని మ్రోల బహువిధముల
నాది విష్ణునిఁగూర్చి యయ్యవసరమున. 295

శివుఁడు కైలాసమునకుఁ బోవుట.

క. హరిమాయా విభ్రమమునఁ
బరమ బ్రహ్మైకచిత్త భావము నత్యా
దరమున వర్ణించుచుఁ ద
త్పరిరంభణ కేళిఁ దేలి ప్రమదం బెసఁగన్. 296

క. ప్రమథులు కొలువఁగ నార్యా
రమణీ మణిఁగూడి చని యొరజతాద్రికి నా
యమృతాంశు శేఖరుఁడు చి
త్తమునం దద్విష్ణుమాయఁ దలఁచుచు వేడ్కన్. 297

ఫలస్తుతి.

క. నారాయణమాయా భా
మారూపముఁ జూచి శివుఁడు మఱచిన కథయిం
పారఁగ విను ధీరుఁడు సం
సారమహామాయఁ బాసి సంతస మొందున్. 298

వ. అని గోవిందశర్మ ధర్మనందనునకుం జెప్పెనని విని, పరీక్షిత్తట మీఁదటి కథా
ప్రసంగం బెట్లుండెనని శుకబ్రహ్మ నడుగుటయును. 299

మ. కలశాంభోనిధి కన్యకాకుచ తటీ కస్తూరికాపంక సం
కిలనుస్నిగ్ధవిసీల నీలగళయోగిగ్రామణీ మోహనో

జ్జ్వలమాయా మహిళావినోద, ధరణీ సంశ్లేష సంభావనా
విలసచ్ఛ్వేత వరాహభావితమహా వేదాంత తత్త్వోదయా. 300

క. నారదవీణా మధురగ
భీరధ్వని ముదితహృదయ బిసరుహాళుక స
త్కారసమాశ్రిత నిజతే
జోరూపఫలప్రపూర్ణ సురతరురాజా. 301

తోటకవృత్తము. చతురాసన దివ్యలసన్మకుటాం
చితరత్నమరీచి విశీర్ణపదా
శ్రుతరాగ తరంగ విశుద్ధజగ
త్త్రితయ శ్రితలోక విధేయగుణా. 302

ఇది శ్రీ మదనగోపాల చరణకమల సేవాధురీణ సత్కళాపారీణకృష్ణ
భట్టారకపౌత్ర చింతలపూడికామయప్రభుసుపుత్ర సుకవి
వర్యరాధామాధవయల్లనార్య ప్రణీతంబైన
విష్ణుమాయానాటకంబునందు
చతుర్థాశ్వాసము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ ర స్తు.

వి ష్ణు మా యా నా ట క ము.

ఆ శ్వా స ము. ౧.

'ర రాధాకై రవ
ాసితకిరణ మునివిరాజితచేతో
ంతనిలయ గుణాకర
కరకల్లోల నవమదనగోపాలా ! 1

ధరింపుము దేవసంశయమివరుండు
౨ వేదాంత విద్యావిశారదుండు
'మహాయోగి పలికెనుత్సుకతమరియు
పుగా నాపరీక్షిన్నరేంద్రునకును. 2

ర్థంబున సదాశివుని కథఁజెప్పి గోవిందశర్మ ధర్మనందనునకు విష్ణుమాయ
న నారదుండు మోసపోయిన తెఱంగుచెప్ప నుపక్రమించి. 3

ఎవిశ్వక్షితిపాల మౌళివలభీ విస్ఫారరత్నప్రభా
దుద్దామ పదారవింద త్రిజగత్కల్యాణచారిత్ర పాం
వరేంద్రోత్తమపుత్ర యామిని గరిష్ఠుల్ నీవునుం గూడి యెం
నకుం జిత్తము పోవనీకహరియంఘ్రులన్నిల్పిసంప్రీతితోన్. 4

విష్ణు ప్రభావ వర్ణనము.

రమాత్ముఁడు పరమేశుఁడు
రమ బ్రహ్మైకమూర్తి ప్రకృతి పురుష నుం
రుఁడు తదీశుఁడు ననిమదిఁ
రికింపుము విష్ణునిం బ్రభావ చరిష్ణున్. 5

జముల కెల్లనుత్కట
జంబై తమముఁ జెఱచుఁ దీవ్రాంశు క్రియన్
జోనిధి యగుహరినిజ
జమునఁ బ్రపన్న మోహతి మిరముఁ జెఱచున్. 6

ని హరి సామర్థ్యంబు సూచించి తదనురూప కథాప్రాయంబున నిట్లనియె.

క. సకలబ్రహ్మాండకరం
బకఘటనాచతురలీల వాయని మదితో
నొకనాఁడు సనకశుకముఖు
లకునుం బోరామి వేళ లలితక్రీడన్, 8

శ్వేతద్వీపమున విష్ణుమూర్తి కొలువై యుండ మాయాకాంత వచ్చుట.

శా. శ్వేతద్వీపమునందు సాగరతటోర్వీపారిజాతావనీ
జాతచ్ఛాయ సువర్ణపీఠమునఁ గంజాతాలయాకామినీ
భూతన్వీ సముపాశ్రితుండగుచు సంభోజాతసుతాత్ముండు సం
ప్రీతిన్ దివ్యసతీమణుల్ గొలువఁగాఁ బేరోలగంబున్నెడన్. 9

క. విదిత ప్రకృత్య[1] విద్యలు
మొదలుగఁ బేరైన నామములుగల మాయా
మదిరాక్షియైన వైష్ణవి
ముదమునఁ జనుదెంచి శౌరి ముందట నిల్చెన్. 10

సీ. నెత్తమ్మిరేకుల నెఱిమించు నడుగులఁ
గనకమంజీర భృంగములు మొఱయఁ
గా[2]రువకఁదువ గలమేను దీఁగెపైఁ
గుంకుమ తటిదంశువంకురింపఁ
జక్కవ మురిపెంబు స[3]రివచ్చు చనుదోయి
మౌక్తికబిసఖండమాల్యముసర
నిండుజందురుని వన్నియసొంపు మోమున
మందస్మిత జ్యోత్స్న మాఱుమలయ
తే. నట్లు మోహనమూర్తియై యరుగుదెంచి
కంకణక్రేంక్రియాశ్రీలఁ బొంక మెసఁగ
హరికిఁ గరములు మొగుచు నయ్యతివఁ జూచి
సతులకొలువెల్ల వేడ్కలు సందడింప. 11

క. కరములు మొగిచిన మాయా
తరుణిం గరుణాప్రసన్నతను జూచె మహా
పురుషుండు విష్ణుదేవుఁడు
సిరికైనం గలదె యట్టి చెలిమి విభునితోన్. 12

తే. అపుడు శ్రీహరి సుప్రసన్నాభిముఖత
వినుత బహుమాన గణకమై వేడ్కఁ జేయుఁ

---

1. ఆ. పా. ప్రకృష్ట. 2. ఆ. పా. కాతుకందువశిరిగల మేనుదీగె. 3. ఆ. పా. సమ.

దత్రిపియస్త్రీల కుబుసుబోఁ దగినయింద్ర
జాలవిద్యా విశేషముల్ సంఘటించి. 13

వ. తత్ప్రకారంబు చూప నుద్యోగించు సమయంబున సకలలోక సంచారియగు నారదమునీంద్రుండు పరమ భాగవతోత్తముండు గావున భగవత్సేవాతత్పరుండై వైకుంఠదివ్యభువనంబున కరుగుదెంచువాఁడు, పురాకృత ఫలవిశేషంబున సత్కీర్తులువై యున్న దేవదేవునిఁ గనుంగొని మేనుగరుపాఱ గగనంబు డిగ్గి నారాయణ నామోచ్చారణ పారాయణ మధుర వీణా నాదంబుతో జయజయపురస్సరంబుగా ననేక ప్రణామ స్తోత్ర సహస్రంబులు సమర్పించి తదాదరణంబు వడసి కూర్చుండె నంత నయ్యింతి తన యుపక్రమంబున. 14

క. పురుషుఁడు ప్రకృతియు జగదు
త్కరమును గాలంబునైన కర్తకునాత్మే
శ్వరునకుఁ దేజోరాశికి
హరికి నమస్కృతియొనర్చి యద్భుతలీలన్. 15

మాయాకాంత బహువిధంబులుగా నింద్రజాల విద్యలాడుట.

సీ. బుద్బుదంబునుబోలెఁ బొడమించు హరియించు
బ్రహ్మాండజాలంబు పరికరంబు
నింద్రుల మనువుల నెలయించుఁ బొలియించు
జంత్రంపు బొమ్మల సరవిమీఱఁ
బొలఁతులఁ బురుషులఁ బుట్టించు గిట్టించు
వెడబూమె రూపుల విధముగాఁగ
భూరిసంపత్కళల్ పొఁయించు విరియించు
ఘన నిదాఘమరీచి కలతెఱఁగునఁ

తే. బంచభూత విలాసముల్ నించుఁ బెంచు
సముచిత స్వప్నదృష్ట ప్రచార మొదవ
దుఃఖసుఖములు సమకూర్చుఁ దొలఁగఁ ద్రోచుఁ
గాలసరణులఁ జక్రయుగ్మంబు[1]జాడ. 16

సీ. బహుసుతంబుల వారిఁ బ్రభవింపఁగాఁ జేసి
మూఢవాదంబుల మొనయఁ జేయుఁ
బెక్కువేల్పులభూమిఁ బెంపారఁగాఁ జేసి
యల్పులఁ దత్సేవ గలరఁ జేయు

1. జాడ.

వర్ణాశ్రమంబుల § వారల సమకట్టి
కర్మానుగతబుద్ధిఁ § గడలు కొలుపు
విద్యావబోధన § విభవముల్ గల్పించి
గర్వకోపోద్రేక § గతులఁ బెనుచు,
తే. గజతురంగాంగనా రత్న § కలనఁజూపి
రాజ్యభోగాను రాగాభి § రతియొనర్చి
తామసుల రాజసులఁగాఁగఁ § దగులుపెట్టి
సహజ మోహాంధకారంబు § సంఘటించి. 17

క. కూలంకషాపగాంబుధి
కేళీవనగిరుల మేలు § గిరికొల్పి లస
న్నాళీకోత్పల ఫలమణి
జాలక సౌభాగ్యలక్ష్మి § సమకొనఁ జేయున్. 18

క. చంద్రార్క వహ్నివలభీ
సాంద్రతఁ బొలుపారఁజేయు § జలధరవిద్యు
ద్బృంద నవరత్న రుచిర మ
హేంద్ర ధనుర్లీలఁ జెదల § నేయుంజేయున్. 19

క. అరిషడ్వర్గాతురులై
పరిశోధము లేక నరులు § బహువిధకర్మా
చరణమున మెలఁగఁజేయుచుఁ
బొరిపొరి జననాది దుఃఖ§ములఁ బడఁజేయున్. 20

క. నరనాయకులై కొందఱు
పరిజనులై కొంద ఱుచిత§పథరాజ్యమనో
హరులై దుర్నయ వర్తనఁ
గొరలుచు దుష్కర్మవార్ధిఁ § గూలఁగఁ జేయున్. 21

క. అతులిత సాత్వికయోగ
ప్రతిపాదిత భక్తిఁ బరమ§భాగవతుల సం
చిత సేవాంజలితో స
న్నతినెడయెడఁ బొగడ విభుని § మన్ననవడయున్. 22

{ మాయాకాంతపన్నిన యింద్రజాలమును నారదుఁడు తిరస్కరించి
పలుకుటయుఁ దన ప్రభావమును బొగడుకొనుటయు. }

వ. ఇవ్విధంబున ననేక విద్యా వైశారద్యంబుచూపి కౌతుకంబు నెఱపిన నవ్వి
భుండును నయ్యిందిరా ప్రముఖ సుందరీ సహస్రంబును బహుప్రకారంబులం

ప్రస్తుతించి సముచిత రత్నపా[1]రితోషికంబు లిచ్చి రప్పుడీ మహాత్ముండు నారదుండు తదీయ మాయారహస్యాది తిరస్కార గర్భంబుగా నలంతి నవ్వునవ్వి తన తపో[2]విద్య నిర్వాహకంబై ప్రేరేప హరికిఁ బ్రాంజలియై యిట్లనియె. 23

తే. ఈ మహాదేవు లెఱుఁగరే యిటకుమున్ను
నీదుమాయల కొలఁదులు నీరజాక్ష
యింత భ్రమయుచునున్న వారింతలోనె
యతివలబలలు ముగ్ధలు ననుట నిజము. 24

క. మున్ను పలుచోట్లఁ జూచిన
యిన్నేరుపు ప్రకృతివిద్య లివి వింతలొకో
పన్నగ నేతన్మాయో
త్పన్నములగు కృత్యములకు భ్రమయం జనునే. 25

క. ఏనొకఁడఁ దక్కనీమా
యానిర్మాణమునఁ జిక్కి రఖిలము విమల
జ్ఞానము చాలనికతమున
నీనెలఁతల భ్రాంతి చెప్ప నేమిటికింకన్. 26

తే. బ్రహ్మరుద్రాది దివ్యుల భ్రమయఁజేయు
నపుడు నినుఁజూచుచుండుదు సరిది పడక
యెఱుఁగుదువు నా మనోజ్ఞాన మెల్లకడల
నేను భ్రమయుట గల్గనే యెన్నఁడైన. 27

నారదుని వంచించవలెనని విష్ణుమూర్తి తలఁచుట.

వ. అని యమ్మహా ప్రభుకృత్యంబునకు మోహమాయా వ్యాపారంబు ననన్యంబ భేద్యం బగోచరం బపరిమిత క్రీడా సమర్థంబని తలంపనేరక, ‘యతి పరిచయాదవజ్ఞా’ యను వాక్యంబునం[3] గల యర్థంబున, హరియనుగ్రహించి చేరం దిగిచిన మందెమేలంబునఁ బ్రవర్తింప బ్రహ్మ రుద్రాదులఁ దిరస్కరించి తన్మాయగణింపక యిట్లు పలికిన యావెడంగు మునింగనుంగొని మనంబున రోసి యతనికిం బురాకృత కర్మశేషంబు ననుభవింపం గారణంబు గలదని దివ్యచిత్తంబున నెఱుంగ నవధరించి, మాయా మందస్మితం బడర నయ్యరవిందలోచనుండు గారవించి, నీవట్టివాఁడవ యౌదువని ప్రకటించి యడరువేచి యొక్క సమయంబున మోసపుచ్చువాఁడై యతని వీడుకొలిపి. 28

క. అంతర్వాణి శ్రేష్ఠన
మంతఃకరణ ప్రకాశి[4]తాత్ముఁడు విష్ణుం

1. పరితోషంబు. 2. ప్రా. పా. విద్యా. 3. వాక్యంబునుం గల యర్థంబు.
4. ఆ. పా. తాంగుడు.

డంతర్ధి నొందె నీతఁడు
నంత సహా[1]స్మృతి సమేతుఁడై మెఱవడితోన్. 29

నారదుఁడు బ్రహ్మాదులతో విష్ణుమాయ తనను సోఁకదని చెప్పుట.

సీ. అటువాసి తాఁ దనంతటివాఁడు లేఁడుగా
యనుబుద్ధి నజుఁడున్న యచటి కేగి
వైకుంఠపతి యొద్దివార్తలు పచరించి
తనమోహ నిర్ముక్తి తగవచించి
తద్బహుమాన వాగ్ధన్యతఁ బొగడొంది
కైలాసమున కేగి శూలపాణి
దండ వైష్ణవమాయ తను సోఁకదని పల్కి
యమ్మహాత్ముని యద్భుతాభినుతికిఁ
తే. బాత్రమై యింద్రముఖ దిశా పతులకడకు
యక్షసిద్ధ గంధర్వ సంఘములకడకు
నరిగితన విష్ణుమాయా జయంబుఁ జెప్పి
[2]తోన తద్వందనాది సంస్తుతులఁ గాంచి. 30
తే. పాడు హరిమాయ వీణెలోఁ బ్రస్తుతించి
తన్ను సోఁకదటంచు సంతసము నొందుఁ
దన్మహామాయఁ బడువారిఁ దలఁచి నవ్వు
జగ మవిద్యామయంబని తెగడునాత్మ. 31
క. ఇతఁ డొకఁడు విష్ణుమాయా
ప్రతిపన్నుఁడుగాక మోహ పాథోధిసముం
చిత బోధనౌక దాటిన
కృతకృత్యుఁడనంగ వెలసె గీర్వాణులలోన్. 32

వ. ఇట్లు మోహమగ్నంబైన బ్రహ్మాండంబులలోనఁ దానొక్కరుండునుం గులాల కీటకంబునుం బోలె భవపంకంబునం బొరయక కొంతకాలంబు ప్రవర్తించి, యంత ననంత మాయాప్రేరితుండై మహీమండలంబున ననేక తపోవనదివ్య పుణ్యక్షేత్రంబులు చూచుచుండె నట్టియెడ. 33

సీ. అబ్జభవాండ సహస్ర సంఖ్యలకు ని
ధానమై తత్ప్రభుత్వమునఁ బొల్చి
ధాత్ర రుద్రాది మూర్తతనొంది తద్వ్యతి
రిక్త తేజమునఁ జరింపనేర్చి

1. ఆ. పా. నంత్తన మహతీ సమేతుఁడై. 2. ఆ. పా. యోలితద్వందనాది సన్నుతి వహించి. ప్రా. పా. కృత్యములు.

అణుమహద్వ్యాపకంబై నిర్వికల్పత
నద్దివ్య పరశక్తిఽయందు వెలిగి
సత్తాభిధానుఁడై ఽ సాత్త్వికబ్రహ్మయో
గీంద్రబోధాబ్ధి పూర్ణేందుఁడనఁగఁ
తే. ప్రకృతి పురుషాధి నాథుండు ఽ పద్మనేత్రుఁ
డితని వెడఁగు తనంబు మాఽయించి పూర్వ
కర్మశేషంబుతో నహంఽకార మడఁచి
యాత్మవిజ్ఞాన మడరింతు ఽ ననితలంచి. 34

{ నారదుని మోసపుచ్చుటకు విష్ణుమూర్తి సర్పవరమనే స్థలమునందుఁ గృత్రిమ తపస్సుచేయుట. }

క. చిత్రంబుగ శేషాహిప
విత్రతపోనిష్ఠమున్న ఽ వెలసినముక్తి
క్షేత్రము సర్పవరము త
ద్ధాత్రీస్థలియందుఁ గపట ఽ తాపసమూర్తిన్. 35
క. వేల్పులకు నద్భుతంబుగఁ
గల్పించెన్ మాయపెంపు ఽ గడుదీపింపన్
గల్పానోకహ సదృశా
నల్పకుసుమ ఫలభరితవ ఽ నాశ్రమమచటన్. 36

క. అందు నొకనిండు కొలనర
విందేందీవర పరాగఽవి సృమర విచల
త్సుందర తరంగ డోలా
నందిత కలహంసమై తఽనర నిర్మించెన్. 37

వ. అట్లు పుణ్యాశ్రమ సరోవరంబు లుత్పాదించి తత్తదభియోగాభిరతుండై
యనేక మునిసహస్రంబులు సేవింపఁ దపోనియతి నుండెనందు. 38

క. [1]నేదిష్ఠ దక్షిణాశా
ప్రాదుర్భూతార్ద్రతుల్య ఽ భాగా జలజా
మోద భరభరిత మారుత
మాదైత్యారాతి హృదయ ఽ మలరఁగఁ జేసెన్. 39

క. [1]సవిధప్రాచీన మహా
లవణజలధి ఘుమఘుమిత కఽలధ్వని కెనయై

1. ఆ. పా. లో నీరెండు కందపద్యములు లేవు.

సవనాస్త్రశోషణున్ముఖ
వివిధరవం బావనమున వీనులఁదనిపెన్. 40

క. అతినిబిడ జలదమాలా
ప్రతిమానక్రతుసముద్ధ బంధురధూమ
ప్రతతుల గగనం బాచ్ఛా
దితమయ్యెం దద్వనమున దివిజులు పొగడన్. 41

సీ. [1]కాశీ గయా ప్రయాగములకంటెను నైమి
శారణ్య ముఖ్యపుణ్యాశ్రమముల
కంటెను బాండురంగంబున కంటెను
సరయూతట ప్రభాసముల కంటె
ద్వారావతీ హరిద్వార భూములకంటెఁ
జారు బృందావన స్థలముకంటె
శ్రీపురుషోత్తమ సింహాచ లాభళ
స్థానాది దివ్యదేశములకంటె

తే. వర్ణ్యమై పుణ్యమై చతుర్వర్గఫలద
మై కరంబు జగత్సేవ్య మయ్యెనాది
విష్ణుఁడచ్చోట యోగియై వెలసియున్న
సన్నుతక్షేత్రరాజ మాసర్వపరము. 42

వ. ఇవ్విధంబునం ద్రిభువనైక పాత్రంబైన పుణ్యాశ్రమంబునఁ బరమమాయా తపశ్చరణంబు సేయుచు నయ్యచ్యుతుం డొక్కనాఁడు, స్వకల్పిత సరసీతీర పిప్పల తరులేఖా మధ్యంబునఁ గృష్ణమృగాజిన కృతా[2]స్తరణుండై ప్రబుద్ధ ముని వృద్ధులం గూడుకొని బ్రహ్మబోధరహస్య గ్రంథావలోకనంబు సేయుచున్న సమయంబున నీహిరణ్యగర్భనందనుండు తదీయ మాయాప్రేరితుండై యట్లదిరుగుచు వచ్చివచ్చి యయ్యాశ్రమంబు ప్రవేశించి. 43

మహాస్రగ్ధర. కనియెందీరావనీ జోత్కట కుసుమరజః కాండ ధారాళవాత్యా
ఘనవేగా[3] వ్యగ్రభృంగీ గణచరణ పతత్క్రమ పుష్పపహార
స్వనదంభో భంగరంగజ్జల ఖగపరిషచ్చారు సంచారలీలా
జనితోల్లా సాచ్యుతర్షీశ్వరవర సుమనస్సారసంబున్ సరంబున్. 44

చ. సురుచిరకుట్మలస్త బకశోభిత[4]శాఖల గుంపుసొంపునన్
[5]బురువగు పొన్నలీకముల భూసుతు నింపులఁదేల్చె షట్పద

---

1. ఆ. పా. కాసిగయాప్రయాగలకంటె శ్రీరంగ, నైమిశారణ్య పుణ్యాశ్రమములు.
2. తాసనుండై. ప్రా. పా. తాళనుండై. 3. ఆ. పా. వేగవ్యగ్ర. 4. శాలల.
5. మురువగు.

స్వరములతో రతిశ్రమనుశబ్ద పదాంగదనాదమేదుర
స్మరనృప సార్వభౌమ నవమౌక్తికహార్మ్యములట్ల దత్తటిన్. 45

మ. అకలంకాత్ముఁడు చూచె నీముని తటాకా[1]భ్రంలిహానోకహ
ప్రకరస్కంధ గభీర కోటరకుటీ పర్యంతశాఖా మిళ
చ్ఛుక యుగ్మంబులు మన్మథోత్సవ వచస్స్ఫూర్తుల్ ప్రవర్తించి పే
డుకఁ గ్రీడించెడు సంభ్రమంబు కడుఁజూడ్కుల్ వేడ్కలం దేలఁగన్. 46

మ. కలపుంస్కోకిలముల్ రసాలదళముల్ ఖండించి చంచూపుటం
బుల నల్లల్లన వల్లభాంగనల కింపుల్ చూపుచున్ మేటిక్రొ
వ్వుల మవ్వంబున రెట్టియైన మరుచెయ్వుల్ నివ్వటిల్లంగఁ గొ
మ్మలపైఁ జారుకుహూరవంబు లడరింపం జూచెఁ దీరంబునన్. 47

ఉ. మందమరుచ్చలాచలిత మంజుల మం[2]జరి సుందరామిళ
త్సుందరవల్లియొక్క యెడఁ జూడఁగ నొప్పె లతాంగియై శతా
నంద సుతుండు జవ్వనమునన్ విజృంభఁగు కుచద్వయంబుతో
నందముచూపు నిట్లయని యాక్రియఁజూపి నటించు కైవడిన్. 48

చ. కుటిలలతాప్రభావమునఁ గోమల చూతలతాంతశాఖి యొ
క్కటి యొకయింతసాగి యొకకంటువనొప్పె మరుండు నారదుం
డటఁ జనుదెంచి రాకొలన నంగనయైనను బిట్టు [3]నాటనే
యుటకయి వింటి పువ్వునకు నోలినమర్చిన బాణమోయనన్. 49

సరోవర వర్ణనము.

ఉ. నారదు పుంస్త్వమీ సరసునం బరిముక్తము సేసియంగనా
కారము సేయ మాయ సమకట్టిన వస్తుచయంబ నాఁగ సొం
పారుచుఁ జూడనొప్పె చరణాది శుభావయవాభిరామముల్
సారస సైకతోర్మి పటుచక్ర నవోత్పల భృంగసంఘముల్. 50

చ. సరసిజగర్భనందనుని సాత్త్వికబోధముఁ గప్పియున్న ని
ర్భరతర రాజసప్రకృతిఁ బాయని కామకృతాది దుర్గుణో
త్కర చరణప్రచారముల కైవడిఁ జూడఁగనొప్పె నాసరో
వరవిమలోదక స్ఫురిత వారిజరేణు తరంగ సంఘముల్. 51

మ. భ్రమర ద్వంద్వము లంబుజాతములపైఁ బైఁదన్మరందా[4]సవ
భ్రమ విభ్రాంతము లౌచుఁగూడుటలు చెప్పంజూపఁగా నొప్పె నీ

---

1. ప్రా. పా. "కాభ్రం విహంగోత్కట. 2. మంజుల వంజుల మంజరీమిళ
3. పా. దూర. 4. ఆ. పా. పైవేమరం దసవ భ్రమ.

కమలోద్భూత సుతుండు కాంతయుయి వేడ్కన్ భర్తతోఁ బుష్ప చా
పమదోద్రిక్తతఁ గేలి నుల్లసిలు తద్భావి క్రియల్ దెల్పుచున్. 52

వ. వెండియుం గనకగర్భాండభవుని విమల హృదయంబు పొదువంగల భవిష్య
న్మోహతమోవికారం బభినయించుచుఁ బుండరీక షండంబుల నాక్రమించు
చంచరీకజాలంబును, విధాతృపుత్రునిభావి భావజకేళి సుఖపారవశ్యంబు
సూచించుచు బిసరసాస్వాదలహరిం జొక్కు చక్రవాకంబులును శతానంద
నందనునకు ముందటం బ్రాపించు సామ్రాజ్యలక్ష్మీ మనోహర హర్మ్య వీథీ
విహరణంబు లెఱింగించుచు సమున్నత సైకతవేదికలం గ్రీడించు రాయంచ
కొదమలును, స్వయంభు తనూజుని యంతఃకరణంబు దహింప నడరు మీఁదటి
మాయాసంసార భర్తృపుత్ర మిత్రాద్యపాయజనిత శోకానలస్ఫులింగ
కరాళంబుఁ దెలుపుచుఁ గంజకింజల్క పుంజంబు వెదచల్లుచుం దిరుగు నభినవ
ప్రభంజనంబును, చతురానన సుతునకుఁ బునఃప్రసాద దానంబొసంగు బిసరు
హాక్షుని కరుణాకటాక్ష వీక్షాసుధారసబిందు బృందంబుల విస్తారంబు ప్రశ
స్తంబుచేసియు ముక్తాఫలానుకార శీకర నికరంబు లెగయించు జలచర
పరంపరలును, గన్నులకు నింపు సొంపు సంపాదించె నప్పుడు. 53

చ. అనుపమ కౌతుకంబడర § నాకములాకర వైభవంబు ని[1]
మ్మునివరు డర్థిఁజూచె నతి § మోహనమూర్తిఁ దటాకలక్ష్మి యుక్
మన మలరన్మరాళగత § మంజులతాగతిఁ దేల్చె నాదరం
బునఁ దనకుం దనూజయయి § పుట్టఁగలండని వత్సలక్రియన్. 54

క. జలజాకరంబు బహువిధ
ములఁ బొగడుచుఁ గమలగంధ § ముదితభ్రమరీ
లలిత శ్రుతులకు మారుత
చలతంత్రి విపంచిమొరయ § సమ్మదలీలన్. 55

నారదుఁడు మాయామునిగొను విష్ణువునుజూచి వర్ణించుట.

క. అల్లల్లనఁ జనిముందట
నుల్లమునకు నేత్రములకు § నుత్కటమై శో
భిల్లెడు తేజోనిధిముని
వల్లభు హరిఁగనియె నభి § నవశ్రీమూర్తిన్. 56

తే. బ్రహ్మముని పారిషద మధ్య § భాసియగుచు
గ్రహగణాశ్రితుఁడైన భాస్కరుఁడు వోలె
బ్రహ్మతత్వంబు తానయై § ప్రజ్వలించు
హరి నపూర్వర్షివరుఁ జూచి § యచ్చెరువునొంది. 57

1. నన్ముని.

ఉ. ఎన్నఁడుఁజూడ నీమునికులేశ్వరు నీమహితాశ్రమాధ్వ నా
కన్నులకెంత యెక్కుడయి కానఁగనయ్యెడు నేతదీయ ది
వ్యోన్నతిఁ జిద్విలాసమి[1]గురొత్తెడు నీఘనుఁజూచి బ్రహ్మ ప
శ్యన్నిట లాదులైన పరమార్థము వేఁడుదు రేమి చెప్పదున్. 58

తే. లలిత పద్మాక్షమాలికా లంకృతుండు
గోపిచందన తిలక ప్రదీపితుండు
నగుచు నిమ్ముని విష్ణుమూర్త్యాత్మకం[2]బు
కరణి నున్నాఁడు సాత్వికాకారమహిమ. 59

శా. ఈ దివ్యాశ్రమభూమి మోక్షపదమై యింపొందు వైకుంఠమో
యీ దివ్యర్షి వరుండు బ్రహ్మమయుఁడై యేపారు పద్మాక్షుఁడో
భేదింపన్ మతిదూరకున్న దనుచుం బెల్లుబ్బునుల్లంబుతో
నాదైత్యాంతకుఁ జేరఁబోయి తగ నియ్యార్యుండు నమ్రక్రియన్. 60

వ. అట్లనన్యమౌని సామాన్యప్రభావ భావిత తపోధనుండగు నమ్మహాముని నంతరాత్మఁ బ్రశంసించుచుఁ దనరు మహామునులు ప్రత్యుత్థానం బొనర్ప మాయా మునివేషధారియగు హరిడాయంబోయి యథోచితాన్యోన్య సంభావనా ప్రే[3]మరసుండై యుండునంత. 61

నారదుని సంభావించి మాయాముని సంభాషించుట.

తే. యతితనూభవు లాసనార్ఘ్యాది విధులు
సలిపి పూజించి రంభోజ జాతసుతుని
హరియుఁ గుశలోపచార వాక్యములఁ బ్రీతిఁ
జేసి వెండియు ననియె విశేషఫణితి. 62

సీ. అస్మత్తపోవనం బతి విశ్రుతంబయ్యె
భవదీయ తేజః ప్రభావకలన
నేతన్మదీయ మునీంద్రవ్రతము ఫలి
తంబయ్యె యుష్మత్సు దర్శనమున
మన్మనోనిహిత సమాధి మూర్తంబయ్యె
నకిదుర్లభత్వదాగతి నెపమున
మామకోత్కృష్టాభి మతము సిద్ధించుట
గాదె భవాదృశాగమనలీల

1. ఆ. పా. లుసముగుణోత్తరుణిన్ ఘనుజూచి. 2. ఆ. పా. విష్ణుమత్యాఽంతతంబు కరణి. 3. ప్రశమనుండై.

తే. అంతరరుల జయించి మోహంబడంచి
పాప సంసారతాపంబు పరిహరించి
బ్రహ్మ నిర్వాణ నిర్వృతి పదవి వడసి
యున్నవాఁడవు నీవకా కొరుఁడు గలఁడె. 63

క. మాయామోహ విముక్తము
శ్రేయస్సుఖపదముబోధ శిశిరమయూఖ
ప్రాయమును నీదురూపము
ధీయుతనినుఁ బొగడఁదరమె దివ్యులకైనన్. 64

ఆ. ఈతపఃప్రయాస మెల్లను గడతేఱె
నీసమాగమమున నేఁడు మాకు
నింకమాతలంపు లెల్లను ఫలియించుఁ
ద్రిభువనైక కీర్తి విభవమొసఁగ. 65

క. అంబుజగర్భేంద్రాది ప
దంబులు నీకాటపట్లు తగనంతర్లో
కంబులఁగలిగిన వృత్తాం
తంబెల్లను నీక తెలుసు తాపసవర్యా. 66

క. వ్యామోహ గాఢవిష్ణు మ
హామాయాచక్ర విక్రియా పన్నుఁడు గా
కే మహితాత్ముఁడు లోకము
లో ముక్తుండయ్యె దివ్యలోకము పొగడన్. 67

క. అని మునివేషధరుండగు
వనరుహదళనేత్రుఁ డడుగ వారిజభవనం
దనుఁడనియె బ్రహ్మవిద్యా
జనితప్రాభవము వాక్య సంపద వెలయన్. 68

ఉ. ఓమునినాథ నీవెఱుఁగకుండుటగల్గునె వేదశాస్త్ర వి
ద్యామహితార్థ నిశ్చిత రహస్యపదంబులమేలు వర్తమా
నామరసంయమీశ్వరులకుందలి వృత్తము శంకరస్వయం
భూమఘవన్నరేంద్ర సురముఖ్యులలోక విశేషవార్తలున్. 69

విష్ణుమాయకు లోఁబడనివాఁడను నేనేయని నారదుఁడు చెప్పుట.

వ. తక్కిన లోకవార్తల వలన నేమి విశేషంబు, చెప్పనున్నదియు మూఁడులోకం
బుల దేవదానవ మునీంద్రాదులలో విష్ణుమాయంబడక ముక్తుండై చిదా
నంద కందళంబై యదృచ్ఛం జరించువాఁ డెవ్వండని యడిగితి రట్టి కృతార్థుం
డనేన కాఁదలంపుం డది యెట్లంటేని. 70

ఒకనాఁడే వైకుంఠము
నకుఁ బోయితి నచట పద్మనాభుఁడు శ్రీభూ
శుకవాణీ ముఖకాంతా
ప్రకరముతో నొక వివిక్త పదమున లీలన్. 71

కొలువొనరించియున్న తఱిఁ గూరిమి వైష్ణవమాయ యింతియై
నిలిచి తదగ్రభాగమున నేరుపుతో వివిధేంద్రజాల వి
ద్యలుపచరించి పంకజభవాండ చరాచర సృష్టిమార్గముల్
వెలయఁగఁ జూపె నాసతులు విస్మయమందుచు వేడ్కఁ జూడఁగన్. 72

అదియొక కొండ చేసికొని యవ్విభుఁడుం దనమాయచేత న
మ్మదితలఁ గన్నుఁ బ్రామితఱి మోమున లేనగవంకురింపఁగా
నిదియొక వింతగాఁ దలఁచి యీసతులేటికి విస్మయంబు నొం
దెదరని పద్మలోచనుని దిక్కు మొగంబయియుంటి నేనొగిన్. 73

నీమాయచేత భ్రమయరె
యీముగ్ధలు బ్రహ్మశంకరేంద్ర మునీంద్ర
స్తోమములు భ్రమయుచోఁ బ్రతి
భామహిమన్నేన కాక భ్రమయని వాఁడన్. 74

అని పలికిన నామొగంబుచూచి మాయావిహారియగు నారాయణుండు సిగ్గుపడిన వాడునుంబోలెఁ గొండొకతడ వెద్దియుంబలుకక యూరకుండి నా విజ్ఞానంబునకుమెచ్చి శిరఃకంపంబుచేసి నన్నుం బ్రశంసించి నామాయం జిక్కుపడక తిరుగు మహాయోగి పుంగవుండవు నీవొక్కరుండవని సంభావించి వీడుకొలిపె నట్ల యేనును తన్మాయారహస్యంబులన్నియుం గరతలామలకంబు చేసికొని గతరజస్తమోమోహుండనై బ్రహ్మముని సేవ్యమానుండనై విహరించుచున్నవాఁడననిన, మందస్మిత పూర్వకంబుగా సభ్యుల వినుండని పలికి యా తపోధనుండగు వనజలోచనుం డిట్లనియె. 75

అందుకు మాయాముని ప్రత్యుత్తరమిచ్చుట.

మాతలఁచి నట్లచెప్పితి
వీతత్వజ్ఞానసిద్ధి యేరికిఁ గలద
త్యాతత వైష్ణవమాయల
చేతం బడకునికి నీకె చెల్లు మహాత్మా. 76

అని పలుక గయంబున నత్యాశ్చర్యంబుగా నొక్క వెడనవ్వునవ్వి గగనవాణి నారదు నుద్దేశించి యిట్లనియె. 77

ఆకాశవాణి నారదునిఁ దిరస్కరించి యొకకథ చెప్పుట.

క. నీ వెంతవాఁడ వైతివి
యావిష్ణుని మాయఁబడిన యార్యులలోనన్
భావింప బ్రహ్మమునిరా
జీవాసన రుద్రదివిజ సిద్ధులలోనన్. 78

ఉ. ఏమని పల్కితీ మునుల కెట్టులు సమ్మతమయ్యె మాఁటు నీ
వేమియు గెల్చి లోకముల నెల్లను ముక్తుఁడ వైతి విష్ణు మా
యా మహితాబ్ధి నీకుఁ దర మానె తరింపఁగ నిన్నుఁ బోలరే
యీ మునులున్ సురోత్తములు నిట్లని పల్కిరె గర్వసంపదన్. 79

తే. పలికిపోయితి గాక యీ పలికినట్ల
మాయఁబడకుండ వచ్చునే మానినాథ
నీవు వలెనె ప్రతిజ్ఞలు నెఱపి పలికి
సిగ్గుపడిన మునీంద్రులఁ జెప్పవినవే. 80

చండదమనుని కథ.

వ. ఒక్కకథఁ జెప్పెద వినుము. తొల్లి చండదమనుండను మునివరేణ్యుం డయోధ్యానగరంబునకుఁ బోయి మాంధాతచేత నర్చితుండై యతని నగరంబున కరితురగస్యందన సుభటసన్నాహ సామగ్రియుఁ గనకపీఠ శయ్యాందోళికాచ్ఛత్ర చామరవ్యజనంబులును మణిమయాభరణాంబర పరిమళద్రవ్య సంపదయును, రూపయౌవన లావణ్య గుణగణ్యంబగు విలాసినీవర్గంబును గలయ నాలోకించి దేవేంద్రలక్ష్మికిం బ్రతినిధియైన యన్నరేంద్రుని యైశ్వర్యంబునకు నిచ్చె మెచ్చి యివ్విధంబున రాజ్యసుఖం బనుభవింపవలయునని కోరి మరలి నిజాశ్రమంబునకు వచ్చి గంగాతీరంబున సంకల్పపూర్వకంబుగాఁ బద్మాసనుం గూర్చి సమర్చిత పంచాగ్ని మధ్యంబున నుగ్రతపంబు సేయుచుండె నతని తపోవహ్నిజ్వాలా కరాళ ధూమావళి ద్యావాపృథివ్యంతరాళంబునం దంభోళి విద్యుజ్జలధారాడంబరంబు గావింప నిలింపులు భయభ్రాంతులగుచుండి రట్టి సమయంబున నొక్కనాఁడు సనత్కుమారుండు వచ్చి యమ్మహాతపోధనుని చేతం బూజితుండై యిట్లనియె. 81

ఆ. ఓమహాత్మ యింత యుగ్రతపోనిష్ఠ
యేమికాంక్షనయ్యె నెఱుఁగవలయు
ననుడుఁ జండదమనుఁ డా బ్రహ్మసుతునకు
ననియె మనసుకోర్కి కొనలు సాఁగ. 82

ఆ. ఒక్కనాఁడు నేనయోధ్యకుఁ బోయి మాం
ధాతృధరణినాథుచేతఁ బూజి

తుండనై తదీయ మండిత సామ్రాజ్య
విలసనంబు లెల్ల వేడ్కఁగంటి. 83

సీ. సూర్యవాజులకంటె సొబగైన యుత్తమ
హయములఁగంటి వాహ్యాళి భూమి
దిక్కరీంద్రములను దెగడు మత్తద్విప
చయముల ద్వారదేశములఁగంటిఁ
జామరచ్ఛత్ర వీజన దీపికాందోళి
కాదులాస్థాన హర్మ్యములఁగంటి
బహువిధ పరిమళాంబర భూషణశ్రేణిఁ
బ్రకటిత ధర్మపేటి కలఁగంటిఁ

తే. బుష్పతల్పంబులును బుష్పఁబోండ్ల యొఱపు
చంద్రశాలాగ్రవేదులఁ జాలఁగంటిఁ
గంటి మాంధాత రాజ్యసుఖంబు లెల్ల
నింద్ర సామ్రాజ్య విభవంబు నేలఁజాలు. 84

చ. మృగమదచందన ద్రవము మెత్తిన బిత్తరి గుబ్బచన్నులున్
నగవుదలంచు మోములునసంగ నిశాత శిలీముఖంబులన్
దెగడు కటాక్షకోణములు చేటలమాటలు గల్గుకామినుల్
తగవుల నమ్మహీధవుని దండఁ జరింపఁగఁ గంటివేడుకన్. 85

క. ఆలీలా సామ్రాజ్య
శ్రీలాత్మకు నింపుఁజేసెఁ జేసిన నాభూ
పాలుని క్రియ సామ్రాజ్య
శ్రీలన్ విహరింపఁదపము సేసెదననఘా. 86

వ. అనిన విని యతని దుర్విషయాభిలాషంబునకు వగచి యిట్లనియె. 87

సనత్కుమారుండు నిషేధించుట.

క. హరిమాయా [1]మోహాంబుధిఁ
దరంగ సంఘంబులైన ధరణీ రాజ్యాం
బరపరిమళ భూషాస్త్రీ
వరవాంఛలమునుఁగ కుండు వాడుంగలఁడే. 88

సీ. పటుధైర్య బాడబోత్కట వహ్నికీలయు
నా శాపయోధి పెల్లణఁప లేదు[2]
పరమ[3]శాంతి త్విషాంపతి మహారశ్మియు
[4]నీహారతమము విరియింపలేదు

1. మాయమోహాంబుధిన్. 2. లణపజేయు. 3. శాంతి. 4. నీహారతమము విరింపలేదు.

రూఢసమాధి గారుడమంత్ర కళయును
దృష్టాహి విషమూర్ఛఁ దెలుపలేదు
ఘనతర విజ్ఞాన కలితదంభోళియు
దృఢకామనగము భేదింపలేదు
తే. లేదు సంసారవిషయ కేళీవిరక్తి
బ్రహ్మరుద్రాదులకునైనఁ బద్మనాభు
చరణసేవాసుధారసా స్వాదజనిత
చిత్సుఖానంద సంధాన సిద్ధిలేక. 89

వ. అని వెండియుఁ జండదమనునకి ట్లనియె. 90

ఉ. ఓడక శీతవాత దహనోష్ణ ఖరంబులనాఁడు నాఁటికిన్
వాడి కృశించి యీగతి నివారణఁజేయు తపంబు వ్యర్థమై
బూడిదెలోని హోమమయి పోయెఁగదా యిటులైన నక్కటా
చూడవె యోగమార్గ పరిశుద్ధమునీంద్ర తపఃప్రకారముల్. 91

తే. తగిలి బ్రహ్మంబు ముట్టంగఁ దపముచేసి
బ్రహ్మపద సౌఖ్యసంసిద్ధిఁ బాదుకొనక[1]
పాపసంకర జనిత భూపాలరాజ్య
పదసుఖంబులుగోరు తపస్వి గలఁడె. 92

శా. ఈజోడం దపమాచరించి తుది నెంతేమూర్ఖు చేందంబునన్
రాజత్వంబున నల్పభోగములు చేరంగోరునే మాని ని
ర్వ్యాజ బ్రహ్మపదైక సౌఖ్యములు పోవంద్రోచి, నీ వెన్నఁడున్
'రాజాంతే నరకం వ్రజే' త్తనెడు శాస్త్రంబుల్ పరీక్షింపవే. 93

క. ఆరూఢ పాతకౌఘము
దూరీకృతసత్య మనృత దుర్లోభదురా
చారాదికితవ కృత్యముఁ
గోరుదురే రాజ్యసుఖముఁ గోవిద వర్యుల్. 94

క. సురుచిర సాత్వికమార్గా
చరణంబునఁ దపముచేసి సమధిగతానం
దరసాబ్ధిఁ దేలుచుండెడు
విరజస్తములైన మునుల వినవే ధాత్రిన్. 95

తే. ధన్యసాత్వికయోగంబు దక్క నితర
విపుల కర్మానుభవములు విష్ణుమాయ

1. కొనగ.

విష్ణుమాయకు వెలియైన । విరతి విరతి
మాయఁగడచినముక్తి స।మాధిఁగనును. 96

అని చెప్పి సనత్కుమారుండు సత్యలోకంబునకుం జనియెఁ దదనంతరంబా బ్రహ్మసుతుని బ్రహ్మబోధసుధాధారం గడుగంబడి మోహకళంక నిర్ముక్తంబైన మనంబున భూలోకసామ్రాజ్య సుఖంబులు దుఃఖభాజనంబులుగాఁ దలంచి సంసార సుఖానుభవసారంబైన విష్ణుమాయా వికారంబునం బారయక ముక్తివడయుట యిది యెంత పెద్దయని యవ్విష్ణుమాయం దిరస్కరించి రాజ్యకాంక్షయుడిగి మోక్షాపేక్ష నక్షయతపోనియతినున్నం గొన్నాళ్లకు నలువసన్నిధియై వరంబు వేఁడుమనినఁ బ్రాంజలియై యిట్లనియె. 97

బ్రహ్మను మోక్షమడుగుట ఆయన చేతఁ గాకపోవుట.

అత్యంత విష్ణుమాయా
కృత్యములగు సుఖములెల్లఁ । గీడ్పఱచి ననున్
సత్యమగు మోక్షపదవికి
నిత్యునిగాఁ జేయు[1]మయ్య । నీరజగర్భా. 98

అనివేఁడిన నవ్వరంబీరామియెఱింగి మునీంద్రా యేమిగోరి యీయుగ్రతపంబు చేసితివి యేమియుడిగెదు ప్రకృతంబున ననుభవింపఁదగిన విష్ణుమాయా విలసనంబైన సంసారంబు దానికిందోడు రాజ్యసుఖం బనుభవింపఁగోరి తపంబు సేసిన నీకు నది యనుభవింపక మోక్షం బేచందంబునం బడయవచ్చు, నదిమున్న నీవనుభవించి తదనంతరంబు నిర్విషయాభిలాషంబునగు మనంబున శుద్ధసాత్త్వికజ్ఞానం బవలంబించి విష్ణుభక్తివలన మోక్షంబు వడసెదవుం గాని యిప్పుడీ రాజ్యసుఖంబు కోరినట్లు యిచ్చెదం గొనుమనిన నిర్వేదించి నీవిచ్చు వరంబు నేనొల్లపొమ్మనిన నతం డంతర్హితుండయ్యెఁ గ్రమ్మఱ విరూపాక్షునింగూర్చి తపంబుసేసిన. 99

సరసిజగర్భుని యట్లనె
హరుఁడును బ్రత్యక్షమైన । నమ్మని యడిగెన్
హరిమాయా విలసన సం
సరణము వెలియైన మోక్ష।సంపద వెలయన్. 100

అడిగిన నవ్వరమీరా
దుడుగుము నీకోరినట్ల । యుర్వీరాజ్యం
బడుగుమన నొల్లకుండిన
మృడుఁడును దన యిచ్చనరిగె । మిన్నకయంతన్. 101

---

1. మూలపాఠము, జేయవయ్య.

క. అమ్ముని నాథుండుడుగక
నెమ్మనమున నచ్చలంబు । నిగుడుచునుండన్
గ్రమ్మఱ రవిఁగూర్చితపం
బిమ్ములఁగావించుచుండె । నిలచలియింపన్. 102

క. కొనగొని తపమేభంగుల
నొనరించిన పూర్వకర్మ । ముడుగునె తన చే
సిన యంతవట్టు గుడువక
వనజాసన దివ్యముఖ్య । వర్యులకైనన్. 103

వ. అంతఁ గొంతకాలంబునకు సూర్యనారాయణుండును సన్నిధియై మోక్షంబడి
గినరాదు నీవు మున్ను చేసిన తపంబున సంభూతంబులైన రాజ్యవైభవంబులు
తరతరంబ నిన్నుఁ జుట్టిచుట్టికొనంగాచి, కాలంబు వేచియున్నయవి, కైకొని
తద్భోగంబులఁ బరితుష్టినొంది మఱి సాత్త్వికతపోనియమంబున హరినారా
ధించి తత్ప్రసాదంబున మోక్షంబు వడయు మనిన నమ్ముని యిట్లనియె. 104

క. అవియెల్ల విష్ణుమాయలు
వివరింపఁగ వాని ననుభ । వింపుమనిన నా
తివిరిన పూనిక దప్పదె
యవిగైకొన నమృతపదవి । నందఁగవలయున్. 105

క. నేనొల్ల రాజ్యసంపద
నానిశ్చయ మిదియ వినుము । నలిన ప్రియ నా
పూనికఁ దప్పింపఁగలం
డే నీరజనాభుఁడైన । నికనెట్లైనన్. 106

వ. అనిన నమ్మహాప్రతినఁ దప్పింపలేక కర్మసాక్షియుం బోయె నప్పారికాంక్షి
మత్సరంబు పెచ్చు పెరుగు మనంబున నెవ్వారింగోరక యేకావధాన పరమ
యోగాధీన మానసుండై విష్ణుమాయంబడక ముక్తివడసి హరిహర బ్రహ్మా
దుల సిగ్గుపఱచి నిరుపమానంగంబున విహరింతునని యున్న యతని ఘోర
ప్రతిజ్ఞాతపంబునకు నద్భుతంబంది నిఖిల బృందారక మునీంద్రబృందంబులు
విష్ణుఁడితని నేపదంబున నొల్లని సామ్రాజ్యపదంబునకుం బార్చి తదనురాగ
భోగ మగ్నునిఁ జేయునోకోయని వితర్కించుచుండు నంత హరి తన యంతర్గ
తంబున. 107

{చండదమనునిఁ దనమాయలోఁ బడవేయుదుఁగాక యని విష్ణుమూర్తి మచ్చరించుట.}

ఆ. నిష్కళంక దివ్య । నిర్వికల్ప బ్రహ్మ
తేజమైన యన్న । దీయమూర్తిఁ

దలఁచి చిన్మోదమునఁ దనియు ధన్యుఁడు గాక
ముక్తుఁడగునె యితర మూఢజనుఁడు. 108

క. మునిదనయభిమత వరమున
నొనరిన సామ్రాజ్యలక్ష్మి నొల్లనటన్నన్
జనునే భూపాలసక్తం
దనవనితాద్యనుభవములఁ దనియకయెట్లున్. 109

ఆ. ఒల్లనన్నయితని యుల్లంబు రాజ్యసం
పదల వెల్లిగొలిపి ముదమొనర్చి
యవల మోక్షమిత్తు నని దివ్య చిత్తంబు
నందుఁ దలఁచెఁ దలఁచి నంతలోన. 110

క. ఏమని చెప్పుదు హరిమా
యామహిమఁ దదాశ్రమంబు హాటకరత్నో
ద్దామగృహసౌధలసదభి
రామంబగు నొక్కపురవ రంబై యొప్పెన్. 111

సీ. మదమత్తవేదండ మండల గ్రైవేయ
ఘంటికాఘణఘణ త్కారరవము
నన్యోన్యసముపాశ్రి తావిర్భవత్పటు
జవనోత్తమాశ్వహే షారవంబు
కేళిసంచారవికీర్ణ కాంచన పుష్ప
రథవిభ్రమచ్చక్ర రాజిరవము
నుద్దామ దర్పభాస్వరోత్కటభటబిరు
దప్రశంసాలాప తరళరవము

తే. పటహభేరీ మృదంగ శంఖభద్రవంబు
సౌధవీథీవిపంచికా చారురవము
కామినీపాదమంజీర కలరవంబు
ప్రమద మొనరించె నమ్మహా పట్టణమున. 112

క. కేళీసరోవరంబులు
కేళీవనవాటికలును గేళీగిరులుం
జాలఁగఁ గన్నులకింపై
యాలీలా పట్టణమున నలరెన్ జూడన్. 113

చ. సురుచిరకేళిశైల మణి సుందరకందర కేళిలోల కి
న్నరకలగాన మేదుర నినాదము లంగజుఁ బ్రోదిసేయఁగాఁ

గెరలుచుఁ గూర్మి దంపతులు ౹ క్రీడలొనర్తురు పుష్పడోలికో
త్కర రమణీయహర్మ్యతల ౹ కాంచన వేదుల నప్పురంబునన్. 114

క. అగరు ఘనసారకుంకుమ
మృగమద గోరోచనాది ౹ మేళనమునమే
లగుపుప్పుల నెత్తావుల
నగరాపణవీథు లింపొ ౹ నర్చ్చెఁ బ్రజకున్. 115

రాజమందిర వర్ణనము.

వ. ఇవ్విధంబున నమరావతికిం బ్రతియై యతికంఠపాళంబను పేరనొప్పు న[illegible] మధ్యంబునఁ గనక ప్రాకార గోపుర సౌధచంద్రశాలామంటప మణికు[illegible] మార్గతోరణ మంగళ రంగవల్లీ సముల్లసితంబును, గుల్యాసరోవర కేళి దీర్ఘి[illegible] తరంగ చక్రవాక కలహంససారస క్రౌంచసంచయ క్రేంకార సంకు[illegible] బును, సవిధోద్యానవాటికాశాకోణకుటజ చూతపనసరంభా ఖర్జూరనా[illegible] కురువకాశోక మాధవీ యూథికాజాతి లతాదిపల్లవసుమనఃఫలరసో[illegible] కలకంఠ మధురశుకనికర కలకలంబును, కనక[2]మణిమయ ద్వారకవాట [illegible] జాజ్వల్యమానంబును, దౌవారిక వేత్రదండతాడన నిరుద్ధసకలసామం[illegible] భూకాంతసమ్మర్ద దుర్గమద్వార దేశంబును, ప్రధానదండనాయక దుర్గాధ్[illegible] వీరభట సహస్ర సంశ్రితాస్థాన మంటప సామ్రాజ్య లక్ష్మీవిలాసంబును, గ[illegible] గజతురంగ శతాంగ సువర్ణాందోళికా పర్యంకచ్ఛత్రచామర సింహాసనా[illegible] శోభితంబును, గర్పూరశలాకాజాతా[3]యాత మందమారుత చలాచలీ [illegible] వితాన పుష్పమాల్యా లంకృతంబును, సంగీతతాళవాద్య హృద్యానవ[illegible] నాట్యశాలా ప్రవర్తిత నర్తకీ కింకిణీ కంకణ ఝణఝణత్కార మనోహరంబును, గురుకుచనితంబభారాలస విలాసినీసహస్రసంచార శుద్ధాంత మందిరంబును నగురాజభవనంబున నొక్క పుష్ప సౌధాగ్రమంటపంబున. 116

క. కనకమణి పీఠికఁ దనుఁ
దనప్రియ కామినులు గొలువ ౹ ధరణీ పతియై
మునియుండెఁ గనకభూషణ
కనదుజ్జ్వలమూర్తితోడఁ ౹ గౌతుకలీలన్. 117

క. ఏకాగ్రనిష్ఠతోడని
రాకులమతిఁదపము సేయు ౹ నమ్మునిచేందం
బేకై వడి నడఁగెనో నాఁ
డాకస్మికమేమి చెప్ప ౹ నాహరిమాయన్. 118

1. సంచయంబును 2. ఆ. పా. ననేకమ. 3. జాతయాత.

క. అలదండకమండలు వ
ల్కలజపమాలాజినములు । ఖడ్గక్రీడా
జలరుహా చీనాంబరమణి
వలయ కనకకంబళముల । వైఖరి నొప్పెన్. 119

తే. మఱచెఁ దన బ్రహ్మయోగంబు । మౌనివరుఁడు
కపటసామ్రాజ్యమదిరా వికాసలీల
నమ్మృతవిజ్ఞాన సరసి నోలాడు తలఁపు
మోహసంసార జలరాశి । మునిఁగె నపుడు. 120

ఆ. మోక్షలక్ష్మికోర్కి । ముడివడి చిత్తంబు
రాజ్యలక్ష్మిపై విరాళిఁబడియె
రోగిన నేఁడు బుద్ధి । యుడిగి యాతపసికి
భూవరుండ ననేఁడు । బుద్ధి వొడమె. 121

సీ. అవధారు దేవ చక్రాద్రి పర్యంత భూ
పతిశిరోముకుటప్రాజితపదాబ్జ
జయమహారాజ యష్టాదశద్వీప సం
స్థాపితశాసన । స్తంభయూప
విన్నపంబిదె గర్విత శత్రురాజన్య
దర్పాంధకార మార్తాండబింబ
జోహారు సర్వజ్ఞ । సుస్నిగ్ధ శివజటా
జూటగంగాభ యశోవిహార

తే. యనుచుఁ బ్రాంజలులై వేత్ర । హస్తవరులు
కదిసి యర్థోపచార వాక్యములు పలుక
మహిమఁ గొలువుండె నాస్థాన । మంటపమునఁ
జండదమనావనీనాథ । చక్రవర్తి. 122

క. శరణాగతులగు రాజుల
నరుదుగ గజవాజి భూషణాంబరగంధో
త్కరములు కానుకలొసఁగెడు
నరనాథులఁజూచి మునిజన । ప్రభుఁడోలిన్. 123

క. అరిషడ్వర్గము మనమున
నురురాజసవిభవములకు । నుబ్బసరింపన్
బరమ దయాసత్యోక్తులఁ
బరిచయమది యుడిగి పరుష । భాషలునేర్చెన్. 124

క. కొందఱికి నలుగు మఱియొక
కొందఱఁ గృపనాదరించుఁ ఽ గొందఱఁ బ్రోచున్
గొందఱఁజెఱచుఁ బ్రభుత్వము
నంది నిజాజ్ఞాబలమున ఽ నవనీజనులన్. 125

సీ. దివ్యవిమానంబు ఽ తెఱఁగునఁదేరెక్కి
తిరుగుచునుండు నా ఽ దిత్యుభంగి
మదగర్వరేఖతో ఽ మత్తవేదండంబు
నెక్కి భూలోకదే ఽ వేంద్రుఁడనఁగఁ
బసిఁడిపుత్తళ్లసొం ఽ పెసలారు రత్నాల
పాలకి నెక్కుఁబ్రా ఽ భవము మీఱ
హయరత్నములనెక్కి ఽ యాడించు నంగళ్ల
నంగనామణులకా ఽ హ్లాదమొనఁగఁ
తే. కేళిగిరికందరంబులఁ ఽ గ్రీడసలుపు
నుపవనంబులఁ జరియించు ఽ నుత్సవమున
నాట్యశాలలనుండు నా ఽ నందమొదవఁ
దనకునింపైన విధమున ఽ ధరణివిభుఁడు. 126

సీ. కలకంఠియొక్కతె ఽ కర్పూర తాళవృం
తముఁ ద్రిప్పఁగలికి నె ఽ త్తావు లీనఁ
దరళాక్షి యొక్కతె ఽ తాంబూలఖండోత్క
రం బిచ్చుమందస్మి ఽ తంబుతోడ
నలివేణి యొకతె ప ఽ దాబ్జముల్ వట్టు కం
కణకాచ ఘళఘళా ఽ త్కార మలర
మగువయొక్కతె దండ ఽ మణి పీఠముననుండి
మదనోన్ముఖములైన ఽ పాటలాడుఁ
తే. కేళిగృహమున నవపుష్ప ఽ డోలికాగ్ర
శాయియైయున్న యమ్మహీ ఽ నాయకునకు
నింపు సొంపారనను రాగ ఽ మి[1]గురుకొల్పి
చారులీలల శుద్ధాంత ఽ చంద్రముఖులు. 127

క. సమధిక రాజ్యాంభోజ
ప్రమదాక్రీడా మరంద ఽ పాన సుఖశ్రీ
రమణీయ మధుకరంబై
ప్రమదమ్మున నమ్మునీంద్ర ఽ [2]పార్థివుఁడలరెన్. 128

---

1. ఆ. పా. రాగమిరవుకొల్పి. 2. ప్రా. పా. పార్థివుడంచెన్.

క. వలసిన తొడవులు దొడుగుచుఁ
వలసిన గంధములఁ బూయు వలసినపుష్పం
బులు ముడుచు నింపు సొంపులు
వలసినకాంతల రమించు వలసినవేళన్. 129

క. తాపములకెల్ల నిల్లగు
భూపత్వము కాముకత్వమును బెట్టిదమై
యేపారనతని యోగము
ప్రాపఱెఁ బోఁకొత్తులోని పోకయుఁబోలెన్. 130

క. హరిమాయా మారుతమునఁ
దిరమగునే బ్రహ్మబోధ దీపకళిక త
చ్చరణధ్యాన ఘటంబున
వెరవునఁ దానిలుపకున్న వెడఁగుమునులకున్. 131

క. తనపూనికయును దనతప
మును దనదుమహామునిత్వమును బ్రహ్మసుతుం
డొనరించిన మార్గము మఱ
చిన యాతనిఁజూచి జగము చిత్రమునొందెన్. 132

క. హరిమాయ గడువరాదని
పరమాశ్చర్యంబునొంది బ్రహ్మయు శివుఁడుఁ
సరసిజ వనబాంధవుఁడును
గరమభివర్ణించి రధిక కౌతుకలీలన్. 133

సనత్కుమారుండు తిరిగివచ్చుట, చండదమనుని బోధించుట.

వ. అంత. 134

ఆ. మఱియు నా సనత్కుమారుండు చండద
మను విధమ్ముఁజూతమనుచువచ్చి
రాజ్యమహిమతోడి రాజసంబున నెదు
రేగుదెంచి పూజలిచ్చుటయును. 135

ఆ. రాచబూమెనున్న వాచంయమిశ్రేష్ఠుఁ
జూచిచూచి మిగులఁ జోద్యమంది
విష్ణుమాయపెంపు వినుతించి వినుతించి
యనియె బ్రహ్మసుతుఁడు నతనితోడ. 136

ఉ. ఏమి మహానుభావ నినునించుకయైన నెఱుంగనేర్తువే
నీమునుపంటి రూపమది నీహృదయంబునఁ దోఁచుచున్నదే

భూమిపతిత్వ రాజ్యసుఖములఁ గరమిష్టము దోఁచుచున్నవే
నీమన సెట్టులున్న యది నిక్కము నాకెఱిఁగింపు నాఁవుడున్. 137

వ. విని వెఱఁగుపడి యేమొకో నన్ను నేనెఱుంగకునికి యెట్లు, నాకును పతికి రూపం బెయ్యది, నాకుభూపతిత్వరాజ్యసుఖంబులు కరం బిష్టంబులు గాకుండుట యెట్లు దీనికిఁ బ్రత్యుత్తరం బేమనియిచ్చువాఁడ నీమహాత్ముని వచనంబు లత్యద్భుతంబులై తోఁచుచున్నవి యని భయంబడి ప్రాంజలియై రాజిట్లనియె.

క. దేవమునీశ్వర యిది యే
భావంబున నన్ను నిట్లు పలికితి నాకే
భావంబును దోఁపదు నీ
భావంబునునున్న యట్లు పలుకు మహాత్మా. 139

వ. ఏనురాజనగుటయు నీరూపంబుదక్క మఱియొండు రూపంబు లేకుండుటయు నెల్లరాజులకుం బలెనే భూపతిత్వరాజ్యసుఖంబులు కరంబిష్టంబులగుట నెఱుఁగుదు నింకనెద్దియు నెఱుంగ, మీచిత్తంబునంగల తెఱంగు నాకానతిచ్చి నామనఃకళంకంబుఁ బాయంజేయు మనవుడునవ్వి యవ్విరించినందనుం డిట్లనియె. 140

తే. చండదమన మహామునీశ్వరుఁడవీవు
రాజ్యకాంక్షఁ దపంబొనర్పంగ నిన్ను
మాన్చిపోవుట మఱచితే మానసమున
నాతపఃఫల లీలలు నవునొకావు. 141

క. హరిమాయ నిల్లెఱుంగక
నిరసించి విరించి ముఖుల నెఱిఁగూర్చి తప
స్స్ఫురణమున మెలఁగఁదగునే
దురహంకారమునఁ జేయుదురె తపమనఘా. 142

వ. పరమేష్ఠి పశుపతి పద్మబాంధవుల యానతిఁగైకొని సాత్వికజ్ఞానంబున మోక్షప్రదాయకు నారాయణు నారాధించుచు నతండే కొలంది కర్మబంధంబు లనుభవింపజేసె నట్ల యనుభవించుచు నప్పరమపురుషునకుం బ్రపన్నుండవైన నింతమూఢుండవై నిస్సారసంసార పంకమగ్నుండవై యుండుదువే యింకనయిన నిష్కళంక హృదయుండవై యీ సామ్రాజ్య వికారంబులు హరిమాయా కల్పితంబులుగా నెఱింగి హరిందలంచి కృతార్థుండవగు మని సనత్కుమారుం డొనర్చిన బ్రహ్మోపదేశంబున. 143

క. జ్ఞానోదయమగుటయు న
మ్మౌనీంద్రుఁడు చంచలించి మనమున భక్తా

ధీనుఁడగు హరిఁదలంచి కృ
తానతియై భక్తిపులకలంకూరింపన్. 144

క. కరుణాసముద్ర ముద్రిత
దురితోదయ యుభయ కర్మదూర మునీంద్రో
త్కరవాంఛాఫలద మహా
పురుష పరబ్రహ్మమయ విభుత్వమహాత్మా. 145

మ. గతదుష్కర్ములు సంగవర్జితులు రాగద్వేషదూరుల్ మహా
మతులాత్మీయతపోధిదైవముగ సన్మానించి నిన్నాత్మసం
స్థితుఁ గావించి భజించి మోక్షపదముం జేకొం(డ్రుగా కిట్లు దు
ర్మతికి న్నాకెటులబ్బు నాతరమె నీ మర్మంబెఱుంగన్ హరీ. 146

క. అగణిత దుఃఖనిదానం
బగు సంసారమున బొరలఁ జడిపడు నా
వగలుడిపి కావవే నను
జగదేక శరణ్య కృష్ణ జలరుహనేత్రా. 147

క. అని భక్తిపరవశుండై
కనుఁగవ నశ్రువులు దొరుగఁ గాఁ దనువినుతిం
చిన భక్తవత్సలుఁడు హరి
యనుకంపాయత్త చిత్తుఁడై యావేళన్. 148

సీ. పుష్పవృష్టియుఁ దనభువన రక్షాదక్ష
కారుణ్యదృష్టియుఁ గడలుకొనఁగ
నప్సరోనాట్య విన్యాసంబు తనవన
మాలావిలాసంబు లీలమెఱయ
ననుకూల గంధవాహంబును దనసహా
జాంగగంధ ప్రవాహంబు నోలయ
సహచర సురమునీశ్వర తరళత్వంబు
తనభక్తవత్సలత్వంబు నోరయ
తే. వినుత గంధర్వగానంబు తనమనోజ్ఞ
భూషణస్వనమును వేడ్కఁ బొదలఁజేయ
దివ్యమంగళమూర్తియై దివ్యతేజ
మలరఁ బ్రత్యక్షమయ్యె నాగరాజసూనుఁడు. 149

తే. అబ్జనేత్రుండు ప్రత్యక్షమైనఁ దెలిసి
కలిగి తొల్లింటి యొప్పును గాంచె మాని

పురనరేంద్రత్వ సామ్రాజ్య పరికరములు
వనమునీంద్రత్వ పరముతై వరలుచునికి. 150

క. సాక్షాత్కరించిన నకో
జాక్షుని శ్రీపాదములకు నానతుఁడగుచున్
లక్షవిధంబులఁ బొగడెను
జక్షుస్స్రవదంబుబిందుసందోహముతోన్. 151

క. హరియును నప్పుడుమానీ
శ్వరుతామసభావముడిపి సాత్త్వికవిజ్ఞా
నరతిన్ మతిఁగూర్చి తపః
శ్చరణమునకు నియ్యకొలిపె సద్గతికొఱకున్. 152

క. అంత ప్రతిజ్ఞావంతుని
పంతము వారించి కర్మఫలముఁ గుడిపి య
త్యంతజ్ఞానంబొసఁగి య
నంతుఁడు సురవరులు గొలువ నరిగె నిజేచ్ఛన్. 153

క. ఈవృత్తాంతము విను స
ద్భావవిధేయులకుఁగలుగు బ్రహ్మజ్ఞాన
ప్రావీణ్యంబును హరిమా
యావరణ విముక్తియునుఁ గృతార్థత్వంబున్. 154

మ. అనియవ్వ్యోంబరవాణి పల్కుటకు నత్యాశ్చర్యముం బొంది ర
మ్మును లీనారదుఁడేమి చెప్పదు మహామోహాంధకారంబునన్
దనచిత్తంబు భ్రమింపగాఁ దెలివిఁజెందన్ లేక దుర్మాన సం
జనితక్రోధమునన్ హసించిపలికెన్ సర్వంసహాధీశ్వరా. 155

తే. పట్టఁబసలేని యీబట్టబయటిమాట
కకట భ్రమసితిగో కదా యలఘులార
యామునీంద్రునివంటి మోహాతురుఁడనె
యేను, సాదృశ్య మెఱుఁగక యనెనుగాక. 156

క. నన్నెఱుఁగు విష్ణుఁడావిభు
పన్నికలే నెఱుఁగుదుం బ్రపంచవికార
క్లిన్నతనాకుం గలదే
యిన్నిచదువులేల మీరె యెఱిఁగెదరు తుదిన్. 157

వ. అని హరిమాయ నెన్నక గగనవాణి నసత్యవాదిగా దూషించి, తనవిజ్ఞాన మహిమ యెఱుంగుటకు నిమ్మునను లెంతవారని నిరాకరించి, పీరిముందట

పంతంబు పలుకనేలయని తనలోనఁ దన్నుఁదానే ప్రశంసించుకొనుచు, వీఁడు కొనిపోవ నుద్యోగించు నతనితలంపుగని మాయామునివేషధారియగు నవ్వెన్నుండు చిన్నినగవు దొలంక బలువలం జిక్కిన మెకంబయ్యెంగాక తానింక నెక్కడికిం బోవంగలవాఁడని యతని చిందిలిపాటు మందలించి, కొలంది యెలుంగక యభ్రభవాణి పలికెంగాక, చండదమనుండు భవత్సమానుండేని యంతబుద్ధిమంతుండు మాయంబడునే యదియట్లుండనిమ్ము, మమ్ము బహుమానంబుసేసి యీవేళ మా యాశ్రమంబున భిక్షసేయ వలయునని ప్రార్థించిన నెట్టకేల కియ్యకొని. 158

మాయామునియైన విష్ణుమూర్తి నారదుని మోసపుచ్చుట.

క. తనచేతి యక్షమాలయుఁ
గనకకమండలు విపంచికయుఁ గుంచెయు న
ల్లన నచటి రావిఁదగిలిచి
మునితీర్థంబాడు నియమమునఁ జనుదెంచెన్. 159

క. తన విజ్ఞానము తనతప
మునుదన విరతియును దన యమోహిత్వంబుఁ
దనురక్షింపఁగ నోపునె
వనజాక్షుని కరుణదప్పి వచ్చినవేళన్. 160

సీ. నారాయణోచ్చారణశ్రావ్య దివ్య నా
దము వీణెయుం దయం దర్పవించెఁ
జిదమలానంద సంపదనాడు నాట్యవి
హారంబు కుంచియు నాశ్రయించెఁ
దత్త్వవిజ్ఞాన సుధారసపూరంబు
దొలఁకియాడుట కమండలువుఁ జెందె
బీజాక్షరన్యాస పృథులాబ్జ దృఙ్మంత్ర
కల యక్షమాలికఁ గడలుకొనియె

తే. నారదుని చిత్తమున నహంకారజనిత
నిబిడ మోహాంధకారంబు నిండుకొనియె
విష్ణుమాయా ప్రభంజనవిహతిచే వి
వేక దీపంబు మలుగుట వేనరేంద్ర. 161

వ. అట్లు కొలనికి డిగ్గి దాని చెలువు ప్రకటించుచు నాచమనపూర్వకంబుగా జలంబు ప్రవేశించి నాభిదఘ్నపయఃపూరంబున నిలిచి మహాకాళరాత్రిసమయాంధతమసంబున మునుంగు చంద్రసూర్యాదిజ్యోతిర్మండలంబునుం బోలెఁ దన

విజ్ఞాన ప్రకారంబు విష్ణుమాయా పటలంబున మునుంగ సంసార సముద్రంబున మునుంగుటకు నీళ్లమునింగె నప్పుడు. 162

క. జననాథ యరిదినుమిన్నౌ
వనజాక్షుని మాయపెంపు వర్ణింప నిలిం
పనికాయ కాయజాంతక
వనజాసన దివ్యమౌని వరులకు నైనన్. 163

నారదుండు కొలనిలోమునింగి స్త్రీయగుట.

ఆ. నీరుపాపయమ్యె నృపవర తొల్లింటి
తపము కలిమియెల్లఁ దక్షిణంబ
మునిఁగిలేచి భువనమోహనమూర్తితో
నలిననేత్రియయ్యె నారదుండు. 164

ఆ. ఆమునీంద్రవేష మాబ్రహ్మవర్చసం
బామహత్వమామహావివేక
మెల్లనణఁగె శౌరి యింద్రజాలంబున
వినుము ధర్మతనయ విస్మితంబు. 165

క. పాలకడలి నుదయించిన
శ్రీలక్ష్మియుఁబోలెఁ గళలఁ జెలువారుచులీ
లాలసగతిఁ గొలను వెడలె
నాలీలావతి పసిండి యంచయుఁబోలెన్. 166

వ. మఱియు జలాశయంబున నీరుగ్రోలి వ్రాలిన జలధర ఖండంబు లన నొప్పు వెన్నెరుల కప్పును, నీలజలధర ఖండంబుదండఁ గన్నుల పండువగునంగు చంద్ర రేఖయన మీఱు నెన్నుదురును, జంద్రరేఖ చెలువునఁ జెలువారు నీలోత్పలము లనఁ జెన్నారు నిండువాలుకన్నులదోయి, నీలోత్పలంబుల వలనం దొరఁగు మకరందపూరంబన విలసిల్లుదియ్యకెమ్మోవియు మకరందపూరంబు పూరింప నిడిన కనక కలశంబులన నుల్లసిల్లు గురుకుచకుంభంబులును, గనక కలశంబులు మాయందెచ్చిన పసిండిమాకుళ్లనం దనరుమృదుల బాహుమూలంబులును, బసిండిమాకులుల నిగుడు మెఱుంగు దీఁగెలన మెఱయుచేతులును, మెఱుంగు దీఁగెలతళుక్కునఁ బ్రదీపించు గగనంబనందోచు చిన్ని నెన్నడుమును, గగనంబునం దొలంకియాడు వేల్పుటేటి కలికితరంగంబుల తాఁకునంబొంకంబైన సువర్ణసైకతంబన వెలయు జఘనంబును, సువర్ణసైకతంబు కెలంకున మొలచిన పసిండియనంటి కొదమలనం బొదలునును దొడలును, బసిండి యనంటి కొదమల ప్రాపునఁ జెఱుకు విలుకాని పువ్వుటంపపొదులన ముదం

భాసర్చు చిఱుదొడలును బువ్వుటంపదొనల నలంకరించిన ముక్తాఫలంబు లనం దేజరిల్లు పదనఖంబులును, గ్రమక్రమంబునం గనఁబడ నప్పడంతి గట్టున వచ్చి నిలిచెనప్పుడు. 167

క. జలకేళి సలిపివచ్చిన
ఫాలుపున వేఱొక్కపట్టు | పుట్టముఁ గైచే
సిలతాంగి యంగకంబుల
నలరుల సొమ్ములు ధరించి | యలరెఁ జూడన్. 168

క. వనజాకరలక్ష్మియొ య
వ్వనలక్ష్మియొ మరుని నెడసి | వచ్చినరతియో
యన నవయౌవనలీలఁ
వనిత సర స్త్రీరపుష్ప | వాటిక నొప్పెన్. 169

సీ. ఒకమాఱుతనచరణోద్గత ద్యుతులచేఁ
బరఁగుసంధ్యాచ్ఛాయ | ధరణినుంచు
నొకమాఱు తన మేని | యుజ్జ్వలప్రభలచేఁ
దీఁగెమెఱుంగుల | దిశలనుంచు
నొకమాఱు తనముద్దు | లొలుకునవ్వులచేత
వెన్నెలఁ గాయించు | విపినవాటి
నొకమాఱు తనమంచి | యోరచూపులచేతఁ
గలువ తోరణములు | గట్టు నెదుట
తే. పాదుఁబూజొంపముల మీఁద | నాడుగండు
తుమ్మెదలప్రోఁత శ్రుతిగాఁగఁ | దోయజాక్షి
కలికిజవ్వనమునకలంకారమగుచు
మదనలీలా వికార సంపదదనర్చ. 170

{ ఆ కొలని యొద్దకు చంద్రకేతుఁడను రాజువచ్చి యా స్త్రీనివర్ణించి మోహించుట. }

క. ఆకొలని కెలన నాక్రియ
నాకలికి చకోరనేత్రి | యంగజలీలా
శ్రీకిఁ గరాళింపుచుఁ దన
లోకంబై పువ్వుదోఁటలో విహరింపన్. 171

సీ. చంద్రకేతుండను | జగతీతలేంద్ర కు
మారుండు మదనావ | తారమూర్తి
వీరరత్నము జగద్విఖ్యాతమైనట్టి
బిరుదాంకపుర మేలు | బిరుదురాజు

చతురంగబలమహోగ్రసన్నాహసంపద
వేడ్కమైఁ జనుదెంచి । వికటదుష్ట
మృగబాధలణఁగించి । మగుడి యవ్వనమున
విడిసి తరుచ్ఛాయ । విశ్రమించి
తే. కేళిమైఁ గొడ్డుపావల । గిలుకలదర
నొక్కబాలుండు కైదండ । యొసఁగవచ్చి
యలరు దీఁగెవిధంబున । నలరుచున్న
యలరుఁబోఁడి విలోకించెఁ । గొలనిదరిని. 172

క. కనిబిట్టుకట్టెదురనా
జననాథసుతుండు నిండు । జవ్వనమునకున్
దనసౌందర్యంబున కును
దనలో నాశ్చర్యమంది । తలయూఁచియునున్. 173
శా. ఔరా చేన్నులచెన్ను కన్నుఁగవతీ । రాహా భళీ వేణికా
భారశ్రీ ముఖచంద్రబింబరుచి చొప్పన్ వచ్చునే చిన్నికా
నేరీతిన్ సృజియించె బ్రహ్మ కటి సొంపెట్లుండెఁ జూరూరు శృం
గారం బెవ్వఁడు మెచ్చనేర్చు నిదె బోటికంజాక్షి యుంటే భువిన్. 174
క. కలికి నునుసోగ వెన్నెల
తళుకు గులుకు నవ్వు నును సుధారసధారన్
జిలుకు నునుబలుకు పూములు
కులకళికలు దీని కన్నుఁగొనల లగ్గళికల్. 175

ఉ. కొండలఁబోలు జక్కవలకున్ సరి మారెడుబండ్లజోడు వే
దండపకుంభ తుల్యము లుదంచితహేమ ఘటాభముల్ సము
ద్దండపయోజకోరక విరోధస్ఫుటముల్ శకటాంగమూర్తులీ
ఖండ శశాంకఫాల కుచకాంచనచంపక పుష్పగుచ్ఛముల్. 176

తే. ఇంచువిలుకాని కేళికయంచకొదమ
కాదు మరుఁ డెక్కఁబట్టిన । కలికి చిలుక
కాదు వన్నెలబొమ్మ కొక్కట విరించి
జీవకళనిచ్చి నిలిపిన । చిలువ చెలువ. 177
ఆ. లలిత నీలమణి శిలాకయానూఁగారు
నిలిపెఁగాక నలువ । నిలుపకున్న
గురునితంబబింబ । కుచకుంభ భరమున
వెలఁదియసదు నడుము । విఱుగకున్నె. 178

మానసనీరాకరోన్మథి । మందరంబు
ధైర్యకంద నిశాత కుద్దాల ధార
మర్మకంచుకకర్తరి । మహిమ బోధ
వనజచంద్రిక యాయింతి వాలుఁజూపు. 179

అమృతాంశుఁ డెంత జపము తా నొనర్చెనో
    పొలఁతి నెమ్మోముతోఁ । బోల్పఁబడియె
నళు లెట్టి పుణ్యాటవుల నిష్ఠ మెలఁగెనో
    యింతి పెన్నెరులకు । నీడువడసెఁ
దమ్ము లెన్నెన్ని తీర్థంబులఁ దోఁగెనో
    సతి క్రాలుగన్నుల । సాటి నొందె
గజము లేక్షేత్ర మార్గముల వర్తించెనో
    చెలువ నడకకు సరి । చెప్పవలసెఁ

. గాంచనము భూమి నేమేమి । కర్మములకు
వచ్చెనో చానమైచాయ । వన్నెకెక్కెఁ
జిలుక లేసత్యవాక్యముల్ । పలికినవియొ
యబలమధురోక్తులకు సమ్మ । తమ్యె నిపుడు. 180

అని బహుప్రకారంబుల దాని యభినవ సౌందర్య యౌవన విలాసంబులు చూచిచూచి చూపానిన నేచి ధైర్యంబు తొలంగం ద్రోచి యాచంచలాక్షిని డాయంబోయి, తన చక్కఁదనంబునకుఁ జిక్కిన తలంపు చూపుగని యనురాగంబు నెరయ నెలజాణతనంబుగల తగవుమాటల నోడంబఱచి కైకొని తనపురంబునకుఁ గొనిపోయి యభిమత రతిక్రీడలం దేలుచుండె. 181

. కొడుకుల నూర్వురఁ గనె న
ప్పడఁతుక సౌందర్య నిధుల । బాహాబలులన్
గడిమిగలవారి వారుం
గడఁగిరి వివిధాస్త్ర శస్త్ర । కౌశలలీలన్. 182

. పతి మేలు సుతులకలిమియు
నతులిత సామ్రాజ్యవైభ । వాభ్యుదయంబుల్
సతియైన నారదునకున్
బ్రతిదిన సంతోషసిద్ధి । పగగఁగఁజేసెన్. 183

. కంసారి రచితమాయా
సంసారపయోధి మునిఁగె । సన్ముని భూపో

త్తంస వినుసీమరందిఁ బ్ర
శంసింపఁగఁ దరమె పద్మజాతునకైనన్. 184

వ. ఇవ్విధంబున నపరిమితైశ్వర్య విలసితంబులగు సామ్రాజ్య వైభవంబులును, మన్మథావతారుండగు ప్రాణేశ్వరుండును, సుగుణవంతులగు కొమాళ్లు నార్వురు ననుంగుఁగోడండ్రు ననుకూలదాసదాసీజనంబులును, మణిమయ కనకవిభూషణాంబర స్రక్చందనతాంబూల చంద్రశాలావిహార పుష్పశయ్యాదులంగలిగి తనకుఁ బ్రభిన్న సౌందర్యంబునకుం దగిన వైభవంబున నే వెలితియు లేని సంసారంబు సేయుచుం గొంతకాలంబు ప్రవర్తించుచుండెనంత. 185

ఆ చంద్రకేతుని మీఁదికి జ్ఞాతి దండెత్తి వచ్చుట.

మ. వినఁజిత్రంబగు చంద్రకేతుని భుజావీర్యంబు నైశ్వర్యముం
గొనసాఁగం గని యోర్వఁజాలక మదిం గోపించి తజ్జ్ఞాతి నం
దనుఁడొక్కండు ఫణీంద్రకేతుఁడను భూనాథుండు దండెత్తి వ
చ్చె ననేకోద్భట విక్రమక్రమ సటత్సేనాసహస్రంబుతోన్. 186

ఉ. వచ్చినఁ జంద్రకేతుఁడు నవార్యబలంబులఁ గూర్చి పేర్చి కా
ర్చిచ్చు మిణుంగురుల్ సుతులు చిందర రేఁగి రథాధిరూఢులై
చెచ్చెర సంభ్రమించుటకుఁ జిత్తమునన్ వికసింప మెచ్చుచుం
వచ్చెపురంబు వెల్వడి ప్రవల్గదనర్గళ ధైర్యసంపదన్. 187

క. పతిఁబాయ లేదు సతియుం
సతిఁబాయఁగ లేఁడు పతియు సమమమకార
స్థితిగావునఁ బతిఁబాయక
సతియును జనుదెంచె సమర[1] సంపదలీలన్. 188

వ. ఇట్లు ప్రాణేశ్వరీసమేతుండై యుభయపార్శ్వంబులఁ బ్రతాపదీపితులగు కొడుకులు ప్రచండకోదండ భుజాదండులై సంపూర్ణతూణీరంబులతో రత్నకవచ శిరస్త్రాణంబులు వెలుంగారఁ దేరులెక్కి యొక్కతలంపున నుక్కు మీఱి యేతేర [2]ననేకరథకదంబంబులును బహుకోటిఘోటక వ్రాతంబులును మదాంధగంధసింధుర బృందంబులు నేలయీనినట్లు వెల్లివిరిసిన కాలుబలంబు [3]నెడ తెగక నడువం బుడమి గంపింపవచ్చి మచ్చరంబునం దనపై నెత్తివచ్చిన ఫణీంద్రకేతుండును దానుసమయంబు చేసికొని సర్వవరక్షేత్రంబున నాగీరూపంబున మున్ను నారదుం డుదయించినకొలంకు కెలంకున విడిసి రప్పుడు.

ఉ. సేనలు రెండు నిట్లు రథసింధుర సైంధవసద్భటోద్భట
ధ్వానము దిక్కటాహములు వ్రక్కలు సేయ నుదగ్రహేతి సం

1. ఆ. పా. సైన్యసంపద జూడన్. 2. ఆ. పా. కనకరథ. 3. నెడనెడ నడువం.

తానరుచుల్ వెలుంగ [1] గగనంబునఁ గేతనపంక్తులాడఁగాఁ
బూనికెనిల్చె మోహరము భూరిభయంకరలీలఁ గ్రాలఁగాన్. 190

ఉ. [2] భేరులమ్రోఁతయుఁ సుభటభీకరహుంకృతులున్ గరీంద్రఘీం
కారతురంగహేషలును ఖండరథోత్కటనేమిరావముల్
ఘోరకలంగ దిగ్గగనముల్ గబళించె ధరాపరాగము
ప్పోరుగనంగ నచ్చెరువుపుట్టి వియచ్చరకోటి కత్తఱిన్. 191

వ. ఇట్లు రెండుబలంబులు మెఱసి చలంబునం బోరుచుండ నభోమండలంబున
నప్సరాంగనలు నిలిచి కన్నులపండువుగాఁ జూచి వలసిన వీరపురుషుల ను
యింపం దివురుచుండి రప్పుడు. 192

ఉ. కొండలు వజ్రపాతమునఁ గూలుక్రియ న్రధికాళిచేత వే
దండము లబ్ధిభంగముల తాఁకున నోడలువ్రాలెఁ దేరు లు
చ్చండమదేభ దంతచయచండ హతిన్ బడఁ [3] బంటతండమై
పాండుకులేశ యశ్వముల పాటనఁగాల్వుర చావు కేమనన్. 193

క. కొండలవలెనే వచ్చున
ఖండగతిన్నంచు వలెనె కడపల విచ్చున్
రెండుబలంబులు దమ వే
దండ తురంగమ సుభట రథప్రకరములతోన్. 194

వ. అట్టి సంకుల సమయంబున సమానశౌర్య దోర్వీర్యంబుల నెసఁగి పోరుచు
బలంబులం దఱిమి ప్రతివీరయోధ సముద్దామదారుణ బాణహతంబులఁ గొం
కులు నూర్వురు నొక్కపెట్టునంబడినఁ గనుంగొని పుత్రశోకంబునం బజ్జన
రథంబుపైఁ బడి మూర్ఛిల్లిన నెట్టకేలకు మూర్ఛఁదేర్చి కార్చిచ్చు నిదాఘసమ
యంబునఁ గాఱడవులఁ దహించు చందంబునఁ జంద్రకేతుండు ఘనేంద్రకేతుని
మొగ్గరంబు నుగ్గునూచ గావించిన. 195

తే. ఆడెనట్టలు పెక్కు రక్తాంబునదులు
పాఱె భూతంబు లార్చె నరభస్థలమున

---

1. ఆ. పా. వెలుంగహరిదశ్వుని గప్పె రథాపరాగముల్, మానవనాథ ఆ సమరమందలి మెండయితోఁచె చూడ్కికిన్.

2. ఆ. పా. శా. భేరిధ్వానము లంబరంబున మహాభీమద్విపేంద్రాదిఘీం
కారంబుల్ తురగోగ్రహేషలు నదల్పన్ సింజినీరావముల్
భోరుకలంగదిగ్గజములున్ గబళించె ధరాపరాగముల్
పోరుగనంగ నచ్చెరువుబుట్టె వియచ్చరకోటి కత్తఱిన్.

3 బడి.

కెగసెఁ బెంధూళి యవ్వేళ నేమిచెప్ప
భువన సంక్షోభకరమయి పోల్చెరణము. 196

చ. కొడుకులు మార్వురుంబడినఁ గోపము దుఃఖము నంకురింపఁ బె
ల్లడరుచు నాత్మసైన్య నివహంబుల నొంచెడు చంద్రకేతునిం
దొడరి లయాంతకాకృతి నెదుర్కొని పేర్చి ఫణీంద్రకేతుఁ డా
యెడఁ దునుమాడెఁ దద్బలము నెల్ల నొకండును జిక్కకుండఁగన్. 197

క. బలమెల్ల నడఁచి యాతని
బలమెల్ల నడంచి సురలు ప్రస్తుతిసేయం
దలఁద్రుంచె నప్సరసలా
తలపూవులు చల్లి పెల్లు తాండవమాడన్. 198

వ. ఇట్లు ఫణీంద్రకేతుండు చంద్రకేతు నింద్రనికేతనంబున కనిచి విజయ
శంఖంబు పూరించి చతురంగబల సహస్రంబులు గొలువ మహాసన్నాహంబునం
జని యతని సామ్రాజ్యంబు గైకొని యేలుచుండెఁ దదనంతరంబు. 199

క. రణమండల హతగత దా
రుణవీరవ్యూహదేహ రుధిరాసారో
[1]ల్బణతఁదను దీర్ఘమాడన
రుణుఁడు జనియె నఁగఁ గ్రుంకెఁ బ్రొద్దపరాబ్ధిన్. 200

ఆ. ప్రొద్దు గ్రుంకకమున్న పురుషుండు పడుటయె
ప్రొద్దు గ్రుంకినట్లు పోగులుసతికిఁ
గదిరె భీకరాంధకారంబు దృష్టి శో
కాంధకార మాత్మ నయుండుఁ బొడమె. 201

యుద్ధభూ వర్ణనము.

సీ. కఠినభీకర భీరుకంక భూత[2]వ్రాత
కలహ పరస్పర కలకలంబు
భగ్నరథాయుధ ప్రకర కేతనవేణు
వీణా శకలచూర్ణ విషమతలము
రక్తప్రవాహ సంసిక్త శిరఃకబం
ధకరాంఘ్రితనుఖండ దారుణంబు
కంఠగత ప్రాణకరటి ఘోటకభట
చటులపూత్కార నిశ్వాసభరము.

1. ప్రా. పా. ల్బణతనుత దీర్ఘమాడన, ఆ. పా. ల్బణతీర్థంబ్బాడగ నరుణుడు చనెననగ గ్రుంకెనొగి నపరాద్రిన్. 2. గృధ్రవ్రాత.

తే. నయిన రణమండలమున నయ్యబ్జవదన
కన్నకొడుకులపై నిజకాంతుపైఁ బ్ర
భూత దుఃఖార్తయైపడి పొరలి పొరలి
వేలుపులఁ దిట్టుచును బలవింపఁ దొడఁగె. 202

ఆ. ఎన్నిపాట్లఁబడియె నీనారదుఁడు పద్మ
నేత్రు మహిమఁగనక నీరసించి
ఘనుఁదిరస్కరించు కలుషచిత్తుఁడు పుణ్య
ఫలముఁబొలిసి యెన్నిపాట్లఁ బడఁడు. 203

క. హరిమాయలోనె సకలము
పరిమగ్నంబైనయట్లు బంధురతిమిర
స్ఫురణమున నడఁగె నఖిలము
హరిభక్తులు వోలెతార లడఁగుచునుండన్. 204

చంద్రోదయము.

క. నారదముని యజ్ఞానము
దూరంబై పోవఁ దెలివి దూఁకొనుమదిలో
నీరీతిననెడు పగిది న
పారతమంబడఁగ నమృత భానుఁడు పొడిచెన్. 205

ఉ. నారదమానికిన్ సలిన నాభుఁడు సన్నిధియైనఁ బైపయిన్
భూరికృపాసుధారసము పొంగెడు కైవడిఁబొంగెఁ జంద్రికా
సారము తత్ప్రమోదమున సంయమికోటి చెలంగునట్ల చా
కోరకముల్ చెలంగె మది కోరిక లుల్లసిలంగ నెల్లెడన్. 206

సూర్యోదయము.

వ. అంత. 207

చ. నలినవిలోచనుండు కరుణానిధి క్రమ్మఱ సుప్రసన్నుఁడై
నలినభవాంగజాతునిఘనంబగు తొల్లిఁటి బ్రహ్మవర్చసం
బలఘుతమం బడంచి ద[1]యనంతయుఁగూడఁగఁ జేసి తెచ్చెనా
నలినహితుండుదోఁచె నలినప్రకరోల్లసనంబు మీఱఁగన్. 208

వ. ఇట్లు సూర్యోదయంబయ్యె నయ్యరుణకిరణ పరంపరల రక్తపంక పంకిలంబగు మహామండలంబు తేరిచూడ భయంకరంబై యుండె, నెండదాకిన విర విరం బోవుచు వాడఁబాఱు మైదీఁగెయు ధారాకారంబున నెడతెగక చన్నులపయిం దొరఁగు కన్నీరును, విరిసి కన్నీళ్లఁదడిసి మునుంగుపడిన పెన్నెరులును, గ్రొవ్వాడి నిట్టూర్పులం గ్రందిన కెందలిరాకుమోవియును, జేరుగడలేక యేకాకియై

1, యదనంతయుఁ జూచియ జేసి.

కుందుడెందంబును, దైన్యంబు పెంపునc. గంపించుచు [illegible]
జేయనేరక పలవించుచుండి చండమరీచి [illegible]
కుప్పరంబెగసి నిప్పులుమియం జెప్పరాని [illegible]
నోర్వక యక్కలువకంటి నలుదిక్కులుంగలయ [illegible]

క. ఆ చేరువ హరికృప మా
యాచూతంబొకటి దట్టమై సొంపారన్
జూచి బ్రతుకాన విడువక
యాచల్లని నీడకేగి యాతరు శాఖన్.

క. చేరువ ఫలమొకటుండఁగఁ
గోరికతోఁ జేయిసాచి కోయుదు ననుచుం
జేరి యది యంద కించుక
దూరంబై యున్న యబల దుఃఖితయయ్యెన్.

వ. వెండియుఁ జెయిసాచి పండుగోయ నుంకించుచు [illegible]
తిరిగి తిరిగిచూచుచుఁ జెట్టెక్కి కోయనేరక [illegible]
కొడుకులలో నొకని నీడ్చుకొనివచ్చి యచ్చట [illegible]
బోయి యందక వ్రేలెడు గడమయైన, మఱియు [illegible]
వానిపై వైచి యెక్కి కోయంబోయిన [illegible]
యాక్రమంబున నార్వురు కొడుకులం దెచ్చి [illegible]
వైచి మగనిరొమ్మెక్కి కోయంబోయి [illegible]
చూతఫలంబు దూరఫలంబైన నచ్చెరువం [illegible]
నొక్కవృద్ధబ్రాహ్మణుండై నారాయణుండు, [illegible]
యనుచుఁ జెమట దొరఁగనలసిన వాఁడనుచుం [illegible]
క్రొన్నెత్తురుల జొత్తురులోకంబైన కోకతో [illegible]
మృత్యుదేవతయుం బోలెనున్న యన్నీలవేణి [illegible]
ర్యంబునం బొందుచు దానితో నిట్లనియె.

క. ఇది యెక్కడి శవనివహం
బిదియేటికిఁ గూడఁబెట్టి యెక్కితివిఁక నె
య్యదియాచరింపఁ దలఁచెదు
సుదతీ నినుఁజూడ భయము సోద్యమునయ్యెన్.

ఆ బ్రాహ్మణునితో స్త్రీ తన వృత్తాంతము [illegible]

తే. అనుచుఁ బలికిన నపుడు బ్రాహ్మణునిపలుకు
చెవులుసోఁకిన నొకకొంత సేదఁదేఱి

చెప్పె వృత్తాంతమెల్ల నాఁ - చిగురుఁబోణి
దైన్యసంభూత బాష్పాంబు - ధారదొరఁగ. 214

క. విని నవ్వి ధర్మనందన
వనరుహదళలోచనుండు - వనరుహదళసం
జనితమరందము చాడ్పున
కనుఁగొనలం గరుణ దొరఁగఁ - గా నిట్లనియెన్. 215

వ. అబలా నీకు నీకర్మంబు పురాకృత కర్మంబునఁ బ్రాపించినయది యింక దీనికి వగవంబనిలేదు. పోరికలన నిట్టి పుత్రరత్నంబులును మనోవల్లభుండును బుణ్యలోకంబునకుఁ బోవుట కన్నులారంజూచియు నెవ్వరింజూచి ప్రాణంబులు నిలుపుకొనఁ గ్రమ్మఱ బ్రతుక నాసపడితివి. పండు దినసోరి కెట్లు చవియయ్యె. విడువుమీఁదు రాశ, యిది శేషాహితపోవనం బీవనంబునఁ ఫలంబళుచులగు వారికంటరాదు. తత్ఫలాపేక్షయుడిగి వీరలకుం బరలోక సంస్కారంబు లొనర్చి యాత్మేశ్వరునికై దహనముఖంబున నీదేహంబు విసర్జించి భువనంబులు నుతింప దివ్యమూర్తివగు మీచేరువ నొక్కకొలను చూపెదఁ దీర్థంబాడిపత్తువుగాని రమ్మన సమ్మతించి యమ్మగువ శవనివహంబుడిగ్గి డగ్గరి డగ్గుత్తికతోఁ బ్రాంజలియై యిట్లనియె. 216

తే. విప్రపుంగవ ప్రత్యక్ష - విష్ణునట్లు
నన్నుఁగృపఁ బ్రోవవచ్చితి - నాదుపూర్వ
పుణ్యమును నేఁడు ఫలియించెఁ - బోయెదుఃఖ
మనఘ నినుఁజూచి నపుడ శ్రీ - హరియసాక్షి. 217

తే. మానవిభుఁడైన పెనిమిటి - మానధనులఁ
గొడుకులను గోలుపోయితిఁ - బడితినిడుము
సరిగదా యీడుజన్మంబు - చాలునాడు
జన్మమేనొల్ల నేఁడేడు - జన్మములకు. 218

సీ. సకల సంపదలతో - సామ్రాజ్య మేలితి
మనసార మగనితో - మదనకేళి
సౌఖ్యంబులెల్లను - సలిపితిఁ గొడుకులఁ
గంటిఁబెంచితిఁ గడు - గారవమునఁ
గనుసన్నఁగొడంద్రు - పనిసేయఁ దాస దా
సీజనంబులు పని - సేయుచుండ
రాజసంబున నుంటిఁ - గ్రమ్మఱ నిటువంటి
[illegible]

తే. సమసెఁ గలగన్న మతి నింద్ర ✽ జాలమట్లు
వేసరితి నింక నీయాజ్ఞ ✽ జేసి కడకఁ
[1]దీర్ఘమాశాత్మ విభునకి ✽ దేహమిచ్చి
దివ్యరూపంబు గైకొందు ✽ దివిజులలర. 219

క. మోహము విడిచితి[2] వినుమీ
దేహముపై నాసవిడిచి ✽ తిని నీసత్య
వ్యాహారామృత పానో
త్సాహంబునఁ బరమధర్మ ✽ తత్త్వజ్ఞమణీ. 220

వ. అనిపలికిన నమ్మహీసురేంద్రుండు తన వగలుడుపుచుఁ దోడ్కొనివచ్చి సరో
వరంబుచూపిన. 221

క. వారిజలోచన గనియెన్
వారిజకల్హారకైరవ ✽ శ్రీకరమున్
వారిరుహాకరము న్నవ
వారిరుహామోదగంధ ✽ వాహోత్కరమున్. 222

క. దేవనదీ ముఖ్యమహా
పావనతటినీ సరః ప్ర✽భావంబెల్లన్
బోవిడిచిన వాఁడునుమీ
యావనజాకరము గాఁగ✽నచ్యుతుఁడధిపా. 223

ఉ. చల్లని మందమారుతము ✽ చల్ల నిజాంగము చల్లనైన ను
త్ఫుల్లమనోంబు జాతయయి ✽ పూర్వకృతోత్కట దుష్కృతంబు ల
ల్లల్లన జాఱనీళ్లదరి ✽ కల్లలనామణి చేరెఁ బోయి శ్రీ
వల్లభుఁడయ్యెడన్ విహగ✽వల్లభునెక్కెఁ బ్రసన్నుఁ డౌటకున్. 224

చ. వనరుహ గర్భుఁడున్ శివుఁడు ✽ వారిజబంధుఁడు దేవబృందమున్
సనకసనందన ప్రముఖ ✽ సంయములున్ జనుదెంచి పద్మలో
చనుని భజించుచుండిరి బి✽సప్రసవాకర తీరభూమి మా
నిని యయియున్న నారదము✽నిం గని యవ్విభు మాయమెచ్చుచున్. 225

తే. చిత్రతర కపటనాటక ✽ సూత్రధారి
శౌరినాఁడా కొలంకునఁ ✽ జానఁ జేసె
మగుడ నేఁడీ కొలంకున ✽ మానిఁ జేయు
టతని మాయకు నిదియెంత ✽ యద్భుతంబు. 226

---

1. ఈ పద్యము మూడో చరణములో కుసంధి. 2. సుమీయా.

వ. వెండియు నాపుణ్య సరోవరంబునఁ బూర్వకర్మ నిర్ముక్తియొనర్చి దుఃఖమాలిన్య స్వరూపంబగు నాడురూపంబుమాన్పి తొల్లింటియట్ల నారదునిఁ బరమ యోగీంద్రునింజేసి యతనికి సాత్త్వికబ్రహ్మోపదేశం బొసంగి కరుణించు నారాయణుని భక్తవత్సలత్వంబు చూడవలయునని గరుడగంధర్వ సిద్ధవిద్యాధరాదులు నంతరిక్షంబున శంఖకాహళ మృదంగ వేణువీణాది వాద్యంబుల నాయితంబు చేసికొనివచ్చి పొడసూపి నిలిచిన నప్సరస్త్రీలు లీలా పుష్పకాధిరూఢలై తత్పార్శ్వంబులఁ బసిండి పళ్లెరంబుల నిడుకొని తెచ్చిన మందార పుష్పమంజరులు సమయంబెఱింగి చల్లనుండి రట్టియెడ నప్పంకజాక్షి కొలంకుఁ జొచ్చి కన్నీళ్లు దుడిచికొని పుక్కిలించియుమిసి కట్టినచీరవదలిచి కలయం దడుపుకొని క్రమ్మఱఁగట్టుకొని కుచకుంభ ప్రమాణ పయఃపూరంబున నిలిచి నారాయణ నారాయణేతి వచనపూర్వకంబుగా మునింగిన. 227

క. వారిజాయ యేమిచెప్పుదుఁ
దరుణీమణి నీళ్లమునిఁగి తక్షణమాత్రన్
సురలచ్చెరువడ లేచెన్
నరనాయక దివ్యమౌని నారదుఁడంతన్. 228

క. నారదుఁడా సరసిమునుఁగ
వారిజదళనేత్రి వెడలె వడి నీ సరసిన్
వారిజనేత్రి మునుంగఁగ
నారదుఁడై వెడలెనిట్టి నైపుణిగలదే. 229

క. ఆకొలను పొలఁతిఁజేసెను
నీకొలనుం బురుషుఁజేసె నిరుగొలఁకులు లో
కైకాశ్చర్య కరంబులు
శ్రీకరములు వాంఛితార్థ సిద్ధికరంబుల్. 230

క. పాండు కులేశ్వర వినుమ
య్యండజపతిగమనుచేత నా సర్పపురీ
మండలిఁ దనరెం నారద
కుండిక యొకటొకటి ముక్తి కుండిక యనఁగన్. 231

వ. అప్పుడు. 232

ఉ. మాయమెడల్చి దివ్యముని మండలముల్ దనుఁజేరి కొల్వఁగాఁ
దోయదముక్తమైన దివిఁదోఁచు సతారక చంద్రు నట్లు నా
రాయణుఁ డార్త రక్షణ పరాయణచిత్తుఁడు దోఁచె ధారుణీ
నాయక దివ్యయోగియగు నారదమౌనికి సుప్రసన్నుఁడై. 233

నారదునకు నారాయణమూర్తి ప్రసన్నుఁడౌట.

చ. కురిసిరి పుష్పవర్షములు గుంపులు గుంపులు గట్టి దేవతా
తరుణులు శంఖకాహళ మృదంగ ముఖధ్వను లుల్లసిల్ల సం
బరమునఁ దత్సరోవర సమంచిత కాంచన పద్మగంధ బం
ధుర మృదులోర్మిశీతల మనోహర వాయువు వీచె నింపుగన్. 234

క. పాడిరి గంధర్వాధిపు
లాడిరి రంభాదు లంబుజాసనసుతునిం
జేడియ రూపుడిపి పరి
వ్రాడీశ్వరుఁ జేసినట్టి వనజాక్షుకడన్. 235

శా. జేజే యంచు సురల్ భజింపఁగ మునిశ్రేష్ఠుల్ నుదుళ్లంగరాం
భోజాతంబులు చేర్చుచుం బొగడనం భోజాన నేశాన పం
కేజాప్తుల్ పరమాత్ముఁడంచు మది దర్శింపంగ నాస్వామియా
తేజోరాశి మురారి కోటిరవిదీప్తిం బొల్చె భూవల్లభా. 236

సీ. పావనశ్రీపాద పంకజంబున మరం
దస్యందమై సురతటిని దొరుఁగ
నిర్మలతర దేహ నీలమేఘంబునఁ
గ్రొమ్మెఱుంగై సిరి యెమ్మెచూప
ముఖచంద్ర మండలంబునఁ జంద్రికాసమం
బై సుధా సుమధురహాసమెసఁగ
పటుశిరః పూర్వాద్రి పద్మాప్తబింబమై
పాటల రత్నకిరీట మొప్ప
తే. శంఖచక్ర గదాఖడ్గ శార్ఙ్గముఖ్య
వివిధ దివ్యాయుధములు బాహువుల వెలుఁగ
చారుభూషణ దీప్తిపుంజంబు దనరఁ
దేజరిల్లెడు హరిఁగాంచె దివ్యమౌని. 237

క. ఆనిండు గొలను వెలువడి
యానారదుఁ డేగుదెంచి హరిఁగాంచి సుధాం
భోనిధి నుదయించు సుధా
భానునిక్రియ సురచకోర పంక్తులు చెలఁగన్. 238

సీ. నారాయణేతి నినాదామృతము జల్లు
మణివీణె భుజముపై మానసు గఱప
నానంద రసవీచికాకృతిఁ గుంచియు
మఱియొక్క భుజమున మరులుగొలుప

లక్ష్మీహారకములఁ బోనిపటికంపు
జపమాల కర్ణదేశమున వెలుఁగ
విద్యా సుధాపరిపూర్ణ కలశంబు
నాఁగరంబునఁ గమండలువు దనర

హామాయ మెచ్చుచు నదిరిపడుచుఁ
నా నవ్వుకొనుచు సంతసముతోడ
ఁడు వచ్చివేవేల నతులొనర్చె
వాహనుఁడైన శ్రీకాంతునకును. 239

విధంబులం బాగడు వీణియ మీటి నటించుఁ బాడుజే
సు నవ్వు నద్భుతమునెందుచు నొదలయూచుఁ జూచు న
యన దల్చి దేవముని మండలి గొల్వఁగనున్నయాదినా
ణా దేవు మోము దరహాసర సామృత సుప్రసన్నమున్. 240

తద్దర్శనానంద సుధాసరసితరంగంబుల నోలలాడుచు నభివందన సహా
ంలాచరించుచుఁ బ్రాంజలులై బ్రహ్మాది దేవముఖ్యులు దత్తకర్ణావ
లై వినవద్దేవదేవు నుద్దేశించి. 241

వలు నీచవాదముల ముందఱ వెన్కయుఁ దోఁపకున్నదు
తమోహితాత్ములయి కానరు కానరు, బ్రహ్మయోగ వ
ములుశాస్త్ర దృక్కులయి బ్రహ్మమయుం నినుఁగానరన్నచో
యు లేదు నాకిఁక ధరిత్రి నినుంగనలేమి నచ్యుతా. 242

యు రూపు నామములు సంభవనాశనముల్ సుఖార్తిసం
వికృత్యవస్థలును బొందక యెందును లేక యుంటయుఁ
గల్గియుండుటయు నిత్యతఁబాయఁగలేక యొప్పు నిఁ
రవిన్యఁబాసిన విశుద్ధమతుల్ నిరతంబు నచ్యుతా. 243

భజింపనేర్చి విరజస్తములై నిజసాత్వికత్వముఁ
మునుగల్గి నిత్యమును సత్యమనంతము జ్ఞానమాత్మ త
వనని వేదశాస్త్ర విదితంబగు నీవిభు సుప్రసన్నతే
ఁగని చిత్సుఖామృత రసజ్ఞతఁగాంతురు ధీరులచ్యుతా. 244

యు విధియు నీ ప్రకృతి పంకజరజః
పటలంబునను బ్రుంగి భ్రమసినారు
ష్యుంజయుండును మితిలేని నీమహా
మాయాతమోరాశి మగ్నుఁడయ్యె

సంయముల్ నీయింద్రజాల దుర్గాటవి
జాడ యెఱుంగక జాల్నొరి
వేదవేత్తలు నీయవిద్యావిహాయసం
గతికినే మేరయుఁ గానలేరు

తే. మతవివాదులుత్వన్మహా హేతులు నిన్ను
నెఱుఁగువా రెవ్వరో యింక నెఱుఁగవారి
ఘనుఁడు నీభక్తవర్యుఁడొక్కరుఁడు దక్క
తామరసనేత్ర దివ్యతేజో మహాత్మ. 245

నారాయణమూర్తి నారదునకు దివ్యదృష్టి దయచేసి శ్వేత ద్వీపమునకుఁ బోవుట.

చ. అని తనుఁ బ్రస్తుతింపఁగ దయానిధియై నిజదివ్యరూపమున్
గనియెడు దివ్యదృష్టి యిడి కంజదళాక్షుఁడు దేవకోటితోఁ
జనియె సుపర్వకామినులు చల్లెడు పువ్వుల సోనతోన యా
మునియును గొల్చిరా భువనమోహన భూ[1]మికి తెల్లదీవికిన్. 246

క. నావిని నారదుఁడిట్లను
భూవర యింతయు నిజంబు భువనము లెఱుఁగన్
గోవింద శర్మసాక్షా
ద్గోవిందుం డితనిఁబొగడఁ గొలఁదియె మనకున్. 247

మ. హరికిన్ బ్రాణసఖుండు తత్ప్రియపయోజాక్షీమణుల్ వేడ్కతో
వరుసన్ బూజలొనర్చు దైవము జగద్వంద్యుండు వేదాగమాం
తరతత్వజ్ఞుఁడు పూజసేయు మితనిన్ ధాత్రీశ యీసంయమీ
శ్వర సాహస్రముపంపున న్మది సరోజాతాక్షుఁగాఁ జూచుచున్. 248

ఆ. ఇతనిఁ బూజసేయుటిందిరా నాథునిఁ
బూజసేసినట్ల బుద్ధిఁదలఁపు
కువలయేశ వినుము గోవిందశర్మచే
నేఁడుధన్యమయ్యె నీగృహంబు. 249

వ. అని పలికిన నమ్మహాముని పలుకు లంగీకరించి సభాసదులగు బ్రహ్మమునుల యనుమతంబున ననేక మణిమయాభరణాదులర్పించి పూజించిన ధర్మనందను నభినందించి జగద్వంద్యుండును జగదేకనాథుండును, జగదేకశరణ్యుండును, జతుర్విధ ముక్తిదాయకుండును, జతుర్వేదవేద్యుండును నిగ్రహానుగ్రహ సమర్థుండును, భక్తవత్సలుండును నగు నీముద్దుమరఁది కృష్ణుండె స్వయంప్రకాశ

1. ప్రా. పా. 'భావికి'

భ స్వర్ణకర్ణావతంసారవిందద్వయీకుం[1]డ
లస్థూలనాసాగ్ర ముక్తాఫలోద్యత్క
లీలాది నానాపరిష్కారకాంతిచ్ఛ
టాశ్రీలతోమేళవింపంగ రంగత్కి
రీటాగ్ర మాణిక్య కోణంబులన్ సాంద్ర
తేజోమిళచ్చంద్రకంబుల్ చలింపంగ
జొంపారఁగా నౌదలంజుట్టుకొన్నట్టి
మాయూరపింఛంబు క్రొమ్మించు దళ్కుల్ పి
సాళింప సర్వాంగ సంసక్త కాశ్మీర
కర్పూర కస్తూరికాగంధ సారాంగ
రాగంబు సౌరభ్యముల్ గుప్పతిల్లన్ ల
సత్ఫాల భాగంబునం జిత్తజాతార్ధ
చంద్రాస్త్రముంబోని కప్రంపు దిర్ణామ
ముంగ్రాల నొయ్యారమై వన్నెమీఱం బ
దార్వన్నె బంగారు కెంబట్టు కట్టాణి
ముత్యాల ముంగొంగురింగుల్ కటిన్ జౌక
ళింపంగ, సంపెంగలున్ బైఁడిగేదంగు
లున్ మేలిచంగల్వలున్ సజ్జకంబైన
గొజ్జంగులున్ జాజులున్ మున్నుగాఁగల్గు
పూగుత్తులన్ గ్రొత్తవన్నెల్ పచారింపు
చున్ శ్రీతులస్యాయత స్రగ్వితానంబు
తోఁగూడఁ జూడాంఘ్రి పర్యంతసౌందర్య
ధుర్యామరద్రూప మానోల్లసద్వైజ
యంతీవిలాసంబు శోభిల్లనుత్ఫుల్ల
వక్త్రాబ్జమందస్మిత శ్రీసుధాసార
సారస్యముప్పొంగ శృంగార వారాన్ని
ధీ, దేవదేవేంద్ర ముఖ్యామరానీక
సేవ్యంబు భవ్యంబు నవ్యంబుదివ్యంబు
నై యొప్పునీయొప్పు కందర్పసౌందర్య
దర్పంబు గప్పించి విప్పారు నీదివ్య

1. ప్రా. పా. కుంద.

తేజోలవం బబ్జమిత్రుండు నీదీప్తి
లేశంబు సప్తార్చి నీమందహాసాంకు
రంబిందు బింబంబుగా భవదభి నవరూప
లావణ్యలీలా సరోహంసినై కామ
కేళీరిరంసారతిక్రీడ సీతోడఁ
[1]గూడున్న రాధావధూటీ లలామంబు
రాకాసుధాకార బింబంబునం జంద్రి
కారేఖ రేఖావ నీజంబునం జిన్ని
పూఁదీగె మేఘంబునన్ లేమెఱుంగంబు
జాతంబునం దేఁటి నా మిక్కిలిం జిక్క
నై కోర్కులం దేల నాలింగనప్రేమ
మై వామదోఃకంజ మంసప్రదేశంబు
నం జాచి మేలారు వాలారు కెంజాయ
కుందావికిం జిందులాడంగఁ గ్రీడాప
యోజాత మాడింపుచుం గెంపునింపుల్వ
చారింప నింపారు నీచిన్నిమోవిన్ సు
ధాబిందు నిష్యందముల్ జిందఁగా వేణు
నాళంబు పొందించి కెందమ్మి జోడాక
చోనీడుగాఁ గూడఁగాఁబట్టి సద్రత్న
వన్ముద్రికాజాల లోలాంశువుల్ మోము
నం దాండవింపంగ లీలాంగుళీపల్ల
వన్యాసవైచిత్రి సద్రంధ్రమార్గంబు
లన్ మంద్రముఖ్య స్వరోదార మానంబు
లన్ హత్తి సప్తశ్రుతుల్ మేళవింపంగ
నింపారవాయించ నీవేణు నాదంబు
పుట్టించు నుత్కంఠచేఁ గంఠనాదాభి
నందత్పికల్ గోపికల్ పార్శ్వభాగంబు
లంజోకగామక్కువన్ జొక్కుచున్ సోలు
చున్ వ్రాలుచుండంగ నొండొండ నీకేళి
గోపాలకుల్ మించి వాయించు నీపిల్ల

---

[1] ఇచ్చట విసంధి.

గోత్కర్ష లేర్పాటు గావించు నాదాను
మోదంబునం గ్రీడమై నాడునాగంబు
నుంబోలె పూర్ణానురాగంబునం జంచ
లత్పింఛరింఛోళికా శ్రీవెలర్పంద
లల్ ద్రిప్పుచున్ దత్ప్రకారంబుఁ దారభ్య
సింపంగ నన్యోన్య చిత్తాభిలాష క్రి
యల్ చెప్పుకొంచుండఁ బశ్చాత్ప్రదేశంబు
నన్ డాసి రోమంథముల్ మాని ప్రేమాను
బంధోత్కటోత్కర్ణమై స్వర్ణభూషా వి
శద్బింబికాశ్రుంగ కోణాగ్రమై దివ్య
మాణిక్యపుష్పస్రగాబద్ధమై కామధుగ్ధేను
బృదంబు గానామృతస్యంద మానంద
ముంబొందుచున్ గ్రోల నుర్వీ మహాశైల
పాషాణ మాణిక్య జాలంబులం జాలు
వాఱంగఁ దాఁ బాడుటల్ దక్క నిక్కంపుఁ
బ్రేమంబునం దొట్టి పెన్నీటి నీటైము
దంబంది కాళింది మందానిలాందోళ
నోత్తుంగ రంగత్తరంగైకహస్తంబు
లంద్వత్పదాం భోజముల్ కౌఁగిలింప నుమృ
గంబుల్ ఖగంబుల్ నిజగ్రాస కాంక్షన్వి
సర్జించి మోదంబు వైరాగ్య చిత్తాద్భు
తశ్రీ వనశ్రీ చలత్పల్లవౌష్ఠంబు
నం గోరకోల్లాసహాసంబు భాసిల్లఁ
బూగుత్తి పాలిండ్లపైఁ దత్పరాగోత్త
రీయంబు జాఱన్ భ్రమద్భృంగ దృగ్జాల
కంబుల్ నివాళింపగా, నవనవమణికాంతి
మత్పుష్పకారూఢ లింద్రాదిదిక్పాల
నాళీకనేత్రల్ సురస్త్రీలు గంధర్వ
కాంతామణుల్ నాగకన్యల్ మ
హాసిద్ధ విద్యాధరాబ్జాననల్ దేవవారాంగనల్ వేణు
వీణామృదంగాది వాద్యధ్వనుల్ తాళ
మానంబులన్ మ్రోయఁగాఁ దాపకీనస్ఫు

[illegible]

[illegible]

దేవేంద్రముఖ్యుల్ సుఖప్రాప్తికై నీకు
వాక్పుష్ప పూజల్ సమర్పించి నీవే ప
రబ్రహ్మయోగీంద్ర హృద్ధ్యేయదివ్యస్తు
విస్తారమంచుం బ్రశంసింతురంచుఁ శ్రు
తుల్ చెప్పఁగావిందు గోవింద నీకేళి
బృందావనక్రీడ త్రైలోక్యసామ్రాజ్య
లక్ష్మీకళా ప్రాప్తికింజాడ నీవేణు
నాదంబు బ్రహ్మైకనాదంబు నీఛద్మ
కందర్ప గోపాలరూపంబు సద్భక్త
హృచ్చంద్రశాలా ప్రదీపంబు నీరూప
లావణ్య లీలావిలాసంబు నీమంద
హాసంబు నీవక్త్రచంద్ర ప్రసాదంబు
నీయాశ్రితాయత్తచిత్త ప్రమోదంబు
నీవేణు విద్యావిశేషంబు గోపాల
నారీమనోహారివేషంబు నీచొప్పు
నీయొప్పు డెందంబులందోఁచు వారే క
దా నీవునే నీవుగానట్లు నాకోరి
కల్ చేరికల్ సేయు లీలావ
నీదేవునింగూర్చి లోకైక సంపత్క
ళా భోగభాగ్యంబులఁ శ్రీశుకబ్రహ్మ
యోగీంద్రుడు నాత్మం బ్రకాశ ప్రమోదంబు
ప్రేమంబుతోనిల్చి యూహించుసంకించుఁ
గాపించు నిన్నాత్మభావించు నీవారి
కెవ్వారి కేమేమి నీవీవు, నీవంటి
కారుణ్య దాక్షిణ్య సంపాది నీవంటి
వాత్సల్య సంమోది నీవంటి భక్తావ
నాయత్తచిత్తుండు నీవంటి యిష్టార్థ
దానప్రవర్తుండు నీవంటి నిత్యుండు
నీవంటి సంసారతాపత్రయాభీల
రుగ్దివ్యవైద్యుండు నీవంటివేదాంత
వేద్యుండు నీవంటి మాయాజగన్నాట
కప్రక్రియా సూత్రధారుండు నీవంటి

విశ్వైకదృజ్మోహనాకారరేఖా వి
హారుండు, వేదాదిమధ్యాంత పర్యాయ
కాలంబులం గాలముంగాల చక్రక్రి
యాకృన్మహా పూరుషుండున్మహామాయ
యుక్సృష్టియుం నీవనీయింద్రజాలంబు
విశ్వప్రపంచంబు పంచాస్త్రగోపాల
కృష్ణా నమంబ్రోవు మా భక్తిముక్తిప్రదా మాధ
వారాధికామాధవా దేవదేవా
నమస్తే నమస్తే నమస్తే నమః. 251

సన్నుతించిన సమ్మహాముని మండలమధ్యమంబున నున్న యప్పుండరీ
ం డక్షిగోచరంబైన యట్లనయందఱు జయజయధ్వానంబు లొనర్చిరి.
పుష్పవర్షంబులు గురిసెనతనియందుల భక్తికభినందించి గోవిందశర్మ
లిపినద్వారకా నగరంబునకుం బోయి శార్ఙ్గపాణియాలింగనాది సంభావ
గైకొనియుండె, నారదాది యోగీంద్రులును, సమ్మహామునీంద్రులును
నందను దీవించి యాతనికి గోవిందశర్మ యుపదేశించిన బ్రహ్మోపదే
ు తమకతమక యుపదేశించుటగాఁ దలంచి హరిని సంస్మరింపుచుఁ దమ
నెలవులకుం బోయిరి. ధర్మపుత్రుండును సహోదరబంధుమిత్ర వ్రాతం
హరినారాధించుచు సమస్తసామ్రాజ్య లక్ష్మీవిభవంబు లనుభవిం
మ సుఖంబునసుండెనని పరీక్షిన్నరేంద్రునకు శుకబ్రహ్మ చెప్పుటయును. 252

న[1]ద్భూతసుతోల్ల సత్కనకవీణా బ్రహ్మనాదామృతో
లవీచీప్రకర ప్రఫుల్లహృదయా జ్ఞాత ప్రవత్సత్కృ పా
నాచారు మరందపోషిత మిళత్కౌతూహలశ్రాంతిచే
నొప్పం నినుగొల్చి భక్తజనులు న్వర్ణింత్రు నిన్నెప్పుడున్. 253

సా[2]మజప్రస్తుతా సన్మునీంద్రార్చితా
హైమపీతాంబరా స్వాంఘ్రి పీతాంబరా
కామశీలాకృతీ కౌస్తుభాలంకృతీ
కోమలాంఘ్ర్యంబుజా కుందదంతప్రభా. 254

---

1. నలినోద్భవయుతసుతోల్ల సత్కరుణ.   2. సామగాన ప్రియాజంభభిద్వందితా భీమ
తకాభేద్య మోక్షప్రదా.

క. వేదాంత తత్త్వనిశ్చయ
వేదిమనోవేద్య మదనన్ విద్యాలీలా
మోదిత రాధాముఖకమ
లోదరతాంబూల రససన్ముత్సుక హృదయా. 255

ఇది శ్రీమదన గోపాలచరణకమల సేవాధురీణ సత్కళాపారీణ
కృష్ణభట్టారకపౌత్ర చింతలపూడి కామయప్రభుసుపుత్ర
సుకవివర్యరాధామాధవ యల్లనార్య ప్రణీతంబైన
విష్ణుమాయానాటకంబునందు సర్వంబును
పంచమాశ్వాసము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

తప్పొప్పుల పట్టి.

పంక్తి.	తప్పు.	ఒప్పు.
8	బల్మరు	బల్మఱు.
10	నిరూఢించిని	నిరూఢిన్ని.
10	ప్రభుఁత	ప్రభుఁద.
11	శ్వముజ	శ్వముచ.
28	త్థంబని	త్థమ్మని.
6	గ్రిణి	గ్రణి.
14	చాలంగ	జాలంగ.
13	తోజ్వల	తోజ్జ్వల.
27	పటలి	పటలిం.
14	శయత్వము	శయము.
23	మంహేంద్ర	మాహేంద్ర.
6	గగ్ర	గగ్ర.
27	దానితన	దానిం దన.
21	నాం చెవి	గాచెవి
6	చిపమలా	జిదపులా.
22	క్రమ్మరఁ	క్రమ్మఱఁ.
,,	గతిం	గతిఁ.
27	క్రియా	గ్రియా.
29	నంనుండు	నందనుండు.
22	బిరుదఁ	బిఱుదఁ.
19	దక్కుత	దక్కుద.
5	బంపి	పంపి.
7	ళివ్విరు	ళ్లివ్విరు.
18	అనిన	అని నన.
14	తములు	తముల.
11	మ్మచ్చ	మ్మచ్చె.
27	కనుబడ	కనఁబడ.
19	సపత్ని	సపత్నీ.

పేజీ.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
36	15	[illegible]	[illegible]
37	2	[illegible]	[illegible]
39	25	[illegible]	[illegible]
43	15	[illegible]	[illegible]
47	2	[illegible]	[illegible]
55	13	[illegible]	[illegible]
56	21	[illegible]	[illegible]
,,	31	[illegible]	[illegible]
57	6	[illegible]	[illegible]
60	17	[illegible]	[illegible]
62	11	[illegible]	[illegible]
63	7	[illegible]	[illegible]
,,	31	[illegible]	[illegible]
,,	23	[illegible]	[illegible]
66	18	[illegible]	[illegible]
72	20	[illegible]	[illegible]
76	11	[illegible]	[illegible]
77	12	[illegible]	[illegible]
78	6	[illegible]	[illegible]
,,	24	[illegible]	[illegible]
79	26	[illegible]	[illegible]
85	7	[illegible]	[illegible]
,,	8	[illegible]	[illegible]
87	18	[illegible]	[illegible]
91	26	[illegible]	[illegible]
92	16	[illegible]	[illegible]
94	2	[illegible]	[illegible]
95	31	[illegible]	[illegible]
96	23	మ	[illegible]
,,	27	మ	[illegible]
103	32	[illegible]	[illegible]
100	16	[illegible]	[illegible]
107	14	[illegible]	[illegible]

పంక్తి.	తప్పు.	ఒప్పు.
9	ఇట్లు	అట్లు.
30	తృప్టి	తృష్ణి.
8	ధృవుక్	ధ్రువుక్.
1	నివ్వ	నీయ.
29	గత్రయ	గత్త్రియ.
27	జాలక	చాలక.
5	శృతి	శ్రుతి.
18	మేఘు	మేఖ.
22	దలప	దలంప.
16	నూరు	నూఱు.
29	వేశ్వ	వేశ్వే.
7	కొలంకు	కొలంకుకెలంకు
40	క	ఆ.
13	నాథా	నాథ.
27	స్తుతి	శ్రుతి.
5	స్త్రీలు	స్త్రీణలు.
25	బుట్టు	పుట్టు.
10	మరలు	మరుల.
15	పద	పథ.
27	కలుసు	కలిసి.
18	జెట్టి	వెట్టి.
6	నలిణే	నలినే.
11	చేయుట	తోవర్ణించుట
8	భాల	భాల.
2	కుల	లయ.
6	నిగుడె	నిగిడె.
29	హారక	హాక.
24	స్తుతి	శ్రుతి.
29	నని	నన.
28	యెడ	నెడ.
3	తనను	తన్ను.
22	పొమ్మ	బొమ్మ.
31	వాది	వాదిని,

పేజీ.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
224	17	జనియె	సనియె.
225	12	తార	ద్దార.
227	22	నిడుము	నిడుమ.
,,	27	సలిపి	జలిపి.
230	11	భోజాన	భోజాస.
,,	12	దర్శిం	దర్శిం.
233	13	నందబు	నందంబు.
,,	27	చ్ఛందం	చ్ఛదం.
235	3	భవ...రూప	దేభవద్రూప.
236	12	బృదంబు	బృందంబు.
,,	10	శ్రుంగ	శృంగ.
,,	26	నవనవ	నూత్న.
237	32	ఘ...ద్ర	సరోజాతభూరుద్ర
238	28	వర్తుండు	వృత్తుండు.